WWW.nindam.co.in

తెలుగు దినపత్రిక

# నినాదం

నిఖార్సైన జర్నలిజం

శుక్రవారం, జూన్ 6, 2025 | సంపుటి - 21 | సంచిక 260 | వెల - 7 | పేజీలు - 12 - 8

Published from Hyderabad, Vijayawada Circulated from TS and AP.. Hyderabad, Karimnagar, Khammam, Mahabubnagar, Nalgonda, Nizamabad, Warangal, Vijayawada, Guntur, Ongole, Nellore, Tirupathi, Kadapa, Ananthapur, Kurnool, Tadepalligudem, Rajahmundry, Visakhapatnam, Srikakulam

## 25 కోట్ల మందిని పేదరికం నుంచి బయటపడేశాం



- ప్రజల సంక్షేమమే లక్ష్యంగా ఎన్డీఏ కృషి
- ఎక్స్ వేదికగా ప్రధాని మోదీ వెల్లడి

4లో..

TV3 CHANNEL

## నీతి ఆయోగ్ చర్చల ప్రభావం ఎంత?

- ఏటా మొక్కుబడిగా సమావేశాలు
- సీఎంల అభ్యర్థనలపై చర్యలు శూన్యం

# వందల కోట్ల ప్రాజెక్టుల్లో దొంగ బ్యాంక్ గ్యారంటీలు





## గత ప్రభుత్వ కోటరీలోని కీలకులే పాత్రదారులు

- ఓ పోలీసు బాస్ కొడుకు సైతం
- టార్గెట్ టిజిఎండీసీ,మరిన్ని ప్రముఖ సంస్థలు
- 'నినాదం' చేతిలో కీలక సమాచారం





**హైదరాబాద్ బ్యూరో,జూన్05 (నినాదం):**

సాధారణంగా దళారీదారులతో సామాన్య ప్రజలు,చిన్న స్థాయి సంస్థలు మోసపోతుంటాయి. కానీ ఇక్కడ ఏకంగా టిజీఎండీసీ లాంటి రాష్ట్ర స్థాయి ప్రభుత్వ, మరిన్ని ప్రముఖ సంస్థలే మోసపోయాయి.ముఠాలో బాధ్యతగల పోలీసు ఉన్నతాధికారి కొడుకు సూత్రధారుడైతే,గత ప్రభుత్వంలోని కొందరు పాత్రధారులుగా ఉన్నారు. వీరందరికీ ఆయా సంస్థల్లోని సంబంధిత అధికారులు తోడయ్యారు. చేసిన మోసానికి ఆయా కంపెనీలపై పూర్తి స్థాయి చర్యలు తీసుకోకపోగా,కేసును నీరుగార్చి వారి ఇఎండీలు సైతం తిరిగి ఇప్పించారు.'లావా'లాంటి ఇంతటి కుంభకోణాన్ని మూడేళ్లుగా కప్పిపుచ్చుతూ ప్రస్తుతం కోట్లాది రూపాయల బిల్లులు సైతం ఇప్పిచ్చేందుకు రంగం సిద్ధమైనట్లు సమాచారం. ఈ పాపంలో పాలుపంచుకున్న అధికారులు సదరు కంపనీలను కాపాడేందుకు ఇంకా తీవ్రంగా శ్రమిస్తున్నట్లు తెలిసింది.

> అసలు ఈ నకిలీ బ్యాంకు గ్యారెంటీల బాగోతమేంటి... ఈ రాకెట్ వెనుక ఎవరెవరున్నారు... వీళ్లు టార్గెట్ చేసిన ఆ సంస్థలేవి... సహకరించిన ఆ అధికారులెవరనే పూర్తి వివరాలు నినాదం తర్వాతి సంచికలో ..!

## పర్యావరణహితంగా హైదరాబాద్

### ప్రజల భాగస్వామ్యంతోనే ఇది సాధ్యం

### ఐటి శాఖ మంత్రి శ్రీధర్ బాబు

**హైదరాబాద్,జూన్5(నినాదం):**

హైదరాబాద్ నగరం విశ్వనగరంగా మారాలన్న తపనతో సిఎం రేవంత్ అనేక చర్యలు తీసుకుంటున్నారని ఐటి శాఖ మంత్రి శ్రీధర్ బాబు అన్నారు. మూసీ సుందరీకరణ ఇందులో భాగమేనని అన్నారు. హైదరాబాద్ ఖ్యాతిని పెంచడంతో పాటు, అందమైన నగరంగా తీర్చిదిద్దడం కూడా తమ లక్ష్యంగా ఉందని అన్నారు. ప్రపంచపర్యావరణ దినోత్సవాన్ని పురస్కరించుకుని ఆయన మాట్లాడుతూ, నగర పరిశుభ్రతకు ప్రజలుకూడా తోడ్పాటును ఇవ్వాలన్నారు. మన నగరాన్ని మనమే మంచిచేసుకోవాలన్న లక్ష్యం రావాలన్నారు.



ప్రజల భాగస్వామ్యం లేకుండా ఏమీ చేయలేమని అన్నారు.

తరువాయి2లో..

## కొండగట్టు వద్ద రోడ్డు ప్రమాదం

- కారును ఢీకొన్న డీసీఎం..చిన్నారి మృతి
- వరుడికి గాయాలతో ఆగిన పెల్లి

2లో..

**జగిత్యాల, నినాదం:**

జగిత్యాల జిల్లా కొండగట్టు వద్ద రోడ్డు ప్రమాదం జరిగింది. బుధవారం రాత్రి పెళ్లి బృందంతో వెళ్తున్న కారు డిసిఎం ఢీకొట్టడంతో ఓ చిన్నారి మృతి చెందగా ఆరుగురు తీవ్రంగా గాయపడ్డారు. వరుడు తీవ్రంగా గాయపడడంతో పెళ్లి ఆగిపోయింది. క్షతగాత్రులను జగిత్యాల ప్రభుత్వాస్పత్రికి తరలించారు.



## పోలీసుల టార్చర్ కారణంగా యువకుడు మృతి

### తెలంగాణ ప్రభుత్వానికి ఎన్‌హెచ్ఆర్‌సీ నోటీసులు

**న్యూఢిల్లీ,జూన్5(నినాదం):**

పోలీసుల టార్చర్ కారణంగా యువకుడు మరణించాడంటూ మీడియాలో వచ్చిన కథనాల ధారంగా తెలంగాణ ప్రభుత్వానికి జాతీయ మానవ హక్కుల సంఘం నోటీసులు జారీ చేసింది. ఇటీవల రాజేంద్రనగర్ పోలీస్‌స్టేషన్‌లో యువకుడి మరణంపై రెండు వారాల్లో సమాధానం చెప్పాలంటూ నోటీసులు ఇచ్చింది.

2లో..

## వచ్చే నాలుగేళ్లలో ఐదు కోట్ల మొక్కలు నాటడం లక్ష్యం

- పర్యావరణ పరిరక్షణలో ఏపీని అగ్రగామిగా నిలబెడతాం
- వచ్చే ఏడాదికల్లా ప్లాస్టిక్ వినియోగం లేకుండా చేస్తాం
- వ్యర్థాలతో విద్యుత్ ఉత్పత్తికి ప్రాధాన్యం ఇస్తాం
- రాఖీ రోజున అన్నల నక్షాత్రానికి అనుగుణంగా విత్తనాల పంపిణీ
- వనజీవి రామయ్య స్ఫూర్తిని మరువలేము
- పర్యావరణ దినోత్సవ కార్యక్రమంలో చంద్రబాబు
- పవన్ కళ్యాణ్‌తో కలసి మొక్కలు నాటిన ఏపీ సీఎం చంద్రబాబు



5లో..

## ప్రకృతిని కాపాడుకుంటేనే మనుగడ

- అదే మనలను కాపాడుతుంది
- పర్యావరణ పరిరక్షణకు ప్రజలంతా ముందుకు రావాలి
- సిఎం రేవంత్ రెడ్డి పిలుపు

2లో..



**హైదరాబాద్,జూన్5(నినాదం):**

ప్రపంచ పర్యావరణ దినోత్సవాన్ని పురస్కరించుకుని పర్యావరణ పరిరక్షణకు ప్రతి ఒక్కరూ ముందుకురావాలని తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పిలుపునిచ్చారు. ఈ సందర్భంగా ఆయన సీఎం కార్యాలయం తరఫున ఒక ప్రత్యేక సందేశాన్ని విడుదల చేశారు. ప్రకృతిని మనం కాపాడితే, అదే మనల్ని కాపాడుతుందని సీఎం స్పష్టంగా తెలిపారు. ఈ ఏడాది ప్రపంచ పర్యావరణ దినోత్సవం థీమ్ ప్లాస్టిక్ కాలుష్య నియంత్రణగా ఉన్న నేపథ్యంలో, ప్రజలందరూ ప్లాస్టిక్ వినియోగాన్ని పూర్తిగా తగ్గించే దిశగా కృషి చేయాలని, దానికి సంబంధించి ప్రతిజ్ఞ చేయాలని సీఎం కోరారు.

## మావోయిస్టులకు భారీ ఎదురుదెబ్బ

### బీజాపూర్ అడవుల్లో మరో ఎన్‌కౌంటర్..

- మావోయిస్టు అగ్రనేత సింహాచలం మృతి
- నెలలోపే నంబాల తరవాత మరో అగ్రనేత హతం
- సింహాచలంపై కోటి రివార్డు ఉన్నట్లు పోలీసుల ప్రకటన



**రాయ్‌పూర్, జయశంకర్ భూపాలపల్లి బ్యూరో, (నినాదం):**

మావోయిస్టులకు మరో భారీ ఎదురుదెబ్బ తగిలింది. ఛత్తీస్‌గఢ్ రాష్ట్రం బీజాపూర్ జిల్లాలో మరో భారీ ఎన్‌కౌంటర్ జరిగింది. అయితే ఈ ఎన్‌కౌంటర్‌లో పలువురు మావోయిస్టులు మృతి చెందారు. వారిలో కేంద్ర కమిటీ సభ్యుడు టెంటు లక్ష్మీ నరసింహాచలం అలియాస్ గౌతమ్ ఉన్నారు. ఆయన తలపై రూ. కోటి రివార్డు ఉంది. ఈ ఎన్‌కౌంటర్‌లో పలువురు కీలక మావోయిస్టులు మృతి చెందినట్లు తెలుస్తోంది. జిల్లాలో విస్తరించిన నేషనల్ పార్క్‌లో కాల్పులు కొనసాగుతున్నాయి. నేషనల్ పార్క్ అటవీ ప్రాంతంలో భారీగా మావోయిస్టులు ఉన్నట్లు– భద్రతా బలగాలకు నిఘా వర్గాల నుంచి సమాచారం అందింది.

2లో..

## పాక్ ఉగ్రవాద చర్యలను అంతటా ఎండగట్టాం

- ప్రపంచ దేశాలకు ఆపరేషన్ సింధూర్ వివరాలు
- విదేశీ పర్యటన వివరాలను విదేశాంగ మంత్రికి సమర్పిస్తాం
- తెలుగుదేశం పార్లమెంటరీ పార్టీ నేత లావు శ్రీకృష్ణదేవ రాయలు

2లో..

## చెత్త, ముళ్ల పొదల్లో పసికందులను పడేయడం దారుణం

- వారికోసం అక్కడక్కడా ఊయలలు ఏర్పాటు చేసే యోచన
- మహిళా స్వచ్ఛంద సంస్థలతో త్వరలో సమావేశం
- మేధోమథన సదస్సులో మంత్రి సీతక్క వెల్లడి

2లో..



## ఫీజులు కట్టనందుకు ఇంత దాష్టీకమా





- స్కూళ్లు పెట్టింది కేవలం ఫీజుల కోసమేనా
- ఢిల్లీలోని ప్రైవేట్ స్కూలుకు హైకోర్టు చివాట్లు

2లో..

**న్యూఢిల్లీ,జూన్5(నినాదం):**

ఫీజులు రాబట్టుకునేందుకు విద్యార్థుల పట్ల దాష్టీకం ప్రదర్శించిన ఓ స్కూల్‌కు ఢిల్లీ హైకోర్టుగా గట్టిగా చివాట్లు పెట్టింది. స్కూళ్లు ఉన్నవి కేవలం ఫీజులు వసూలు చేయడానికే కాదని, విద్యాబుద్ధులు కూడా నేర్పించాలని తెలిపింది. దేశ రాజధాని న్యూఢిల్లీలో ఓ ప్రైవేటు పాఠశాల యాజమాన్యం వ్యవహరించిన తీరుపై ఢిల్లీ హైకోర్టు ఆగ్రహం వ్యక్తం చేసింది.

## సామాన్యుల ప్రాణాలకు విలువ లేదా

- సామాన్యుడి ప్రాణం చాయ్‌కంటే చౌక
- వ్యాపారవేత్త హర్ష్ గోయెంకా పోస్ట్‌తో సర్వత్రా చర్చ

2లో..



- తొక్కిసలాట ఘటనపై ఆర్సీబీ వివారణ
- మృతుల కుటుంబాలకు పదిలక్షల చొప్పన పరిహారం

# మావోయిస్టులకు మరో భారీ ఎదురుదెబ్బ



దీంతో భద్రతా బలగాలు ఆ ప్రాంతానికి చేరుకుని కూంబింగ్ చేపట్టాయి. ఈ విషయాన్ని గమనించి భద్రతా బలగాలపైకి మావోయిస్టులు కాల్పులు జరిపారు. దీంతో భద్రతా బలగాలు ఎదురుకాల్పులకు దిగాయి. పశ్చిమ గోదావరి జిల్లా చింతలపూడి మండలం ప్రగడవరం ఆయన స్వగ్రామం. కాగా, ఈ ఘటనలో పలు ఆయుధాలను భద్రతా బలగాలు స్వాధీనం చేసుకున్నాయి. మావోయిస్టు అగ్రనాయకుడు నంబాల కేశవరావు ఎన్‌కౌంటర్ జరిగిన నెలరోజుల్లోపే ఆ పార్టీకి మరో భారీ ఎదురు దెబ్బ తగిలింది. బీజాపూర్ జిల్లాలో జరిగిన ఎన్‌కౌంటర్‌లో పార్టీ కేంద్ర కమిటీ సభ్యుడు తెంటు- లక్ష్మీ నరసింహాచలం మృతిచెందాడు. అతడు సుధాకర్‌గా పార్టీలో ప్రసిద్ధి చెందాడు. అతడికి గౌతమ్, ఆనంద్, చంటి బాలకృష్ణ రామరాజు, సోమన్న అనే మారు పేర్లు ఉన్నాయి. ఆయన స్వస్థలం ఏలూరు జిల్లా చింతలపూడి మండలం ప్రగడవరం. గత 40 ఏళ్లుగా మావోయిస్టు ఉద్యమంలో ఉన్న సుధాకర్‌పై రూ. కోటి రివార్డు ఉంది. 2004లో ప్రభుత్వంతో జరిగిన శాంతి చర్చల్లో ఆయన పాల్గొన్నారు. ఇంద్రావతి -టైగర్ రిజర్వ్‌లో మావోయిస్టు సీనియర్ నేతలు ఉన్నట్లు భద్రతా దళాలకు పక్కా సమాచారం అందడంతో.. డీఆర్‌జీ, ఎస్‌టీ-ఎఫ్ దళాలు ఆ ప్రాంతాన్ని దిగ్బంధించి తనిఖీలు మొదలుపెట్టాయి. ఈ క్రమంలో తెల్లవారుజామున దళాలు-మావోయిస్టుల మధ్య ఎదురుకాల్పులు మొదలయ్యాయి. ఈ ఆపరేషన్‌లో కేంద్ర కమిటీ సభ్యుడు సుధాకర్ నేలకొరిగినట్టు సమాచారం. బీజాపూర్ ఎస్పీ డాక్టర్ జితేంద్ర యాదవ్ ఈ ఎన్‌కౌంటర్‌ను ధ్రువీకరించారు. అయితే సుధాకర్ మృతికి సంబంధించి ఎటువంటి ప్రకటను ఆయన జారీ చేయలేదు. బీజాపూర్ అడవుల్లో సెర్చ్ ఆపరేషన్ ఇంకా కొనసాగుతోంది. మృతుల సంఖ్య పెరిగే అవకాశం ఉంది. ఎన్‌కౌంటర్ జరిగిన స్థలం నుంచి పెద్దమొత్తంలో ఆయుధాలను స్వాధీనం చేసుకొన్నారు. ఆరునెలల వ్యవధిలో మావోయిస్టు కేంద్ర కమిటీ-కి చెందిన ముగ్గురు నాయకులను దళాలు ఎన్‌కౌంటర్ చేయడం గమనార్హం. ఇక తెలంగాణ రాష్ట్ర కమిటీ సభ్యుడు, మావోయిస్ట్ పార్టీ మాజీ ప్రెస్ ఇన్‌ఛార్జి బండి ప్రకాశ్, స్పెషల్ జోన్ కమిటీ-సీనియర్ లీడర్ పాపారావు కూడా అక్కడే ఉన్నట్లు తమకు సమాచారం అందినట్లు- బస్తర్ ఐజీ పి.సుందర్ రాజు ప్రకటన జారీ చేశారు. ప్రకాశ్ మావోయిస్టుల నియామకాలు, ప్రచారం, దక్షిణ బస్తర్‌లో కార్యకలాపాలను పర్యవేక్షణ బాధ్యతలు నిర్వహిస్తున్నాడు. ఇతడిపై రూ.25 లక్షల రివార్డు ఉంది. ఇక పాపారావు గెరిల్లా యుద్ధతంత్ర నిపుణుడు. ఉచ్చులు పన్నడంలో దిట్టగా పేరుంది. చాలా ఐఈడీ ఇతర దాడుల్లో అతడు మోస్ట్‌వాంటెడ్‌గా ఉన్నాడు. అతడిపై రూ.20లక్షల రివార్డు ఉంది. వీరిద్దరికి సంబంధించిన సమాచారం వెల్లడి కాలేదు. కేవలం మూడు వారాల వ్యవధిలో అగ్రనేతలను భద్రతా బలగాలు మట్టుబెట్టాయి. వచ్చే ఏడాది మార్చి నాటికి దేశంలో మావోయిస్టులను నిర్మూలించేందుకు ఆపరేషన్ కగార్ పేరుతో కేంద్రం వ్యూహాత్మకంగా అడుగులు వేస్తోంది. అందులో భాగంగా చత్తీస్‌గఢ్‌లో జరిగిన పలు ఎన్‌కౌంటర్‌లలో ఇప్పటికే వందలాది మంది మావోయిస్టులు మృతిచెందారు. అలాగే ప్రభుత్వం ఎదుట మరికొంతమంది మావోలు లొంగిపోయారు. మరోవైపు ఇంకొంతమంది మావోయిస్టులను పోలీసులు అరెస్ట్ చేశారు.

## కొండగట్టు వద్ద రోడ్డు ప్రమాదం

పెళ్లి బృందం నాందేడ్ నుంచి హుజూరాబాద్‌కు వెళ్తుండగా ఈ ప్రమాదం చోటుచేసుకుంది. ఈ ప్రమాదంలో మూడునెలల చిన్నారి మరణించగా, వరుడు తీవ్రంగా గాయపడ్డాడు. నాందేడ్‌కు చెందిన పెండ్లి బృందం హుజూరాబాద్‌కు కారులో వెళ్తున్నది. అందులో వరుడితోపాటు మరికొందరు ఉన్నారు. ఈ క్రమంలో గురువారం ఉదయం 4 గంటల సమయంలో కొండగట్టు పంచముఖ ఆంజనేయ స్వామి రోడ్డు సమీపంలో ఓ మామిడికాయల లోడుతో వెళ్తున్న డీసీఎం.. కారును ఢీకొట్టింది. ప్రమాదం ధాటికి కారు ముందు భాగంగా నుజ్జునుజ్జు అయింది. దీంతో అందులో ఉన్న పెండ్లికొడుకుతోసహా ఆరుగురు తీవ్రంగా గాయపడ్డారు. మూడు నెలల బాలుడు రుద్ర అక్కడికక్కడే మృతిచెందారు. సమాచారం అందుకున్న పోలీసులు ఘటనా స్థలానికి చేరుకుని క్షతగాత్రులను దవాఖానకు తరలించారు. ప్రమాదం నేపథ్యంలో వివాహం నిలిచిపోయింది. ఈ ఘటనపై కేసు నమోదుచేసిన పోలీసులు దర్యాప్తు చేస్తున్నారు.

## పోలీసుల టార్చర్ కారణంగా యువకుడు మృతి

పోలీసుల టార్చర్ కారణంగా యువకుడు మరణించాడంటూ మీడియాలో వచ్చిన కథనాలను ఎన్‌హెచ్‌ఆర్సీ పరిగణలోకి తీసుకుంది. ఈ వ్యవహారాన్ని సుమోటోగా తీసుకున్న జాతీయ మానవ హక్కుల సంఘం.. ప్రభుత్వానికి నోటీ-సులు జారీ చేసింది.అలాగే ఈ ఘటనకు సంబంధించి తెలంగాణ డీజీపీకి కూడా ఎన్‌హెచ్‌ఆర్సీ నోటీ-సులు పంపింది. దీనిపై రెండు వారాల్లోగా వివరణాత్మక నివేదిక ఇవ్వాలని కోరింది. మీడియా కథనాల్లో విషయాలు నిజమైతే, బాధితుడి మానవ హక్కులను తీవ్రంగా ఉల్లంఘించినట్లు-గా భావించాల్సి వస్తుందని కమిషన్ పేర్కొంది.

## పర్యావరణహితంగా హైదరాబాద్




ప్రజలు ఇది తమ నగరం అని గుర్తించి ముందుకు సాగాలన్నారు. హైదరాబాద్ నగరం అభివృద్ధి చెందడానికి జరగాల్సిన పని చాలా ఉంది. సాగునీరు, తాగునీరు, అటవీ సంపద, పట్టణాభివృద్ధి, పరిశ్రమల్లో ప్రభుత్వం చర్యలు తీసుకుంటోంది. దేశంలోనే హైదరాబాద్ ఉత్తమ నగరంగా ఉందని పలు నివేదికలు వెల్లడిస్తున్నాయి. ఇతర నగరాలతో పోల్చితే హైదరాబాద్ బాగానే ఉంది. ప్రపంచంతో పోల్చితే విశ్వనగరం కావాలంటే అనేక చర్య తీసుకోవాల్సి ఉందన్నారు. నగరంలో పచ్చదనం కోసం చెట్లను నాటి కాపాడాలని అన్నారు.

## ప్రకృతిని కాపాడుకుంటేనే మనుగడ

సహజ వనరుల సంరక్షణకు ప్రతిసారీ ప్రభుత్వం కట్టు-బడి ఉంటుందని, రాబోయే తరాల కోసం ఈ వనరులను నిలుపుదల చేయాల్సిన బాధ్యత మనందరిపైన ఉందన్నారు. ఈ సందర్భంగా అటవీ, పర్యావరణ, దేవాదాయ శాఖ మంత్రి కొండా సురేఖ కూడా ఓ ప్రకటనను విడుదల చేశారు. చెట్లను పెంచాలి, ప్లాస్టిక్ వాడకాన్ని తగ్గించాలి. మన ఆరోగ్యం కోసం కాదు, మన భవిష్యత్ తరాల భద్రత కోసమూ పర్యావరణాన్ని కాపాడాలని అంటూ ఆమె పిలుపునిచ్చారు. వర్షాకాలం ప్రారంభమవుతున్న వేళ, రాష్ట్రవ్యాప్తంగా విస్తృతంగా వన మహోత్సవం నిర్వహించేందుకు ప్రభుత్వం సిద్ధమవుతోంది. గత ఏడాది అనుభవాల నేపథ్యంలో, ఈసారి మరింత విస్తృతంగా చెట్ల నాటే కార్యక్రమాలను చేపట్టేందుకు మంత్రి సురేఖ అధికారులకు స్పష్టమైన మార్గనిర్దేశం చేశారు.

## ఫీజులు కట్టనందుకు ఇంత దాష్టీకమా




ఫీజు వసూలు విషయంలో యాజమాన్యం విద్యార్థుల పట్ల ప్రవర్తించిన తీరుపై అసహనం వ్యక్తం చేసింది. డబ్బు కోసం బహిరంగంగా విద్యార్థులను అవమానించడం సరికాదని పేర్కొంది. ద్వారకాలోని ఓ ప్రైవేటు పాఠశాల యాజమాన్యం 30మందికి పైగా విద్యార్థుల పట్ల దారుణంగా ప్రవర్తించింది. వారి తల్లి దండ్రులు సమయానికి ఫీజు చెల్లించడంలో విఫలమయ్యారనే కారణంతో బహిరంగంగా వారిని అవమానించింది. విద్యార్థులను స్కూల్ జాబితాలో నుంచి తొలగించింది. వారిని స్కూల్‌కి రాకుండా చేసింది. అందుకోసం సిబ్బందిని కూడా నియమించింది. దీనిపై కొందరు న్యాయస్థానాన్ని ఆశ్రయించారు. ఈ పిటిషన్‌పై విచారణ జరిపిన హైకోర్టు.. పాఠశాల యజమాన్య చర్యపై అసహనం వ్యక్తం చేసింది. కేవలం డబ్బు కోసం విద్యార్థుల పట్ల ఈ విధంగా ప్రవర్తించడం సరికాదు. ఫీజు కోసం వారిని బలవంతం చేయడం, బెదిరించడం ఆమోదయోగ్యం కాదు. అలా చేయడం ద్వారా విద్యార్థిని మానసికంగా వేధించడమే అవుతుంది. పాఠశాలలు వాణిజ్య సంస్థల్లా ప్రవర్తించకూడదు. విద్యార్థులను లోనికి రానివ్వకుండా చేయడం విద్యా సంస్థల ప్రాథమిక ధర్మానికి విరుద్ధం అని వ్యాఖ్యానించింది. డబ్బు అర్జించడమే లక్ష్యంగా పాఠశాలలు నెలకొల్పలేదు. విద్యార్థులకు చదువుతో పాటు విలువలు కూడా నేర్పించడం దాని ప్రధాన విధి. పాఠశాలలకు ఫీజుల చెల్లింపునకు సంబంధించి కోర్టు జారీ చేసిన ఆదేశాలు తల్లిదండ్రులు తప్పక పాటించాల్సి ఉంటుందని న్యాయస్థానం పేర్కొంది.

## ఆదర్శంగా తెలంగాణ అభివృద్ధి

### రైతులకు అండగా రేవంత్ సర్కార్

కామారెడ్డి :
ముఖ్యమంత్రి రేంవత్ రెడ్డి అమలు చేస్తున్న అభివృద్ధి, సంక్షేమ పథకాలతో తెలంగాణ దేశానికే ఆదర్శంగా నిలిచిందని ప్రభుత్వం సలహాదారు, మాజీమంత్రి షబ్బీర్ అలీ అన్నారు. తెలంగాన అభివృద్ధి ఇప్పుడు దేశానికి ఆదర్శంగా నిలిచిందన్నారు. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ పనితీరు దేశానికి ఆదర్శమని, ఇతర రాష్ట్రాల వారు తెలంగాణను ఆధ్యయనం చేస్తున్నారని తెలిపారు. తెలంగాణలో అందిస్తున్న పథకాలు, ప్రధాని మోదీ సొంత రాష్ట్రం గుజరాత్‌లో ఎందుకు లేవో సమాధానం చెప్పాలన్నారు. గాలి మాటలు చెప్పే వారికి గట్టి సమాధానం ఇవ్వాలని అన్నారు. ప్రజలు ఆలోచించి.. మంచి పనిచేసే వారికి మద్దతుగా నిలవాలని విజ్ఞప్తి చేశారు. ఇప్పుడు రాష్ట్రంలో నీటి, కరెంట్ కొరత లేదని స్పష్టం చేశారు. రైతు లేనిదే రాజ్యం లేదని, రైతు పంట పండిస్తేనే కడుపునిండా తిని బతుకుతామని, అలాంటి రైతును కాపాడుకోవాలన్నదే సీఎం రేవంత్ రెడ్డి సంకల్పమని షబ్బీర్ అలీ అన్నారు. సాగునీరు, ఉచిత కరెంటు, పంట పెట్టుబడి సాయం, ధాన్యం కొనుగోలు కేంద్రాలతో మద్దతు ధర అందిస్తున్నది తెలంగాణ ప్రభుత్వమని, రైతు సంక్షేమం కోసం కృషి చేస్తున్న ఏకైక సీఎం రేవంత్ వివరించారు. రైతులు పండిరచిన ధాన్యం కొనుగోలుకు ఇబ్బంది లేకుండా చర్యలు తీసుకున్నారని రైతులను బతికించాలనే ఉద్దేశంతో పూర్తిస్థాయిలో ధాన్యాన్ని కొనుగోలు చేసి ఆదుకున్నారని కొనియాడారు.

## మంత్రి కొండా సురేఖకు స్వల్ప అస్వస్థత

హైదరాబాద్ :
తెలంగాణ దేవాదాయశ్శాఖ మంత్రి కొండా సురేఖ గురువారం స్వల్ప అస్వస్థతకు గురయ్యారు. సచివాలయంలో మంత్రి కళ్లు తిరిగి పడిపోయారు. ఉదయం నుంచి ఆహారం తీసుకోకపోవడంతో ఆమె పడిపోయారు. ఏమి తినకపోవడంతోనే మంత్రికి షుగర్ లెవెల్స్ పెరిగాయి. వెంటనే మంత్రి సురేఖ వ్యక్తిగత సిబ్బంది అప్రమత్తమయ్యారు. మంత్రి సురేఖకు వ్యక్తిగత సిబ్బంది ఆహారం తెచ్చిఇచ్చారు. ఆహారం తీసుకోవడంతో మళ్లీ తేరుకున్నారు కొండా సురేఖ. కేబినేట్ మావేశానికి వెళుతుండగా ఈ ఘటన జరిగింది. గురువారం ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి అధ్యక్షతన కేబినెట్ సమావేశం జరుగనుంది. ఈ సమావేశంలో పాల్గొనడానికి మంత్రులు వచ్చారు. ఈ క్రమంలోనే కొండా సురేఖ అస్వస్థతకు గురయ్యారు. సచివాలయంలో అస్వస్థతకు గురైన మంత్రి కొండా సురేఖను ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి, మంత్రులు పరామర్శించారు. ఆమె ఆరోగ్యపరిస్థితిపై సీఎం, మంత్రులు వివరాలు అడిగి తెలుసుకున్నారు. అనంతరం సచివాలయంలో కేబినెట్ సమావేశం ప్రారంభమైంది.

## వియత్నాంలో వేగంగా బైకు నడుపుతూ గోడకు ఢీ

### ప్రమాదంలో ఆసిఫాబాద్ మెడికల్ విద్యార్థి మృతి
### విద్యార్థి కుటుంబాన్ని పరామర్శించిన ఎమ్మెల్యే

ఆదిలాబాద్ :



వియత్నాంలోని కాన్‌థో నగరంలో జరిగిన ఓ ప్రమాదంలో తెలంగాణకు చెందిన విద్యార్థి మృతిచెందాడు. మృతుడిని కొమరంభీం ఆసిఫాబాద్ జిల్లాకు చెందిన అర్షిద్ అశ్రిత్‌గా అక్కడి అధికారులు గుర్తించారు. అర్షిద్ అక్కడ ఎంబీబీఎస్ మూడవ సంవత్సరం చదువుతున్నాడు. బుధవారం జరిగిన ఈ ప్రమాదంలో అర్షిద్ నడిపిన బైకు వేగంగా రావడంతో అది అదుపుతప్పి గోడను ఢీకొట్టింది. ఈ ప్రమాద సమయంలో అతనితోపాటు ఉన్న అతని స్నేహితుడు తీవ్రంగా గాయపడ్డాడు. బైక్ వేగంగా వెళుతుందని, అదుపు తప్పి నేరుగా గోడను ఢీకొనడంతో ఇద్దరూ పైకి ఎగిరిపడిన దృశ్యాలు దగ్గరలోని సిసిటివీ కెమెరాలో రికార్డయ్యాయి. ఇందుకు సంబంధించి వీడియో నెట్టింట వైరల్ అయ్యింది. ఈ వీడియోలో మొదట ఓ ప్రశాంతంగా ఉన్న వీధి కనిపిస్తుంది. అలా ఉన్న సమయంలో రోడ్డుపై వేగంగా వచ్చిన ఓ బైకు గోడను చాలా గట్టిగా గుద్దుతుంది. ఢీకొట్టే వేగం ఎంతగా ఉందో స్పష్టంగా కనిపిస్తోంది. ఎందుకంటే, ఢీ కొట్టిన తర్వాత ఇద్దరూ గాల్లోకి ఎగిరిపోతూ కనిపించారు. ఇకపోతే మృతి చెందిన అర్షిద్ తల్లిదండ్రులు అర్జున్, ప్రతిమలు ఆసిఫాబాద్‌లో బట్టల వ్యాపారం నిర్వహిస్తున్నారు. వారి కుటుంబంలో ఈ ఘటన తీవ్ర విషాదాన్ని నింపింది. ఈ విషాదకర సంఘటనపై స్థానిక ఎమ్మెల్యే డాక్టర్ హరీష్ బాబు స్పందించారు. మృతుడి ఇంటికి వెళ్లి కుటుంబానికి సంతాపం తెలియజేశారు. కేంద్రమంత్రి కిషన్ రెడ్డితో ఫోన్‌లో మాట్లాడి మృతదేహాన్ని ఇండియాకు రప్పించే పక్రియ వేగంగా జరగాలంటూ విజ్ఞప్తి చేశారు.

## ఎమ్మెల్యే మాగంటి గోపీనాథ్‌కు సీరియస్

### హుటాహుటిని ఎఐజి ఆస్పత్రికి తరలింపు
### ఆస్పత్రికి వెళ్లి పరిస్థితిని తెలుసుకున్న హరీష్ రావు

హైదరాబాద్ :
హైదరాబాద్ నగరంలోని జూబ్లీహిల్స్ భారాస ఎమ్మెల్యే మాగంటి గోపీనాథ్ తీవ్ర అస్వస్థతకు గురయ్యారు. దీంతో ఆయన్ను వెంటనే గచ్చిబౌలిలోని ఏఐజీ ఆసుపత్రికి తరలించారు. గుండె సంబంధిత సమస్యతో అస్వస్థతకు గురైనట్టు గుర్తించిన వైద్యులు చికిత్స అందిస్తున్నారు. ప్రస్తుతం ఆయన పరిస్థితి ఆందోళనకంగా ఉన్నట్టు సమాచారం. మాజీ మంత్రి హరీశ్‌రావు, పలువురు భారాస నేతలు ఏఐజీ ఆసుపత్రికి చేరుకుని గోపీనాథ్ ఆరోగ్యపరిస్థితి తెలుసుకున్నారు. ప్రస్తుతం ఆయనకు ఐసీయూలో చికిత్స కొనసాగుతోందని హరీశ్‌రావు తెలిపారు. ప్రస్తుతం మాగంటి ఆరోగ్య పరిస్థితి అత్యంత విషమంగా ఉన్నట్లు- సమాచారం. ఏఐజీ ఆస్పత్రి వర్గాలు హెల్త్ బులిటెన్ విడుదల చేయనున్నట్లు తెలుస్తోంది. ఎమ్మెల్యే మాగంటి గోపీనాథ్ తీవ్ర అస్వస్థతతో ఆస్పత్రి పాలయ్యారని తెలియటంతో మాజీ మంత్రి హరీష్ రావుతో పాటు- పలువురు బీఆర్ఎస్ నేతలు ఆస్పత్రి వద్దకు చేరుకున్నారు. మాగంటి ఆరోగ్య పరిస్థితి గురించి డాక్టర్లను అడిగి తెలుసుకున్నారు. అనంతరం మాగంటి గోపీనాథ్ ఆరోగ్య పరిస్థితిపై హరీష్ రావు స్పందించారు. ఆయన మాట్లాడుతూ.. 'ఎమ్మెల్యే మాగంటి ఐసీయూలో ఉన్నారు. ఆయనకు చికిత్స కొనసాగుతోందని తెలిపారు.

# చెత్త, ముళ్ల పొదల్లో పసికందులను పడేయడం దారుణం

హైదరాబాద్, నినాదం:



త్వరలో మహిళల హక్కుల మీద పనిచేసే స్వచ్ఛంద సంస్థలతో సమావేశం నిర్వహించి మహిళ భద్రత కోసం పటిష్ట విధానాలను రూపొందిస్తామని మంత్రి సీతక్క తెలిపారు. చాలా చోట్ల ముళ్ళ పొదల్లో, చెత్తకుప్పల్లో అప్పుడే పుట్టిన బిడ్డలను వదిలేసి వెళుతున్నారని.. చీమలు, కుక్కలు, చెత్త, ముండ్ల మధ్య శిశువుల ప్రాణాలు పోతున్నాయన్నారు. దీన్ని నివారించేందుకు వీలున్న చోట ఊయలలను ఏర్పాటు చేస్తామన్నారు. బిడ్డలను పారేయకుండా.. ఆ ఊయలలో వదిలేస్తే వారి బాధ్యతను తామే స్వీకరిస్తామని అన్నారు. మహిళా శిశు సంక్షేమం కోసం ఎన్నో కొత్త ఆలోచనలకు మేధో మధన సదస్సు ప్రాణం పోసిందని మహిళా శిశు సంక్షేమ శాఖ మంత్రి సీతక్క అన్నారు. రెండు రోజుల పాటు- జరిగిన మేధో మధన సదస్సు ముగింపు సభలో మంత్రి పాల్గొని ప్రసంగించారు. మేధో మధన సదస్సు విజయవంతం అయ్యిందని.. ప్రతీ మూడు నెలలకు ఒకసారి ఇలాంటి సదస్సులు నిర్వహిస్తామని తెలిపారు. జిల్లాల్లో ఇలాంటి సదస్సులు నిర్వహించడం ద్వారా అనుకున్న లక్ష్యాలను చేరుకోవచ్చన్నారు. ఈ సదస్సులో మహిళా శిశు సంక్షేమంపై పనిచేస్తున్న స్వచ్ఛంద సంస్థలు, మేధావులు తమ విలువైన సలహాలు ఇచ్చారని అన్నారు. తెలంగాణ ఏర్పాటై 10 సంవత్సరాలైనా ఇప్పటికీ బాల్య వివాహ నిరోధక చట్ట రూల్స్‌ను అడాప్ట్ చేసుకోకపోవడం బాధాకరమన్నారు. త్వరలో రూల్స్‌ను అడాప్ట్ చేసుకుంటామని ప్రకటించారు. మహిళా శిశు సంక్షేమం కోసం నిపుణులతో ఒక అడ్వైజరీ కమిటీ నియమిస్తామని చెప్పారు. వారి సలహాలు సూచనలతో శాఖ ద్వారా అందుతున్న సేవలను మరింత పటిష్టపరుస్తామని వెల్లడిరచారు. బాలికల రక్షణ కోసం బాలికలతో స్నేహ కమిటీలను ఏర్పాటు చేస్తామనన్నారు. స్వీయ రక్షణ టీంలుగా స్నేహ కమిటీలు పనిచేస్తాయని చెప్పుకొచ్చారు. అంగన్వాడీ టీచర్ల ద్వారా అమ్మాయిలకు గుడ్ టచ్, బ్యాడ్ టచ్ అవగాహన కల్పిస్తామన్నారు. మహిళ, బాలికల భద్రత మీద పనిచేసే స్వచ్ఛంద సంస్థలను గుర్తించి అంగన్వాడీలను వారితో అనుసంధానం చేస్తామని అన్నారు. బాల్య వివాహాల పట్ల ప్రజలకు అవగాహన కల్పించాలని అన్నారు. గ్రామ సభల్లో, ఇతర ప్రభుత్వ కార్యక్రమాల్లో బాల్య వివాహల వల్ల జరిగే నష్టాలపై ప్రజలకు అవగాహన కల్పించాలని మంత్రి తెలిపారు. ఐసీడీఎస్ పథకాలకు తెలంగాణ ప్రాంతంలోనే బీజం పడిరదన్నారు.1972లో మహబూబ్‌నగర్‌లో ఫ్రీడమ్ ఫైటర్ దుర్గాబాయి దేశ్‌ముఖ్ ఐసీడీఎస్ ప్రారంభించారని అన్నారు. ఆ అనుభవాల ఆధారంగానే దేశవ్యాప్తంగా ఇందిరా గాంధీ ఐసీడీఎస్ స్కీంను విస్తరింపజేశారని తెలిపారు. అంగన్వాడీ సేవలకు ఆరాధ్యులుగా దుర్గాబాయి దేశ్‌ముఖ్, ఇందిరా గాంధీ నిలిచారని చెప్పుకొచ్చారు. వారి ఆదర్శంగా అంగన్వాడీ సేవలను ప్రతి ఇంటికి చేర్చాలన్నారు. ఈ ఏడాది వేయి అంగన్వాడీ కేంద్రాలకు సొంత భవనాలను నిర్మించి ఇస్తామని వెల్లడిరచారు. జిల్లా కలెక్టర్లతో సమన్వయం చేసి స్థలాలను గుర్తించాలని ఆదేశించారు. అంగన్వాడీ గదుల్లోనే దేశ భవిష్యత్తు ఉందని.. కాబట్టి దేశ భవిష్యత్తును లిఖించేది అంగన్వాడీ సిబ్బంది అని తెలిపారు. కరీంనగర్‌లో ప్రతీ శుక్రవారం అంగన్వాడీ సిబ్బంది గ్రామస్తులతో సమావేశాలు నిర్వహిస్తున్నారన్నారు. అదే విధంగా అన్ని జిల్లాల్లో అమలు చేయాలని ఆదేశించారు. అంగన్వాడీ కేంద్రాల్లో పిల్లల అడ్మిషన్లను , హాజరును పెంచాలని మంత్రి ఆదేశించారు. ఆకాశాన్ని చీల్చుకొని అమ్మాయిలు అంతరిక్షానికి వెళ్లినా భూమి మీద కొన్నిసార్లు రక్షణ కరువవుతుందన్నారు. అందుకే అమ్మాయిల స్వీయ రక్షణ కోసం బాలికా రక్షక టీంలను ఏర్పాటు చేస్తామన్నారు. అమ్మాయిలను వేధిస్తే సంఘ బహిష్కరణకు గురవుతారని హెచ్చరించారు. అమ్మాయిలను ముట్టుకుంటే కఠిన శిక్షలు తప్పవన్నారు. అమ్మాయిల పట్ల చెడుగా ప్రవర్తిస్తే ఇలాంటి శిక్షలు అనుభవించాల్సి వస్తుందో అబ్బాయిలకు అవగాహన కల్పించాలని మంత్రి సీతక్క వెల్లడించారు.

# పాక్ ఉగ్రవాద చర్యలను అంతటా ఎండగట్టాం

న్యూఢిల్లీ, నినాదం:



ఆపరేషన్ సిందూర్ పరిణామాలు, పాకిస్థాన్ ఉగ్రవాదాన్ని పెంచి పోషిస్తున్న తీరును ఖతార్, సౌత్ ఆఫ్రికా, ఈజిప్ట్, ఐటోపియాలోని ప్రతినిధులకు వివరించామని తెలుగుదేశం పార్లమెంటరీ పార్టీ నేత లావు శ్రీకృష్ణదేవరాయలు తెలిపారు. తాము నాలుగు దేశాలు వెళ్లామని లావు శ్రీకృష్ణదేవరాయలు అన్నారు. వారి నుంచి అపూర్వ స్పందన వచ్చిందని పేర్కొన్నారు. వివిధ దేశాల్లోని మాజీ ప్రధానమంత్రులు, డిప్యూటీ- స్పీకర్లను కలిసి వివరించామని తెలిపారు. తాము కలిసిన ప్రతి దగ్గర భారతదేశం ఎందుకు ఆపరేషన్ సిందూర్ నిర్వహించిందనే విషయం గురించి వివరించామని అన్నారు. సామాన్యులకు ఎలాంటి నష్టం జరగకుండా ఉగ్రవాదుల స్థావరాలను ఎలా టార్గెట్ చేశామనేది వివరించామని లావు శ్రీకృష్ణదేవరాయలు తెలిపారు. ప్రధానమంత్రి నరంద్రమోదీ, విదేశాంగ శాఖ మంత్రి జయశంకర్, కేంద్రమంత్రి కిరణ్ రిజుజు సూచనమేరకు 7 పార్లమెంట్ బృందాలతో కూడిన ఎంపీలందరం 35 దేశాల్లో పర్యటించామని శ్రీకృష్ణదేవరాయలు వెల్లడిరచారు. శుక్రవారం మధ్యాహ్నం 3 గంటలకు కేంద్ర విదేశాంగ శాఖ మంత్రి జై శంకర్‌తో భేటీ అవుతామని తెలిపారు. విదేశీ పర్యటన అంశాలను వివరిస్తామని చెప్పారు. ఏ దేశానికి వెళ్లినా పాకిస్థాన్ టెర్రరిజాన్ని పెంచి పోషిస్తున్న అంశాన్ని చెబుతున్నారని లావు శ్రీకృష్ణదేవరాయలు అన్నారు. భారతదేశం ఎప్పుడూ శాంతిని మాత్రమే కోరుకుందని వివరించారు. ఉగ్రవాదుల స్థావరాలు ధ్వంసం చేశామని చెప్పుకొచ్చారు. పాకిస్థాన్ న్యూక్లియర్ పేరుతో బ్లాక్‌మెయిల్ చేసేలా ప్రయత్నం చేస్తే దానికి భయపడేదిలేదని తాము చెప్పామని అన్నారు. టెర్రరిజానికి వ్యతిరేకంగా ఆయా దేశాలు ముందుకెళ్లాలని సూచించామని చెప్పారు. టెర్రరిజాన్ని పెంచి పోషిస్తున్న పాకిస్థాన్ తీరును ఎండగట్టామని లావు శ్రీకృష్ణదేవరాయలు అన్నారు. పాకిస్థాన్‌కు ప్రపంచ దేశాల నుంచి ఆర్థిక సహాయం అందకుండా చూడాలని కోరాం, వారిచ్చే నిధుల ద్వారా పాకిస్థాన్ ఉగ్రవాదాన్ని పెంచి పోషిస్తోందని చెప్పుకొచ్చారు. విదేశాలకు వెళ్లే బృందాల్లో తప్పకుండా టీడీపీ తరపున వెళ్లాలని సూచించిన సీఎం చంద్రబాబుకు ధన్యవాదాలు తెలిపారు. టెర్రరిజంపై భారత విధానం ఏంటో పలు దేశాల్లోని ప్రతినిధులకు వివరించామని లావు శ్రీకృష్ణదేవరాయలు పేర్కొన్నారు.

# సామాన్యుల ప్రాణాలకు విలువ లేదా

న్యూఢిల్లీ,జూన్5(నినాదం):



మనదేశంలో సామాన్యుల ప్రాణాలకు విలువ లేకుండా పోయిందని ప్రముఖ వ్యాపారవేత్త హర్ష్ గోయెంకా ఆందళన వ్యక్తం చేశారు.ఆర్సీబీ విజయోత్సవాల వేళ సంభవించిన తొక్కిసలాట ఘటన పెను విషాదాన్ని నింపింది. ఈ ప్రమాదానికి కర్ణాటక ప్రభుత్వం వైఫల్యమే కారణమంటూ విమర్శలు వ్యక్తమవుతున్నాయి. ఈ పరిణామాలపై ప్రముఖ వ్యాపారవేత్త హర్ష్ గోయెంకా చేసిన పోస్ట్ చర్చనీయాంశమైంది. గతంలో జరిగిన పలు తొక్కిసలాట ఘటనలను ప్రస్తావిస్తూ.. సామాన్యుడి ప్రాణాలకు విలువ లేదా అని ఆయన ప్రశ్నించారు. ఢిల్లీ రైల్వేస్టేషన్‌లో తొక్కిసలాట.. కుంభమేళాలో తొక్కిసలాట.. బెంగళూరులో తొక్కిసలాట.. ఈ ఘటనలో డజన్లకొద్దీ ప్రజలు ప్రాణాలు కోల్పోయారు. కానీ, ఇంతవరకూ ఎవరూ బాధ్యత తీసుకోలేదు. రాజీనామాలు చేయలేదు. పాఠాలు నేర్చుకోలేదు. మన దేశంలో సామాన్యుడి ప్రాణాలు అమూల్యమైనవి కావా? అంత విలువ లేదా? వారి ప్రాణం విలువ కప్ చాయ్ కంటే చౌకగా మారింది. ఇలాంటి ఘటనల తర్వాత అంతా యథావిధిగానే ఉంటోంది. ఏమీ మారట్లేదని గోయెంకా తన పోస్ట్‌లో రాసుకొచ్చారు. హృదయం ముక్కలైన ఎమోజీని జత చేశారు. ఈ పోస్ట్ ప్రస్తుతం నెట్టింట చర్చకు దారితీసింది. దీనిపై పలువురు నెటిజన్లు భిన్నాభిప్రాయాలు వ్యక్తంచేస్తున్నారు. ఇది చాలా దురదృష్టకర ఘటన. నిర్వాహకులు బాధ్యత తీసుకోవాలి. అయితే, అంతకంటే ముందు సామాన్యులు కూడా బాధ్యతగా వ్యవహరించాల్సిన అవసరం ఉందని కొందరు రాసుకొచ్చారు. సామాన్యుల భద్రతపై నిర్లక్ష్యంగా వ్యవహరించడం తగదని మరికొందరు అభిప్రాయపడ్డారు. బెంగళూరు తొక్కిసలాటలో మొత్తం 11 మంది ప్రాణాలు కోల్పోయిన సంగతి తెలిసిందే. సుదీర్ఘ నిరీక్షణ తర్వాత బెంగళూరు జట్టు ఐపీఎల్ కప్‌ను సొంతం చేసుకోవడంతో చిన్నస్వామి స్టేడియానికి అభిమానులు పో-టె-త్తారు. అంచనాకు మించి జనం రావడంతో వారిని నియంత్రించడం పోలీసుల వల్ల కాలేదు. అదే సమయంలో వర్షం కురవడంతో తొక్కిసలాట మొదలై పలువురు మృత్యువాత పడినట్లు పోలీసులు తెలిపారు.

## తొక్కిసలాట ఘటనపై ఆర్సీబి విచారం

బెంగళూరు తొక్కిసలాట ఘటనలో మృతుల కుటుంబాలకు రాయల్ ఛాలెంజర్స్ బెంగళూరు పరిహారం ప్రకటించింది. ఈ ఘటనపై తీవ్ర విచారం వ్యక్తం చేసిన ఆర్సిబి.. రూ.10 లక్షల చొప్పున పరిహారం అందజేయనున్నట్లు వెల్లడిరచింది. కాగా, 18ఏళ్ల తర్వాత తొలిసారి ఆర్సీబి జట్టు- కప్ గెలిచిన సందర్భంగా బెంగళూరులో నిన్న విక్టరీ పరేడ్ నిర్వహించారు. అయితే, అభిమానులు భారీగా తరలిరావడంతో చిన్నస్వామి స్టేడియం వద్ద తొక్కిసలాట జరిగింది. ఈ ఘటనలో 11 మంది ప్రాణాలు కోల్పోగా.. మరో 50 మందికి పైగా గాయపడ్డారు. మరణించినవారిలో ఓ పాపతోపాటు మహిళ కూడా ఉంది. దీంతో ఆర్సీబి విజయోత్సవం తీవ్ర విషాదాన్ని నింపింది.

# మన్మోహన్ సింగ్ ఎర్త్ సైన్సెస్‌కు కేబినేట్ ఆమోదం

- కొత్తగూడెం ఎర్త్ సైన్సెస్ యూనివర్సిటీకి మన్మోహన్ సింగ్ పేరు
- ముఖ్యమంత్రి రేవంత్‌కు మంత్రి తుమ్మల ధన్యవాదాలు
- ప్రపంచ స్థాయిలో మారుమోగునున్న ఉమ్మడి ఖమ్మం జిల్లా ఖ్యాతి
- ఆనందోత్సవాల్లో ఉమ్మడి ఖమ్మం జిల్లా ప్రజలు







**భద్రాద్రి కొత్తగూడెం ప్రతినిధి (నినాదం) :** భద్రాద్రి కొత్తగూడెం ఎర్త్ సైన్సెస్ విశ్వవిద్యాలయానికి మన్మోహన్ సింగ్ ఎర్త్ సైన్సెస్ యూనివర్సిటీగా నామకరణం చేస్తూ తెలంగాణ మంత్రిమండలి ఆమోదం తెలిపింది. ఈ మేరకు గురువారం ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అధ్యక్షతన జరిగిన క్యాబినెట్ సమావేశంలో ప్రభుత్వం కీలక నిర్ణయం తీసుకుంది. ఇప్పటికే కాంగ్రెస్ సర్కారు మైనింగ్ కళాశాలను అప్‌గ్రేడ్ చేస్తూ యూనివర్సిటీగా మార్చింది. ఇపుడు మరో ముందడుగు వేసి యూనివర్సిటీకి ప్రముఖ ఆర్థిక వేత్త, భారత మాజీ ప్రధాని మన్మోహన్ సింగ్ పేరును ఖరారు చేసింది. క్యాబినెట్ నిర్ణయం పట్ల రాష్ట్ర వ్యవసాయశాఖ మాత్యులు తుమ్మల నాగేశ్వరరావు హర్షం వ్యక్తం చేశారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి, మంత్రిమండలి సభ్యులకు మంత్రి తుమ్మల నాగేశ్వరరావు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. సహజ వనరులు, మినరల్స్ ఉన్న భద్రాద్రి కొత్తగూడెం ఎర్త్ సైన్సెస్ విశ్వవిద్యాలయంకు భారత ప్రధాని పేరు నామకరణం చేయడంతో దేశవ్యాప్తంగా ప్రత్యేక గుర్తింపు లభించనుంది. దీంతో ఉమ్మడి ఖమ్మం జిల్లాతో పాటు రాష్ట్ర వ్యాప్తంగా ఆనందోత్సాహాలు వెల్లివిరుస్తున్నాయి.

**300 ఎకరాల్లో విశ్వవిద్యాలయం**

సింగరేణి స్కూల్ ఆఫ్ మైన్స్ దేశంలోనే ఎక్కడా లేనివిధంగా 300 ఎకరాల్లో విశ్వవిద్యాలయం రూపు దిద్దుకుంది. అత్యున్నత ప్రమాణాలతో వేలాది మందికి విద్య,ఉపాధి అవకాశాలకు కేంద్రంగా మారింది. ప్రస్తుతం ఈ మైనింగ్ కళాశాల మన్మోహన్ సింగ్ ఎర్త్ సైన్సెస్ విశ్వవిద్యాలయంగా రూపాంతరం చెందడంతో వేలాది మంది యువ శాస్త్రవేత్తలు ఇక్కడి నుంచే దేశ భవిష్యత్తుకు బాటలు వేయనున్నారు. నాగరికతతో పాటు పెరుగుతున్న జనాభా అవసరాలు తీర్చడంలో సహజ వనరులు కీలక పాత్ర పోషించనుంది. ఎర్త్ సైన్సెస్ విశ్వవిద్యాలయంలో వివిధ కోర్సులను అమలుతో జాతీయస్థాయిలో కార్యకలాపాలు విస్తరించే అవకాశం ఉంది. ప్రపంచంలోనే ఇలాంటి విశ్వవిద్యాలయం ఒక అమెరికాలో మాత్రమే ఉన్నది.

**యూనివర్సిటీలో అందించనున్న కోర్సులు..**

UG (B.Sc) ప్రోగ్రాంలో Geology, Environmental Science, Geophysics, Geochemistry, PG (M.Sc) ప్రోగ్రాంలో Geology, Environmental Science, Geophysics, Geochemistry, Ph.D ప్రోగ్రాంలో UGC నిబంధనల ప్రకారం కోర్సులను అందించడంతో పాటు ఇప్పటికే బి.టెక్ ప్రోగ్రాంలో ఉన్న Mining Engineering, Computer Science & Engineering, Electrical & Electronic Engineering, Electronics & Communication Engineering, Information Technology లలో ప్రతి కోర్సులో 60 సీట్ల చొప్పున మొత్తం 780 సీట్లతో విద్యనందించడం జరుగుతుంది.

**మంత్రి తుమ్మల కృషి....**

మైనింగ్ కళాశాలను విశ్వవిద్యాలయంగా మార్చడంలో మంత్రి తుమ్మల కృషి అపారం. అలాగే మన్మోహన్ సింగ్ పేరు నామకరణం చేయడం పట్ల మంత్రి తుమ్మల ఆనందం వ్యక్తం చేస్తున్నారు. అపర చాణిక్యుడిగా...అభివృద్ధి ప్రధాతగా, విజన్ కలిగిన నేతగా జిల్లాలో మంత్రి తుమ్మలకు ప్రత్యేక గుర్తింపు ఉంది. అభివృద్ధిలో పట్టు వదలని విక్రమార్కుడిలా పనిచేయడం ఆయన నైజం. ఉమ్మడి ఖమ్మం జిల్లాతో పాటు ఉమ్మడి రాష్ట్రంలో ప్రత్యేక గుర్తింపు, ప్రత్యేక వ్యవహార శైలి కలిగిన మంత్రి తుమ్మల అభివృద్ధికి తొలి ప్రాధాన్యతనిస్తూ అభివృద్ధి ప్రధాతగా పేరు ప్రఖ్యాతలు సంపాదించారు. ఏజెన్సీ ప్రాంతమైన భద్రాద్రి కొత్తగూడెం జిల్లా అభివృద్ధి కోసం అహర్నిశలు ఆయన శ్రమిస్తున్నారు. భద్రాద్రి కొత్తగూడెం మైనింగ్ కళాశాలను అప్గ్రేడ్ చేసి ఎర్త్ సైన్సెస్ విశ్వవిద్యాలయంగా మార్చడంలో కీలక భూమిక పోషించారు. భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ఖ్యాతిని దేశవ్యాప్తంగా చాటేలా విశ్వవిద్యాలయాన్ని ఏర్పాటుకు ముఖ్యమంత్రిని ఒప్పించి కృతకృత్యులయ్యారు.

**యువతకు ఉద్యోగం...**

భద్రాద్రి కొత్తగూడెం జిల్లాకు మహర్దశ పట్టనుంది. మైనింగ్ కళాశాలను ఎర్త్ సైన్సెస్ యూనివర్సిటీగా మంజూరు చేయడంతో ఈ ప్రాంత నిరుద్యోగ యువతీ యువకులకు ఉపాధి, ఉద్యోగ అవకాశాలు లభించనున్నాయి. వేలాదిమంది విద్యార్థుల ఉన్నత చదువులకు అవకాశాలు లభించడంతో పాటు శాస్త్రవేత్తలుగా తయారుచేసే అవకాశాలు ఉన్నాయి. ఎర్త్ సైన్సెస్ వర్సిటీతో జియో కెమిస్ట్రీ, జియో ఫిజిక్స్, ప్లానెట్రీ జియాలజీ, జియో మేరపాలజీ, స్ట్రక్చర్ జియాలజీ, ఖనిజ శాస్త్రం, పర్యావరణ భూగర్భ శాస్త్రం వంటి విభిన్న కోర్సులు అందుబాటులోకి రానున్నాయి.

**దేశ స్థాయిలో ఖ్యాతి...**

భద్రాద్రి కొత్తగూడెం ఎర్త్ సైన్సెస్ విద్యాలయానికి అన్ని వనరులు అవకాశాలతో పాటు దేశస్థాయిలో ప్రత్యేక గుర్తింపు లభించనుంది. భారత మాజీ ప్రధాని మన్మోహన్ సింగ్ పేరును ఖరారు చేయడంతో ప్రపంచవ్యాప్తంగా భద్రాద్రి కొత్తగూడెం పేరు మారు మ్రోగనుంది. కొత్తగూడెంలో బొగ్గుతో పాటు అన్ని సహజ వనరులు ఉన్నాయి. దక్షిణ భారతదేశంలో ఖనిజనిధిగా భద్రాద్రి కొత్తగూడెం జిల్లాకు పేరుంది. ఎర్త్ సైన్స్ విశ్వవిద్యాలయం ఏర్పాటుకు అన్ని అనుకూల వసతులు ఈ జిల్లాలో ఉన్నాయి. నేషనల్ హైవేకి సమీపంలో 300 ఎకరాల్లో ఎర్త్ సైన్సెస్ విశ్వవిద్యాలయం ఏర్పాటు చేస్తున్నారు. ఈ విశ్వవిద్యాలయానికి సమీపంలో మినీ స్టిల్ ప్లాంట్, నవభారత్ లిమిటెడ్ , ఫెరో ఎల్లాయి, ఫెర్రో మెగ్నీషియం, విద్యుత్ ప్లాంట్ ఉన్నాయి. విద్యుత్ ప్లాంట్లు కూడా మరో 300 మెగావాట్ల సామర్థ్యాన్ని పెంచేందుకు ప్రభుత్వం శ్రీకారం చుట్టింది. ఈ ప్రాంతానికి సమీపంలో ఐటీసీ పేపర్ బోర్డ్, హెవీ వాటర్ ప్లాంట్ ఉన్నాయి. ఈ ప్రాంతానికి 20 కిలోమీటర్ల దూరంలో విమానాశ్రయాన్ని ఏర్పాటుకు ప్రతిపాదనలు పంపారు. త్వరలో ఈ కల నెరవేరనుంది. రోడ్డు, రైలు రవాణా మార్గాలు ఈ ప్రాంతానికి అతి సమీపంలో ఉన్నాయి. 35 కిలోమీటర్ల దూరంలో గోదావరి నది ప్రవహిస్తుంది. దీనివల్ల భవిష్యత్తులో నీటి ఇబ్బందులు ఉండవు.



# పర్యావరణ పరిరక్షణ మన అందరి బాధ్యత

**కొమురం భీం ఆసిఫాబాద్ ప్రతినిధి, జూన్ 05 (నినాదం న్యూస్)** పర్యావరణ పరిరక్షణ మన అందరి బాధ్యత అని భాజపా జిల్లా అధ్యక్షులు ధోని శ్రీశైలం అన్నారు. ప్రపంచ పర్యావరణ దినోత్సవ సందర్భంగా ఆయన జిల్లా కేంద్రంలో మొక్కలు నాటారు. ప్రధానమంత్రి నరేంద్ర మోడీ 11 సంవత్సరాల పరిపాలన పై ఆయన కార్యకర్తలకు అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో జిల్లా కోఆర్డినేటర్ బండి రాజేందర్ గౌడ్, పర్యావరణ కోఆర్డినేటర్ కుంచాల విజయ్, ఆసిఫాబాద్ అసెంబ్లీ ఇన్చార్జి కొట్నాక విజయ్, భాజపా మండలాల అధ్యక్షులు, కన్వీనర్లు పాల్గొన్నారు.

**IN THE COURT OF THE HON'BLE PRL SENIOR CIVIL JUDGE MEDCHAL- MALKAJGIRI DISTRICT AT: MALKAJGIRI**

O.S. NO. 313 OF 2025

Between:
Smt. Radhakrishna Umavathi and others ...Plaintiffs

AND

1). The Tahsildar, Malkajgiri Mandal, Medchal-Malkajgiri District.
2). Whom so ever it may concern.
...Defendants

Whereas the plaintiffs herein have filed the above mentioned suit against the defendants, to declare the plaintiffs as legal heirs of Late Dakshina Murthy Vadivelu. The above mentioned sult i.e., O.S. No. 313 of 2025 is posted to 27-6-2025, for appearance of defendant No.2. If anybody is having any objection against the same may appear either in person or through their counsel with their defence-counter if any at 10.30 A.M on the above said date before the above mentioned Hon'ble court, falling which the sult will be heard and determined ex-parte.

**(BY THE ORDER OF THE COURT)**

V. Rajendran
ADVOCATE
H.No.30-1607/1, Surya Nagar Enclave, R.K.Puram. P.O., Secunderabad-56

**InCred Financial Services Limited**

InCred finance

నమోదిత కార్యాలయం: యూనిట్ నెం.1203, 12వ అంతస్తు, బి వింగ్, ది క్యాపిటల్, ప్లాట్ నెం. సి-70, జి బ్లాక్, బాంద్రా-కుర్లా కాంప్లెక్స్, బాంద్రా ఈస్ట్, ముంబయి-400051.

**మొత్తం బకాయి చెల్లించుట కోసం ప్రకటన**

పై వాటికి సంబంధించి, ఈ నోటీసు ప్రచురణ తేది నుండి రుణగ్రహీతలు/ సహ-రుణగ్రహీతలు వెంటనే బకాయి చెల్లించాల్సిందిగా ఇందుమూలంగా మరొక్కసారి తెలియజేయడమైనది. రుణగ్రహీతల ద్వారా ఇన్‌క్రెడ్ ఫైనాన్షియల్ సర్వీసెస్ లిమిటెడ్‌కు చెల్లించాల్సిన మొత్తం బకాయి రూ.56,14,003.65 లను దిగువ వివరించడమైనది. రుణగ్రహీత, తేది : 04.06.2025 నాటికి బకాయి ఉన్న మొత్తం వివరాలు మరియు రుణ మొత్తం తిరిగి చెల్లించు నిమిత్తం ఆఫర్ చేసిన సెక్యూరిటీ వివరాలు దిగువ ఇవ్వబడినది.

| రుణ ఒప్పంద నెం./ రుణగ్రహీత(ల)/ హామీదారు(ల) పేరు | రుణగ్రహీతలు మరియు సహ-రుణగ్రహీతలు చెల్లించాల్సిన బకాయి మొత్తం | రుణగ్రహీతలు మరియు సహ-రుణగ్రహీతలు నమోదిత చిరునామా |
|---|---|---|
| LXHYD20019-200579948 1. అఖిల్ కొనెగారి 2. విష్ణు వినయ్ మూర్తి కొనెగారి, 3. కళ్యాణి కొనెగారి | రావల్సిన బకాయి మొత్తం తేది : 04.06.2025 నాటికి రూ.56,14,003.65 (రూపాయలు యాభై ఆరు లక్షల పద్నాలుగు వేల మూడు మరియు పైసలు అరవై ఐదు మాత్రమే) లను ఇన్‌క్రెడ్ ఫైనాన్షియల్ సర్వీసెస్ లిమిటెడ్ కు రుణగ్రహీతలు మరియు సహ-రుణగ్రహీతలు చెల్లించాలి. | 1. 1-11-183/2/1 ఫ్లాట్ 602 శ్రీ సాయి క్రెసెంట్ టవర్స్ బేగు, శ్యామ్లాల్, షాఫర్స్ స్టాఫ్ దగ్గర, బేగంపేట, సికింద్రాబాద్, హైదరాబాద్, తెలంగాణ, (భారతదేశం) 500016. 2. 1-11-183/2/1 ఫ్లాట్ 602 శ్రీ సాయి క్రెసెంట్ టవర్స్ బేగు, శ్యామ్లాల్, షాఫర్స్ స్టాఫ్ దగ్గర, బేగంపేట, సికింద్రాబాద్, హైదరాబాద్, తెలంగాణ, (భారతదేశం) 500016. 3. 1-11-183/2/1 ఫ్లాట్ 602 శ్రీ సాయి క్రెసెంట్ టవర్స్ బేగు, శ్యామ్లాల్, షాఫర్స్ స్టాఫ్ దగ్గర, బేగంపేట, సికింద్రాబాద్, హైదరాబాద్, తెలంగాణ, (భారతదేశం) - 500016. |

పైన తెలిపిన రుణగ్రహీతలు పైన తెలిపిన విధంగా **Incred Financial Services Ltd (IFSL)** కు చెల్లించడంలో విఫలమైతే పైన తెలిపిన పార్టీల యొక్క పూర్తి నష్టపూచి, వ్యయం మరియు పర్యవసానాలకు లోబడి తగిన చట్టబద్ద సివిల్ మరియయు క్రిమినల్ ప్రొసీడింగ్స్ చేపడుతుంది.

ప్రదేశము: హైదరాబాద్
తేది: 06.06.2025

సం/- అధీకృత అధికారి
ఇన్‌క్రెడ్ ఫైనాన్షియల్ సర్వీసెస్ లిమిటెడ్ తరపున

**SBI**

**స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా**

స్ట్రెస్డ్ అస్సెట్ రికవరీ బ్రాంచ్ (కోడ్- 05172)
2వ అంతస్తు, టిఎస్‌ఆర్‌టిసి కమ్యూటర్ అమెనిటీ సెంటర్, బస్ టెర్మినల్ కాంప్లెక్స్,
కోఠి, హైదరాబాద్-500095, ఫోన్ : 040-24651352/ 1325, ఇ-మెయిల్: sbi.05172@sbi.co.in

**SARFAESI చట్టం 2002లోని సెక్షన్ 13(4) క్రింద ఆస్తి స్వాధీనతకు సంబంధించి నోటీసు ప్రచురణ**

ఇందుమూలముగా తెలియజేయడమేమనగా సెక్యూరిటైజేషన్ అండ్ రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అస్సెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్, యాక్ట్ 2002 (2002 లోని 54) మరియు సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్, 2002లోని రూల్ 9తో చదవబడుతూ సెక్షన్ 13(12) క్రింద సంక్రమించిన అధికారాలను వినియోగించుకొనుచూ ఒక్కొక్క ఖాతాకు ఎదురుగా తేదీలలో జారీ చేసిన డిమాండ్ నోటీసు ప్రకారం నోటీసులో తెలిపిన మొత్తాన్ని సదరు నోటీసు స్వీకరణ తేది నుండి 60 రోజులలోగా తిరిగి చెల్లించమని వారిని కోరడమైనది.
కానీ సదరు రుణగ్రహీత బకాయి మొత్తమును చెల్లించుటలో విఫలమైనందున సదరు చట్టంలోని రూల్ 9తో చదువబడు సదరు చట్టం యొక్క సెక్షన్ 13(4) క్రింద అతనికి/ఆమెకు సంక్రమించిన అధికారములను వినియోగించుకొనుచూ ఈ క్రింది సంతకముదారు క్రింద తెలిపిన ఆస్తిని స్వాధీనము చేసుకోవడమైనదని రుణగ్రహీతలకు మరియు సాధారణ ప్రజానీకమునకు తెలియజేయడమైనది.
కావున ప్రత్యేకించి రుణగ్రహీతను మరియు సాధారణ ప్రజానీకమును హెచ్చరించడమేమనగా సదరు ఆస్తితో ఎటువంటి లావాదేవీలు జరపకూడదనీయు ఒకవేళ జరిపినట్లయితే **స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా** వారికి చెందవలసిన రుణబకాయి మొత్తం మరియు దానిపై వడ్డీ క్రింద వర్తించును.

సెక్యూర్డ్ ఆస్తులను విడిపించుకొనుటకు లభించే సమయానికి సంబంధించి చట్టంలోని సెక్షన్ 13లోని ఉప సెక్షన్ 8 నిబంధనలను గమనించాల్సిందిగా రుణగ్రహీతలను కోరడమైనది.

| ఖాతా/ రుణగ్రహీత పేరు & చిరునామాలు | తనఖాపెట్టిన/ ఛార్జి చేయబడిన ఆస్తి వివరణ | డిమాండ్ నోటీసు తేది | స్వాధీనతా తేది | రావలసిన బకాయి |
|---|---|---|---|---|
| A/c No. HL: 39046845823 (1) శ్రీమతి గడ్డం ప్రభలత భర్త శ్రీ గడ్డం నాగరాజు, (2) శ్రీ గడ్డం నాగరాజు తండ్రి లేట్ శ్రీ పోచయ్య, ఇరువురి నివాసం: ఫ్లాట్ నం. 204, అలా ఎన్‌క్లేవ్, సెంట్రల్ పార్క్ డాక్టర్ వాటర్ ఎదురుగా, కొంపల్లి, హైదరాబాద్ - 500014. మరియు: డోర్ నెం. 8-1/2, మానకొండూర్ గ్రామం & మండలం, కరీంనగర్ జిల్లా - 505001. | శ్రీమతి గడ్డం ప్రభలత భర్త నాగరాజు, శ్రీ గడ్డం నాగరాజు తండ్రి లేట్ శ్రీ పోచయ్య, పేరున కలిగియుండి సబ్ రిజిస్ట్రార్ మానకొండూరు వద్ద నమోదైన డాక్యుమెంట్ నెం. 256/2020 తేది.01.02.2020 ప్రకారం రిజిస్ట్రేషన్ జిల్లా కరీంనగర్, సబ్ రిజిస్ట్రార్ కార్యాలయం/తహసీల్దార్ సబ్ జిల్లా మానకొండూరు అధికార పరిధి క్రింద కరీంనగర్ జిల్లా, మానకొండూరు గ్రామం మరియు మండలం వద్దగల సర్వే నెం.1236/ఎ, 1238/ఎ & బి లలో 969.74 చ.అ.ల ప్లింత్ ఏరియా గ్రౌండ్ ఫ్లోర్, 969.74 చ.అ.ల ప్లింత్ ఏరియా మొదటి అంతస్తు, 400 చ.గ.లు లేదా 336 చ.మీ.ల మొత్తం విస్తీర్ణం కలిగి డోర్ నెం.8-1/2 గల ఆర్‌సిసి భవనం మొత్తంతో ఆస్తి యావత్తు. సరిహద్దులు మరియు కొలతలు : తూర్పు: ముద్రకోళ రఘుపతి భూమి (106 అడుగులు), పడమర: ముద్రకోళ ఉమాదేవి భూమి (106 అడుగులు), ఉత్తరం: పిడబ్ల్యూడి రోడ్డు (35.3 అడుగులు), దక్షిణం: రాజవీరు భూమి (34.5 అడుగులు). | 21.12.2024 | 04.06.2025 | తేది.04.06.2025 నాటికి రూ. 34,82,382/- (రూపాయలు ముప్పై నాలుగు లక్షల ఎనభై రెండు వేల మూడు వందల ఎనభై రెండు మాత్రమే) మరియు దానిపై ఇతర వర్తించు ఖర్చులు మరియు ఛార్జీలు |

తేది: 04.06.2025, ప్రదేశము: హైదరాబాద్

సం/- అధీకృత అధికారి, ఎస్‌బిఐ, SARB, కోఠి, హైదరాబాద్

# పుట్టిన రోజు వేడుకల్లో తల్వార్తో హల్చల్

- బీఆర్ఎస్ అధ్యక్షుడిపై కేసు నమోదు
- సోషల్ మీడియాలో పోస్టులు అరెస్ట్ చేసిన మల్కాజిగిరి ఎస్వోటీ పోలీసులు



**జవహర్ నగర్, జూన్5 (నినాదం న్యూస్) :** పుట్టిన రోజు వేడుకల్లో తల్వార్తో జవహర్ నగర్‌బీఆర్ఎస్ అధ్యక్షుడు కొండల్ ముదిరాజ్ హల్చల్ చేశాడు. ఈ సంఘటన జవహర్ నగర్ పోలీస్ స్టేషన్ పరిధిలో చోటుచేసుకుంది. ఎస్ హెచ్ సైదయ్య తెలిపిన కథనం ప్రకారం.. గత నెల మే 20న కొండల్ ముదిరాజ్ పుట్టిన రోజు వేడుకలను నిషేదిత మరణాయుధంతో బహిరంగంగా హల్చేల్ చేస్తూ ప్రజలను భయబ్రాంతులకు గురయ్యేలా చేశాడు. ఆమ్స్ చట్టాన్ని నిషేదిస్తూ తల్వార్న తిప్పుతున్న ఫోటోలను సోషల్మీడియాలో పోస్టులు చేశాడు ఈ మేరకు మల్కాజిగిరి ఎస్వోటీ పోలీసులు కొండల్ ముదిరాజ్ ను బుధవారం అరెస్ట్ చేసి స్టేషన్ను తరలించారు. కేసు నమోదు చేసుకున్న పోలీసులు దర్యాప్తు చేస్తున్నారు.

## ప్రజలందరూ మొక్కలు

# నాటి పర్యావరణాన్ని రక్షించాలి

- వాసవి వనిత క్వీన్ క్లబ్ జాయింట్ సెక్రెటరీ యాంసాని రమాదేవి

**సుల్తానాబాద్, జూన్ 05 (నినాదం న్యూస్):** ప్రజలందరూ రోజుకో మొక్క,వారానికి నెలకు ఒక మొక్కను నాటి పర్యావరణాన్ని రక్షించుకోవాలని వాసవి వనిత క్వీన్ క్లబ్ క్యాబినెట్ జాయింట్ సె క్రెటరీ యాంసాని రమాదేవి పిలుపునిచ్చారు.గు రువారం ప్రపంచ పర్యావరణ దినోత్సవం పురస్క రించుకొని సుల్తానాబాద్ మండల కేంద్రంలోవా సవీ వనిత క్వీన్స్ క్లబ్ క్యాబినెట్ జాయింట్ సెక్ర టరీ యంసాని రమాదేవి , అధ్యక్షురాలు పల్ల సౌమ్య వంద రోజులు వంద మొక్కలు నాటాలని నిర్ణయించుకున్నారు.మొదటి రోజు మొదటి మొ క్కని నాటారు. మన రాబోయే తరాలకు ఆరోగ్య కరమైన వాతావరణాన్ని అందించాలని, స్వచ్ఛ మయిన ఆక్సిజన్ అందించాలని మ%శీ%చి ఉద్దేశం తో ఎక్కువ ఆక్సిజన్ అందించే మొక్కలు రావి, జువి, మామిడి, తులసి, వేపా, పండ్ల మొక్కలను నాటలని నిర్ణయించుకున్నారు.






# రెహమాన్‌పై పెట్టిన కేసును వెంటనే ఎత్తివేయాలి

- చిన్న, మధ్యతరహా పత్రికల సంఘం డిమాండ్

**హైదరాబాద్,జూన్05 (నినాదం):** జనం సాక్షి పత్రిక సంపాదకుడు రెహమాన్ పై కేసు పెట్టడాన్ని చిన్న మరియు మధ్యతరహా పత్రికల సంఘం తీవ్రంగా ఖండించింది. కాలుష్యాన్ని వెదజల్లుతున్న ఇథనాల్ ఫ్యాక్టరీకి వ్యతిరేకంగా జరిగిన పోరాటంలో చెలరేగిన హింసకు బాధ్యుడిగా రెహమాన్ ను చూడడం సరికాదని ఆ సంఘం అధ్యక్ష, కార్యదర్శులు బిజిగిరి శ్రీనివాస్, సిరికొండ అగస్టీన్ లు ఒక ప్రకటనలో ఖండించారు. బాధ్యతాయుతమైన పత్రిక ఎడిటర్ పై అక్రమ కేసులు పెట్టడం అన్యాయమని పర్యావరణానికి, జల కాలుష్యానికి కారణమవుతున్న ఇథనాల్ ఫ్యాక్టరీ యాజమాన్యంపై ప్రభుత్వం కఠిన చర్యలు తీసుకోవాలని, యాజమాన్యం ఇచ్చిన తప్పుడు ఫిర్యాదు పై సమగ్ర విచారణ జరిపించి సంపాదకుడు రెహమాన్ పై పెట్టిన అక్రమ కేసును వెంటనే ఎత్తివేయాలని వారు తమ ప్రకటనలో డిమాండ్ చేశారు. లేకుంటే రాష్ట్ర వ్యాప్తంగా ఆందోళన కార్యక్రమాలు నిర్వహిస్తామని వారు తమ ప్రకటనలో పేర్కొన్నారు.


# రైతు భరోసా నిధులను వెంటనే రైతుల ఖాతాలో జమ చేయాలి

- తెలంగాణ రైతు సంఘం జిల్లా సహాయ కారదర్శి చెల్పూరి రాము



**జమ్మికుంట, జూన్ 5 (నినాదం న్యూస్) :** రాష్ట్రంలో ఈ సంవత్సరం ముందస్తు వర్షాలు ఉంటాయని వాతావరణ కేంద్రం ఇప్పటికే పలు సూచనలు చేస్తుందని కొన్నిచోట్ల వర్షాలు పడటంతో వానాకాలం పంటలు వేయడం ప్రారంభించారని రైతులకు పెట్టుబడి కి డబ్బులు ఇప్పుడు అవసరం కాబట్టి తక్షణం రైతు భరోసాను రైతుల ఖాతాలో జమ చేయాలని రాము ఒక ప్రకటనలో ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. బుధవారం ఇల్లంతకుంటలో ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ, ఈ పథకాన్ని 2024 వానకాలం సీజన్ లో ఎకరాకు రూ. 7,500 ఇస్తామన్న కాంగ్రెస్ ప్రభుత్వం రూ.6000లకు తగ్గించిది అని అన్నారు. 2025 యాసంగి సీజన్ లో 53.4 లక్షల మందికి రూ.4.366ల కోట్లు 72 లక్షల ఎకరాలకు మాత్రమే చెల్లించారని ఆ తర్వాత చెల్లింపులు చేయలేదు అని అన్నారు. 2025' 26 సంవత్సరానికి వానకాలం సీజన్ ప్రారంభం అవుతుందని ఈ వానకాలానికి 70 లక్షల మంది రైతులకు రూ.7,320 కోట్లు రైతు భరోసా కింద చెల్లించాలని అప్పుడే రైతులు తమ పంటలకు విత్తనాలు, ఎరువులు, కొనుగోలు చేస్తారని అన్నారు. అందకపోతే ప్రైవేట్ వడ్డీ వ్యాపారుల వద్ద అధిక వడ్డీకి అప్పులు తెచ్చుకొని నష్టపోతారని అలా జరగక ముందే ప్రభుత్వం రైతు భరోసా నిధులను వారి ఖాతాల్లో జమ చేయాలని ఆయన కోరారు.

# డీఈఈసెట్ ప్రవేశ పరీక్ష ఫలితాల్లో సత్తా చాటిన ప్రశాంతి




**జమ్మికుంట, జూన్ 5 ( నినాదం న్యూస్) :** తెలంగాణ డీఈఈసెట్ ఫలితాలు గురువారం విడుదల కాగా జమ్మికుంట మున్సిపాలిటీ పరిధిలోని మోత్కులగూడెం కి చెందిన దేవా ప్రశాంతి రాష్ట్రస్థాయిలో 5వ ర్యాంకు సాధించి తన సత్తా చాటింది. దేవా ప్రకాశ్ - స్వప్న ల కూతురు ప్రశాంతి ఒకటో తరగతి నుండి 10వ తరగతి జమ్మికుంట పట్టణంలోని కాకతీయ పాఠశాలలో చదివింది.10వ తరగతి లో జీపీఏ 9.7 మార్కులు సాధించింది. ఇంటర్మీడియట్ ఎంపీసీ గ్రూపు నందు లో 990 మార్కులు సాధించింది. తెలంగాణ డీఈఈసెట్ పరీక్షకు ఎలాంటి కోచింగ్ కి వెళ్లకుండా తానే సొంతంగా చదివి హాజరై రాష్ట్ర స్థాయిలో 5వ ర్యాంకు సాధించడం చాలా ఆనందంగా ఉందని ప్రశాంతి అన్నారు.. ఒకటో తరగతి నుండి పదవ తరగతి వరకు చదివిన పాఠశాలలో అందించిన విద్య ద్వారానే ఎలాంటి కోచింగ్ కు వెళ్లకుండా ఈ ఫలితాలు సాధించానని తనకు విద్యాభ్యాసం చేసిన ఉపాధ్యాయులకు ధన్యవాదాలు తెలిపారు..ఈ సందర్భంగా ప్రశాంతి ని విద్యా అభిమానులు ఉపాధ్యాయులు ప్రశాంతిని అభినందించారు..

# పర్యావరణ పరిరక్షణ ప్రతి ఒక్కరి బాధ్యత



**సూర్యాపేట జిల్లా ప్రతినిధి జూన్ 5 (నినాదం న్యూస్) :** పర్యావరణ పరిరక్షణ ప్రతి ఒక్కరి బాధ్యతని జిల్లా కలెక్టర్ తేజస్ నంద్ లాల్ పవార్ అన్నారు. గురువారం ప్రపంచ పర్యావరణ దినోత్సవ సందర్భంగా అటవీ శాఖ కార్యాలయంలో మొక్కలను జిల్లా ఎస్పీ నరసింహతో కలిసి నాటారు .ఈ సందర్భంగా మాట్లాడుతూ బీట్ ప్లాస్టిక్ పొల్యూషన్ నినాదంతో అందరం కలిసి ప్లాస్టిక్ పొల్యూషన్ నివారణకు కృషి చేయాలని సూచించారు. జిల్లాలోని పాఠశాలలలో వసతి గృహాలలో రెసిడెన్షియల్ పాఠశాలలో మొక్కలు నాటే కార్యక్రమం చేపట్టాలని ఆదేశించారు. భావితరాలకు కాలుష్యం లేని పర్యావరణాన్ని అందించాలంటే ప్రతి ఒక్కరూ మొక్కలను నాటి సంరక్షించాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎస్సీ కార్పొరేషన్ శ్రీనివాస్ నాయక్, జిల్లా పరిశ్రమల అధికారి సీతారాం నాయక్, డి సి ఓ పద్మ, మున్సిపల్ కమిషనర్ శ్రీనివాస్ ,ఆర్డీఓ వేణుమాధవ్, ఇతర సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# అల్వాల్ సర్కిల్ పరిధిలో రైల్వే గేట్ ఆర్‌యుబి పనులకు మోక్షం



**అల్వాల్, జూన్ 5 (నినాదం న్యూస్) :** తుర్కపల్లి ప్రజలకు రైల్వే చక్రబంధం నుండి విముక్తి కలిగించడానికి తుర్కపల్లి రైల్వే గేట్ వద్ద ఆర్ యు బి నిర్మాణానికి చర్యలు తీసుకొని పనులు ప్రారంభించామని మల్కాజ్గిరి ఎమ్మెల్యే మర్రి రాజశేఖర్ రెడ్డి తెలిపారు. గురువారం రైల్వే, జిహెచ్ఎంసి, జలమండలి, విద్యుత్, , ప్రాజెక్టు ఇంజనీరింగ్, అధికారులతో కలిసి ఎమ్మెల్యే మర్రి రాజశేఖర్ రెడ్డి, తుర్కపల్లి ఆర్ యు బి నిర్మాణ ప్రాం తాన్ని సందర్శించి పరిశీలించారు. అధికారులు సమన్వయం చేసుకొని త్వరలో ఆర్ యు బి నిర్మాణానికి చర్యలు తీసుకోవాలని అధికారులను ఎమ్మెల్యేమరి రాజశేఖర్ రెడ్డి ఆదేశించారు. తుర్కపల్లి రైల్వే గేటు సమీపంలో మురుగునీరు వచ్చి రైల్వే గేటు దగ్గర ఆగిపోవడంతో దానికి వేఅవుట్ చూపించాలని జలమండలి , రైల్వే అధికారులు సమన్వయం చేసుకొని బాక్స్ డ్రైన్ , ఆర్ యు బి తోపాటు నిర్మించాలని తుర్కపల్లి రైల్వే గేట్ సమీపంలో గల ప్రాథమిక పాఠశాల కు చెందిన స్కూలు స్థలము నుండి సర్వీస్ రోడ్డు తీసుకుంటున్నాము దానికి అనుమతి కలెక్టర్ గారు పరిష్కరించారు ఆ ల్యాండ్ కు సంబంధించిన విషయాన్ని సిసిఎల్ కు పంపడం జరిగింది అక్కడి నుంచి క్లియరెన్స్ ఇవ్వడం జరిగింది అన్ని రకాల ఎన్వోసీలు రైల్వే అధికారులకు ఇవ్వడం జరిగింది త్వరలోనే తుర్కపల్లి ఆర్ యు బి పనులు ప్రారంభం అవుతాయి అని ఎమ్మెల్యే తెలిపారు. ఎంతో కాలంగా నెలకొన్న రైల్వే గేట్ సమస్య నుంచి త్వరలో ప్రజలు విముక్తి చెందుతారని ఎమ్మెల్యే తెలిపా రు. ఈ కార్యక్రమంలో రైల్వే సీనియర్ సెక్షన్ ఇంజనీర్ రవి ప్రకాష్,జలమండలి మేనేజర్ రమేష్ , ఎలక్ట్రికల్ ఏ ఈ రాంప్రసాద్, జిహెచ్ఎంసి ఈ ఈ శ్రీకాంతి, డి ఈ రఘు,ఏఈ రఘు, జిహెచ్ఎంసి ప్రాజెక్ట్ డి ఈ అన్వేష్ రెడ్డి, మాజీ ఎంబీసీ చైర్మన్ నందికంటి శ్రీధర్ బి ఆర్ ఎస్ నాయకులు జెఎసి వెంకన్న, అనిల్ కిషోర్ గౌడ్,లడ్డు నరేందర్ రెడ్డి, డోలి రమేష్, ఢిల్లీ పరమేష్, శోభన్ బాబు, మురుగేష్ ,మేకల రామ్ యాదవ్, బిఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు యువకులు స్థానిక కాలనీవాసులు తదితరులు పాల్గొన్నారు.

# వివాహ వేడుకలకు హాజరైన కోలన్ హన్మంత్ రెడ్డి



**కుత్బుల్లాపూర్, జూన్ 5 (నినాదం న్యూస్) :** కుత్బుల్లాపూర్ నియోజకవర్గంలోని పలు ప్రాంతాలలో జరిగిన వివాహ వేడుకలకు కుత్బుల్లాపూర్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ కొలను హనుమంత రెడ్డి పార్టీ ఫ్రెండుతో కలిసి హాజరై నూతన వధూవరులను ఆశీర్వదించి శుభాకాంక్షలు తెలిపారు. అందులో భాగంగా దుండిగల్ మున్సిపాలిటీ బహదురుపల్లి వాసులు సైదులు కుమారుడి వివాహంలో పాల్గొని నూతన వధూవరులను ఆశీర్వదించారు. గాజుల రామారం 125 డివిజన్ సీనియర్ కాంగ్రెస్ నాయకులు గోపాల్ గౌడ్ కుమారుడి వివాహంలో పాల్గొని నూతన వధూవరులను ఆశీర్వదించారు. దుండిగల్ మున్సిపాలిటీ ఎస్సి సెల్ జనరల్ సెక్రటరీ బాబు తమ్ముడి వివాహ వేడుకలకు కొలను హనుమంత రెడ్డి హాజరై నూతన వధూవరులను ఆశీర్వదించారు. ఈ కార్యక్రమంలో సీనియర్ కాంగ్రెస్ నాయకుల సిద్దనోళ్ల సంజీవ రెడ్డి, 125 డివిజన్ అధ్యక్షులు ఎండి లాయక్, గఫ్ఫార్, అజయ్ పాల్గొన్నారు.



## పర్యావరణ విధ్వంసం
# ఆగేదెప్పుడు?

సంపాదకీయం

ఏటా జూన్ 5న పర్యావరణ దినోత్సవం జరుపుకుంటున్నా....ప్రయోజనాలు, విధ్వంసాల గురించి చర్చించుకుంటున్నా మార్పు మాత్రం కానరావడం లేదు. ఈ భూమి ఏమైతే మనకేంటి అన్న ధోరణిలో పాలకులు, ప్రజలు ఉన్నారు. ప్రకృతికి మనిషే ప్రథమ శత్రువుగా మారాడు. అదే మనలను విధ్వంసం చేస్తోంది. రకరకాల జబ్బులకు కారణమవుతోంది. అయినా మనలను మనం సంస్కరించుకోలేక పోతున్నాం. దుష్పరిణామాలపై మేల్కోవడం లేదు. సంస్కరించుకుని పయనించలేక పోతున్నాం. ఏటా జూన్5న ప్రపంచ పర్యావరణ దినోత్సవాన్ని జరుపుకుంటున్నాం. ఉపన్యాసాలు ఇవ్వడం,మొక్కలు నాటడంతో పని పూర్తి చేస్తున్నారు. కానీ కార్యాచరణ కానరావడం లేదు. ప్రధానంగా ప్లాస్టిక్ భూతం కలిగిస్తున్న దుష్ఫలితాలపై చర్చించడం లేదు. ప్లాస్టిక్ మన జీవితంలో భగంగా మారింది. దానిని బయటపడేయంతో చేతులు దులుపుకుంటున్నాం. చెట్లను పూర్తిగా నరికేశాం. అసలు అడవులను పూర్తిగా నిర్మూలించాం. కొండలను పిండి చేసి వాటి మనుగడ లేకుండా చేస్తున్నాం. పశువులను కూడా బతకనీయ కుండా మనం ఆహారంగా తీసుకుంటున్నాం. అడవుల నరికివేత వల్ల జంతువులు పూర్తిగా తగ్గిపోయాయి. కొతులు గ్రామాలపై పడి ప్రజలను రక్కుతున్నాయి. పంటలను నాశనం చేస్తున్నాయి. పంటల కోసం విపరీతంగా రసాయన ఎరువులు వాడేస్తున్నాం. ఇవన్నీ మనకు క్యాన్సర్ లాంటి జబ్బులకు కారణం అవుతున్నాయి. ఇవన్నీ తెలిసీ జరుగుతున్న అతిపెద్ద పొరపాట్లు. అయినా మనకు జ్ఞానోదయం కలగడం లేదు. యూరోప్ దేశాల్లో ప్రకృతి పరిరిక్షణకు ప్రాధాన్యం ఇస్తుంటే మనం మాత్రం విధ్వంసం సృష్టిస్తున్నాం. నదులను, చెరువులును మింగేస్తున్నాం. భారీ వర్షాలుకురిసినప్పుడు ఊళ్లకు ఊళ్లు కొట్టుకు పోయాక కానీ మనకు తెలిసి రావడం లేదు. గతేడాది బుడమేరు, ఖమ్మం ఘటనలు ఇంకా మన కళ్లముందే కదలాడుతున్నాయి. ఏటా భారీ వర్షాలు కురిసినా లక్షల క్యూసెక్కుల నీరు సముద్రం పాలు కాక తప్పడంలేదు. ఉత్తరాదిలో ముఖ్యంగా అసోం తదితరరాష్ట్రాల్లో అప్పుడే వరదలు మొదలయ్యాయి. ఇప్పటికే పదుల సంఖ్యలో ప్రజలు మృత్యువాత పడ్డారు. వరదనీరు సముద్రం పాలు కాకుండా నీటిని ఒడిసి పట్టి తరవాతి కాలంలో ఉపయోగించే ప్రణాళికలు ఇంకా రూపుదిద్దుకోవడం లేదు. కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వాలు ఈ తరహా ఆలోచనలు చేయక పోవడంతో ఏటా వరదల్లో ప్రజలు మునిగిపోతున్నారు. నదులు ఉప్పొంగినప్పుడు వేలాదిగ్రామాలు వరదల్లో చిక్కుకుంటున్నాయి. ఏటా కృష్ణా,గోదావరి జలాలు సముద్రం పాలు కాక తప్పడంలేదు. వరదల్లో ప్రజల కష్టాలు వర్ణనాతీతంగా ఉన్నా పట్టించుకోలేదు. ఎపి, తెలంగాణలో పలుప్రాంతాలతో పాటు ఉత్తరాదిలో వరదలు ముంచెత్తడం ఆనవాయితీగా మారింది. బీహార్,గుజరాత్,అసోం ,కేరళ తదితర రాష్ట్రాల్లోని అనేక ప్రాంతాలు, పట్టణాలు వరదనీటిలో మునిగి పోతున్నా మేల్కోవడం లేదు. వరదలు వస్తే తక్షణ చర్యలు తీసుకునే అవకాశం లేకుండా పోయింది. నగరాలతో పాటు, సమీప ప్రాంతాల్లో ఉన్నచెరువులను కుంటలను ఆక్రమించుకున్న కారణంగా కుండపోత వర్షంతో లోతట్టు ప్రాంతాలు జలమయమవుతున్నాయి. ప్రకృతి విధ్వంసం వల్ల వాతావరణ విపరీత ధోరణులు కానవస్తున్నాయి. వరదలు పంటలను, ప్రజలను నష్టాలపాల్జేస్తున్నా పట్టించుకోవడం లేదు. ప్రత్యామ్నాయ ప్రణాళికలు లేవు. దేశంలో ఒక ప్రాంతంలో కరువు, మరో ప్రాంతంలో సాధారణ స్థాయి కంటే కొన్ని రెట్ల అధిక వర్షాలు పడటం పర్యావరణ సమస్య తీవ్రతకు సంకేతం. భారీ వర్షాలు, వరదల వలన కలిగే నష్టాలు విషాదకరం. నదీ ప్రవాహాలను సమర్ధవంతంగా నియంత్రించి నీటిని ఒడిసిపట్టే బదులు పర్యావరణ నిబంధనలను ప్రభుత్వమే ఉల్లంఘించి వరదనీటి ప్రవాహాలు అదుపు తప్పేందుకు కారణభూతమవుతోంది. దీర్ఘకాలంలో పర్యావరణానికి చేటు కలిగిస్తున్న మానవ తప్పిదాలు ఊహించని ఉత్పాతాలకు కారణం కావడం మిక్కిలి ఆందోళనకరం. పర్యావరణ, సంస్కృతి, జీవ వైవిధ్యాల పరంగా ప్రాశస్త్యం కలిగిన పశ్చిమ కనుమలు రానురాను ప్రమాద భరితంగా తయారవడానికి దోపిడీతో కూడిన మానవ తప్పిదాలే కారణమని పర్యావరణవేత్తలు నెత్తీనోరూ మొత్తుకుంటున్నారు. గనుల,క్వారీల తవ్వకాలు,అడవుల విధ్వంసం, పట్టణీకరణ, అటవీ భూములను అటవేతర పనులకు మార్పు చేయడం, నదులు, నదీ ప్రవాహ ప్రాంతాలకు అడ్డంగా పక్కా నిర్మాణాల వంటివి పశ్చిమ కనుమలను విధ్వంసం చేస్తున్నాయి. కేరళ, తమిళనాడు, గోవా, కర్నాటక, మహారాష్ట్ర, గుజరాత్ పశ్చిమ కనుమల్లో భాగం. గతేడాది నాటి కేరళ మహోగ్ర వరదలతో సహా ప్రస్తుత జలవిపత్తుల వరకు అన్నీ పడమటి కనుమల్లోనే సంభవిస్తుండటాన్ని బట్టి చూస్తే పర్యావరణవేత్తల ఆందోళనలు వాస్తవిక రూపం దాల్చుతున్నాయని భావించాల్సి ఉంటుంది. 2013లో ఉత్తరాఖండ్‌ను అకస్మిక వరదలు ముంచెత్తినప్పుడు నదులపై ఇబ్బడిముబ్బడిగా నెలకొల్పిన జల విద్యుత్ ప్రాజెక్టులు నదుల ప్రవాహాన్ని ఆటంకపర్చి చుట్టుపక్కనున్న ప్రాంతాలను ముంచెత్తాయని కనుగొన్నారు. కానీ నేటికీ ఎలాంటి ప్రత్యామ్నాయ చర్యలూ చేపట్టలేదు. మళ్లీ ఎప్పుడైనా వరదలొచ్చినప్పుడు మాత్రమే అలాంటి అక్రమాలు చర్చకొస్తాయి. ప్రభుత్వాలకు ఉద్దేశపూర్వక నిర్లక్ష్యం అబ్బినందున ప్రజలకు కష్టనష్టాలు తప్పట్లేదు. మొత్తంగా వరదలకు దేశంలోని దక్షిణ, పశ్చిమ ప్రాంతాలు అతలాకుతలం అవుతున్నాయి. భారీ వర్షాలు, వరదల ఉధృతికి కేరళ, కర్నాటక, మహారాష్ట్ర, గుజరాత్,బీహార్‌లు జలదిగ్భంధంలో చిక్కుకుంటున్నాయి. అత్యధిక వర్షపాతం నమోదయినా నీటి సంరక్షణపై పాలకుల్లో చిత్తశుద్ది లోపించడంతో పాటు, అమలు చేయాలన్న లక్ష్యం కానరావడం లేదు. ఇటీవల ఆర్థిక నగరం ముంబయి ముంపునకు గురైంది. ఇవన్నీ పర్యావరణ విధ్వంసానికి కారణంగా చూడాలి. వీటిని నిరోధించేలా మన కార్యాచరణ ఉంటే తప్ప భవిష్యత్ ఉత్పాతాలను తట్టుకోలేమని పర్యావరణవేత్తలు ఆందోళన చెందుతున్నారు.

# మంచి ఆలోచనలే శ్రీరామరక్ష

చెడు వ్యసనాలు వదిలి నిర్మల మనస్సుతో ఉన్నంత కాలం మనలను ఏ మలినం ఆవరించదు. ఓ రకంగా నిర్మలమైన మనస్సు ఆరోగ్యానికి హేతువు.మన మనస్సు చేసే మంచి ఆలోచనలతోనే మన దేహం కూడా అదుపులో ఉంటుంది. ఆరోగ్యంగా ఉంటుంది. చెడు ఆలోచనలను మన ఆరోగ్యంపై తీవ్ర ప్రభావాన్ని చూపుతాయి. ఇకపోతే ఇది సత్యం. సత్యం కఠినంగానే ఉంటుంది. మనిషి సత్యవచస్సులోని ఆంతర్యాన్ని తెలుసుకొని ఆచరిస్తే, ఆ కఠినవచస్సు అమృతమయం అవుతుంది. అనేక వ్యసనాలకు మనిషి బానిస అవుతాడు. అలాంటివాడికి వ్యసనాలను మానుకొమ్మని చెప్పే మాటలు రుచించవు. నిప్పుల్లోకి దూకే మిడతకు ఆ నిప్పు కాల్చివేస్తుందనే సత్యం తెలియదు. అలాగే వ్యసనాలకు లోనైన మనిషికి వాటి పర్యవసానం ఎలా ఉంటుందో తెలియదు. వ్యసనపరుడికి తాత్కాలికంగా లభించే ఆనందం, సుఖమే నచ్చుతాయి. అందుకే వ్యసనపరులు వ్యసనపరులతోనే సహవాసం చేస్తారు. మంచివాళ్లు చెప్పే మాటలు వారి చెవులకు శూలాల్లా గుచ్చుకొంటాయి. గాడిదకు గంధం వాసన తెలియనట్లు, పందికి పరమాన్నపు రుచి తెలియనట్లే– వ్యసనపరుడికి హితవచన మహిమ తెలియదు. మనిషి బాగుపడాలంటే పెద్దలపట్ల భయమైనా ఉండాలి, లేదా మంచి విషయాలపై భక్తి అయినా ఉండాలి. భయం కాని, భక్తి కాని లేని మనిషి తెగిన గాలిపటంలా ఎక్కడ పతనమవుతాడో ఎవరికీ తెలియదు. చేతులు కాలాక ఆకులు పట్టుకొన్న చందంగా, మనిషి అధోగతి పాలైన తరవాత జ్ఞానోదయమైనా– చేయగలిగిందేమీ ఉండదు. మనిషికి భాగ్యదాయక క్షణాలు ఎప్పుడో కానీ రావు. అలా వచ్చినవాటిని చక్కగా ఉపయోగించుకొనేవాడికి జీవితం ఆనంద బృందావనం అవుతుంది. ఎవరో రావాలని, ఏదో చేయాలని భ్రమలో మునిగిపోతూ కర్తవ్యాన్ని మరచే మనిషిని దేవుడు కూడా బాగుపరచలేడు.

# నీతి ఆయోగ్ చర్చల ప్రభావం ఎంత?

## ఏటా మొక్కుబడిగా సమావేశాలు

## సిఎంల అభ్యర్థనలపై చర్యలు శూన్యం

ప్రధానమంత్రి మోడీ సమక్షంలో... ఇటీవల జరిగిన నీతి ఆయోగ్ భేటీలో పలు అంశాలపై చర్చ జరగడం అటుంచితే..పలు రాష్ట్రాల ముఖ్యమంత్రులు హాజరు కాలేదు. తెలుగు రాష్ట్రాలకు చెందిన సిఎంలు చంద్రబాబు, రేవంత్ రెడ్డిలు హాజరై పవర్ పాయింట్ ప్రజెంటేషన్ చక్కగా ఇచ్చారు. ప్రజాస్వామ్య దేశంలో ప్రజల సంక్షేమం అన్నది ఉమ్మడిగా నిర్ణయించి ముందుకు సాగాల్సి ఉంది. పార్లమెంటులో సమస్యలపై చర్చించడం లేదు. నీతి ఆయోగ్‌లోనూ ప్రధాని ప్రసంగానికే పెద్దపీట వేస్తున్నారు. హాజరైన సిఎంలు ప్రస్తావించిన అంశాలపై చర్చించడం లేదా, తదుపరి చర్యలు కానరావడం లేదు. మొత్తంగా దేశంలో కేంద్రంలో ఏ పార్టీ అధికారం లో ఉన్నా సమావేశాలు, చర్చలు అన్నవి తూతూ మంత్రంగా సాగుతున్నాయి. సమావేశాలు, చర్చలు అమలు చేస్తున్న కార్యక్రమాలు ప్రజల ఇష్టాఇష్టాలతో సంబంధం లేకుండా సాగుతున్నాయి. అనేక సందర్భాల్లో నీతి ఆయోగ్ సమావేశాల్లో అన్ని రాష్ట్రాల ముఖ్యమంత్రులు వివిధ సమస్యలపై నేరుగానే ప్రశ్నించారు. ఆయా రాష్ట్రాల సమస్యలను దేశం దృష్టికి తీసుకెళ్లారు. అయినా లాభం లేకపోవడంతో ఇక సమావేశాలకు హాజరు కావడం దండగ అన్న భావనలో ఉన్నారు. నీతి ఆయోగ్ ప్రారంభించి సమయంలో కనిపించిన స్ఫూర్తి లోపించింది. నీతి ఆయోగ్ ఏర్పాటు దశలో ప్రధాని మోడీ ఆనాడు చేసిన ప్రకటనకు భిన్నంగా ఈ పదకొండేదేళ్లుగా నీతి తప్పిన ఆయోగ్‌గా అవతరించింది. సహకార సమాఖ్య సూత్రాలకు అనుగుణంగా మొత్తం దేశాన్ని ముందుకు తీసుకెళ్లాలంటే ఆయా రాష్ట్రాలకు తగిన గౌరవం ఇచ్చి వారిని కూడా ఇందులో భాగస్వాములను చేయాల్సి ఉంది. రాష్ట్రాలను కలుపుకుని ముందుకు సాగాల్సిన కేంద్రం ఆ దిశగా పనిచేయడం లేదు. మళ్లీ పాతపద్దతిలోనే సాగుతోంది. నీతి ఆయోగ్ లక్ష్యాలను విస్మరించారు. ఇక్కడ జరిగే చర్చలకు పెద్దగా ప్రాధాన్యం ఉండడం లేదు. ఇదే విషయాన్ని పలువురు సిఎంలు నిర్మొహమాటంగా చెప్పేస్తున్నారు. అంతెందుకు ఒకే పన్ను విధానం అంటూ తీసుకుని వచ్చిన జిఎస్టీని సమర్థించిన ఆయా రాష్ట్రాల సిఎంలే ఇప్పుడు దాని బారినుంచి రక్షించాలని కోరుకుంటున్నారు. వివిధ రంగాలపై అది చూపిస్తున్న చెడు ప్రభావాన్ని విశ్లేషించుకోవాల్సిన కేంద్రం ప్రభుత్వం మొండిగా వ్యవహరిస్తోందే తప్ప ప్రజల కోణంలో ఆలోచించడం లేదు. ప్రజలు అనేక సందర్భాల్లో తమ నిరసనలు వ్యక్తం చేస్తున్నా పట్టించుకోవడం లేదు. బ్యాంకుల్లో దాచుకున్న డబ్బును సొంత అవసరాలకు తీసుకోవడానికి కూడా ఇబ్బంది పడటాన్ని గ్రామాల్లో ఇప్పటికీ చూస్తున్నాం. నగదు ఉపసంహారణపై ఎన్నో ఆంక్షలు పెట్టారు. ఇలాంటి వాటి వల్ల ప్రజలు ఇబ్బంది పడుతూనే ఉన్నారు. ఆహారధాన్యాల ధరలు పెరుగుతూనే ఉన్నాయి. ఇవన్నీ నీతి ఆయోగ్‌లో చర్చించడం లేదు. పార్లమెంటులో చర్చకు అవకాశం ఉండడం లేదు. మొత్తంగా పాలకులకు అధికారమే తప్ప ప్రజలు కనబడడం లేదు. ఎంపిలు,ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు, గవర్నర్ వ్యవస్థ ఇలా ప్రజాస్వామ్యాన్ని బలోపేతం చేయడం బదులు నానాటికి దిగజారుస్తున్నాయి. ప్రజల డబ్బు నీళ్ల ప్రాయంగా ఖర్చవుతోంది. రాజకీయాల్లో ఎదుటి పక్షాలను ఢీకొట్టేందుకు తమ తెలివిని ఉపయోగిస్తున్న పాలకులు ప్రజల సమస్యలు పరిష్కరించ డంలో శ్రద్ధ చూపడం లేదు.రాజకీయ సంస్కరణలు రావాలి. పాలకుల తీరులో మార్పు రావాలి. ప్రజాధనం వృధా ఖర్చులకు కళ్లెం పడాలి. ముక్కుపిండి వసూలు చేస్తున్న పన్నులను పాలకుల విసలాలకు ఖర్చు చేసుకుంటున్నారు. ఉమ్మడి ఎపి విడివడ్డ తరవాత జరిగిన ఆర్థిక విధ్వంసమే ఇందుకు కారణం. అభివృద్ధి పేరుతో చేసిన అప్పులకు నేతలను బాధ్యులుగా చేస్తే మంచిది. రాజ్యంగం ఏ మేరకు ఎంతవరకు అమలు సాధించామన్నది పాలకులుగా రాజకీయ పార్టీల నేతలు మననం చేసుకోవాలి. అందరికీ సమ న్యాయం అందుతుందా అన్నది చూడాలి. నేలవిడిచి సాము చేసే విధంగా దేశీయంగా ఉత్పత్తులపై దృష్టి పెట్టి స్వయం సమృద్ధి సాధించకుండా దావోస్ లాంటి వేదికలపై పెట్టుబడులకు వెంపర్లాడుతున్న విధానం పోవాలి. దేశీయంగా ఉన్న సాంకేతికతను ఉపయోగించుకుని యువతను స్వయం సమృద్ధికి సన్నద్ధం చేయాలి. వ్యవసాయం, అనుబంధ రంగాలను అభివృద్ధి చేస్తే ఈ దేశం ఇతర దేశాలకు ఆహారధాన్యాలను ఎగుమతి చేయగలదు. సింగపూర్, మలేషియా తదితర చిన్నదేశాలను ఆదర్శగా తీససుకుని ఆయా రాష్ట్రాలు స్వయం సమృద్ధి సాధించే ప్రణాళికలతో సాగాల్సిన అవసరాన్ని గుర్తించాలి. నిరుద్యోగ సమస్య రోజురోజుకు పెరుగుతోంది. ఆరోగ్యం అందని ద్రాక్షగా మారింది. విద్య విలాస వస్తువుగా మారింది. ఇలాంటి అసమనాతలను రూపుమాపేందుకు పాలకులు చిత్తశుద్దితో కృషి చేయడం లేదు. ఈ రంగాలకు కేటాయింపులు పెరగడం లేదు. ఆనాటి పాలకుల దూరదృష్టి లోపం కారణంగా మనకు వారసత్వంగా వచ్చిన సకల అవలక్షణాలు ప్రజలను ఇంకా దరిద్రంలోనే ముంచెత్తుతున్న వేళ పాలకులు గతాన్ని నెమరేసుకుని ముందుకు సాగాల్సిన అవసరం ఉంది. ఆహారధన్యాలను ఇంకా ఎందుకు దిగుమతి చేసుకుంటున్నామో ఆలోచన చేయాలి. రాజకీయ దృక్కోణంలో కాకుండా అభివృద్ధి కోణంలో పాలన చేయాల్సిన విషయాన్ని పాలకులు వంటబట్టించు కోవాల్సి ఉంది. ఐదేళ్లు అధికారంలోకి రాగానే మరో ఐదేళ్లు గద్దెపై ఉండడ మెలా అన్న ఆలోచన చేయడం వల్లనే భారత్ కూడా ఇంకా దారిద్యం, నిరక్షరాస్యత, వసతుల కొరత, ఆహారధాన్యాల కొరతతో అలమటిస్తోంది. ఇదంతా పాలకుల దృష్టి లోపంగా చూడాలి. నిజానికి దేశంలో నల్లధనం, అవినీతి పోవాలంటే రాజకీయ పార్టీల నుంచే ప్రక్షాళన మొదలవ్వాలి. నల్లధనం రూపంలో రాజకీయ పార్టీలు విరాళాలు తీసుకుని ఓటర్లను కొనుగోలు చేయడానికి వాడుతున్నాయి.వ్యాపారులు, పారిశ్రామిక వేత్తలు రాజకీయ పార్టీలకు ఇస్తున్న విరాళాలలో అత్యధిక భాగం నల్లడబ్బు రూపంలోనే ఉంటోంది. ఈ పరిస్థితిని నివారించకుండా ఎన్ని సంస్కరణలు చేసినా ఫలితం ఉండదు. ప్రజలకు అందని నగదు రాజకీయ పార్టీలకు మాత్రం లభిస్తోంది. ఎన్నికల్లో ఆయా పార్టీలు వందల కోట్ల రూపాయలు ఖర్చు చేస్తున్న వైనం చూస్తున్నాం. అన్ని రంగాల్లో మనం ముందంజ వేయాల్సిన దశలో ఇంకా దిగుబడులపై ఆధారపడుతూ ఎగుమతుల విషయంలో లక్ష్యం లేకుండా సాగుతున్నాం. మనం చేపట్టిన సంస్కరణలు ఫలితాలు ఇవ్వడం లేదన్న విషయాన్ని గుర్తించడం లేదు. నీతి ఆయోగ్‌ను బలోపేతం చేస్తూ రాష్ట్రాలను విశ్వాసంలోకి తీసుకుని ఉమ్మడిగా ముందుకు సాగాల్సి ఉంది.




# సైద్ధాంతిక నిబద్ధతకు నిలువుటద్దం చంద్ర రాజేశ్వరరావు

### జూన్ 6... చంద్ర రాజేశ్వరరావు జయంతి

నమ్మిన సిద్ధాంతాలకు కట్టుబడి, ఏళ్ళతరబడి ఉద్యమాల్లో, అజ్ఞాత వాసంలో గడిపిన అలుపెరుగని కమ్యూనిస్టు నిస్వార్థ పోరాట యోధుడు చంద్ర రాజేశ్వరరావు. కమ్యూనిస్టు పార్టీకి ఆరున్నర దశాబ్దాల పాటు వివిధ హోదాల్లో సేవలందించిన నిబద్ధత కలిగిన మహా నేత రాజేశ్వరరావు.

భారత కమ్యూనిస్టు పార్టీ (సిపిఐ)కి 28 సంవత్సరాల సుదీర్ఘ కాలం నేతృత్వం వహించిన రాజేశ్వరరావు జీవితం సైద్ధాంతిక నిబద్ధతకు, నిజాయితీకీ నిలువుటద్దం. చంద్ర రాజేశ్వరరావు భారత కమ్యూనిస్టు పార్టీ తొలితరం అగ్రనాయకుల్లో ఒకరు. పేరుకు తగినట్టుగానే ప్రత్యర్థులపై చంద్ర ప్రచండత్వం ప్రదర్శించేవారు.



తెలంగాణ సాయుధ పోరాట యోధులతో మమేకమైన కమ్యూనిస్టు ఆయన. ఎంతటి వారితో నైనా తన అభిప్రాయాలను నిక్కచ్చిగా వెల్లడించేవారు. నెహ్రూ, ఇందిరాగాంధీలు తీసుకున్న నిర్ణయాల్లో ప్రజోపయోకరాలను సమర్ధించినా, నిరంకుశ చర్యలను వ్యతిరేకించిన నిష్పక్షపాతి ఆయన.

పీడిత, తాడిత జనోద్ధరణ కోసం ఎంతో ఉజ్వలమైన భవిష్యత్‌ను వదులు కుని కమ్యూనిస్టు ఉద్యమ నిర్మాణంలో ప్రముఖ పాత్ర వహించిన ఆయన పేదల హృదయాల్లో చిర స్థాయిగా నిలిచారు. పుచ్చలపల్లి సుందరయ్య, మాకినేని బసవపున్నయ్య, తరిమెల నాగిరెడ్డి, నీలం రాజశేఖరరెడ్డి, తదితర పార్టీ అగ్రనాయకులతో కలిసి, దశాబ్దాల పాటు రాష్ట్రంలోనే కాక, దేశంలోని పలు ప్రాంతాల్లో కమ్యూనిస్టు పార్టీని బలోపేతం చేయడానికి అహర్నిశలు కృషి చేశారు.

కృష్ణా జిల్లా చల్లపల్లి మండలంలోని మంగళాపురం గ్రామంలో 1914 జూన్ ఆరవ తేదీన పెద్ద భూస్వాముల కుటుంబంలో జన్మించిన రాజేశ్వరరావు కమ్యూనిస్టు పార్టీలో చేరిన తరువాత ఆ భూస్వాములకు వ్యతిరేకంగా, భూమి లేని నిరుపేదల తరపున దశాబ్దాలపాటు పోరాటం జరిపారు.

రాజేశ్వరరావు ప్రాథమిక విద్యాభ్యాసం మంగళాపురంలో, సెకండరీ విద్య చల్లపల్లిలోనూ సాగింది. బందరు హిందూ స్కూలులో ఎస్సెస్సెల్సీ పూర్తిచేశారు. విద్యార్థి దశలోనే రాజేశ్వరరావు క్రీడాకారునిగా, పేదల పాలిట ఆత్మీయునిగా పేరొందారు. మహాత్మా గాంధీ పిలుపుపై సాగిన ఉప్పు సత్యాగ్రహంలో వలంటీర్‌గా పని చేశారు. యుక్తవయసులోనే విప్లవ భావాల పట్ల ఆకర్షితులయ్యారు. మహాత్మా గాంధీ ఉద్యమాల్లో పనిచేస్తున్నా, విప్లవ కిశోరాలైన భగత్‌సింగ్, రాజగురు, సుఖదేవ్ వంటివారి పట్ల ఆరాధనా భావాన్ని పెంచుకున్నారు. బెనారస్ హిందూ యూనివర్శిటీలో చదువుకుంటున్న రోజుల్లోనే ఆయన హిందూ, ముస్లిం ఐక్యత కోసం ఎంతోకృషి చేశారు. కమ్యూనిస్టు నాయకులను ఆనాటి బ్రిటిష్ ప్రభుత్వం మీరట్ కుట్ర కేసులో ఇరికించి జైళ్ళలో పెట్టినప్పుడు వారు విడుదల చేసిన ప్రకటన రాజేశ్వరావును ఉత్తేజపర్చింది. వామపక్ష భావాలున్న విద్యార్థులందరినీ ఐక్యపర్చి సాటి విద్యార్థులతో కలిసి ఒక స్టడీ సర్కిల్‌ని ఏర్పాటు చేశారు. తరువాత అది 'యంగ్ కమ్యూనిస్టు లీగ్'గా అవతరించింది.

కృష్ణా జిల్లాలో కమ్యూనిస్టుపార్టీ విస్తరణకు రాజేశ్వరరావు దంపతులు విశేషంగా కృషిచేశారు. కార్మిక, కర్షక సంఘాలను ఏర్పాటు చేసి, మంగళాపురం కూలీల పోరాటానికి, చల్లపల్లి జమిందారు అక్రమాలపై ఉద్యమానికి నేతృత్వం వహించారు. కృష్ణాజిల్లా తిరువూరు తాలూకాలో నైజాం సరిహద్దున ఉన్న తునికిపాడుకు వచ్చిన రావి నారాయణరెడ్డి, బద్దం ఎల్లారెడ్డి ప్రభృతులు నైజాంలో పరిస్థితి గురించి వివరించారు. ఆ క్రమంలోనే రాజేశ్వరరావుకు... ఆరుట్ల లక్ష్మీనరసింహారెడ్డి, రామచంద్రారెడ్డి, దేవులపల్లి వెంకటేశ్వరరావు, చిర్రావూరి లక్ష్మీనరసయ్య ప్రభృతులు కూడా రావడంతో వారందరితో రాజేశ్వరరావుకు పరిచయాలు ఏర్పడ్డాయి. క్రమంగా తెలంగాణాలో అనేకసార్లు పర్యటించి తెలంగాణలో పార్టీ నిర్మాణానికీ, భువనగిరి ఆంధ్ర మహాసభ నిర్వహణకు తోడ్పడ్డారు. తెలంగాణా కమ్యూనిస్టు ఉద్యమ అగ్రనాయకులను సమన్వయ పర్చడంలో,సాయుధ పోరాటంలో కీలకపాత్ర వహించారు.

భారత విప్లవోద్యమం గురించి స్టాలిన్‌తో చర్చించేందుకు అజయ్ ఘోష్, ఎస్ఏ డాంగే, బసవపున్నయ్యలతో పాటు రాజేశ్వరరావు మాస్కో వెళ్ళారు. రాజేశ్వరరావు ఎంత పెద్ద నాయకుడైనా ఏమాత్రం అభిజాత్యాన్ని ప్రదర్శించకుండా, నిరంతరం ఏదో తెలుసు కోవాలనే తపనతో ఉండేవారు. పుచ్చలపల్లి సుందరయ్య పట్ల ఎంతో గౌరవం ఉన్నా, అవిభక్త కమ్యూనిస్టు పార్టీ చీలినప్పుడు ఆయన భారత కమ్యూనిస్టు పార్టీకి నేతృత్వం వహించారు. రాజేశ్వరరావు సిద్ధాంతాలతో ఏనాడూ రాజీ పడలేదు. ఇందిర ప్రభుత్వం తీసుకున్న ప్రగతి శీల చర్యలకు మద్దతు ఇస్తూనే, ఆమె నిరంకుశ పోకడలను తీవ్రంగా వ్యతిరేకించేవారు. 1970వ దశకంలో దేశవ్యాప్తంగా కమ్యూనిస్టుపార్టీ ఆధ్వర్యంలో సాగిన భూ ఆక్రమణ ఉద్యమం పార్టీ ప్రతిష్ఠను పెంచి, అందరి దృష్టిని ఆకర్షించింది. ఆ ఉద్యమం విజయవంతం కావడంలో రాజేశ్వరరావు పాత్ర గణనీయం. ఆయన పిత్రార్జిత ఆస్తిలో తన వాటాను పూర్తిగా పార్టీకోసం వెచ్చించారు. పార్టీకి ఆయన విరాళంగా ఇచ్చిన లక్షలాది రూపాయిలతో ఆరోజుల్లో వందలాది ఎకరాలను కొనగలిగి ఉండేవారనేది వాస్తవం.

ప్రపంచంలో ఎక్కడ ప్రగతి శీల పోరాటాలు జరిగినా వాటికి ఆయన మద్దతు ప్రకటించేవారు. ఉభయ కమ్యూనిస్టు పార్టీలు అనేక సమస్యలపై ఒకే అభిప్రాయాన్ని కలిగి ఉన్నప్పటికీ, సిపిఎం వ్యతిరేక ధోరణి వల్ల ఉభయ కమ్యూనిస్టు పార్టీల పునరేకీకరణ ప్రక్రియ ఆలస్యమవుతోందని ఆవేదన చెందేవారు.

ఆయన ఎన్నో పురస్కారాలను పొందినా,1994 లో పొందిన సోవియట్ యూనియన్ ఆర్డర్ ఆఫ్ లెనిన్ పురస్కారం అత్యంత ప్రతిష్ఠాకరమైనది. సుదీర్ఘకాలం పార్టీకోసం అహర్నిశలు కృషిచేసిన రాజేశ్వరరావు 80 వ ఏట 1994 ఏప్రిల్ 9వ తేదీన హైదరాబాద్‌లో కన్నుమూశారు.

**రామ కిష్టయ్య సంగన భట్ల...**

# అయోధ్యలో మరో అద్భుత ఘట్టం ఆవిష్కరణ

**రామ దర్బార్ విగ్రహాలకు వేదోక్తంగా ప్రాణప్రతిష్ట**

అయోధ్య :
ఉత్తరప్రదేశ్‌లోని అయోధ్య రామాలయంలో గురువారం మరో అద్భుతం చోటుచేసుకుంది. అంగరంగ వైభవంగా రామమందిర మొదటి అంతస్థులో రామ దర్బార్ ప్రాణ ప్రతిష్ట కార్యక్రమం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్యమంత్రి యోగి ఆదిత్యనాథ్ హాజరయ్యారు. వేద మంత్రోచ్చారణ, హవనంతో రామ దర్బార్ ప్రాణ ప్రతిష్ట కార్యక్రమం జరిగింది. ఈ పవిత్ర కార్యక్రమంలో శ్రీరామ జన్మభూమి సముదాయంలో రాజారామ్, ఇతర దేవతలను ప్రతిష్టించారు. గతేడాది జనవరిలో జరిగిన మొదటి ప్రాణ ప్రతిష్ఠ తర్వాత జరిగిన రెండవ కార్యక్రమం ఇది. మూడు రోజుల పాటు జరిగే ఈ వేడుక జూన్ 3న ప్రారంభమైంది. జూన్ 5న ముగింపు వేడుకతో ముగుస్తుంది. ముఖ్యమంత్రి యోగి ఆదిత్యనాథ్ ముఖ్య అతిథిగా హాజరయ్యారు.

# 25 కోట్లమందిని పేదరికం నుంచి బయటపడేశాం

### ప్రజల సంక్షేమమే లక్ష్యంగా ఎన్‌డిఎ కృషి

### ఎక్స్ వేదికగా ప్రధాని మోడీ వెల్లడి

న్యూఢిల్లీ :
పేద ప్రజల సంక్షేమానికి ఎన్‌డీఏ ప్రభుత్వం కట్టుబడి ఉందని ప్రధాని నరేంద్ర మోదీ గురువారం సామాజిక మాధ్యమం ఎక్స్‌లో వెల్లడిరచారు. ప్రజలను పేదరికం నుంచి బయట పడేయటానికి, వారు స్వయంసమృద్ధి సాధించేందుకు ఎన్‌డీఏ దశాబ్ద కాలంగా సాగిన పాలనలో పలు విప్లవాత్మక నిర్ణయాలు తీసుకొన్నట్లు తెలియచేశారు. 25 కోట్ల మందికి పైగా పేదరికం నుంచి బయట పడ్డారని పేర్కొన్నారు. ప్రతిఒక్కరూ గౌరవంగా జీవించడానికి వీలుగా.. సమ్మిళిత, స్వయంసమృద్ధి భారత్‌ను తయారుచేసేందుకు ఎన్‌డీఏ ప్రభుత్వం కట్టుబడి ఉందని ప్రధాని మోదీ పేర్కొన్నారు. తాము ప్రవేశపెట్టిన అన్ని పథకాలు పేదల జీవితాలను మార్చాయన్నారు. పీఎం ఆవాస్ యోజన, పీఎం ఉజ్వల యోజన, జన్‌ధన్, ఆయుష్మాన్ భారత్ వంటివి ప్రజలకు ఇళ్లు, స్వచ్ఛమైన ఇంధనం, బ్యాంకింగ్, హెల్త్‌కేర్, గ్రామాల్లో మౌలిక వసతులను కల్పించాయి. మోదీ సర్కార్ 3.0 ఏర్పడి జూన్ 9 నాటికి ఏడాది పూర్తి కానుంది. దీంతో ఆయన 11 ఏళ్లపాటు నిరంతరాయంగా ప్రధాని పదవిలో కొనసాగినట్లవుతుంది. ఈసందర్భంగా బుధవారం ఏర్పాటు చేసిన మంత్రివర్గ సమావేశంలో మోదీ మాట్లాడుతూ.. ఉన్నతమైన లక్ష్యాలు నిర్దేశిరచుకొని.. వాటిని సాధించేందుకు ఉత్సాహంగా పనిచేయాలని సహచరులకు సూచించారు.

# గిన్నిస్ రికార్డు సాధించేలా యోగా

**జూన్ 21 విశాఖలో**
**5లక్షల మందితో నిర్వహణ**
**ముఖ్య అతిథిగా ప్రధాని మోదీ రాక**
**రీ సైక్లింగ్‌పై ప్రత్యేక పాలసీ తీసుకువస్తాం: చంద్రబాబు**



**అమరావతి, జూన్ 5 (నినాదం) :** అంతర్జాతీయ యోగా దినోత్సవం సందర్భంగా జూన్ 21వ తేదీన ప్రధానమంత్రి నరేంద్రమోదీ ఆధ్వర్యంలో విశాఖపట్నంలో యోగా కార్యక్రమం నిర్వహిస్తున్నామని ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు తెలిపారు. ఈ యోగా కార్యక్రమం గిన్నిస్ బుక్ ఆఫ్ రికార్డ్ సాధించాలని ఆకాంక్షించారు. విశాఖపట్నంలోని ఆర్కేబీచ్‌లో 5 లక్షల మందితో యోగా కార్యక్రమం నిర్వహించాలని నిర్ణయించామని తెలిపారు. 25 లక్షల మందికి యోగా సర్టిఫికెట్లు జారీ అవుతాయని ప్రకటించారు. యోగా అనేది ప్రజలందరి జీవితంలో భాగమైందని.. ప్రజలు ఆరోగ్యవంతులు కావాలని కోరుకున్నారు. ఏపీలో గ్రీన్ కవర్ పెంచటం, గ్రీన్ ఎనర్జీ సాధించటం, సర్క్యులర్ ఎకానమీ, ప్రజల ఆరోగ్యం కోసమే యోగా నిర్వహిస్తున్నామని తెలిపారు. ఇదే స్వచ్ఛాంధ్ర- స్వర్ణాంధ్ర అని సీఎం చంద్రబాబు వ్యాఖ్యానించారు. ప్లాస్టిక్ కాలుష్యాన్ని నియంత్రించడమే లక్ష్యంగా పనిచేస్తామని ముఖ్యమంత్రి చంద్రబాబు ఉద్ఘాటించారు. ప్లాస్టిక్ మానవాళికి పెనుసవాల్‌గా మారిపోయిందని తెలిపారు. ఆవులు, గేదెలు ప్లాస్టిక్ వ్యర్థాలను తింటు-న్నాయని.. ఆ పాలనే మనం తాగుతున్నామని వివరించారు. ఏనుగులు కూడా ప్లాస్టిక్ తిని అనారోగ్యం పాలవుతున్నాయని చెప్పారు ముఖ్యమంత్రి చంద్రబాబు. ప్రతీ నెలా మూడో శనివారం స్వచ్ఛాంధ్ర కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నామని ముఖ్యమంత్రి చంద్రబాబు వెల్లడించారు. ప్లాస్టిక్ వ్యర్థాలు ఎక్కడా కనిపించకుండా చేయాలన్నదే తమ లక్ష్యమని చెప్పారు. భూతాపంతో ఉష్ణోగ్రతలు గణనీయంగా పెరిగాయని.. గ్లోబల్ వార్మింగ్ ప్రపంచానికి సవాల్‌గా మారిందని చెప్పకొచ్చారు. వర్షాలు తగ్గాయి, భూగర్భజలాలు ఇంకిపోతున్నాయి, సాగునీరు తగ్గిపోతోందని అన్నారు. భూగర్భ జలాల్లో ఫ్లోరైడ్ పెరిగి అనారోగ్య సమస్యలు వస్తున్నాయని చెప్పారు. ప్రస్తుతం ఏపీలోని 68 నియోజకవర్గాల్లో ఉన్న నగరవనాలను 175 నియోజకవర్గాల్లోనూ ఏర్పాటు చేస్తామని ముఖ్యమంత్రి చంద్రబాబు పేర్కొన్నారు. రీసైక్లింగ్‌పై ప్రత్యేక పాలసీ తీసుకురావాలని ఉన్నతాధికారులను ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ఆదేశించారు. గురువారం ప్రపంచ పర్యావరణ దినోత్సవం సందర్భంగా రాజధాని అమరావతి ప్రాంతంలోని అనంతవరం గ్రామంలో ఏర్పాటు- చేసిన మొక్కలు నాటే కార్యక్రమంలో డిప్యూటీ- సీఎం పవన్ కళ్యాణ్‌తోపాటు సీఎం చంద్రబాబు నాయుడు పాల్గొన్నారు. ఈ సందర్భంగా చంద్రబాబు నాయుడు మాట్లాడుతూ.. రీసైక్లింగ్ అంశంలో శాఖల మధ్య సమన్వయం అవసరమని పేర్కొన్నారు. రాజధాని అమరావతిలో పచ్చదనం పెంచేందుకు ప్రధాని నరేంద్రమోదీ చేసిన సూచనలు సైతం పరిగణనలోకి తీసుకోవాలని ఈ సందర్భంగా అధికారులను సీఎం చంద్రబాబు ఆదేశించారు. మియావాకీ గార్డెన్ల అభివృద్ధికి చర్యలు తీసుకోవాలంటూ దిశానిర్దేశం చేశారు. మలేషియా, సింగపూర్, సౌత్ కొరియా, జపాన్, అమెరికాలో మియావాకీ విధానాలపై దృష్టి సారించాలని ఉన్నతాధికారులకు సీఎం చంద్రబాబు సూచించారు. పంచాయతీ రాజ్, పట్టణాభివృద్ధి, కాలుష్య నియంత్రణ మండలి తదితర శాఖల సమన్వయంతో ప్రతీ 15 రోజులకోసారి రీసైక్లింగ్ విధానంపై తనకు నివేదిక సమర్పించాలని ఆదేశించారు. సైక్లింగ్‌పై మూడు ప్రాంతాల్లో ఎగ్జిబిషన్లు ఏర్పాటు చేసి.. మొబైల్ వాహనం ద్వారా కళాశాలల విద్యార్థులకు అవగాహన కల్పించాలని ఉన్నతాధికారులను సీఎం చంద్రబాబు ఆదేశించారు. ఈ సందర్భంగా పర్యావరణ పరిరక్షణపై కాలుష్య నియంత్రణ మండలి ఏర్పాటు చేసిన స్టాళ్లను సీఎం చంద్రబాబు నాయుడుతోపాటు డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ సందర్శించారు. ఈ కార్యక్రమంలో మంత్రి నారాయణతోపాటు పలువురు మంత్రులు, ఉన్నతాధికారులు హాజరయ్యారు. రోవైపు రాజధాని అమరావతిని కూటమి ప్రభుత్వం అంతర్జాతీయ ప్రమాణాలతో నిర్మిస్తున్న క్రమంలో ఆ ప్రాంతంలో 30 శాతం బ్లూ అండ్ గ్రీన్ ఉండేలా నిర్మాణాలను ప్రభుత్వం చేపడుతోంది. భవిష్యత్తులో కనీసం 2 నుంచి 3 డిగ్రీల ఉష్ణోగ్రతలు తక్కువ ఉండేలా జాగ్రత్తలు తీసుకుంటుంది. సింగపూర్, జపాన్‌తో సంప్రదించి అక్కడ ప్లాంటేషన్ ఎలా ఉందో.. అదే తరహాలో ఇక్కడ సైతం ఉండే విధంగా చర్యలు చేపట్టాలని సీఎం చంద్రబాబు ఇప్పటికే ఆదేశాలు జారీ చేశారు.

# నాలుగేళ్లలో ఐదు కోట్ల మొక్కలు నాటడం లక్ష్యం

**పర్యావరణ పరిరక్షణలో ఏపీని అగ్రగామిగా నిలబెడతాం**
**వచ్చే ఏడాదికల్లా ప్లాస్టిక్ వినియోగం లేకుండా చేస్తాం**
**వ్యర్థాలతో విద్యుత్ ఉత్పత్తికి ప్రాధాన్యం ఇస్తాం**
**రాఖీ రోజున అన్నల నక్షత్రానికి అనుగుణంగా విత్తనాల పంపిణీ**
**వనజీవి రామయ్య స్ఫూర్తిని మరువలేము**
**పర్యావరణ దినోత్సవ కార్యక్రమంలో చంద్రబాబు**
**పవన్‌తో కలసి మొక్కలు నాటిన ముఖ్యమంత్రి చంద్రబాబు**



**అమరావతి, జూన్ 5 (నినాదం) :** వచ్చే నాలుగేళ్లలో ఐదు కోట్ల మొక్కలు నాటడం లక్ష్యంగా పెట్టుకోవాలని ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు పిలుపునిచ్చారు. రాజధాని అమరావతి పరిధిలో అంతర్జాతీయ పర్యావరణ దినోత్సవ కార్యక్రమం నిర్వహించారు. అనంతవరం గ్రామంలో మొక్కలు నాటే కార్యక్రమంలో ముఖ్యమంత్రి చంద్రబాబుతో పాటు ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్, మంత్రి నారాయణ పాల్గొన్నారు. ఈ సందర్భంగా ముఖ్యమంత్రి మాట్లాడుతూ.. మొన్నటి వరకు వనజీవి రామయ్యను చూశామని.. ఆయన లేకపోయినా ఇప్పుడు నల్లమల పరిరక్షణ కోసం అంకారావు కృషి చేస్తున్నారని అన్నారు. ఈరోజు ఒక్కరోజే రాష్ట్ర వ్యాప్తంగా కోటి మొక్కలు నాటుతున్నామని తెలిపారు. పర్యావరణ పరిరక్షణలో ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం దేశానికి ఆదర్శంగా నిలవాలన్నారు. రాయలసీమ ప్రాంతంలో హార్టికల్చర్ బాగా అభివృద్ధి చెందుతోందని.. దీని పర్యావసానంగా ఇతర ప్రాంతాల్లో కూడా గ్రీన్ కవర్ పెరుగుతోందన్నారు. గత వైసీపీ ప్రభుత్వానికి చెట్ల వల్ల ఉపయోగం తెలియదని.. వారికి చెట్లు నరకడం తప్ప చెట్లు పెట్టడం తెలియదని విమర్శించారు. ముఖ్యమంత్రి హెలికాప్టర్‌లో వెళితే కింద రోడ్డుపై చెట్లు నరికేవారని మండిపడ్డారు. ముఖ్యమంత్రి, ఉప ముఖ్యమంత్రి వస్తుంటే ఎక్కడైనా ఒక్క చెట్టు తాము నరుకుతున్నామా అని ప్రశ్నించారు. కొన్ని దేశాల్లో చెట్లు నరికితే శాశ్వతంగా జైల్లో పెడతారన్నారు. చెట్లు నరికితే మనిషిని చంపినట్టే అని కొన్ని దేశాల్లో చట్టాలు కూడా ఉన్నాయన్నారు. నాలుగు సంవత్సరాలలో ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో 37 శాతం గ్రీన్ కవర్ రావాల్సి ఉందన్నారు. జీవితంలో 10 చెట్లు కంటే ఎక్కువ పెట్టి పెంచుతున్నవారు ఉన్నారని.. అసలు చెట్లు పెంచని వారికి గాలి పీల్చే హక్కు ఎక్కడిది అని సీఎం చంద్రబాబు నిలదీశారు. అందుకే ఈ ఏడాది 5 కోట్ల మొక్కలు నాటాలని లక్ష్యంగా పెట్టుకున్నట్లు వివరించారు. రాష్ట్రంలో అడవులను 37 శాతానికి పెంచాల్సిన అవసరం ఉంది. అటవీ విస్తీర్ణం పెంచడంలో దేశానికే ఏపీ ఆదర్శంగా నిలవాలన్నారు. గ్లోబల్ వార్మింగ్ ప్రపంచానికే పెద్ద సవాల్‌గా మారింది. దీంతో వాతావరణంలో మార్పులు వస్తున్నాయి. పద్మశ్రీ వనజీవి రామయ్య నా వద్దకు ఎప్పుడు వచ్చినా.. మొక్క తీసుకుని వచ్చేవారు. ఆయన్ను అందరం స్మరించుకోవాల్సిన అవసరముంది. ఇవాళ 16 రకాల మొక్కలు నాటాం. మూడేళ్ల వరకు మనం మొక్కను కాపాడితే తర్వాత అదే పెరుగుతుంది. ప్లాస్టిక్ వినియోగం తగ్గించడం కూడా పర్యావరణ పరిరక్షణలో కీలకమైంది. స్వర్ణాంధ్ర అంటే కేవలం ఆదాయం పెంచడం మాత్రమే కాదు. ఆరోగ్యం, పర్యావరణాన్ని రక్షించుకోవడమూ అందులో భాగమే. నా మనసుకు బాగా దగ్గరగా ఉండే సబ్జెక్ట్ పర్యావరణ పరిరక్షణ అని అన్నారు. ప్లాస్టిక్ వినియోగం మనుషులకే కాదు.. జంతువులకూ ప్రమాదంగా మారింది. మనం తినే తిండి, పండించే పంటలు ప్లాస్టిక్ మయం అవుతున్నాయి. కొందరు చికెన్ వ్యర్థాలను చేపల పెంపకంలో వాడుతున్నారు. చేపలకు చికెన్ వ్యర్థాలు వేస్తే... అనారోగ్య సమస్యలు వస్తాయి. స్వార్థంతో కాకుండా అందరం భావితరాల కోసం బతకాలి. రాయలసీమలో హార్టికల్చర్ బాగా అభివృద్ధి చెందుతోంది. చెత్త నుంచి కూడా సంపద సృష్టించే మార్గాలు ఉన్నాయి. వరి వ్యర్థాల నుంచి కూడా బయో ఫ్యూయల్ తయారు చేసే అవకాశం ఉంది. చెత్త నుంచి విద్యుత్ ఉత్పత్తి చేసే ప్రయత్నాలను గతంలోనే ప్రారంభించాం. తెదేపా ప్రారంభించిన ప్రయత్నాలను గత వైకాపా ప్రభుత్వం మధ్యలోనే నిలిపివేసిందని చంద్రబాబు అన్నారు. రాఖీలు కట్టే చెల్లెమ్మలకు ఇకపై అన్న నక్షత్రం పేరుకు తగ్గట్టుగా విత్తనాలు ఇస్తామన్నారు. ఈ ఏడాదిలోనే ఈ వినూత్న కార్యక్రమానికి శ్రీకారం చూడతామని తెలిపారు. నక్షత్రం చూసుకుని అన్నకు రాఖీ కడితే చెట్ల పెంపకానికి ఉపయోగపడుతుందన్నారు. ప్రతి ఒక్కరు ఇంట్లో రూఫ్ టాప్ గార్డెన్ లేదా కిచెన్ గార్డెన్ ఏర్పాటు- చేసుకోవాలని సూచించారు. చేపలు, చికెన్, ఇళ్లలో నుంచి వచ్చే వెస్ట్‌తో రీసైక్లింగ్‌కు ఉపయోగిస్తామన్నారు. నల్లమల అడవుల్లో విలువైన మూలికలు ఉన్నాయన్నారు. ఎర్రచందనంతో పాటు- నల్లమల అడవులలో ఉన్న వనమూలికలనూ కాపాడుకోవాలని చెప్పుకొచ్చారు. చెత్త నుంచి విద్యుత్ ఉత్పత్తి చేస్తున్నామని.. వచ్చే మూడేళ్లలో వెస్ట్ టూ ఎనర్జీ ప్లాంట్లు వస్తున్నాయన్నారు. వచ్చే ఏడాది నాటికి పూర్తిగా ప్లాస్టిక్‌ను నిషేధిస్తామన్నారు. 175 నియోజక వర్గాల్లో నగర వనాలు ఏర్పాటు- చేస్తామని ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు పేర్కొన్నారు. వచ్చే ఏడాది ఇదే రోజు కోటి మొక్కలు నాటాలని సంకల్పం పెట్టుకున్నాం అని ఏపీ డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ అన్నారు.. అమరావతి రాజధాని ప్రాంతం అనంతవరంలో ప్రపంచ పర్యావరణ దినోత్సవం - వనమహోత్సవం కార్యక్రమం ప్రారంభం అయింది. సభ ప్రాంగణంలో ఏర్పా-టైన స్టాళ్లను పరిశీలించారు సీఎం చంద్రబాబు డిప్యూటీ- సీఎం పవన్ కల్యాణ్, కొంతమంది మంత్రులు అధికారులు కూడా స్టాళ్లు పరిశీలించారు.. స్టాల్స్ వివరాలు అడిగి తెలుసుకున్నారు చంద్రబాబు, పవన్ కల్యాణ్... పర్యావరణ దినోత్సవానికి గుర్తుగా మొక్కలు నాటారు.. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన కార్యక్రమంలో పవన్ మాట్లాడుతూ.. వచ్చే ఏడాది ఇదే రోజు కోటి మొక్కలు నాటాలని సంకల్పం పెట్టుకున్నాం అన్నారు.. అడవుల్లో కార్చిచ్చు ఆపే ప్రయత్నాలు చేయాలన్న ఆయన.. అటవీ పరిరక్షణ సమితి ఉద్యమకారులు అంకారావు అడవుల పరిరక్షణకు ఎన్నో ప్రయత్నాలు చేస్తున్నారు.. గతంలో ఇంటి అడ్రెస్ కావాలంటే అదిగో.. ఆ మర్రిచెట్టు పక్కవీధిలో అనేవారు.. ఇప్పుడు అసలు అలాంటి పరిస్థితి లేదని ఆవేదన వ్యక్తం చేశారు.. పర్యావరణ పరిరక్షణలో ఆంధ్రప్రదేశ్ తలమానికంగా ఉండాలని ఆకాక్షించారు.. ఇక, అందరికి మనస్ఫూర్తిగా పర్యావరణ దినోత్సవం శుభాకాంక్షలు తెలిపారు.

## పర్యావరణ పరిరక్షణ అందరి బాధ్యత: పవన్

**అమరావతి, జూన్ 5 (నినాదం):** పర్యావరణ పరిరక్షణ ప్రతి ఒక్కరి బాధ్యత అని పర్యావరణ దినోత్సవం సందర్భంగా డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ ఎక్స్‌లో పోస్టు పెట్టారు. భవిష్యత్ తరాలకి అందించాల్సిన గొప్ప బహుమతి శుభ్రమైన పర్యావరణం.. చెట్లు నాటి పచ్చదనాన్ని పెంచుదాం.. నీటి కాలుష్యాన్ని నివారిద్దాం నీటి వనరులను కాపాడుకుందాం.. వన్యప్రాణులను రక్షించుకుందాం.. జీవవైవిధ్యాన్ని పరిరక్షిద్దాం.. పర్యావరణాన్ని ప్రేమిద్దాం.. భవిష్యత్ తరాల భద్రతకై కృషి చేద్దాం అని పిలుపునిచ్చారు.. ఇక, సుసంపన్నమైన ప్రకృతిని మన పిల్లలకు బహుమతిగా ఇద్దాం.. ఇది మన భూమి.. ఇది మన బాధ్యత అని తన ట్వీట్‌లో డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ పేర్కొన్నారు.

## హరితాంధ్రప్రదేశ్ లక్ష్యంగా వనమహోత్సవం

**2.60 లక్షల మొక్కలు నాటాలన్న సంకల్పం**
**పర్యావరణ దినోత్సవం సందర్భంగా ర్యాలీలో కలెక్టర్**



**విజయవాడ, జూన్ 5 (నినాదం) :** హరితాంధ్రప్రదేశ్ లక్ష్యంలో భాగంగా జిల్లాలో ఈ ఏడాది వనమహోత్సవం సందర్భంగా 2.60 లక్షల మొక్కలు నాటాలన్న సంకల్పంలో ప్రతిఒక్కరూ భాగస్వాములు కావాలని, పచ్చదనంతో కళకళలాడుతూ జిల్లాకు బ్రాండ్ ఇమేజ్‌ను తీసుకొచ్చేందుకు కృషిచేద్దామని జిల్లా కలెక్టర్ డా. జి.లక్ష్మీశ పిలుపునిచ్చారు. ప్రపంచ పర్యావరణ దినోత్సవం సందర్భంగా కాలుష్య నియంత్రణ మండలి ఆధ్వర్యంలో నగరంలోని సత్యనారాయణపురంలో నిర్వహించిన అవగాహన ర్యాలీని గురువారం కలెక్టర్ లక్ష్మీశ ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పచ్చదనంతోనే పర్యావరణ పరిరక్షణ సాధ్యపడుతుందన్నారు. మారుతున్న వాతావరణ మార్పులతో పాటు సంప్రదాయ ఇంధన వనరులను అవసరానికి మించి వినియోగిస్తుండటం వల్ల విపరీతమైన కాలుష్యం ఏర్పడి ఎన్నో అనర్థాలకు దారితీస్తోంద న్నారు. ముఖ్యంగా ప్రకృతి వైపరీత్యాలకు కారణం వాతావరణంలో సమతుల్యత దెబ్బతినడమేనన్నారు. ఇలాంటి పరిస్థితుల నుంచి దేశాన్ని రక్షించుకోవాలంటే మొక్కలు నాటి వాతావరణ కాలుష్యాన్ని అరికట్టడ మేనన్నారు. ప్రతిఒక్కరూ ఒక మొక్కను నాటి సంరక్షిస్తే చాలని.. దేశం పచ్చదనంతో విరాజిల్లుతుందన్నారు. జిల్లాలో ఈ ఏడాది వనమహోత్సవంలో 2 లక్షల 60 వేల మొక్కలను నాటాలని లక్ష్యంగా నిర్దేశిరచు కున్నట్లు తెలిపారు. ప్రభుత్వ పరంగా చేపట్టే కార్యక్రమాలకు ప్రజల సహకారం ఎంతో అవసరమన్నారు. పట్టణాల్లో సాధ్యమైనంత మేరకు మొక్కలు నాటి సంరక్షించాల్సిన అవసరముందన్నారు. భూమిపైనే కాక భవనాలపై మిద్దెతోటలను పెంచినట్లయితే నగరాన్ని కాలుష్యం కోరలు నుంచి కాపాడు కోగలుగుతామన్నారు. మొక్కలు నాటి సంరక్షించేందుకు ముందుకు వచ్చే ప్రతిఒక్కరికీ అవసరమైన మొక్కలను అందించేందుకు జిల్లా యంత్రాంగం సిద్ధంగా ఉంటుందన్నారు. ర్యాలీలో కాలుష్య నియంత్రణ మండలి ఈఈ పి.శ్రీనివాస్, జిల్లా పరిశ్రమల అధికారి బి.సాంబయ్య, సేఫ్ ఎన్విరాన్ సంస్థ మేనేజింగ్ డైరెక్టర్ వెలగపూడి వెంకటేశ్వరరావు, వన్ ఎర్త్‌వన్ లైఫ్ ప్రతినిధి ఏలూరి లీలా కుమారి, డీఎంహెచ్‌వో డా. ఎం.సుహాసిని, విద్యార్థినులు తదితరులు హాజరయ్యారు.

## ప్రపంచ దేశాలకు ఆపరేషన్ సిందూర్ వివరాలు

**పాక్ ఉగ్రవాద చర్యలను అంతటా ఎండగట్టాం**
**విదేశీ పృటన వివరాలను విదేశాంగ మంత్రికి సమర్పిస్తాం**
**తెలుగుదేశం పార్లమెంటరీ పార్టీ నేత లావు శ్రీకృష్ణదేవరాయలు**

**న్యూఢిల్లీ, జూన్ 5 (నినాదం) :** ఆపరేషన్ సిందూర్ పరిణామాలు, పాకిస్థాన్ ఉగ్రవాదాన్ని పెంచి పోషిస్తున్న తీరును ఖతార్, సౌత్ ఆఫ్రికా, ఈజిప్ట్, ఐటోపియాలోని ప్రతినిధులకు వివరించామని తెలుగుదేశం పార్లమెంటరీ పార్టీ నేత లావు శ్రీకృష్ణదేవరాయలు తెలిపారు. తాము నాలుగు దేశాలు వెళ్లామని లావు శ్రీకృష్ణదేవరాయలు అన్నారు. వారి నుంచి అపూర్వ స్పందన వచ్చిందని పేర్కొన్నారు. వివిధ దేశాల్లోని మాజీ ప్రధానమంత్రులు, డిప్యూటీ- స్పీకర్లను కలిసి వివరించామని తెలిపారు. తాము కలిసిన ప్రతి దగ్గర భారతదేశం ఎందుకు ఆపరేషన్ సిందూర్ నిర్వహించిందనే విషయం గురించి వివరించామని అన్నారు. సామాన్యులకు ఎలాంటి నష్టం జరగకుండా ఉగ్రవాదుల స్థావరాలను ఎలా టార్గెట్ చేశామనేది వివరించామని లావు శ్రీకృష్ణదేవరాయలు తెలిపారు. ప్రధానమంత్రి నరంద్రమోదీ, విదేశాంగ శాఖ మంత్రి జయశంకర్, కేంద్రమంత్రి కిరణ్ రిజుజు సూచనమేరకు 7 పార్లమెంట్ బృందాలతో కూడిన ఎంపీలందరం 35 దేశాల్లో పర్యటించామని శ్రీకృష్ణదేవరాయలు వెల్లడించారు. శుక్రవారం మధ్యాహ్నం 3 గంటలకు కేంద్ర విదేశాంగ శాఖ మంత్రి జై శంకర్‌తో భేటీ అవుతామని తెలిపారు. విదేశీ పర్యటన అంశాలను వివరిస్తామని చెప్పారు. ఏ దేశానికి వెళ్లినా పాకిస్థాన్ టెర్రరిజాన్ని పెంచి పోషిస్తున్న అంశాన్ని చెబుతున్నారని లావు శ్రీకృష్ణదేవరాయలు అన్నారు. భారతదేశం ఎప్పుడూ శాంతిని మాత్రమే కోరుకుందని వివరించారు. ఉగ్రవాదుల స్థావరాలు ధ్వంసం చేశామని చెప్పుకొచ్చారు. పాకిస్థాన్ న్యూక్లియర్ పేరుతో బ్లాక్‌మెయిల్ చేసేలా ప్రయత్నం చేస్తే దానికి భయపడేదిలేదని తాము చెప్పామని అన్నారు. టెర్రరిజానికి వ్యతిరేకంగా ఆయా దేశాలు ముందుకెళ్లాలని సూచించామని చెప్పారు. టెర్రరిజాన్ని పెంచి పోషిస్తున్న పాకిస్థాన్ తీరును ఎండగట్టామని లావు శ్రీకృష్ణదేవరాయలు అన్నారు. పాకిస్థాన్‌కు ప్రపంచ దేశాల నుంచి ఆర్థిక సహాయం అందకుండా చూడాలని కోరాం, వారిచ్చే నిధుల ద్వారా పాకిస్థాన్ ఉగ్రవాదాన్ని పెంచి పోషిస్తోందని చెప్పుకొచ్చారు. విదేశాలకు వెళ్లే బృందాల్లో తప్పకుండా టీడీపీ తరపున వెళ్లాలని సూచించిన సీఎం చంద్రబాబుకు ధన్యవాదాలు తెలిపారు. టెర్రరిజంపై భారత విధానం ఏంటో పలు దేశాల్లోని ప్రతినిధులకు వివరించామని లావు శ్రీకృష్ణదేవరాయలు పేర్కొన్నారు.

## నెల్లూరు రోడ్డు ప్రమాదంలో ఇద్దరు మృతి

**నెల్లూరు, జూన్ 5 (నినాదం) :** శ్రీపొట్టి శ్రీరాములు నెల్లూరు జిల్లాలో ఆత్మకూరు మండలంలో రోడ్డు ప్రమాదంలో చోటుచేసుకుంది. ఎఎస్ పేట గ్రామ శివారులో ఆటోను కారు ఢీకొట్టడంతో ఇద్దరు దుర్మరణం చెందారు. ఈ ప్రమాదంలో ఐదుగురు తీవ్రంగా గాయపడడంతో ఆస్పత్రికి తరలించారు. పోలీసులు ఘటనా స్థలానికి చేరుకొని సహాయక చర్యలు చేపట్టారు. మృతులు వెంకటరావుపల్లి గ్రామానికి చెందిన కూలీలుగా గుర్తించారు. తెల్లపాడులో పొగాకు గ్రేడింగ్ కోసం కూలీలు ఆటోలో వెళ్తుండగా ఈ ప్రమాదం జరిగింది. ట్రాఫిక్ అంతరాయం లేకుండా వాహనాలను క్రేన్ సహాయంతో పక్కకు తొలగించారు. పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు. క్షతగాత్రులను ఆస్పత్రికి తరలించారు. వీరిలో ముగ్గురి పరిస్థితి విషమంగా ఉంది. ఈ రోడ్డు ప్రమాదంపై మంత్రి ఆనం రామనారాయణరెడ్డి దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. క్షతగ్రాతులకు మెరుగైన వైద్యసేవలు అందించాలని అధికారులను ఆదేశించారు.

# ఏపీ బ్రాండ్ ఇమేజ్‌ను దెబ్బతీయడమే లక్ష్యం

**పెట్టుడులు రాకూడదన్నది జగన్ ఆలోచన**
**పనిలేకనే వెన్నుపోటు దినమంటూ ఆందోళనలు**
**ఇలాగే చేస్తే 11లో 10 పోతాయని రామ్మోహన్ ఎద్దేవా**



**శ్రీకాకుళం, జూన్ 5 (నినాదం) :** వైకాపా అధినేత జగన్.. ఏపీ బ్రాండ్ ఇమేజ్‌ను దెబ్బతీయడమే పనిగా పెట్టుకున్నారని కేంద్ర మంత్రి రామ్మోహన్‌నాయుడు విమర్శించారు. వైకాపా ప్రభుత్వం చెయ్యలేని ఎన్నో పనులను కూటమి ప్రభుత్వం ఏడాది కాలంలో చేసి చూపించిందని అన్నారు. శ్రీకాకుళంలో ఆయన మీడియాతో మాట్లాడుతూ.. ఏడాదిలో దురుద్దేశ ఆందోళనలు తప్ప నిర్మాణాత్మక సూచనలు చేశారా అని ప్రశ్నించారు. రాష్ట్రంలో శాంతిభద్రతలకు విఘాతం కలిగించాలి. పెట్టుడులు రాకూడదన్నది జగన్ ఆలోచనగా ఉందన్నారు. రాష్ట్రానికి జగన్ తీరని ద్రోహం చేశారు. అందుకే ప్రజలు ఆ పార్టీని 11కే పరిమితం చేశారు. జగన్ తీరు మార్చుకోకపోతే 11లో ఈసారి మిగిలేది ఒకటే అని రామ్మోహన్ నాయుడు ఎద్దేవా చేశారు. వెన్నుపోటు- దినోత్సవం కేవలం పనిలేక చేసినట్టుగా ఉందని.. కూటమి ప్రభుత్వంలో ప్రజలు చాలా సంతోషంగా ఉన్నారని కేంద్ర మంత్రి కింజరాపు రామ్మోహన్ నాయుడు అన్నారు. ప్రజల కోసం ప్రభుత్వం చాలా కార్యక్రమాలు చేసిందన్నారు. ఏడాది కాలంలో పెన్షన్, అన్నక్యాటీన్, ఉచిత గ్యాస్ సిలిండర్, యువతకి డీఎస్సీ వంటి కార్యక్రమాలు చేసిందన్నారు. కేందప్రభుత్వం సహకారంతో అమరావతి, పోలవరం, రైల్వే జోన్, స్టీల్ ప్లాంట్ వంటి అసలు జరగవు అనుకున్న కార్యక్రమాలు చేసి చూపించామని తెలిపారు. ప్రతిపక్షానికి ఆనాడే ప్రజలు వెన్ను విరిచారని.. అందుకే 11 సీట్లకు రాష్ట్ర ప్రజలు పరిమితం చేశారని విమర్శించారు. చంద్రబాబు నాయుడు, పవన్ కళ్యాణ్, మోడీ కలిసి ఒక బ్రాండ్ క్రియేట్ చేశారని కేంద్ర మంత్రి రామ్మోహన్ నాయుడు కొనియాడారు. జగన్ మోహన్ రెడ్డి రాష్ట్రానికి ఉపయోగపడే పని ఒక్కటి కూడా చెయ్యడం లేదని.. ఆ బ్రాండ్ వాల్యూ తియ్యడానికి వైసీపీ చూస్తోందన్నారు. జగన్మోహన్ రెడ్డి ముఖ్య ఉద్దేశం రాష్ట్రానికి పెట్టు-బడులు రాకుండా చేయడమే అని ఆరోపించారు. రాష్ట్రంలో శాంతి భద్రతలకు భంగం కలిగిస్తూ.. రాష్ట్రంలో ఏదో జరిగిపోతుందని ప్రజలు అనేకునేలా చేస్తున్నారన్నారు. ఇలానే కొనసాగిస్తే వైఎస్ఆర్సీసీకి రానున్న రోజుల్లో 11లో 10 తీసి ఒక్క సీటుకే పరిమితం చేస్తారని విమర్శించారు. ఇక్కడ జరిగిన ప్రపంచ పర్యావరణ దినోత్సవ కార్యక్రమంలో మంత్రిపాల్గొన్నారు. అలాగే మొక్కులు నాటారు.

# మొక్కలు నాటుదాం.. పర్యావరణం కాపాడుదాం

**రాష్ట్ర వ్యాప్తంగా కోటి మొక్కలను నాటే కార్యక్రమం**
**పర్యావరణ సమతౌల్యతతోనే జీవన ప్రమాణాలు**
**ఆరోగ్య శాఖ మంత్రి సత్య కుమార్ యాదవ్**

**విజయవాడ, జూన్ 5 (నినాదం):** మొక్కలు నాటడం ద్వారా పర్యావరణ సమతుల్యతను కాపాడుతూ, ప్రజల జీవన ప్రమాణాలు పెంచే విధంగా కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు కృషిచేస్తున్నాయని వైద్య ఆరోగ్యం, కుటుంబ సంక్షేమం, జిల్లా ఇన్చార్జి మంత్రివర్యులు సత్య కుమార్ యాదవ్ అన్నారు. ప్రపంచ పర్యావరణ దినోత్సవం, వనమహోత్సవం -2025 కార్యక్రమాన్ని పురస్కరించుకొని గురువారం జిల్లా అటవీ శాఖ ఆధ్వర్యంలో విజయవాడ రూరల్ కొత్తూరు తాడేపల్లి వద్ద నగరవనం వద్ద మంత్రి సత్యకుమార్ యాదవ్, స్థానిక శాసనసభ్యులు వసంత కృష్ణ ప్రసాద్, జిల్లా కలెక్టర్ డా.జి లక్ష్మీశ మొక్కలను నాటారు. అనంతరం మంత్రి మాట్లాడుతూ మొక్కలు నాటుదాం.... పర్యావరణాన్ని కాపాడుదాం... అనే వినాదంతో రాష్ట్ర వ్యాప్తంగా కోటి మొక్కలను నాటే కార్యక్రమానికి శ్రీకారం చుట్టారన్నారు. మొక్కలను నాటి సంరక్షించడం ద్వారా పర్యావరణ సమతౌల్యత పాటు జీవన ప్రమాణాలు పెరుగుతాయన్నారు. గత ప్రభుత్వ హయాంలో మొక్కలు నాటడం మాని చెట్లను నరికివేసేవారన్నారు. ప్రధాన మంత్రి నరేంద్ర మోడీ, ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు పర్యావరణ పరిరక్షణకు ప్రాధాన్యతనిస్తూ మొక్కలు నాటడాన్ని ప్రోత్సహిస్తున్నారన్నారు. కోవిడ్ సమయంలో ఆక్సిజన్ విలువను ప్రతి ఒక్కరు గుర్తించారని అన్నారు. ఒక చెట్టు తన జీవిత కాలంలో 50 నుండి వంద సంవత్సరాల కాలంలో రూ. 10 లక్షలు విలువైన ఆక్సిజన్ ప్రకృతికి అందిస్తుందన్నారు.

# బీచ్ టూరిజం అభివృద్ధికి కృషి

**మసూల బీచ్ ఫెస్టివల్ ద్వారా తొలి అడుగు**
**మంగినపూడిలో నాలుగు రోజులు ఉత్సవాలు**
**బీచ్ ఫెస్ట్ ప్రారంభించిన మంత్రులు**



**మచిలీపట్నం, జూన్ 5 (నినాదం) :** ఏపీలో బీచ్ టూరిజం అభివృద్ధికి కృషి చేస్తున్నామని మంత్రి కొల్లు రవీంద్ర వ్యాఖ్యానించారు. మసూల బీచ్ ఫెస్టివల్ ద్వారా తొలి అడుగు వేశామని తెలిపారు. మచిలీపట్నం మంగినపూడి బీచ్‌లో ఇంత పెద్ద బీచ్ ఫెస్ట్ నిర్వహించడం గర్వంగా ఉందని తెలిపారు. దక్షిణ భారత దేశంలోనే మసూల బీచ్ ఫెస్ట్ అతి పెద్దదని అన్నారు. మసూల బీచ్ ఫెస్టివల్‌ని మంత్రి కొల్లు రవీంద్ర రాష్ట్ర పర్యాటకశాఖమంత్రి కందుల దుర్గేశ్ ముఖ్యఅతిథిగా హాజరై కార్యక్రమాన్ని ప్రారంభించారు. బీచ్ ఫెస్ట్... పర్యాటకులు, జిల్లావాసులకు వినోదం, ఆహ్లాదం, అన్ని రాష్ట్రాల రుచులను అందించనుంది. విద్యా, సాంస్కృతిక కేంద్రంగా.. స్వాతంత్ర్య, రాజకీయ చైతన్యానికి కేంద్ర బిందువుగా నిలిచిన మచిలీ పట్నం చరిత్రను గుర్తు చేసేలా మంగినపూడిలో నాలుగు రోజులు ఉత్సవాలు జరగనున్నాయి. ఈ నెల 5 నుంచి 8 వరకు సాంస్కృతిక, వినోద కార్యక్రమాలు, జాతీయ స్థాయిలో సికయాకింగ్, కనోయింగ్ బీచ్ కబడ్డీ, వాలీబాల్ పోటీ-లు నిర్వహిస్తున్నారు. 80 అడుగుల అమరావతి ఐకానిక్ టవర్, 100 అడుగుల ఎత్తులో జాతీయ పతాకం శాశ్వత నిర్మాణాలుగా ఏర్పాటు చేశారు. కార్యక్రమంలో మంత్రి కొల్లు రవీంద్ర, ఆర్టీసీ ఛైర్మన్ కొనకళ్ల నారాయణ పలువురు ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా మంత్రి మీడియాతో మాట్లాడారు. టూరిజం అభివృద్ధికి ముఖ్యమంత్రి చంద్రబాబు ఆలోచనలకు అనుగుణంగా అడుగులు వేస్తున్నామని మంత్రి కొల్లు రవీంద్ర ఉద్ఘాటించారు. 2018లో మసూల బీచ్ ఫెస్టివల్ అత్యంత ఘనంగా నిర్వహించామని.. కానీ గత వైసీపీ పాలకులు నాశనం చేశారని తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. బీచ్‌లోకి రావడానికి కూడా లేకుండా అడ్డుకున్నారని మండిపడ్డారు. గేట్ వే ఆఫ్ అమరావతిగా బందరును మార్చేందుకు ఈ ఫెస్ట్ ద్వారా అడుగులు వేశామని చెప్పారు. అమరావతిలోని అసెంబ్లీ నమూనాను ఫెస్టివల్‌కి వచ్చేవారికి కనువిందు చేసేలా ఏర్పాటు చేశామని వెల్లడించారు. పింగళి వెంకయ్యని స్మరించుకుంటూ.. అతి పెద్ద జాతీయ జెండా ఏర్పాటు చేసుకున్నామని మంత్రి కొల్లు రవీంద్ర తెలిపారు. నాలుగు రోజుల పాటు జరిగే పండుగలో అడ్వెంచర్ స్పోర్ట్స్, పారా గైడింగ్, బీచ్ కబడ్డీ, బీచ్ వాలీబాల్‌తో సహా చాలా ఏర్పాట్లు చేశామని అన్నారు. దేశంలోని అన్ని రుచులు ఒకే చోట అందించబోతున్నామని చెప్పుకొచ్చారు. స్వదేశీ దర్శన్ కింద నిధులు తీసుకొచ్చి టూరిజం అభివృద్ధికి అధికారులు సహకారం అందించాలని కోరారు. హోటల్స్, రిసార్ట్ ఏర్పాటు చేసేందుకు ముందుకొచ్చే వారికి ప్రభుత్వం అండగా ఉంటుందని తెలిపారు. బందరు పోర్టుని పూర్తి చేసి బందరు భవిష్యత్తుని మారుద్దామని పిలుపునిచ్చారు. ఈ వేడుకలకు విచ్చేసిన వారికి మన ఆతిథ్యం ఎలా ఉంటుందో చూపిద్దామని మంత్రి కొల్లు రవీంద్ర పేర్కొన్నారు. మంగినిపూడి బీచ్‌లో గురువారం నుంచి నాలుగురోలపాటు మసూల బీచ్ ఫెస్టివల్ జరుగనుంది. జాతీయ జెండా ఆవిష్కరణ, క్రీడాకారులతో మంత్రులు కొల్లు రవీంద్ర, కందుల దుర్గేశ్ భారీ ర్యాలీ నిర్వహించారు. బీచ్ ఫెస్టివల్‌లో బీచ్ కబడ్డీ, బీచ్ వాలీబాల్, కయాకింగ్ వంటి పోటీలు నిర్వహించనున్నారు. బీచ్ ఫెస్టివల్ సందర్భంగా 80 అడుగుల అమరావతి ముఖద్వారం, పర్యాటకులని ఆకర్షిస్తూ పలు రకాల స్టాల్స్ ఏర్పాటు చేశారు. బీచ్ ఫెస్టివల్ ఏర్పాట్లను మచిలీపట్నం వాసులు, టూరిస్టులు ఆసక్తిగా తిలకిస్తున్నారు. బీచ్ ఫెస్టివల్‌లో ప్రత్యేక ఆకర్షణగా హెలీరైడ్, పారాగ్లేడింగ్, స్పీడ్ బోటింగ్ ఏర్పాటు చేశారు. బీచ్ ఫెస్టివల్‌లో 22 రాష్ట్రాల నుంచి 4000 మంది క్రీడాకారులు పాల్గొనున్నారు. బీచ్ ఫెస్టివల్‌తో మచిలీపట్నం, చిలకలపూడి బీచ్‌లో సందడి వాతావరణం నెలకొంది.



## జిహెచ్ఎంసి కౌన్సిల్ సమావేశంలో మల్కాజ్గిరి నియోజకవర్గం

# ప్రజా సమస్యలపై ప్రశ్నల వర్షం

**అల్వాల్, జూన్ 4 (నినాదం న్యూస్)**
1. రైల్వే బోర్డు సెప్టెంబర్ 2022లో తీర్మానం చేసుకొని రైల్వే లెవెల్ క్రాసింగ్ లు ఆర్ యు బి లు నిర్మాణం కోసం 100% నిధులు ఇస్తామని ఎన్వోసీలు తీసుకొని జలమండలి, విద్యుత్, టౌన్ ప్లానింగ్ వివిధ శాఖలతో సమన్వయంతో ఎన్వోసీ తీసుకొని ఎమ్మెల్యే అయినప్పటినుండి సంవత్సర కాలం నుండి ఆర్యుబి నిర్మాణం అనుమతి తేవాలంటే సంవత్సర కాలం సమయం పట్టిందని ఆర్ యు బి నిర్మాణాల కోసము రెవెన్యూ అధికారులు ఎమ్మార్వో చుట్టూ తిరిగి అక్కడ రేట్లు ఎంత ఉన్నాయి కంపెన్సేషన్ ఇవ్వడానికి ఎంత ఖర్చు కావాలా ఉదాహరణకు 74 కోట్లతో వాజపేయి నగర్ రైల్వే బోర్డు ఇస్తామని చెప్పినాక మన వాళ్లు బండ గుర్తు లాగా బండలాగా ఇంత అవుతుందని చెప్పేస్తున్నారు. సరిగ్గా వివరాలు లేక ఏమవుతుందంటే ఆ ఫైల్ను వెనుకకు వాపస్ పంపిస్తున్నారు. 2. వార్డు ఆఫీసులో కు తాళాలు వేసి నిరుపయోగంగా ఉన్న వార్డ్ ఆఫీసులను కమ్యూనిటీ హాలుగా స్థానిక కాలనీ వాసులకు ఉపయోగపడే విధంగా చూడాలని ఉదాహరణగా 135 వెంకటాపురం డివిజన్ అశోక్ నగర్ లోగల హరిజన బస్తిలో ఉన్న వార్డు కార్యాలయం నిరూపయోగం ఉండడంతో స్థానిక పేద ప్రజలు పుట్టినరోజులు గాని ఎవరైనా కాలం చేసి తర్వాత అవసరాలకు ఉపయోగించుకునేలా లేకుండా పోయిందని వెంటనే అందుబాటులోకి తేవాలని ఎమ్మెల్యే



కోరారు. 3. హిందువులను చాలా చులకనగా చూస్తున్నారు మచ్చ బొల్లారం డివిజన్లోని సర్వే నెంబర్ 198 ,199 లో గల హిందూ స్మశాన వాటిక లో రెండు ఎకరాలలో డంపింగ్ యార్డ్ నిర్మించి రాంకీ సంస్థకు అప్పగించారు స్థానిక జిహెచ్ఎంసి డిప్యూటీ కమిషనర్ రెండు ఎకరాల స్థలం డంపింగ్ యార్డ్ కు కేటాయించారని అంటున్నారు స్థానిక ఎమ్మార్వో గ కలెక్టర్ గారు అది హిందూ స్మశాన వాటిక స్థలం అనేసి తెలుపుతున్నారు. ప్రజలకు ఇబ్బంది తలెత్తే విధంగా వ్యవహరిస్తున్నారని హిందూ స్మశాన వాటిక ను పరిరక్షించాలని కోరారు. 4. మల్కాజ్గిరి డివిజన్ సఫిల్గుడాలోని సీవరేజ్ ట్రీట్మెంట్ ప్లాంట్ %బ్యూ% నిర్మాణం వద్ద చెక్ డ్యాం కట్టేటప్పుడు సిల్ట్ తీయకపోవడంతో పేరుకుపోయి దాని వెనుక ఉన్న బలరాం నగర్ లో నీరు పేరుకుపోయి అక్కడ ఉన్న మురుగునీరు రాకుండా రివర్స్ పోతుంది స్థానిక బలరాం నగర్ పరిసర కాలనీవాసులు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని సిల్ట్ తీయమని ప్రైవేట్ కాంట్రాక్టర్లకు మెగా ప్రాజెక్టు జిహెచ్ఎంసి అప్పగించగా సంవత్సరకాలం కోట్లాది ప్రజా ధనం వృధా అవుతుందని ఎన్నిసార్లు సిల్ట్ తీయమని అడిగినా మెగా కాంట్రాక్టర్ జిహెచ్ఎంసి అధికారులు ఎవరూ మాకు సంబంధం లేదు అంటున్నారు నీరు వచ్చి ఓవర్ ఫ్లో అయితుంది అదే నీరు చెరువులోకి పోతుంది కోట్ల రూపాయల ప్రజాధనం పెట్టి దానిని ఏ విధంగా నిరుపయోగంగా ఉంచారు ప్రజలకు ఉపయోగించుకునే పరిస్థితి లేదు సిల్ట్ తీయకపోవడంతో నీరు పైనుంచి ఓవర్ ఫ్లో అవుతుంది ప్రతి ఎస్టిపి దగ్గర ఫ్లోమీటర్ను పెట్టి చెక్ చేయాలని కోరుతున్నాను. 5. పారిశుద్ధ కార్మికుల కొరతతో మల్కాజ్గిరి నియోజకవర్గంలో పారిశుద్ధ కార్మికులు 476 మంది అందులో డెత్ కేసులు, డిలీట్ చేయబడ్డ వారిని కలిపి 38 , వారాంతపు సెలవుల పైన 50 నుంచి 52 మంది విధులకు హాజరు కారు, రోజు పని చేసేవారు 360 నుంచి 370 మంది ఉంటారుకానీ రోడ్డు సాంద్రతను బట్టి 760 మంది కావలసి ఉంటుంది పారిశుధ్య నిర్వహణ సరిగ్గా జరగడంలేదని ఏ ఎం హెచ్ ఓ ల దృష్టికి తీసుకెళ్లిన పారిశుద్ధ కార్మికుల సిబ్బంది కొరత ఉందని అంటున్నారని దీనిపై వెంటనే చర్యలు తీసుకోవాలని 6. సి ఆర్ ఎం పీ రోడ్ల మల్కాజ్ గిరి సర్కిల్ గాని ,అల్వాల్ సర్కిల్ లో గానీ వారి కాంట్రాక్టు ప్రకారం ఒక్క పని, నిర్వహణ సరిగ్గా లేదని జోనల్ కమిషనర్ లు పట్టించుకోవడం లేదని, రోడ్ల కింద ఉన్న నాళాలను ఎక్స్టెన్షన్ చేయాలని, ఫుట్పాత్ లు నిర్మించాలని కానీ అలా చేయడం లేదు వీటిపై విజిలెన్స్ టీం వేయాలని విజిలెన్స్ టీమ్ లో తనను మెంబర్ గా నియమించాలని జోనల్ కమిషనర్లు రివ్యూ మీటింగ్లు పెట్టడం లేదని ఆరు నెలల కాలం అయితే వారు బయటపడిపోతారని అధికారులు అలసత్వం ప్రదర్శిస్తున్నారని ప్రజా సమస్యలను ప్రస్తావించి పరిష్కార దిశగా కృషి చేయాలని, మల్కాజ్గిరి అభివృద్ధికి నూతన ప్రతిపాదనలు జిహెచ్ఎంసి కమిషనర్ అందజేయడం జరిగిందని మల్కాజ్గిరి ఎమ్మెల్యే మర్రి రాజశేఖర్ రెడ్డి అన్నారు.

# మొక్కల పెంపకం ప్రణాళికాబద్ధంగా చేపట్టాలి

**కోతులకు ఆహారమైన పండ్లు, కూరగాయల మొక్కలను అటవీ ప్రాంతంలో పెద్ద ఎత్తున పెంచాలి.**

**జాతీయ రహదారులు, కెనాల్స్‌ల వెంట పెద్ద ఎత్తున అవెన్యూ ప్లాంటేషన్‌కు ప్రణాళిక**

**వన మహోత్సవం కార్యక్రమంపై సంబంధిత అధికారులతో సమీక్షించిన జిల్లా కలెక్టర్**

**ఖమ్మం, జూన్ 05 (నినాదం న్యూస్):**
ఖమ్మం జిల్లాలో వన మహోత్సవం క్రింద నిర్దేశించుకున్న లక్ష్యం మొక్కల పెంపకం ప్రణాళికాబద్ధంగా చేపట్టి, పూర్తి చేయాలని జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ తెలిపారు. గురువారం కలెక్టరెట్ కాన్ఫరెన్స్ హాల్లో వన మహోత్సవం కార్యక్రమంపై సంబంధిత అధికారులతో జిల్లా



కలెక్టర్, స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ డాక్టర్ పి. శ్రీజ, డి.ఎఫ్.ఓ. సిద్ధార్థ్ విక్రమ్ సింగ్ లతో కలిసి సమీక్షించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ మాట్లాడుతూ ప్రపంచ పర్యావరణ దినోత్సవం పురస్కరించుకొని నేడు జిల్లాలో అనేక చోట్ల మొక్కలు నాటడం జరిగిందని అన్నారు. మంత్రి ఆదేశాల మేరకు అర్బన్ పార్క్, ఇతర పల్లె ప్రకృతి వనాలలో ప్లాస్టిక్ వాడకం పూర్తి స్థాయిలో తగ్గించాలని అన్నారు. ఖమ్మం జిల్లాలో ఈ సంవత్సరం ప్రభుత్వం వన మహోత్సవం క్రింద 35.32 లక్షల మొక్కలు నాటే లక్ష్యం నిర్దేశించారని అన్నారు. ప్రతి శాఖల వారు తమకు కేటాయించిన లక్ష్యాలను పూర్తి చేయాలని అన్నారు. గత 10 సంవత్సరాలలో నాటిన మొక్కలు, వాటి సర్వేయల్ రేట్ వివరాలతో కూడిన నివేదిక అందించాలని కలెక్టర్ తెలిపారు. జూన్ నెలలో ముందస్తుగా మొక్కలు నాటేందుకు సైట్ లను జియో కోఆర్డినేట్స్ తో కలిపి గుర్తించాలని అన్నారు. ఉపాధి హామీ పథకం క్రింద నర్సరీలలో పెంచిన మొక్కలను వనమహోత్సవం క్రింద నాటాలని అన్నారు. మనం ఏ ప్రాంతంలో ఎటువంటి మొక్కలు నాటితే సర్వేయల్ రేట్ అధికంగా ఉంటుందో ప్రణాళికాబద్ధంగా చేయాలని అన్నారు. గత మూడు సంవత్సరాలలో ఎక్కడ ప్లాంటేషన్ చేశాము అక్కడ చనిపోయిన మొక్కల స్థానంలో కొత్త మొక్కలు నాటడం, మొక్కలకు ట్రీ గార్డ్స్ ఏర్పాటు చేయడం వంటి చర్యలు తీసుకోవాలని అన్నారు. కోతుల బెడద కారణంగా అటవీ ప్రాంతంలో పండ్ల మొక్కలు, కూరగాయల మొక్కలు పెద్ద ఎత్తున పెంచాలని, జాతీయ రహదారులు, సీతారామ ఎత్తిపోతల పథకం ప్రాజెక్టు కెనాల్స్, ఇతర నీటిపారుదల ప్రాజెక్టు కెనాల్స్ స్థలంలో మొక్కలు నాటాలని కలెక్టర్ సూచించారు. జిల్లాలో అనుకూలంగా ఉన్న స్థలంలో మంకీ ఫుడ్ కోర్ట్ ఏర్పాటుకు చర్యలు తీసుకోవాలని అన్నారు. ప్లాస్టిక్ కవర్ల నివారణకు క్లాత్ బ్యాగ్ వినియోగించాలని కలెక్టర్ తెలిపారు. అనంతరం జిల్లా కలెక్టర్ వనమహోత్సవం కార్యక్రమానికి సంబంధించిన పోస్టర్, క్లాత్ బ్యాగులను ఆవిష్కరించారు. అనంతరం కలెక్టరేట్ ఆవరణలో ప్రపంచ పర్యావరణ దినోత్సవం పురస్కరించుకుని కలెక్టర్ మొక్కలు నాటారు. ఈ సమావేశంలో జెడ్పి సిఇఓ దీక్షా రైనా, డిఆర్డీవో సన్యాసయ్య, జిల్లా బీసీ సంక్షేమ అధికారిణి జ్యోతి, జిల్లా గిరిజన సంక్షేమ అధికారిణి విజయలక్ష్మి, జిల్లా ఇర్రిగేషన్ అధికారి వెంకట్రాం, జిల్లా ఎక్సైజ్ సూపరింటెండెంట్ నాగేందర్ రెడ్డి, ఇడి ఎస్సి కార్పొరేషన్ నవీన్ బాబు, వివిధ శాఖల అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

## నూతన వధూవరులను ఆశీర్వదించిన మాజీ జడ్పిటిసి పైడి

**దమ్మపేట, జూన్ 5(నినాదం న్యూస్):**
మండల పరిధిలోని తొట్టిపంపు గ్రామంలో జరుగుతున్న సున్నం వెంకటేశ్వరరావు, కుమారి దంపతుల కుమారుడి వివాహ వేడుకలో మాజీ జెడ్పిటిసి, జిల్లా సీనియర్ నాయకులు పైడి వెంకటేశ్వరరావు పాల్గొని నూతన వధూవరులను ఆశీర్వదించారు. ఈ క్రమంలోనే కొత్తూరు గ్రామంలో జరుగుతున్న వివాహ వేడుకలో పాల్గొని నవ దంపతులను ఆశీర్వదించారు. ఈ కార్యక్రమంలో వారితోపాటు స్థానిక నాయకులు పాల్గొన్నారు.

## మణుగూరులో ప్రపంచ పర్యావరణ దినోత్సవ ర్యాలీ

**మణుగూరు జూన్ 5 (నినాదం న్యూస్):**
ప్రపంచ పర్యావరణ దినోత్సవ సందర్భంగా మణుగూరులో మండల లీగల్ కమిటీ ఆధ్వర్యంలో గురువారం భారీ ర్యాలీ నిర్వహించారు. ర్యాలీని పురస్కరించుకొని స్థానిక జ్యుడిషియల్ మెజిస్ట్రేట్ ఫస్ట్ క్లాస్ కోర్టు జడ్జి కంబటి సూర్రెడ్డి, అటవీ శాఖ ఉన్నతాధికారులుర్యాలీలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా జడ్జి సూరి రెడ్డి మాట్లాడుతూ పర్యావరణాన్ని కాపాడవలసిన బాధ్యత అందరిపైనా ఉందని, ఈ విషయాన్ని ప్రతి ఒక్కరూ గమనించాలని ఆయన పిలుపునిచ్చారు. పర్యావరణ పరిరక్షణలో భాగంగా ప్రతి వ్యక్తి ఒక మొక్కను నాటి పర్యావరణాన్ని పరిరక్షించాలని పేర్కొన్నారు. వృక్షో రక్షిత అనే నినాదాన్ని ప్రతి వ్యక్తి తూచా తప్పకుండా పాటిస్తే పర్యావరణ పరిరక్షించడం సాధ్యపడుతుందని ఆయన అన్నారు. పర్యావరణ



పరిరక్షణలో భాగంగా మొక్కలను నాటుతూ అడవులను పెంపొందిస్తే సమాజంలో కలిగే ఎన్నో అనర్ధాలను అరికట్టే అవకాశం ఉందని ఆయన అన్నారు. అడవులను పరిరక్షించడం వలన వృక్షాలను అభివృద్ధి చేయటం వలన వాతావరణ కాలుష్యము గాలిలో కాలుష్యాన్ని నివారించే అవకాశం ఉందని ఆయన అన్నారు. ఇప్పటికే అడవులు మన రాష్ట్రంలో 60 శాతం ధ్వంసం పోయినట్లు ఆయన పేర్కొన్నారు. దీని మూలంగా సకాలంలో వర్షాలు కురవక సమృద్ధిగా పంటలు పండక పోవడం ప్రజాజీవనం అస్తవ్యస్తంగా మారిపోతుందని ఆయన అన్నారు. వృక్షాలను సంరక్షిస్తే వర్షాలు కురిసి భూగర్భ జలాలు కూడా ఉద్భవించే అవకాశం ఉందని ఆయన అన్నారు. అడవులను నరకకుండా వృక్షాలను ధ్వంసం చేయకుండా ప్రతి ఒక్కరూ సామాజిక బాధ్యతగా చేపట్టాలని ఆయన పిలుపునిచ్చారు. అకారణంగా అడవులలో నిప్పు పడటం పచ్చని చెట్లు అగ్నికి ఆహుతి కావటం కాలుష్యం పెరిగిపోవడం మానవ మనుగడకే ప్రమాదం గా ఏర్పడుతుందని ఆయన అన్నారు. ప్రతి ఒక్కరూ ఈరోజు నుంచి సామాజిక బాధ్యతగా మొక్కలు నాటి ప్రకృతిని రక్షించి వాతావరణ కాలుష్యాన్ని నిరోధించాలని ఆయన పిలుపునిచ్చారు.

## బీజేపీలో గ్రూప్ రాజకీయాలకు చెక్

**ఎంపీ లాడ్స్ ప్రొసీడింగ్స్ జారీ ఇక నుంచి ఎంపీ అరవింద్ కే**

**నిజామాబాద్ ప్రతినిధి, జూన్ 5 (నినాదం న్యూస్) :**
బీజేపీలో గ్రూప్ రాజకీయాలకు చెక్ పెట్టేందుకు ఎంపీ లాడ్స్ ప్రొసీడింగ్స్ జారీ ఇక నుంచి ఎంపీ అరవింద్ కే జారీ చేయనున్నారు. పార్లమెంట్ నియోజకవర్గ పరిధిలో ప్రతి అసెంబ్లీ నియోజకవర్గానికి ఏడాదికి 70 లక్షలు కేటాయిస్తూ వస్తున్నారు. కోవిడ్ కాలం మినహా మిగిలిన అన్ని సమయాల్లో ఐదు కోట్ల నిధులను ప్రతి



నియోజకవర్గానికి చేరేలా ప్రణాళికలు రూపొందించి అమలు చేస్తూ వస్తున్నారు. అయితే ఇటీవల అసెంబ్లీ నియోజకవర్గాలలో పార్టీలో జరుగుతున్న గ్రూపు రాజకీయాలతో ఎంపీ ధర్మపురి అరవింద్ నిధుల ప్రొసీడింగ్స్ పై తన నిర్ణయాన్ని ఫైనల్ చేయాలని నిర్ణయానికి వచ్చినట్టు తెలిసింది. ఎందుకంటే ప్రతి అసెంబ్లీ నియోజకవర్గం నుంచి తన కార్యాలయానికి వచ్చిన దరఖాస్తులను పరిశీలించి, స్థానిక అవసరాల నిమిత్తం నిధులను కేటాయించే పరిస్థితి ఉండేది. అయితే స్థానిక నాయకుల సిఫారసులకు ప్రాధాన్యత ఇస్తూ నియోజక వర్గంలోని కీలకమైన ముఖ్య నాయకులు, మండలాల అధ్యక్షులు, కార్యకర్తల అభిప్రాయాలను పరిగణలోకి తీసుకొని ముఖ్యమైన పనులకు నిధులు కేటాయిస్తూ, ప్రొసీడింగ్ పత్రాలను ముఖ్య నాయకుల ద్వారా ఇచ్చేవారు. ఈసారి కూడా మొదటగా అలాగే అనుకున్నప్పటికీ , తాజాగా కొన్ని నియోజకవర్గాల్లో బిజెపిలో నెలకొన్న గ్రూపుల నేపథ్యంలో భవిష్యత్తులో తన ద్వారానే ప్రొసీడింగ్ పత్రాలు ఇవ్వాలని నిర్ణయించినట్టు సమాచారం. పార్టీలో గ్రూపు రాజకీయాలకు చెక్ చెప్పేందుకే ఈ నిర్ణయం తీసుకున్నట్టు విశ్వసనీయంగా తెలిసింది. నిజామాబాద్ పార్లమెంట్ పరిధిలో బిజెపి బలోపేతం అవుతున్న తరుణంలో పార్టీలో జరుగుతున్న పరిణామాల నేపథ్యంలో ఎంపీ ల్యాడ్ నిధుల కేటాయింపులు, వాటి ఖర్చు అభివృద్ధి నిధుల విషయం మొత్తం ఎంపీ అర్వింద్ పర్యవేక్షణకు సిద్ధమైనట్టు, అదేవిధంగా తన కార్యాలయ సిబ్బందికి సైతం ఆదేశాలిచ్చినట్టు సమాచారం.

## పర్యావరణ పరిరక్షణపై బీట్ ఆఫీసర్లు అవగాహన కలిగి ఉండాలి

**ఆళ్లపల్లి జూన్ 5 నినాదం న్యూస్ :**
పర్యావరణ పరిరక్షణ కోసం తీసుకోవాల్సిన జాగ్రత్తలపై ప్రజలకు అవగాహన కల్పించాలని బీట్ ఆఫీసర్లను కాచనపల్లి రేంజర్ చలపతిరావు ఆదేశించారు. గురువారం మండల పరిధిలోని కాచనపల్లి రేంజ్ కార్యాలయంలో ప్రపంచ పర్యావరణ దినోత్సవం సందర్భంగా కాలుష్య నియంత్రణ పై బీట్ ఆఫీసర్లకు




అవగాహన కల్పించారు. నదులు చెరువులు వాగుల్లో వ్యర్థాలను పడేయడం వల్ల నీరు కలుషితమవుతుందని ఆ నీరు తాగడం వల్ల మనుషులు, జంతువులు అనారోగ్యానికి గురై ప్రాణాలు కోల్పోతున్నాయని చెప్పారు.

## ఈ రైతు ఆత్మహత్యలు ఇంకెన్నాళ్లు..

**ఆత్మహత్య చేసుకున్న రైతు వీరబాబు కుటుంబాన్ని పరామర్శించిన మాజీ మంత్రి పువ్వాడ అజయ్ కుమార్**

**రైతు కుటుంబానికి 10వేల రూపాయలు ఆర్థిక సహాయం అందజేత..**

**ఖమ్మం, జూన్ 5(నినాదం న్యూస్):** అప్పుల బాధతో ఆత్మహత్య చేసుకున్న కుటుంబాన్ని మాజీ మంత్రి పువ్వాడ అజయ్ పరామర్శించారు. గురువారం రఘునాథపాలెం మండలం చిమ్మపుడి గ్రామం నందు పరిమిశెట్టి వీరబాబు అనే రైతు అప్పుల బాధతో ఆత్మహత్య చేసుకున్నాడు. వారి ఇంటికి వెళ్ళి వీరబాబు చిత్రపటానికి పూలమాల వేసి నివాళులు అర్పించి కుటుంబాన్ని పరామర్శించి 10వేల రూపాయల ఆర్థిక సహాయం అందజేసారు. వారి కుటుంబానికి అండగా ఉంటామని హామీ ఇచ్చారు. పువ్వాడ మాట్లాడుతూ ఈ కాంగ్రెస్ ప్రభుత్వం మోసచేసి రైతులను బలి తీసుకుంటుందని రైతు రుణమాపి,రైతు బీమా,రైతు భరోసా ఇస్తామని రైతులను మభ్యపెట్టి వారి చావుకి కారణం అవుతుందని అన్నారు. అప్పుల బాధ తట్టుకోలేక



ఇంకా ఎంతమంది రైతుల ఆత్మహత్యలు చూడాలని ప్రభుత్వం వెంటనే స్పందించి ఆత్మహత్య చేసుకున్న కుటుంబాలను ఆదుకోవాలని రైతు రుణమాఫీ,రైతు బీమా, రైతు భరోసా వెంటనే అమలు చేయాలని డిమాండ్ చేసారు. కేసీఆర్ వ్యవసాయాన్ని పండగ చేస్తే ఈ కాంగ్రెస్ ప్రభుత్వం వ్యవసాయాన్ని దండగ చేసి గిట్టుబాటు ధరలు లేక రైతులు ఆత్మహత్యలకు పాల్పడుతుందని అన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ వైస్ ఎంపిపి గుత్తా రవి,మాజీ ఆత్మ కమిటీ చైర్మన్ భూక్యా లక్షణ్ నాయక్,మాజీ రైతు సమన్వయ సమితి అధ్యక్షులు దొంతు సత్యనారాయణ,కార్పొరేటర్ నాగండ్ల కోటేశ్వరరావు,మోతరపు సుధాకర్ నాయకులు గొర్రి శ్రీనివాస్ రావు,వెంకట్ రెడ్డి, విజయ్,జానీ తదితరులు పాల్గొన్నారు.

## అంగన్వాడి కేంద్రంలో వస్తువులు పంపిణీ చేసిన ఏనుగు శివ రాఘవ

**ఖమ్మం,05(నినాదం న్యూస్):**
అంగన్వాడీ కేంద్రం లో వస్తువుల పంపిణీ. రఘునాథ పాలెం మండలం కోటపాడు గ్రామంలో సన్ రైజ్ అభ్యుదయ సేవా సమితి ఉపాధ్యక్షుడు ఏనుగు శివ రాఘవ గారి అమ్మ గారి జయంతి సందర్భంగా అంగన్వాడీ కేంద్రం లో గర్భిణీ స్త్రీలకు, బాలింతలు కొరకు కుర్చీలు, పిల్లలకు అవసరమైన బేబీ చైర్స్, వాటర్ క్యాన్ తదితర సుమారు 12 వేల రూపాయల విలువైన వస్తువులు అందజేయటం జరిగింది. ఈ కార్యక్రమంలో పాల్గొన్న సంస్థ వ్యవస్థాపక అధ్యక్షులు మాలతీ దాస్ మాట్లాడుతూ అంగన్వాడీ కేంద్రం లో అవసరమైన వస్తువులు అందజేయటం ఆనందంగా ఉందని చెప్పారు. బీజేపీ జిల్లా కార్యవర్గ సభ్యులు ఏనుగు సుమన్ బాబు మాట్లాడుతూ గత నాలుగు సంవత్సరాలుగా ఈ సంస్థ వారు చేపట్టిన కార్యక్రమాలు ఎంతో ఉపయోగకరంగా ఉన్నాయి అని తెలిపారు. ఈ కార్యక్రమంలో సంస్థ ప్రతినిధులు యస్కే యం సుభాని, కొండా రామకృష్ణ, అంగన్వాడీ సిబ్బంది, గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

## ఆర్థిక సహాయం చేసిన అయిత రాజిరెడ్డి.

**మల్హర్ జూన్ 04 (నినాదం న్యూస్):**
జయశంకర్ భూపాలపల్లి జిల్లా మల్హర్ మండల కొయ్యూర్ గ్రామములో ఇటీవల కాలంలో అనారోగ్య కారణముగా మరణించిన అబ్రహం పాస్టర్ గారి సతీమణి సుశీరేక గారి మరణానికి సంతాపం వ్యక్తం చేసి వారికీ ఆర్థిక సహాయం చేసిన జిల్లా ప్రధాన కార్యదర్శి అయిత రాజిరెడ్డి & జిల్లా & సెల్ ప్రధాన కార్యదర్శి లకావత్ సవేందర్ గారు వారివెంట సీనియర్ కాంగ్రెస్ నాయకులు



బాపురెడ్డి, శంకర్, మహేందర్ రెడ్డి,కొండ సాగర్, పావిరాల. లక్ష్మణ్ తదితరులు పాలుగొన్నారు.

## సిపిఐ పార్టీ జిల్లా మహాసభల్లో జయప్రదం చేయండి

**కడియాల అప్పయ్య సిపిఐ మండల కార్యదర్శి**

**హుజూర్ నగర్,గరిడేపల్లి జూన్ 04 (నినాద్ న్యూస్ ) :** ఈనెల 8వ తారీకున సూర్యాపేటలోని రిధికా ఇన్ హోటల్లో జరిగే సిపిఐ పార్టీ నాలుగో మహాసభలను విజయవంతం చేయాలని సిపిఐ మండల కార్యదర్శి కడియాల అప్పయ్య కోరారు. ఈరోజు గరిడేపల్లి మండలంలోనిగానుగబండ గ్రామంలో జిల్లా మహాసభల కరపత్రం ఆవిష్కరణ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఈ



మహాసభలలో సూర్యాపేట జిల్లాలో ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలన్నీటిపై చర్చించి పోరాట కార్యక్రమాలు రూపొందిస్తారని, ఈ మహాసభలకు ముఖ్య అతిథిగా సిపిఐ రాష్ట్ర కార్యదర్శి ఎమ్మెల్యే కూనంనేని సాంబశివరావు, సిపిఐ జాతీయ సమితి సభ్యులు పల్లా వెంకటరెడ్డి, సిపిఐ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు ఎమ్మెల్సీ నెల్లికంటి సత్యం, సిపిఐ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు బొమ్మగాని ప్రభాకర్, సిపిఐ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు గన్నా చంద్రశేఖర్ పాల్గొంటారని తెలిపారు, ఎన్నిక చేసిన ప్రతినిధులు ఉదయం తొమ్మిది గంటల వరకు హాజరు కావాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమం లో సిపిఐ మండల కార్యవర్గ సభ్యులు పోకల ఆంజనేయులు, షేక్ నబిసాహెబ్, పీరిసాహెబ్, సుభాని, ఏఐవైఎఫ్ మండల అధ్యక్షులు పంగ సైదులు, ఈద మట్టయ్య, పంగ ఈదయ్య తదితరులు పాల్గొన్నారు.

## మండలంలో వసూల్ రాజాలు

**ఇండ్లు, లోన్లు ఇప్పిస్తామని పైసలు వసూలు**

**మంగపేట, జూన్ 04 ( నినాదం న్యూస్ ) :** దీపం ఉండగానే ఇల్లు చక్కదిద్దుకోవాలనే సామెతను మండలంలోని పలువురు నాయకులు స్ఫూర్తిగా తీసుకున్నారు. ప్రస్తుతం ఇందిరమ్మ ఇండ్లు, రాజీవ్ యువ వికాసం లోన్లు ఇప్పిస్తామని వసూల్ రాజాల అవతారమెత్తారు. మంగపేట మండల కేంద్రంలో ఇద్దరు నాయకులు, నరసింహ సాగర్ గ్రామంలో ఇద్దరు నాయకులు, చెరుపల్లిలో ఓ నాయకుడు, భిక్షంపేటలో ఓ నాయకుడు, బ్రాహ్మణపల్లిలో ఓ నాయకుడు ఇందిరమ్మ ఇండ్లు, రాజీవ్ యువ వికాసం లోన్లు ఇప్పిస్తామని, తాము చెపితే అధికారులు తమ మాట వింటారని అమాయక ప్రజలకు మాయ మాటలు చెపుతూ పైసలు వసూలు చేస్తున్నట్లు మండలంలో జోరుగా ప్రచారం జరుగుతుంది. రాజీవ్ యువ వికాసం లోన్ల కోసం పది శాతం, ఇందిరమ్మ ఇండ్ల కోసం ఇరవై వేల రూపాయల నుండి ఎనభై వేల రూపాయల వరకు వసూలు చేస్తున్నట్లు ప్రచారం జరుగుతుంది. ప్రచారంతో పాటు అకినేపల్లి మల్లారం, నరసింహ సాగర్ గ్రామాలలో ఇందిరమ్మ ఇండ్ల విషయంలో జరిగిన అవకతవకలపై సోషల్ మీడియాలో వీడియోలు సైతం చక్కర్లు కొట్టాయి. ఇందిరమ్మ ఇండ్లు, రాజీవ్ యువ వికాసం పథకాలను ఇపిస్తాం అని చెప్పుకుని తిరిగే వ్యక్తుల మాటలు ఎవ్వరూ నమ్మవద్దని మంగపేట మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు మైల జయరాం రెడ్డి ఏకంగా పత్రికా ప్రకటన సైతం విడుదల చేసిన సంగతి తెలిసిందే. కాగా మండలంలో ఇందిరమ్మ ఇండ్లు, రాజీవ్ యువ వికాసం పథకాల విషయంలో వసూల్ రాజాలు, అవకతవకలపై వస్తున్న ఆరోపణలపై నిఘా వర్గాలు సైతం కూపీ లాగుతున్నట్లు తెలుస్తుంది.

## విద్యార్థులకు మౌలిక సదుపాయాలు కల్పించండి

**ఏఐఎస్ఎఫ్ జిల్లా కార్యదర్శి రఘురాం**

**నిజామాబాద్ ప్రతినిధి, జూన్ 5 (నినాదం న్యూస్) :** అఖిల భారత విద్యార్థి సమాఖ్య ఏఐఎస్ఎఫ్ నిజామాబాద్ జిల్లా సమితి ఆధ్వర్యంలో గురువారం నిజామాబాద్ జిల్లా విద్యాశాఖ కార్యాలయం లో ప్రభుత్వ పాఠశాలలో విద్యార్థులకు మౌలిక సదుపాయాలు కల్పించాలని జిల్లా విద్యాశాఖ అధికారికి అశోక్ కు వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఏఐఎస్ఎఫ్




నిజామాబాద్ జిల్లా కార్యదర్శి రఘురాం మాట్లాడుతూ ఈ నెల 12వ తేదీ నుండి రాష్ట్రవ్యాప్తంగా విద్యాసంస్థల ప్రారంభం అవుతున్న సందర్భంగా నిజామాబాద్ జిల్లా వ్యాప్తంగా ఉన్నటువంటి ప్రభుత్వ పాఠశాలలో విద్యార్థులకు అవసరమైనటువంటి మౌలిక సదుపాయాలు కల్పించాలని అదేవిధంగా విద్యార్థులకు పాఠ్యపుస్తకాలు మంచినీటి సౌకర్యం, యూనిఫామ్స్, విద్యార్థులకు సరిపడా బాల,బాలికలకు బాత్రూమ్స్, క్లాస్ రూమ్ లో ఫ్యాన్, స్థితుల వ్యవస్థలో ఉన్నటువంటి పాఠశాలకు నూతన భవనం నిర్మించి అదే విధంగా మరమ్మత్తులు చేయించాలని కోరారు. సమస్యలను వెంటనే పరిష్కారం చేసి విద్యార్థులకు ఎటువంటి ఇబ్బందులు కలగకుండా చూడాలన్నారు. ఈ కార్యక్రమంలో నిజామాబాద్ జిల్లా అధ్యక్షురాలు అంజలి,జిల్లా సహాయ కార్యదర్శి కుశాల్,నాయకులు మహేష్ పాల్గొన్నారు.

## నియోజకవర్గ ప్రజల యోగక్షేమాలు చూడటం నా బాధ్యత...

**ఎమ్మెల్యే జారె ఆదినారాయణ**


**దమ్మపేట, జూన్ 5 (నినాదం న్యూస్):**
నియోజకవర్గ పేద ప్రజల యోగక్షేమాలు తెలుసుకొని వారికి అండగా నిలవడం నా బాధ్యత అని అశ్వారావుపేట నియోజకవర్గం శాసనసభ్యులు జారె ఆదినారాయణ అన్నారు. నియోజకవర్గంలోని దమ్మపేట, అశ్వారావుపేట, ములకలపల్లి, చంద్రుగొండ, అన్నపురెడ్డిపల్లి, మండలాలకు చెందిన పేద మధ్య తరగతి ప్రజల ఆరోగ్య సమస్యలు దృష్టిలో పెట్టుకొని మానవతా దృక్పథంతో



ముందడుగు వేస్తున్నానని అన్నారు. ఈ క్రమంలో ఐదు మండలాల్లో అనారోగ్యంతో పలు ప్రైవేట్ హాస్పిటల్లో చికిత్స పొందిన వారిని ముఖ్యమంత్రి సహాయనిధి ద్వారా ఆర్థిక సహాయం కోసం దరఖాస్తు చేయించి సంబంధిత దరఖాస్తులను గురువారం హైదరాబాద్ వెళ్లి ముఖ్యమంత్రి సహాయనిధి విభాగంలో 245 అప్లికేషన్లను స్వయంగా అధికారులకు అందజేశారు. సంబంధిత బాధితులకు వీలైనంత త్వరగా సహాయం అందించాల్సిందిగా అధికారులను కోరారు. అవసరమైన సమయంలో పేద ప్రజలకు అండగా ఉండటం ప్రజాప్రతినిధిగా తన బాధ్యతని ఈ సందర్భంగా పేర్కొన్నారు.

## నీట మునిగి బాలుడి మృతి

**నిజామాబాద్ ప్రతినిధి, జూన్ 5 (నినాదం న్యూస్) :** నిజామాబాద్ నగరంలోని ఆరవ టౌన్ పరిధిలో బాబాన్ సహబ్ పహడ్ ప్రాంతంలో జాల్ తలాబ్ లో నీట మునిగి హైదరాబాద్ కు చెందిన బాలుడు మృతి చెందాడు. ఈ సంఘటన గురువారం ఆలస్యంగా వెలుగు చూసింది. హైద్రాబాద్ లోని సంతోష్ నగర్ కు చెందిన అమన్ ఉద్దిన్ (13) ఇటీవల నగరంలోని రెండవ టౌన్ పరిధిలోని హైమద్ పుర కాలనీలో బంధువుల ఇంటికి వచ్చాడు. బుదవారం బంధువులకు చెందిన మరో ఇద్దరు పిల్లలతో కలిసి బయటకి వెళ్లి తిరిగి రాలేదు. బుదవారం సాయంత్రం జాల్ తలాబ్ లో స్నానానికి దిగి లోతు ఎక్కువగా ఉండటంతో నీట మునిగిపోయాడు. చెరువు గట్టున ఉన్న మిగిలిన



ఇద్దరు బాలురు భయపడి ఈ విషయంను ఇంటిలో కుటుంబ సభ్యులకు తెలుపలేదు. దానితో కుటుంబ సభ్యులు అమన్ ఉద్దిన్ తప్పిపోయాడని రాత్రి స్థానిక పోలీస్ స్టేషన్ లో పిర్యాదు చేశాడు. కానీ రాత్రి ఇద్దరు పిల్లలు అమన్ ఉద్దిన్ నీట మునిగాడని చెప్పడంతో అక్కడ గాలించడంతో అతని డెడ్ బాడి లభ్యమైంది. ఈ మేరకు ఆరవ టౌన్ పోలీసులు కేసు నమోదు చేసి ధర్యాప్తు చేస్తున్నారు.

## కరెంట్ షాక్ తో మహిళ మృతి

**నిజామాబాద్ ప్రతినిధి, జూన్ 5 (నినాదం న్యూస్) :** నిజామాబాద్ నగరంలోని వినాయక్ నగర్ లో కరెంట్ హీటర్ షాక్ తగిలి మహిళ మృతి చెందింది. ఈ సంఘటన గురువారం ఉదయం జరిగింది. నిర్మల్ జిల్లా లోస్రం మండలం పుస్పూర్ తాండకు చెందిన వీణాబాయి రాథోడ్ దంపతులు 5 సంవత్సరాలుగా నిజామాబాద్ లో ఉంటూ కూలీ పనులు చేసుకుని జీవిస్తున్నారు. గురువారం ఉదయం వీణాబాయి ప్లాస్టిక్ బకెట్ లో హీటర్ ను పెట్టి నీళ్ళు వేడి చేసింది. అయితే నీళ్ళు వేడి అయిన తర్వాత కరెంట్ స్విచ్ ఆఫ్ చేయకుండానే హీటర్ ముట్టుకోవడంతో కరెంట్ షాక్ తగిలి గాయపడింది. ఆమెను ఆసుపత్రికి తరలించగా చికిత్స పొందుతూ మృతి చెందింది. ఈ మేరకు కేసు నమోదు చేసుకున్నట్లు 4వ టౌన్ ఎస్సై శ్రీకాంత్ తెలిపారు.

# పచ్చని చెట్లు ప్రగతికి మెట్లు



**నర్సంపేట, జూన్ 5(నినాదం):** పచ్చని చెట్లు ప్రగతికి మెట్లు లాంటివని నర్సంపేట టౌన్ సీఐ ఎల్.రఘునాదరెడ్డిఅన్నారు. గురువారం నర్సంపేట పోలీస్ స్టేషన్ ఆవరణలో టౌన్ సి.ఐ. రఘునాధ్ రెడ్డి చేతుల మీదుగా మామిడి మొక్కను నాటారు. అనంతరం సీఐ మాట్లాడుతూ మానవ మనుగడ అంతరించి పోకుండా ఉండటానికి ప్రతి ఒక్కరు మొక్కలు నాటాలన్నారు. అలాగే సింగిల్ యూజ్ ప్లాస్టిక్వాడకాన్నినియంత్రించి, భవిష్యత్తరాలను కాపాడవలసినబాధ్యత ప్రతి ఒక్కరి పైఉందన్నారు. పర్యావరణ వేత్త, ఉత్తమ సేవా అవార్డ్ గ్రహీత రాజశేఖర్ మాట్లాడుతూ ఓజోన్ పొర దెబ్బ తినకుండా,అధిక ఉష్ణోగ్రతలు అరికట్టడానికి ఇంధన కాలుష్యాన్ని నియంత్రించి పర్యావరణాన్ని కాపాడాలన్నారు. ఈ కార్యక్రమంలో టౌన్ ఎస్.ఐ.రవికుమార్, ప్రతిభ స్వచ్ఛందసంస్థ, అధ్యక్షుడు, గిరిగానిసుదర్శన్, స్వయంకృషి స్వచ్ఛంద సంస్థ నిర్వాహకుడు బెజ్జంకి ప్రభాకర్, కాసులవెంకటాచారి, గుంటి సంజీవ, పోలీసులు, వీరన్న, శ్రీలత, మహేష్, బిక్షపతి, రవి లు పాల్గొన్నారు.

## చిన్నారిని యశస్విని ఆశీర్వదించిన పీసీసీ సభ్యులు



**నర్సంపేట,జూన్ 5(నినాదం):** నర్సంపేట పట్టణానికి చెందిన కాంగ్రెస్ పార్టీ నాయకుడు బైరి సంధ్య-మురళీ దంపతుల కుమార్తె చిన్నారి బైరి యశస్విని నూతన వస్త్ర అలంకరణ కార్యక్రమం గురువారం జరిగింది. ఈ కార్యక్రమానికి హాజరైన టీపీసీసీ సభ్యులు పెండెం రామానంద్ చిన్నారి యశస్విని ఆశీర్వదించడం జరిగింది.ఈ కార్యక్రమంలో నర్సంపేట పట్టణ కాంగ్రెస్ అధ్యక్షులు బత్తిని రాజేందర్, నర్సంపేట పట్టణ కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి మాదాసి రవికుమార్, నర్సంపేట పట్టణ కాంగ్రెస్ కార్యదర్శి మోటం రవికుమార్, 23వ వార్డు అధ్యక్షులు పెద్దపెల్లి శ్రీనివాస్, దామెర పూర్ణచందర్, సంగెపు తేజ, తదితరులు పాల్గొన్నారు.

## ప్లాస్టిక్ నిషేధిద్దాం పర్యావరణాన్ని కాపాడుదాం



**మహాదేవపూర్ జూన్ 5, ( నినాదం న్యూస్):** పర్యావరణ దినోత్సవాన్ని పురస్కరించుకొని జయశంకర్ భూపాలపల్లి జిల్లా మహాదేవపూర్ మండల కేంద్రంలో గురువారం అటవీశాఖ ఆధ్వర్యంలో బైక్ ర్యాలీ నిర్వహించి అవగాహన కార్యక్రమం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా పలువురు మాట్లాడుతూ ప్లాస్టిక్ వినియోగం వల్ల పర్యావరణం దెబ్బతిని మానవ మనుగడకే నష్టం వాటిల్లుతుందని అన్నారు. ప్లాస్టిక్ వినియోగం వల్ల జరిగే అనర్ధాలపై ప్రజలకు వివరించారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ తహసిల్దార్ కృష్ణ, ఎఫ్ ఆర్ఓరవి, డిఆ ర్ఓ రాజేశ్వర్, ఎఫ్ఎస్ ఓలు వరుణ్, ఆనంద్, తిరుపతి, సుమన్, అఫ్జల్, గ్రామపంచాయతీ కార్యదర్శి కల్పనతో పాటు పలువురు అటవీ శాఖ సిబ్బంది పాల్గొన్నారు.

## నకిలీ విత్తన విక్రయాలను అరికట్టాలి



**ములుగు ప్రతినిధి, (నినాదం):** వానాకాలం పంటల సాగు ప్రారంభమైన నేపథ్యంలో నకిలీ విత్తనాలు, పురుగుల మందుల విక్రయాలను అరికట్టాలని తెలంగాణ రాష్ట్ర రైతు సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి ఎం డి అంజాద్ పాషా కోరారు. ఈ మేరకు మండల వ్యవసాయ అధికారికి వినతిపత్రం అందజేశారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ములుగు జిల్లా ఏజెన్సీ ప్రాంతమని, జిల్లాలోని సుమారు లక్ష 80000 ఎకరాలలో వివిధ రకాల పంటలు సాగవుతాయని ఆయన తెలిపారు. జిల్లాలో ఏజెన్సీ ప్రాంతమైన వెంకటాపురం వాజేడు కన్నయ్య గూడెం. తదితర మండలాలలో నకిలీ మొక్కజొన్న విత్తనాల వలన ఇద్దరు రైతులు ప్రాణాలు విడిచారని ఆయన గుర్తు చేశారు. ఈ క్రమంలో ప్రభుత్వం కళ్లు తెరిచి రైతాంగాన్ని ఆదుకునేలా నకిలీ విత్తనాలను, పురుగు మందులను అరికట్టి నష్టాల నుండి కాపాడాలని ఆయన ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. నకిలీ విత్తనాలు అరికట్టడంలో అధికారులు నిర్లక్ష్యంగా వ్యవహరిస్తే రైతులను సమీకరించి ఆందోళన పోరాటాలను ఉధృతం చేస్తామని ఆయన హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో రైతు సంఘం నాయకులు బోడ రమేష్ ఇటుకల రామయ్య. జైలు పోతుల పైడి. సిపిఐ సీనియర్ నాయకులు ఇంజన్ కొమురయ్య తదితరులు పాల్గొన్నారు.

## మల్లంపల్లికి రాష్ట్ర ఉత్తమ పంచాయతీ అవార్డు




**ములుగు ప్రతినిది, (నినాదం):** ములుగు జిల్లా మల్లంపల్లి గ్రామ పంచాయతీ రాష్ట్ర ఉత్తమ పంచాయతీ అవార్డును కైవసం చేసుకుంది. ప్రపంచ పర్యావరణ దినోత్సవం సందర్భంగా హైదరాబాదు టీపీసీబీ లో రాష్ట్ర మంత్రి కొండ సురేఖ, పర్యావరణ అటవీ దేవదాయ శాఖ మంత్రి చేతుల మీదుగా మల్లంపల్లి పంచాయతీ కార్యదర్శి పోలు రాజుకు అవార్డు అందజేశారు. మల్లంపల్లి గ్రామంలో తడి చెత్త పొడి చెత్త ద్వారా సేంద్రియ ఎరువు తయా రీలో భాగంగా రాష్ట్రంలో ఉత్తమ అవార్డుకు ఎంపిక చేశారు. గ్రామంలో స్వచ్ఛ దనం, పచ్చదనంలో భాగంగా మొక్కలు పెంచినందుకు, ప్లాస్టిక్ రీ యూస్ చేసినందుకు రాష్ట్రంలో మూడు గ్రామపంచాయతీలకు ఉత్తమ అవార్డులకు ఎంపిక చేయగా అందులో మల్లంపల్లికి చోటు దక్కింది. కాగా ఈ అవార్డు రావడానికి సహకరించిన టువంటి రాష్ట్ర పంచాయతీరాజ్ గ్రామీణ అభివృద్ధి, మంత్రి సీతక్క, కలెక్టర్ దివాకర టీఎస్, డిఆర్డి ఓ, డిపిఓ, ఎంపిడిఓ, ఎంపీఓ, ఎస్ బి ఎం జిల్లా కోఆర్డినేటర్ లకు కృతజ్ఞతలు తెలిపారు.

## అనారోగ్యంతో జర్నలిస్టు మృతి: పలువురు నేతల పరామర్శ



**ములుగు ప్రతినిధి,(నినాదం):** ములుగు జిల్లా కేంద్రంగా ప్రముఖ దినపత్రికలో పనిచేస్తున్న జర్నలిస్టు భూక్య సునీల్ కుమార్ అనారోగ్యంతో మృతి చెందారు. రెండు రోజుల క్రితం తీవ్ర అనారోగ్యానికి గురైన ఆయనను హైదరాబాద్ ఆస్పత్రికి తరలించగా రాత్రి తుదిశ్వాస విడిచారు. గురువారం ఆయన భౌతిక దేహాన్ని స్వగ్రామమైన ములుగు మండలం చింతకుంట కొడుసుల కుంట గ్రామాలకు తరలించి అంత్యక్రియలు నిర్వహించారు. జర్నలిస్టు సునీల్ కుమార్ మృతి పట్ల కాంగ్రెస్ యువజన విభాగం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కుంజ సూర్యం, కాంగ్రెస్ జిల్లా పార్టీ అధ్యక్షులు పైడాకుల అశోక్, గ్రంధాలయ చైర్మన్ బానోతు రవిచందర్, టిఆర్ఎస్ నియోజకవర్గ ఇంచార్జీ నాగజ్యోతి, సిపిఎం జిల్లా కార్యదర్శి తుమ్మ వెంకటరెడ్డి, సిపిఐ జిల్లా కార్యదర్శి జంపాల రవీందర్, బిజెపి జిల్లా అధ్యక్షులు సిరికొండ బలరాంతో పాటు పలు ప్రజా సంఘాల నేతలు, జర్నలిస్ట్ సంఘాల నేతలు ఆయన అంత్యక్రియలో పాల్గొని తీవ్ర సంతాపం తెలిపారు.

# నాణ్యమైన విత్తనాలు అందుబాటులో ఉంచాలి

### విత్తనాలు అధిక ధరలకు అమ్మితే కఠిన చర్యలు - జిల్లా కలెక్టర్ దివాకర టి.ఎస్



**ములుగు ప్రతినిధి, (నినాదం):** ఖరీఫ్ సీజన్ లో రైతులు సాగు చేసేందుకు నాణ్యమైన విత్తనాలు, ఎరువులు, పురుగు మందులను దుకాణాలలో అందుబాటులో ఉంచాలని జిల్లా కలెక్టర్ది వాకర టి.ఎస్. అన్నారు. గురువారం జిల్లా కేంద్రం లోని లక్ష్మి ఫర్టిలైజర్స్, ఆగ్రోస్ రైతు సేవా కేంద్రాన్ని ఆయన తనిఖీ చేశారు. ఈ సందర్భంగా విత్తన, ఎరువులు, పురుగు మందుల నిల్వలు, విక్రయాలకు సంబంధించిన రికార్డులు, బిల్లు బుక్కులు, లైసెన్స్ ను కలెక్టర్ తనిఖీ చేశా రు. గోదాంలో నిల్వ చేసి ఉన్న విత్తనాలు, ఎరువులు, మందులను కలెక్టర్ పరిశీలించారు. ఈ-పాస్ మిషన్ వినియోగం గురించి విత్తన, ఎరువుల దుకాణాదారులను అడిగి తెలుసుకున్నారు. దుకాణాలలో విత్తన, ఎరువులు, పురుగు మందుల నిల్వలకు సంబంధించిన స్టాక్ బోర్డులను పరిశీలించారు. పత్తి విత్తన ప్యాకెట్లకు ఉన్న లేబుల్స్ ను పరిశీలించారు. అదేవిధంగా పత్తి విత్తనాలకు సంబంధించి ఎన్ని రకాలు నిల్వ ఉన్నాయా.. ఏ రకం ఎక్కువగా విక్రయిస్తున్నారనే వివరాలను దుకాణదారులను అడిగి తెలుసుకున్నారు. దుకాణంలో నిల్వల వివరాలను ప్రతిరోజు వ్యవసాయ శాఖ అధికారులకు అందించాలని సూచించారు. ఈ సందర్భంగా దుకాణంలో పత్తి విత్తనాలు కొనుగోలుకు వచ్చిన రైతును ఎన్ని సంవత్సరాల నుండి ఈ షాపులో విత్తనాలు కొనుగోలు చేస్తున్నారని, విత్తనాల నాణ్యత ఏవిధంగా ఉందని, రసీదు ఇస్తున్నారా అని అడిగి తెలుసుకొన్నారు. విత్తన కొనుగోలు రసీదులు జాగ్రత్తగా పొందుపరచుకోవాలని అన్నారు. విత్తనాలు, ఎరువులను అధిక ధరలకు అమ్మి తే కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు. ఈ తనిఖీలు మండల వ్యవసాయ అధికారి పరమేశ్వర్, సంబంధిత శాఖ అధికారులు పాల్గొన్నారు.



**ప్రతి ఒక్కరు యోగా అలవాటు చేసుకోవాలి : కలెక్టర్**

ప్రతి ఒక్కరు యోగా అలవాటు చేసుకోవాలని, తద్వారా ఆరోగ్యవంతులు కావాలని కలెక్టర్ దివాకర్ టిఎస్ అన్నారు. ఈ నెల 21న అంతర్జాతీయ యోగా దినోత్సవం పురస్కరించుకొని గురువారం జిల్లా కలెక్టర్, ఎస్పీ కార్యాలయంలో జిల్లా ఎస్పీతో కలిసి పోస్టర్లను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ యోగా చేయడం వల్ల ప్రతి ఒక్కరు ఆరోగ్యకరంగా ఉండటమే కాకుండా పలు రకాల వ్యాధుల బారిన పడకుండా దోహపడుతుందని అన్నారు. 25 రోజుల పాటు జరిగే అవగాహన కార్యక్రమాలలో ప్రజలు పాల్గొనడమే కాకుండా పిల్లలు నుండి వృద్ధుల వరకు ప్రతి ఒక్కరూ యోగా కార్యక్రమంలో పాల్గొని విజయవంతం చేయాలని వారు కోరారు. ఈ కార్యక్రమంలో జిల్లా ప్రోగ్రాం మేనేజర్ డాక్టర్ లీ చంద్ర, డాక్టర్ సంధ్య (జిల్లా ఇన్చార్జ్) యోగ ఇన్స్ట్రక్టర్ శివ కృష్ణ, హరిత తదితరులు పాల్గొన్నారు.

**పర్యావరణ పరిరక్షణకు మొక్కలు నాటాలి : కలెక్టర్**



భవిష్యత్ తరాలకు మంచి పర్యావరణం అందించేందుకు మొక్కలు నాటి, వాటిని పెంచి కాపాడాలని జిల్లా కలెక్టర్ దివాకర టి.ఎస్ ప్రజలకు పిలుపునిచ్చారు. గురువారం ప్రపంచ పర్యావరణ దినోత్సవం సందర్భంగా అటవి శాఖ ఆధ్వర్యంలో ములుగు మండల కేంద్రంలోని ఇంచర్ల ఏకో పార్క్ లో ఏర్పాటు చేసిన మొక్కలు నాటే కార్యక్రమంలో డి ఎఫ్ ఓ రాహూల్ కిషన్ జాదవ్ తో కలసి ఆయన మొక్కలు నాటారు. ఈ సందర్భం గా కలెక్టర్ మాట్లాడుతూ ప్రపంచ పర్యావరణ దినోత్సవం పురస్కరించుకొని ప్రతి ఒక్కరు చెట్లు నాటాలని అన్నారు. చెట్టు నీడతో పాటు ప్రకృతి సహజమైన ఆక్సిజన్ ను అందిస్తుందని, చెట్టు నీడ వెలకట్టలేనిదని అన్నారు. చెట్లు ప్రగతికి మెట్లని ప్రతి ఒక్కరూ మొక్క నాటి సమాజంలో మార్పు తీసుకురావాలని శుభ కార్యక్రమాల్లో కేకులను కట్ చేసి హంగామా సృష్టించే బదులు మొక్కలు నాటాలని అన్నారు. చెట్లను పెంచడం నిర్లక్ష్యం చేస్తే భవిష్యత్ లో వచ్చే తరం ఆక్సిజన్ పెట్టుకునే స్థాయికి వస్తుందని ప్రతి ఒక్కరు మొక్కలు నాటి పర్యావరణ పరిరక్షణకు దోహదపడాలని అన్నారు. ఈ కార్యక్రమంలో ఎఫ్ ఆర్ ఓ శంకర్, డిప్యూటీ ఎఫ్ ఆర్ ఓ శోభన్, ఎఫ్ ఎస్ ఓ రవీందర్, మమత, ఎఫ్ బి ఓ లు శ్యామ్ సుందర్, శ్యామ్ ప్రసాద్, కిషన్, తదితరులు పాల్గొన్నారు.

# అర్హులైన వారందరికీ ఇందిరమ్మ ఇండ్లు ఇస్తాం

### ఎమ్మెల్యే రాజగోపాల్ రెడ్డి, కలెక్టర్ ఎలా త్రిపాటి



**నల్లగొండ ప్రతినిధి జూన్ 5 (నినాదం న్యూస్):** అర్హులైన నిరుపేదలందరికీ ఇందిరమ్మ ఇండ్లు వచ్చేలా చూసే బాధ్యత తనదని మునుగోడు శాసనసభ్యులు కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి అన్నారు.గురువారం మునుగోడు నియోజకవర్గ కేంద్రంలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయం వద్ద నిర్వహించిన ఇందిరమ్మ ఇళ్ల పట్టాల పంపిణీ కార్యక్రమానికి ఆయన ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. నియోజకవర్గంలో కనీసం పది వేల మందికి ఇందిరమ్మ ఇండ్లు కావాలని ,ఈ విషయాన్ని ప్రభుత్వ దృష్టికి తీసుకెళ్తామని తెలిపారు. రానివారు ఎట్టి పరిస్థితిలో బాధపడొద్దని, భయపడవద్దని, అధైర్య పడకూడదని తెలిపారు. మొదటి విడతన అర్హులైన నిరుపేదలకు 3500 మందికి ఇందిరమ్మ ఇండ్లు ఇస్తుండగా, తక్కినవారందరికీ రెండవ విడతలో ఇల్లు ఇవ్వడం జరుగుతుందన్నారు. .ఇళ్ల కేటాయింపులో పూర్తి పారదర్శకంగా ఉండాలని, ప్రభుత్వం ఇంటి కోసం మంజూరు చేస్తున్న 5 లక్షల రూపాయలు సరిపోవని ,ఈ విషయం రాష్ట్ర ముఖ్యమంత్రితో మాట్లాడి నల్గొండ జిల్లాలోని అన్ని సిమెంట్ ఫ్యాక్టరీలు ఉన్నందున డిస్కౌంట్ పై సిమెంట్ ఇచ్చే విధంగా లబ్ధిదారులకు మేలు జరిగేలా మాట్లాడతానని తెలిపారు.శాసనమండలి సభ్యులు నెల్లికంటి సత్యం మాట్లాడుతూ సంవత్సరాల తరబడి పూరి గుడిసెలో నివసిస్తున్న వారికి రాష్ట్ర ప్రభుత్వం ఇందిరమ్మ ఇళ్లు ఇవ్వడం సంతోషమని అన్నారు. మరోసారి పూర్తిగా పరిశీలించి అర్హులైన నిరుపేదలందరికీ ఇండ్లు ఇవ్వాలని జిల్లా కలెక్టర్ కు విజ్ఞప్తి చేశారు. జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి మాట్లాడుతూ ఇల్లు అనేది ఇల్లు మాత్రమే కాదని, ఆత్మ గౌరవం పెంచే కార్యక్రమం అన్నారు . ఇందిరమ్మ ఇళ్లకు లబ్ధిదారుల జాబితాను పారదర్శకంగా తయారు చేశామని, ఇందుకుగాను 200 మంది లబ్ధిదారులకు ఒక గజిటెడ్ అధికారిని నియమించి జాబితాను పరిశీలించి జిల్లాస్థాయిలో వచ్చిన జాబితాను 5% ర్యాండం పరిశీలన చేసి లబ్ధిదారులను ఎంపిక చేశామన్నారు. మునుగోడు నియోజకవర్గంలో గురువారం 2100 మందికి ఇళ్ల పట్టాలు పంపిణీ చేస్తున్నామన్నారు. ఇసుక రీచుల ద్వారా ఇందిరమ్మ ఇళ్ల లబ్దిదారులకు ఇసుకను ఉచితంగా ఇస్తామని తెలి పారు. లబ్ధిదారులు ప్రభుత్వం నిర్దేశించిన ప్రకారం ఇండ్లు నిర్మించుకోవాలని, 600 చదరపు అడుగులకు పరిమితం కావాలని, ఇండ్లు పూర్తయ్యేలోపు 5 లక్షల రూపాయలు లబ్ధిదారుల ఖాతాలో వేస్తామని,లబ్దిదారులు ఇంది రమ్మ ఇళ్ల పై అవగాహన కలిగి ఉండాలని చెప్పారు .కార్యక్రమంలోడిసిసిబి చైర్మన్ కుంభం శ్రీనివాస్ రెడ్డి మిర్యాలగూడ సబ్ కలెక్టర్, స్థానిక సంస్థల ఇన్చార్జి అదనపు కలెక్టర్ నారాయణ అమిత్,రెవిన్యూ. అదనపు కలెక్టర్ జె.శ్రీనివాస్, మార్కెట్ కమిటీ చైర్మన్లు, మాజీ జెడ్పీటీసీలు, ఎంపీపీలు, తదితరులు ఈ కార్యక్రమానికి హాజరయ్యారు.

## ఆయుర్వేద వైద్యంతో దీర్ఘకాలిక రోగాలు దూరం



**చింతపల్లి, జూన్ 5 (నినాదం న్యూస్):** ఆయుర్వేద వైద్యంతో దీర్ఘకాలిక రోగాలను దూరం చేయవచ్చని ఆయుర్వేద వైద్యురాలు ఇందిర అన్నారు. మండల కేంద్రంలోని శ్రీ షిరిడి సాయిబాబా ఆలయంలో గురువారం ఉచిత ఆయుర్వేద వైద్య శిబిరాన్ని నిర్వహించారు ఈ సందర్భంగా ఆమె గతం మూడు సంవత్సరాల నుంచి నిర్వహిస్తున్న ఉచిత వైద్య శిబిరంలో అనేకమంది రోగులు ఉచితంగా మందులు తీసుకుని తమ ఆరోగ్యాన్ని కాపాడుకున్నారని అన్నారు. దీర్ఘకాలిక రోగాలకు ఆయుర్వేద వైద్యం ఎంతో మెరుగైనదని ఆమె అన్నారు. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ సభ్యుడు తడకమళ్ల శ్రీనివాస్, తదితరులు పాల్గొన్నారు.

## పర్యావరణ పరిరక్షణ అందరి బాధ్యత

### కోదాడ మున్సిపల్ కమిషనర్ రమాదేవి



**కోదాడ,జూన్ 5(నినాదం న్యూస్):** పర్యావరణ పరిరక్షణ మన అందరి బాధ్యత అని కోదాడ మున్సిపల్ కమిషనర్ రమాదేవి అన్నారు. గురువారం పర్యావరణ దినోత్సవాన్ని పురస్కరించుకొని వందరోజుల ప్రణాళిక అమలులో భాగంగా పట్టణంలోని 14 వ వార్డు శ్రీరామ నగర్లో ఉమెన్ ఫర్ ట్రీ వనమహో త్సవం కార్యక్రమంలో మహిళలకు మొక్కలను పంపిణీ చేసి అనంతరం నాటి మాట్లాడారు.భావితరాలకు స్వచ్ఛమైన గాలిని అందించాలంటే ప్రతి ఒక్కరూ మొక్కలు నాటి వాటిని సంరక్షించాలన్నారు. అనంతరం వార్డులో డ్రైనేజీల వద్ద దోమల మందును పిచికారి చేయించి మహిళా సంఘాల ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ఫుడ్ స్టాల్స్ ను ప్రారంభించి పరిశీలించారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ ఇంజనీర్ సాయి లక్ష్మి , ఏ ఈ అంజలి, ఎస్సై సురేష్, ఈఈ భవాని, వెంకన్న, వార్డు ప్రజలు బొలిశెట్టి కృష్ణయ్య, నాగమల్లేశ్వరి, ఆర్పి మమత వార్డ్ ఆఫీసర్లు, మున్సిపల్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## వివాహ వేడుకల్లో పాల్గొన్న కంకణాల వెంకట్ రెడ్డి



**చింతపల్లి, జూన్ 5(నినాదం న్యూస్) :** మండలంలోని గొడుకొండ్ల గ్రామానికి చెందిన తమ్మడగోని బక్కమ్మ హన్మంతులకుమార్తె అలివేలు అరుణ్ కుమార్ ల వివాహ వేడుకల్లో బిఆర్ఎస్ పార్టీ రాష్ట్ర నాయకులు కంకణాల వెంకట్ రెడ్డి హాజరై నూతన వధూవరులను ఆశీర్వదించారు.ఆయన వెంట బిఆర్ఎస్ పార్టీ నాయకులు పూల యాదయ్య,బాదేపల్లి నీరంజన్, తదితరులున్నారు.

# దుబ్బతండలో విషాదం

### రోడ్డు ప్రమాదంలో తండ్రి కొడుకు మృతి

### మృతదేహాలను పరిశీలించి కుటుంబ సభ్యులను ఓదార్చిన మాజీ ఎమ్మెల్యే రెడ్యానాయక్



**డోర్నకల్ /మరిపెడ జూన్ 05(నినాదం న్యూస్):** మహబూబాద్ జిల్లా డోర్నకల్ మండలం బూరుగుపాడు దుబ్బ తండలో తండ్రి కొడుకు మరణంతో విషాదఛాయలు అలుముకున్నాయి. కుటుంబ సభ్యులు తెలిపిన వివరాల ప్రకారం బూరుగుపాడు దుబ్బ తండ మాజీ సర్పంచ్ అజ్మీరా భారతి,భర్త అయినా అజ్మీర బాల్య కుమారుడు సాయి ఖమ్మంలోని ఓ ప్రైవేట్ కళాశాలలో ఇంటర్ సెకండ్ ఇయర్ చదువుతుండగా కాలేజీకి పంపించి రోడ్డు దాటుతున్న క్రమంలో అతి వేగంగా వచ్చిన లారీ తండ్రి, కొడుకు ను ఢీకొనగా అక్కడికక్కడే మృతి చెందడం జరిగింది. మృతదేహాలను ఖమ్మంలోని ప్రభుత్వ ఆస్పత్రికి తరలించారు.విషయం తెలుసుకున్న డోర్నకల్ నియోజకవర్గ మాజీ ఎమ్మెల్యే రెడ్యానాయక్ ఖమ్మంలోని ప్రభుత్వ ఆసుపత్రికి చేరుకొని మాజీ సర్పంచ్ భర్త, కుమారుడు మృతదేహాలను పరిశీలించి శ్రద్ధాంజలి ఘటించి నివాళులర్పించి, కుటుంబ సభ్యులకు ఓదార్చారు. వారి వెంట రాయల వెంకటేశ్వర్లు, నరేష్, చిట్టూరి వెంకట్ నారాయణ, బాధవత్ మోహన్, గుగులోత్ శ్రీను, సుధాకర్, ప్రశాంత్, అజ్మీరా రవి, శ్రీను ఉన్నారు.

## విచిత్ర వేషధారణతో ప్రజల్లో చైతన్యం



**సూర్యాపేట జిల్లా ప్రతినిధి జూన్ 5 (నినాదం న్యూస్):** మత్తు పదార్థాలకు ప్రజలు యువత దూరంగా ఉండాలన్నదే ఆయన లక్ష్యం. అందుకే ఎక్కడ గుంపు కనబడితే కనబడితే అక్కడ ప్రత్యక్షమవుతాడు. తన విచిత్ర వేషధారణతో పాటు మైకును చేతిలో పట్టుకొని చైతన్యం కలిగిస్తూ ఉంటాడు. ప్రభుత్వ ఉపాధ్యాయుడు రాచకొండ ప్రభాకర్ బడిలో పిల్లలకు పాఠాలు బోధించడంతో పాటు సామాజికవేత్తగా సైతం ప్రజలలో అవగాహన కల్పించడం ఆయన ఉద్దేశం. గురువారం సూర్యాపేట జిల్లా కేంద్రంలో ఎస్ జి ఎం క్రీడా మైదానంలో సూర్యాపేట నియోజకవర్గం ప్రీమియర్ లీగ్ లో క్రీడాకారులకు అవగాహన కల్పించారు. మత్తు పదార్థాలకు మాదిగ దవ్యాలకు యువత దూరంగా ఉండాలని నో డ్రగ్స్ సేవ్ లైఫ్ అంటూ కరపత్రాలను పంచారు. యువత చదువులలో రాణించి తమ గమ్యాలను చేరుకోవాలి కానీ మత్తు పదార్థాలకు బానిసై తమ జీవితాలను నాశనం చేసుకోవద్దని కోరారు. ఈ కార్యక్రమంలో టి జి సి పి ఎస్ సి యు సూర్యాపేట జిల్లా అధ్యక్షుడు నేరెళ్ల దేవరాజు, ఉపాధ్యాయులు రవీందర్, ఆర్గనైజర్లు మణి, దేవేందర్, ఉపేందర్, వీరబాబు, రాజు, ఆనంద్, అరుణ్ ,తదితరులు పాల్గొన్నారు.

## యుటిఎఫ్ ఆధ్వర్యంలో ప్రచార జాత

**చింతపల్లి, జూన్ 5 (నినాదం న్యూస్) :** తెలంగాణ రాష్ట్ర ఐక్య ఉపాధ్యాయ ఫెడరేషన్ రాష్ట్ర శాఖ ఆధ్వర్యంలో మన ఊరి పిల్లలను మన ఊరి బడిలోనే చేర్పించాలనే ఉద్దేశంతో నిర్వహిస్తున్న ప్రచార జాతను మండల పిఎసిఎస్ చైర్మన్ లింగంపల్లి వెంకటయ్య మండల కేంద్రంలోని ఎక్స్ రోడ్ వద్ద జెండా ఊపి ప్రచార జాతర ప్రారంభించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ యుటిఎఫ్ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న ప్రచార జాత కార్యక్రమము విజయవంతం కావాలని ఆకాంక్షించారు. రాష్ట్ర ప్రభుత్వము విద్యార్థుల భవిష్యత్తు కోసం పాఠశాలలలో అనేక సౌకర్యాలను కల్పిస్తుందన్నారు. ప్రభుత్వ పాఠశాలలో మాత్రమే సుశిక్షితులైన ఉపాధ్యాయులచే బోధన జరుగుతుందన్నారు. తల్లిదండ్రులు తమ పిల్లల ఉజ్వల భవిష్యత్తు కోసం ప్రభుత్వ పాఠశాలలో మాత్రమే చదివించాలని ఆయన సూచించారు. ఈ కార్యక్రమంలో మండల యుటిఎఫ్ సంఘ అధ్యక్షులు సిలువేరు నారాయణ, మండల ప్రధాన కార్యదర్శి ముసుగు ఆనంద్ బాబు ,మండల ఉపాధ్యక్షులు ,బుడిగపాక వెంకటేశం , జిల్లా కార్యదర్శి కోట్ల యాదగిరి , జిల్లా సభ్యులు గణిమల్ల శ్రీరాములు, వై. శ్రీరాములు,కేజీబీవీ ప్రిన్సిపాల్ వాసవి , ఎన్.లక్ష్మణ్, బి. కృష్ణయ్య, కొండల్, కృష్ణ ,వరలక్ష్మి డి.నరసింహ , సామాజిక కార్యకర్త వారాల రామచంద్రం ఉపాధ్యాయుని, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.



## పుణ్యక్షేత్రాలకు, విహార యాత్రలకు ప్రత్యేక బస్సులు

### ఆర్టిసి టూర్ ప్యాకేజీలను వినియోగించుకోవాలి - భూపాలపల్లి బస్ డిపో మేనేజర్ ఇందు

**భూపాలపల్లి, జూన్ 5 (నినాదం న్యూస్):** పుణ్యక్షేత్రాల దర్శనం కోసం ఆర్టిసి టూర్ ప్యాకేజీలను ప్రజలు వినియోగించుకోవాలని భూపాలపల్లి డిపో మేనేజర్ ఇందు కోరారు. గురువారము భూపాలపల్లి ఆర్టీసి డిపోలో నిర్వహించిన విలేకరుల సమావేశంలో ఆమె విలేకరులతో మాట్లాడారు. ఈ సందర్భంగా టూర్ ప్యాకేజీల వివరాలను వెల్లడించారు. టూర్ 1). ఒక్క రోజులో భూపాలపల్లి నుండి కొమురవెల్లి, కొండపోచమ్మ వేములవాడ, కొండా గట్టు, ధర్మపురి సందర్శించి రాత్రి -భూపాలపల్లికి ఎక్స్ప్రెస్ బస్సు చేరుకుంటుందని. ఒక్కొక్కరికి రానూ- పోను చార్జీలు :-680/- టూర్2).ఒక్క రోజులో భూపాలపల్లి నుండి భద్రచలం, పర్ణశాల , మల్లూరు దేవాలయాలను సందర్శించి రాత్రి-భూపాలపల్లికి ఎక్స్ప్రెస్ బస్సు చేరుకుంటుందని, ఒక్కొక్కరికి రానూ పోను చార్జీలు రూ.700 ఉంటాయని వెల్లడించారు. టూరు 3).ఒక్క రోజులో భూపాలపల్లి నుంచి నాగార్జున సాగర్ ప్రాజెక్ట్ సందర్శించి రాత్రి భూపాలపల్లికి ఎక్స్ప్రెస్ బస్సు చేరుకుంటుదని, ఒక్కొక్కరికి రానూ,పోను చార్జీలు రూ.770 ఉంటాయని, టూర్ 4లో భాగంగా రెండు రోజులలో భూపాలపల్లి నుండి బీజపల్లి ఆంజనేయ స్వామి ఆలయం, ఆలంపూర్ జోగులాంబ దేవాలయాలను సందర్శించి మరుసటి రోజు రాత్రి భూపాలపల్లికి సూపర్ లగ్జరీ చేరుకుంటుదని ఒక్కొక్కరికి రానూ,పోనూ చార్జీలు రూ. 1700, టూర్ 5లో భాగంగా రెండు రోజులలో భూపాలపల్లి నుండి విజయవాడ కనకదుర్గా అమ్మవారి దేవాలయం, అన్నవరం శ్రీసత్యనారాయణ స్వామి సందర్శించుకొని మరుసటి రోజ రాత్రి భూపాలపల్లికి సూపర్ లగ్జరీ చేరుకుంటుదని ఒక్కొక్కరికి రానూ,పోనూ చార్జీలు రూ.2150 ఉంటాయని, ఇలా ఐదు రూట్లలో పుణ్యక్షేత్రాలు బస్సులు నడపాలని నిర్ణయించామని, ఆర్టీసీ సేవలను వినియోగించుకోవాలని ఆమె కోరారు.పూర్తి సమాచారం కోసం :- 9959226707, 9701967519, 9849425319, 9908336391 సంప్రదించాలని డిఎం ఇందు కోరారు.



# మూడు నెలల సన్న బియ్యం పంపిణి

## రేషన్ దుకాణాలను సందర్శించిన అదనపు కలెక్టర్ విజయేందర్ రెడ్డి



**మేడ్చల్ మల్కాజ్‌గిరి ,జూన్05(నినాదం న్యూస్):**
జిల్లా లో సన్న బియ్యం ఒకే సారి పంపిణీ చేయనున్నందున రేషన్ కార్డ్ దారులకు ఎలాంటి ఇబ్బందులు కలుగకుండా తగిన జాగ్రత్తలు తీసుకోవాలని జిల్లా అదనపు కలెక్టర్ (రెవెన్యూ) విజయేందర్‌రెడ్డి రేషన్ డీలర్లకు సూచించారు. గురువారం మూడుచింతలపల్లి మండలంలోని కేశవరం గ్రామంలోని చౌకధరల దుకాణాన్ని పరిశీలించి డీలరు టోకెన్ వ్యవస్థను అనుసరించాలని, ఎంఎల్ఎస్ పాయింట్ల సమన్వయంతో బియ్యం నిల్వల ముందస్తు స్థానాన్ని అనుసరించాలని సూచించారు. మూడు నెలల కాలానికి ఒకేసారి పంపిణీ చేస్తున్నందున ప్రతి షాపులో తగినంత స్టాకును నిల్వలు ఉండేవిధంగా చర్యలు తీసుకోవాలని, సరిపడా స్టాక్ లేని యెడల సత్వరమే సంబంధిత అధికారులకు సమాచారం ఇచ్చి, తెప్పించుకోనుటకు చర్యలు తీసుకోవాలన్నారు. అనంతరం కేశవరం గ్రామంలోని వరి కేంద్రాన్ని, ధాన్యం కొనుగొలు కేంద్రాన్ని కూడా తనిఖీ చేసి రైతులకు ఎలాంటి ఇబ్బంది కలగకుండా ధాన్యం తడవకుండా జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు.

# రైతు సమస్యల శాశ్వత పరిష్కారానికి భూభారతి



**మహేశ్వరం జూన్ 5 (నినాదం న్యూస్):** ఎమ్మెల్యే డాక్టర్ చిక్కుడు వంశీకృష్ణ ఆదేశాల మేరకు చారగొండ మండలం తిమ్మాయపల్లి గ్రామంలో రెవెన్యూ సదస్సు దరఖాస్తుల స్వీకరణ కార్యక్రమంలో పాల్గొన్న ఎమ్మార్వో సునీత ఆధ్వర్యంలో గురువారం ఆర్ ఐ భరత్, శ్రీను నాయక్, రెవెన్యూ సిబ్బందితెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా తీసుకొని వచ్చిన భూభారతి తో రైతుల సమస్యలకు శాశ్వత పరిష్కారం లభిస్తుందని అన్నారు.భూ సమస్యల పరిష్కారం కోసం రాష్ట్ర ప్రభుత్వం తీసుకుని వచ్చిన భూభారతి చట్టాన్ని సద్వినియోగపర్చుకోవాలని సూచించారు.సదస్సుల్లో ప్రభుత్వపరంగా నిర్ణీత ప్రొఫార్మాలో ప్రింట్ చేసిన దరఖాస్తులను అందజేయడం జరుగుతుందన్నారు. దరఖాస్తుల స్వీకరణ పూర్తయిన అనంతరం క్షేత్రస్థాయి పరిశీలన, విచారణ కోసం వచ్చే రెవెన్యూ బృందాలకు రైతులు సహకరించాలని సూచించారు.ఈ సందర్భంగా రిజిస్ట్రేషన్ ప్రక్రియ, హెల్ప్ డెస్క్, జనరల్ డెస్క్ ల వద్ద సదుపాయాలు, సిబ్బంది పనితీరును పరిశీంచి జరిపి, అధికారులకు పలు సూచనలు చేశారు.భూ సంబంధిత సమస్యలు ఉన్న వారు నిర్ణీత ప్రొఫార్మా లో సరైన విధంగా దరఖాస్తు చేసుకునేలా సహకారం అందించాలని హెల్ప్ డెస్క్ సిబ్బందిని సూచించారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న చారగొండ మండల నాయకులు యూత్ కాంగ్రెస్ జనరల్ సెక్రెటరీ జైపాల్, గ్రామ అధ్యక్షుడు శ్రీపతిరావు, మండల ఉపాధ్యక్షుడు నాగరాజు, రాజ్, కృష్ణయ్య, ప్రభాకర్ రావు, కాంగ్రెస్ సీనియర్ నాయకులు తదితరులు రైతులు నాయకులు పాల్గొన్నారు.

## ఖర్గే, కేసి వేణుగోపాల్ ను కలిసిన ఎమ్మెల్యే కాలె యాదయ్య



**చేవెళ్ల జూన్ 05 (నినాదం న్యూస్):**
అఖిల భారత కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు మల్లికార్జున ఖర్గే,అఖిలభారత కాంగ్రెస్ పార్టీ ప్రధాన కార్యదర్శి కేసి వేణుగోపాల్, గార్లను చేవెళ్ల శాసనసభ్యులు కాలే యాదయ్య మర్యాదపూర్వకంగా కలిశారు. అనంతరం శాల తో సత్కరించి పూల బొకే అందజేశారు. ఈ నేపథ్యంలో తెలంగాణ రాష్ట్ర మంత్రివర్గంలో మాదిగ సామాజిక వర్గానికి అవకాశం కల్పించాలని వినతి పత్రం అందజేశారు. ఈ కార్యక్రమంలో ప్రభుత్వ విప్ అడ్లూరు లక్ష్మణ్, మానకొండూరు శాసనసభ్యులు కవ్వంపల్లి సత్యనారాయణ తుంగతుర్తి శాసనసభ్యులు దుబ్బ సామ్యూల్ పాల్గొన్నారు.

# ప్రకృతిని కాపాడుటకు మొక్కలు నాటుదాం

## పర్యావరణ ప్రేమికుడు కోలా రవీందర్ ముదిరాజ్

**కుత్బుల్లాపూర్ జూన్ 5 (నినాదం న్యూస్) :**



ప్రకృతిని కాపాడుటకు విరివిగా మొక్కలు నాటి పరిరక్షించాలని పర్యావరణ ప్రేమికుడు కోలా రవీందర్ ముదిరాజ్ ప్రజలకు తెలిపారు. ప్రపంచ పర్యావరణ దినోత్సవ సందర్భంగా తన మేడపై ఇద్దరి మనుమరాలతో మొక్కలు నాటి పర్యావరణం పై తన అభిమానాన్ని చాటుకున్నారు. ప్రకృతిని కాపాడకపోతే భావితరాలకు మనం ద్రోహం చేసిన వారమయితామని, ప్రకృతి భూమికి గొడుగు లాంటిదని, మానవ మనుగడకు రక్షణ కవచమని ఆయన పేర్కొన్నారు. మనం మన చుట్టూ ఉన్న చెరువులను కాపాడుకోకపోతే భవిష్యత్తులో తీవ్ర తాగునీటి ఎద్దడి ఎదుర్కోవాల్సి వస్తుందని ఆవేదన వ్యక్తం చేశారు. పర్యావరణానికి తీవ్ర నష్టం కలిగించే ప్లాస్టిక్లు నివారించకపోతే ప్లాస్టిక్ మన దేశాన్ని కప్పివేస్తుందని, శాస్త్రవేత్తలు డాక్టర్లు చెబుతూనే ఉన్నారు. ప్లాస్టిక్ వల్ల పర్యావరణానికి నష్టం కలిగించడంతోపాటు మానవులకు ప్రమాదకరమైన క్యాన్సర్ వంటి వ్యాధులు ప్రభలుతాయని వైద్యులు పర్యావరణ పరిరక్షకులు హెచ్చరికలు జారీ చేస్తున్నారని వివరించారు. పర్యావరణానికి తీవ్ర విఘాతం కలిగించే ప్లాస్టిక్కు నివారించడంలో అధికారులు, ప్రజాప్రతినిధులు పట్టించుకోకపోవడం చాలా విడ్డూరంగా ఉన్నదని వాపోయారు. మానవులందరూ ప్లాస్టిక్ ద్వారా కలిగే నష్టాలను గుర్తించి ఇకనైనా మారాలని, ప్లాస్టిక్ దూరంగా ఉండాలని పర్యావరణ కాపాడాలని దీని విషయమై విద్యార్థులకు పాఠ్యాంశంలో చేర్చి అవగాహన కల్పించాలని సూచించారు. ప్రతి విద్యార్థి ప్రతి సంవత్సరము వారి ఇంటి పరిసరాలలో కనీసము రెండు ముక్కలు నాటి పరిరక్షించేలా చూడాలని తెలిపారు. ప్రతి ఇంట్లో ఒక ఇంకుడు గుంత నిర్మించిన ఆ ఇంటికి చెందిన విద్యార్థులకు రెండు మార్కులు అదనంగా ఇచ్చే విధంగా ప్రభుత్వం ఆదేశాలు ఇవ్వలని కోరారు.

## అభివృద్ధి పనులలో నాణ్యత పరిమాణాలు పాటించాలి

### కార్పొరేటర్ శాంతి శ్రీనివాసరెడ్డి

**అల్వాల్, జూన్ 5( నినాదం న్యూస్):** అభివృద్ధి పనులలో నాణ్యత ప్రమాణాలు పాటించాలని కార్పొరేటర్ శాంతి శ్రీనివాసరెడ్డి అన్నారు. 14 లక్షల వ్యయంతో కూడిన సీసీ రోడ్డు పనులకు అధికారులతో కలిసి పర్యవేక్షించారు. అల్వాల్ డివిజన్ చంద్రపురం కాలనీలో అంతర్గత రోడ్లను పరిశీలించారు నాణ్యతతో కూడిన రోడ్డు పనులను చేపట్టాలని అధికారులకు సూచించారు. ఈ కార్యక్రమంలో కాలనీ వాసులు కాలేబు రామ్మోహన్ రెడ్డి, ఏఈ వరుణ్ దేవ్ ,నాగరాజు, పాల్గొన్నారు

# రైతు ముంగిట్లో వ్యవసాయ శాస్త్రవేత్తలు

- రైతులు రసాయన ఎరువులు వాడకం తగ్గించాలి
- సేంద్రియ ఎరువుల వలన అధిక దిగుబడి
- అధిక దిగుబడుల కోసం ఆధునిక పద్ధతులు పాటించాలి
- నీటిని వృధా చేయకుండా, డ్రిప్పు స్పీక్ లెటర్ వాడాలి
- రైతు ముంగిట్లో "శాస్త్రవేత్తలు" కార్యక్రమంలో తగు సూచనలు.
- ప్రొఫెసర్ జయశంకర్ వ్యవసాయ విశ్వవిద్యాలయం, శాస్త్రవేత్తలు డాక్టర్ చిరంజీవి, డాక్టర్ వినయ్





**చేవెళ్ల జూన్ 05 (నినాదం న్యూస్):**
రైతులు రసాయన ఎరువులను వాడకం తగ్గించి, సేంద్రియ ఎరువులు, ఆధునిక పద్ధతుల ద్వారా అధిక దిగుబడులు పొందవచ్చని ప్రొఫెసర్ జయశంకర్ తెలంగాణ వ్యవసాయ విశ్వవిద్యాలయం శాస్త్రవేత్త వేత్తలు, డాక్టర్ చిరంజీవి డాక్టర్ వినయ్ పేర్కొన్నారు.రాష్ట్ర ప్రభుత్వం రైతాంగం సాగు చేసే వ్యవసాయ పద్ధతుల పైన, అవగాహన కల్పనకు ప్రొఫెసర్ జయశంకర్ తెలంగాణ వ్యవసాయ విశ్వవిద్యాలయం శాస్త్రవేత్తలతో రైతు ముంగిట్లో వ్యవ సాయ శాస్త్రవేత్తలు అనే కార్యక్రమాలకు శ్రీకారం చుట్టింది. ఈ నేపథ్యంలో రంగారెడ్డి జిల్లా చేవెళ్ల మండలం గుండాల లో రైతు ముంగిట్లో శాస్త్రవేత్తలు కార్యక్రమంను వ్యవసాయ మండల అధికారి బాల కోటేశ్వరరావు, (పిఎపిఎస్)ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం చైర్మన్. గోనె ప్రతాపరెడ్డి నేతృత్వంలో నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ప్రొఫెసర్ జయశంకర్ తెలంగాణ వ్యవసాయ విశ్వవిద్యాలయం శాస్త్రవేత్త డా. చిరంజీవి, డాక్టర్ వినయ్, పాల్గొని రైతులకు అవగాహన కల్పించారు.ఈ సందర్భంగావారు మాట్లాడుతూశాస్త్రవేత్తలు రైతులను, రసాయన ఎరువులను వాడకాన్ని తగ్గించాలని, సేంద్రియ ఎరువులను వాడడం వలన అధిక తికబడులు వస్తాయని సూచించారు.పంటల్లో యూరియా వినియోగాన్ని తగ్గించాలనీ, ఇది పురుగులను ఆకర్షిస్తుందని వివరించారు. ఎరువులు, పురుగుమందులను పరిమిత పరిమాణంలో ఉపయోగించడం ద్వారా సాగు ఖర్చులు తగ్గించి, మట్టికి ఆరోగ్యం చేకూరుస్తుందని తెలియజేశారు.అధిక దిగుబడి కొరకు పంట మార్పిడి అనుసరించాలని, అన్నీ సీజన్లలో ఒకే పంట వేయడం మానుకోవాలని సూచించారు. పచ్చి ఎరువు పంటల సాగు ప్రోత్సహించాలనీ వివరించారు. రైతులు పచ్చి ఎరువు పంటల విత్తనాల లభ్యత, ట్రాన్స్‌ప్లాంటింగ్ యంత్రాలకు సంబంధించిన సబ్సిడీలపై ప్రశ్నలు అడిగారు. శాస్త్రవేత్తలు ప్రో. జయశంకర్ వ్యవసాయ విశ్వవిద్యాలయం విడుదల చేసిన కొత్త రకాల హైబ్రిడ్ విత్తనాలపై వివరాలు అందించారు. విత్తనాలు, ఎరువులు, పురుగుమందులు కొనుగోలు చేస్తే బిల్లులు తీసుకుని భద్రపరుచుకోవాలని, పంట నష్టాలు వాటిల్లినప్పుడు బీమా కోసం ఉపయోగపడుతుందని సూచించారు. నీటి వృథా తగ్గించేందుకు డ్రిప్ ఎరిగేషన్, స్ప్రింక్లర్ విధానాలను పాటించాలని, పర్యావరణ రక్షణకు వృక్షాలను పెంచాలని అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో మురుమేల పిఎసిఎస్ చైర్మన్ గోనె ప్రతాపరెడ్డి మాజీ ఎంపిటిసి శ్రీనివాస్, వ్యవసాయ మండల అధికారి బాల కోటేశ్వరరావు, పీసెస్ డైరెక్టర్ పడాల రాములు, పంచాయతీ సెక్రెటరీ షమీం సుల్తానా వివిధ గ్రామాల రైతులు వ్యవసాయ విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

# ఆపరేషన్ సింధూర్... విజయోత్సవ తిరంగా ర్యాలీ

## పార్టీలకు అతీతంగా పాల్గొన్న యువకులు



**చేవెళ్ల జూన్ 05(నినాదం న్యూస్):** మనం సైతం దేశం, దేశ సరిహద్దుల్లో పోరాడుతున్న సైనికుల విజయం ను ఆకాంక్షిస్తూ మంగళవారం చేవెళ్లలో ఆపరేషన్ సిందూర్ విజయం నేపథ్యంలో, పాకిస్తాన్ ఉగ్రవాదాన్ని ఊచకోత కోసిన భారత సైన్యానికి దేశమంతా ఏకమై అభినందనలు, ప్రశంసలు తెలుపుతోంది. ఈ సందర్భాన్ని పురస్కరించుకొని త్రివిధ దళాలు అందించిన సేవలకు కృతజ్ఞతగా, మన ఐక్యత చాటడానికి,పార్టీ లకి అతీతంగా మంగళవారం చేవెళ్ల మున్సిపల్ పట్టణ కేంద్రంలో చేవెళ్ల నియోజకవర్గం మండలాల పట్టణ అధ్యక్షుల ఆధ్వర్యంలో చేవెళ్ల నియోజకవర్గం లోని మండలాల, బీజేపీ శ్రేణులు, వివిధ గ్రామాల ప్రజలు యువకులు పార్టీలకతీతంగా ఆపరేషన్ సింధూర్ విజయోత్సవ ర్యాలీలు నిర్వహించారు.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా చేవెళ్ల ఎంపీ కొండా విశ్వేశ్వరరెడ్డి చేవెళ్ల మాజీ ఎమ్మెల్యే కేఎస్ రత్నం పాల్గొన్నారు. అనంతరం చేవెళ్ల పట్టణ కేంద్రంలోని కె.వి.ఆర్ గ్రౌండ్ నుంచి శంకర్పల్లి, చౌరస్తా వరకు ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఈ దేశం లో ఉండేవాళ్ళు ఈ దేశం నాశనం కోరే వారు ఈ దేశం లో వుండే హక్కు లేదు అని తెలిపారు మన దేశం ఓడిపోతే మోదీ ఓడిపోయినట్టు కాదు భారత దేశం అంటే మనమందరం ఓడిపోయినట్టు అని తెలిపారు అదేవిధంగా మన దేశ సైనికుల పోరాట పటిమను కీర్తిస్తూ, తిరంగా జెండ ని చేతబట్టుకొని భారతదేశంపై ప్రేమను చాటుతూ చేవెళ్లలో ర్యాలీ నిదర్శనమని అన్నారు.ఈ కార్యక్రమంలో చేవెళ్ల మున్సిపల్ అత్తిలి అనంతరెడ్డి,చేవెళ్ల మండల అధ్యక్షుడు మున్నూరు శ్రీకాంత్ మొయినాబాద్ మున్సిపల్ అధ్యక్షుడు శ్రీకాంత్ మొయినాబాద్ మండల అధ్యక్షుడు చంద్రశేఖర్ రెడ్డి షాబాద్ మండల అధ్యక్షుడు మనయ్య శంకరపల్లి మున్సిపల్ అధ్యక్షుడు దయాకర్ రెడ్డి నవాబుపేట మండల అధ్యక్షుడు చంద్రకాంత్ చేవెళ్ల సీనియర్ నాయకులు ప్రభాకర్ రెడ్డి పాండురంగ రెడ్డి వైభవ్ రెడ్డి గణేష్ కుంచం శ్రీనివాస్ శర్వలింగం ఆడెట్ల శ్రీనివాస్ ఇంద్రసేన రెడ్డి కుమార్ గౌడ్ అశోక్ వెంకట్ రామ్ రెడ్డి కృష్ణ గౌడ్ శ్రీకాంత్ రెడ్డి జై శంకర్ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.



# భక్తుల సహకారంతోనే ఆలయ అభివృద్ధి

**మహేశ్వరం, జూన్ 5 (నినాదం న్యూస్)**
భక్తుల సహకారంతోనే ఆలయం దినదిన అభివృద్ధి చెందాలని ఐక్యత ఫౌండేషన్ చైర్మన్ టాస్క్ సిఓఓ సుంకిరెడ్డి రాఘవేందర్ రెడ్డి అన్నారు. గురువారంజంగారెడ్డిపల్లి ఆంజనేయ స్వామి నూతన దేవాలయంలో విగ్రహ ప్రతిష్టాపన మహోత్సవ కార్యక్రమానికి హాజరైన ఐక్యత ఫౌండేషన్ చైర్మన్ టాస్క్ సిఓఓ సుంకిరెడ్డి రాఘవేందర్ రెడ్డిరూ. 5 లక్షలతో దేవాలయ అభివృద్ధికి సహకారం అందించారు. భక్తులు ప్రత్యేక ఆహ్వాన పలుకుతూ పూలమాలలు వేసి శాలువాతో ఘనంగా సత్కరిస్తూ మెమొంటును అందజేశారు. కల్వకుర్తి మండలం జంగారెడ్డి పల్లి గ్రామంలో ఆంజనేయస్వామి నూతన దేవాలయంలో విగ్రహప్రతిష్టాపన మహోత్సవ కార్యక్రమానికి హాజరైన సుంకిరెడ్డి రాఘవేందర్ రెడ్డి దేవాలయంలో ఏర్పాటు చేసిన పూజా కార్యక్రమంలో పాల్గొని,స్వామి వారి తీర్థప్రసాదాలు స్వీకరించి,స్వామి వార్ల ఆశీస్సులతో గ్రామస్తులు సుఖసంతోషాలతో ఉండాలని నాయకులు కోరారు. ఈ సందర్భంగాఆలయ కమిటీ సభ్యులు, గ్రామస్తులు మాట్లాడుతూ...తమ గ్రామంలో ఆంజనేయ స్వామి నూతన దేవాలయ నిర్మాణంలో బాగంగా సుంకిరెడ్డి రాఘవేందర్ రెడ్డి గారిని కలిసిన వెంటనే దేవాలయానికి తన వంతు సహకారంగా దాదాపు రూ.5 లక్షలతో పెయింటింగ్ పనులు పూర్తి చేసి దేవాలయ అభివృద్ధికి సహకారం అందించినందుకు గ్రామస్తులందరి తరుపున ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో గ్రామ మాజీ సర్పంచ్ పి.లింగారెడ్డి, సీనియర్ నాయకులు అల్వాల్ రెడ్డి బన్నె శ్రీధర్, పి.పరమేశ్వర్, ఎల్.తిరుపతయ్య, ఎల్.లాలయ్య, జి.బాలస్వామి, లింగం శ్రీను,బన్నె శ్రీను,బన్నె మల్లయ్య,ఎం.బుచ్చిరెడ్డి లతో పాటు ఆలయ కమిటీ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.



# భూ భారతి రెవిన్యూ సదస్సులో బౌరంపేట్ రైతుల సమస్యపై ఫిర్యాదు

**కంజర్వేషన్ జోన్ తీసివేసి లావాని పట్టా భూమిని భూభారతిలో చేర్చాలి - రైతుల పక్షాన అండగా నిలిచిన బీజేపీ, కాంగ్రెస్ నాయకులు**

**కుత్బుల్లాపూర్, జూన్ 5 (నినాదం న్యూస్)**
కుత్బుల్లాపూర్ నియోజక వర్గం గండిమైసమ్మ దుండిగల్ మండల పరిది బౌరంపేట్ లో రెవెన్యూ అధికారులు భూ భారతి రెవిన్యూ సదస్సు నిర్వహిం చారు. ఈ సందర్భంగా బౌరంపేట్ 166 సర్వే నెంబర్ రిజర్వేషన్ జోన్ తొలగించి లావాని పట్టా భూములను భూభారతిలో చేర్చాలని బిజెపి కాంగ్రె స్ నాయకులు సదస్సులో ఫిర్యాదు చేశారు. రైతుల పక్షాన మొదటి నుండి పోరాడుతున్న బీజేపీ నాయకులు, రెవిన్యూ అధికారులను సంప్రదిస్తే 2015 లో రిజెక్ట్ లిస్ట్ లో పెడితే ఇన్ని రోజులు ఏం చేశారని, ఇప్పటి వరకు అప్పీల్ కు ఎందుకు వెళ్ళలేదని రెవెన్యూ సదస్సులో అధికారులు రైతులను ప్రశ్నిస్తే జవాబు చెప్పలేక బిత్తర పోయారు. అధికారులు అడిగిన ప్రశ్నలకు రైతులు జవాబిస్తూ గత బీఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో స్థానిక ప్రజా ప్రతినిధిని నమ్ముకొని అన్యాయం అయ్యాం అయ్యామని ఆవేదన వ్యక్తం చేశారు. ఆ నాయకుని ఎన్నిసార్లు కలిసిన ఇదిగో అయిపోతుంది, అదిగో అయిపోతుంది అంటూ కాలయాపన చేశారని నాయకుడిని నమ్ముకుంటే వాళ్లే మాయొక్క భూమి మాకు కాకుండా చేశారంటే జీర్ణించుకోలేక పోతున్నామని రైతులు ఆవేదన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా బీజేపీ మున్సిపల్ అధ్యక్షులు పీసరి కృష్ణారెడ్డి మాట్లాడుతూ ప్రభుత్వాలు మారుతుంటే ప్రజలకు మేలు జరుగుతుందని ఆశ పడతారు కానీ కంచే చేను మేసిన చందంగా ఆ ప్రభుత్వ నాయకుల చేతిలో ప్రజలు మోసపోవడం జరుగుతుందని ఎవరు ఊహించలేదని పేర్కొన్నారు. గత ప్రభుత్వం బౌరంపేట్ 166 సర్వే నెంబర్ రైతులను మోసం చేశారని ఆగ్రహం వ్యక్తం చేశారు. పార్టీలు ఏవైనా సరే ప్రజలకు మేలు, న్యాయం, చేస్తే స్వాగతిస్థామని, కనీసం ప్రస్తుత కాంగ్రెస్ ప్రభుత్వమైనా రైతులకు మేలు చేస్తుందని ఆశిస్తున్నాం అన్నారు. ఈ కార్యక్రమంలో బీజేపీ నాయకులు గోనె మల్లారెడ్డి,దమ్మగారి ప్రభాకర్ రెడ్డి, డి సీతారాంరెడ్డి, కాంగ్రెస్ నాయకులు మిద్దెల యాదిరెడ్డి, అర్కల విజయ్ గౌడ్, పోచి మహేష్, సిహెచ్ సురేష్ పాల్గొన్నారు.



# పర్యావరణ పరిరక్షణ ప్రతి ఒక్కరి బాధ్యత

**కాప్రా జూన్ 5 (నినాదం న్యూస్):** పర్యావరణ పరిరక్షణ ప్రతి ఒక్కరి బాధ్యత అని, విద్యార్థులకు పర్యావరణం పై అవగాహన కల్పించాలని కాప్రా సర్కిల్ ఏ.ఎం. ఓ హెచ్. డాక్టర్ .మధుసూదన్ అన్నారు.ప్రపంచ పర్యావరణ దినోత్సవం సందర్భంగా కాప్రా సర్కిల్ ఏ.పీ.ఐ.ఐ.సీ కాలనీ గ్రౌండ్, సాయి సుధీర్ డిగ్రీ కాలేజ్ పిజి కాలేజ్ విద్యార్థిని విద్యార్థులు, కాప్రా సర్కిల్ శానిటేషన్ విభాగము సిబ్బంది మొక్కలు నాటే కార్యక్రమాన్ని నిర్వహించి,అనంతరం ర్యాలీ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో కాప్రా సర్కిల్ అసిస్టెంట్ మెడికల్ ఆఫీసర్ మధుసూదన్ రావు మాట్లాడుతూ పర్యావరణ పరిరక్షణలో భాగంగా చెట్ల పెంపకం అవగాహన ర్యాలీల వంటి కార్యక్రమాల వల్ల ప్రజలలో చైతన్యం తీసుకురావచ్చు అన్నారు. ఈ కార్యక్రమంలో సానిటరీ సూపర్వైజర్ సుదర్శన్ ,జవాన్లు, రాజన్, సుధీర్, దేవేందర్ ,శ్రీనివాస్, అశోక్ ఎస్ ఎఫ్ ఏలు శివకృష్ణ, లక్ష్మి ,మంజుల, వసంత ,సుజాత, శిరీష ,సంజీవ, అశ్విన్ ప్రసాద్ అరవింద్, రాజకుమార్, ఇంచార్జ్ ఎస్ ఎఫ్ ఏ వరలక్ష్మి ,అంజలి, పారిశుద్ధ్య సిబ్బంది పాల్గొన్నారు. సాయి సుధీర్ డిగ్రీ కాలేజ్ పీజీ కాలేజ్ ఎన్సిసి విభాగము ఏ ఎన్ ఓ లెఫ్టినెంట్ బి. విజయ్ విద్యార్థులు పాల్గొన్నారు.



## నాచారంలో అభివృద్ధి పనులకు ఎమ్మెల్యే శంకుస్థాపన



**నాచారం, జూన్ 5 ( నినాదం న్యూస్ ) :**
నాచారం డివిజన్ లో 30 లక్షల రూపాయల అభివృద్ధి పనులకు ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి శంకుస్థాపన చేశారు. నాచారం డివిజన్ లోని సాయినగర్ మిగిలి ఉన్న భూగర్భ డ్రైనేజీ సమస్య పరిష్కారానికి 5 లక్షల రూపాయలు నిధులు మంజూరు చేయించడం అయినది. ఇందిరానగర్ వీధి నెంబర్ 11 మరియు 12లలో కొత్తగా సిమెంట్ రోడ్డు నిర్మాణ పనులకు 25 లక్షల రూపాయలు మంజూరు చేయించడం అయినది. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ రాబోయే రోజుల్లో నాచారం డివిజన్ లో భూగర్భ డ్రైనేజీ సమస్యలు కానీ సిమెంట్ రోడ్ల సమస్యలు లేకుండా డివిజన్ ను ఉత్తమ డివిజన్ గా తీర్చిదిద్దేందుకు కృషి చేస్తామని తెలియజేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఏఈ లు కీర్తి, వినీత్, జలమండలి సిబ్బంది, బీఆర్ఎస్ పార్టీ రాష్ట్ర నాయకులు సాయిజెన్ శేఖర్, బీఆర్ఎస్ పార్టీ నాయకులు మేడల మల్లికార్జున గౌడ్, గుండు రమేష్ గౌడ్, దేవులపల్లి యాదగిరి, రామ్ చందర్, ఆశు, స్వామి, కర్ణ, విటల్ యాదవ్, గణేష్, భూపాల్ రెడ్డి, చంద్రశేఖర్ తదితరులు పాల్గొన్నారు.

# దేవతారాధనతో మానసిక ప్రశాంతత

## ఎమ్మెల్యే కెపి.వివేకానంద్



**కుత్బుల్లాపూర్, జూన్ 5 (నినాదం న్యూస్)**
కుత్బుల్లాపూర్ నియోజక వర్గం 130 – సుభాష్ నగర్ డివిజన్ జీడిమెట్ల రాంరెడ్డి నగర్ లోని శ్రీ లక్ష్మీ గణపతి, ఆంజనేయస్వామి, నవగ్రహ దేవతల చతుర్దశ 14వ వార్షికోత్సవం, శ్రీ మల్లికార్జున స్వామి, శ్రీ షిరిడి సాయిబాబా, శ్రీ వాసవి కన్యకా పరమేశ్వరి దేవతల తృతీయ వార్షికోత్సవ కార్యక్రమానికి బిఆర్ఎస్ పార్టీ విప్ ఎమ్మెల్యే కెపి.వివేకానంద్ ముఖ్యఅతిథిగా హాజరై లక్ష్మీ గణపతి స్వామి వారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ కార్యసిద్ధి కలిగించే దైవం లక్ష్మీ గణపతి స్వామి అని, స్వామి వారి ఆశీస్సులతో ప్రజలంతా ఆయురారోగ్యాలు, అష్టైశ్వర్యాలతో జీవించాలన్నారు.ఈ కార్యక్రమంలో కార్పొరేటర్ గుడిమెట్ల హేమలత సురేష్ రెడ్డి, డివిజన్ అధ్యక్షులు పోలే శ్రీకాంత్, నాయకులు సాయి కిరణ్, శ్రీ లక్ష్మీ గణపతి ఆలయ కమిటీ సలహాదారులు వామన్ గుప్తా, రామలింగంగుప్తా, అధ్యక్షులు శ్రీనివాస్, ప్రధాన కార్యదర్శి గోవిందరావు, కోశాధికారి చంద్ర మౌళి గుప్తా, మాధవరావు, ఉపాధ్యక్షులు బాలరాజు గుప్తా, ఆలయ కమిటీ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

# పర్యావరణ పరిరక్షణ ప్రతి ఒక్కరి బాధ్యత

**_మొక్కలను నాటిన టిపిసిసి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి సొంటిరెడ్డి పున్నా రెడ్డి, జగద్గిరిగుట్ట సీఐ నరసింహ_**



**కుత్బుల్లాపూర్, జూన్ 5 (నినాదం న్యూస్)**
పర్యావరణ పరిరక్షణ ప్రతి ఒక్కరు బాధ్యతగా తీసుకోవాలని, పచ్చదనాన్ని పెంచుకుందాం పర్యావరణాన్ని పరిరక్షించుకుందాం, వృక్షో రక్షతి రక్షితః అనే నినాదంను పాటించాలని టి పి సి సి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి సొంటి రెడ్డి పున్నారెడ్డి తెలిపారు. కుత్బుల్లాపూర్ నియోజక వర్గం గాజులరామారం డివిజన్ చిత్తారమ్మ దేవి నగర్ లో గల శ్రీ ఎస్ పి ఆర్ గ్లోబల్ స్కూల్ నందు పర్యావరణ దినోత్సవ వేడుకలు ఘనంగా జరిగాయి.టిపిసిసి ప్రధాన కార్యదర్శి సొంటి రెడ్డి పున్నారెడ్డి జగద్గిరిగుట్ట సిఐ నరసింహ మొక్కలు నాటి పచ్చదనంతో పర్యావరణాన్ని కాపాడుకుందాం అనే సందేశాన్ని ఇచ్చారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పచ్చని చెట్లు ప్రగతికి మెట్లు అని నినదించారు. పిల్లలందరూ తమ పుట్టినరోజు సందర్భంగా ప్రతి సంవత్సరం కనీసం ఒక మొక్కను నాటి సంరక్షిస్తే భావితరాలకి స్వచ్ఛమైన పర్యావరణం ఇవ్వవచ్చని పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో శ్రీ ఎస్ పి ఆర్ గ్లోబల్ స్కూల్ వైస్ చైర్మన్ చైతన్య పున్నారెడ్డి, ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

# రాష్ట్ర ప్రజలందరికీ బక్రీద్ శుభాకాంక్షలు

**మహేశ్వరం, జూన్ 5 (నినాదం న్యూస్)** తెలంగాణ రాష్ట్ర రాష్ట్ర ముస్లిం సోదరులందరికీ ముస్లిం నాయకులు ఫర్హాన్ ఖాన్ అడ్వాన్సుగా బక్రీద్ శుభాకాంక్షలు తెలుపుతూ, యువత సమాజ సేవలో ముందుండాలని అన్నారు. హైదరాబాద్ ఎంపీ ఎంఐఎం అధినేత అసవుద్దీన్ ఓవైసీ ఆదేశం మేరకు చంద్రయాన్న గుట్ట చార్మినార్ నియోజకవర్గం నవాబ్ సకుంట డివిజన్ పరిధిలో ముస్లిం సోదరులు, నాయకులకు ఫరహాన్ ఖాన్ ముస్లిం సోదరులకు కలిసి బక్రీద్ శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. రాష్ట్ర ముస్లిం సోదరులకు బక్రీద్ శుభాకాంక్షలు తెలిపారు. కేంద్ర ప్రభుత్వం చేపట్టిన వర్క్స్ చట్టం సవరణలకు వ్యతిరేకమని పిలుపునిచ్చారు. సమాజ సేవలో యువత ముందుకు ప్రజాసేవకు రావాలని పిలుపునిచ్చారు. సభ్యులందరికీ ప్రత్యేక అభినందించారు. రానున్న దసరా, దీపావళి, రంజాన్, బక్రీద్, మీలాద్ అన్ మీ, గణేష్ ఈద్ – ఈ – మీలాద్ – అన్ – నబీ, బోనాలు దీపావళి పండుగ నేపథ్యంలో ఆత్మశాంతి (గంగ జమున) ప్రజలందరూ హిందూ, ముస్లిం ఏకతాటిపై రావాలని శాంతియుత వాతావరణంలో నిర్వహించు కోవాలన్నారు. స్నేహితులు బంధువులు మిత్రులు సభ్యుల సహకారం ఎంతో దోహదపడుతుందన్నారు. సమాజ సేవలో యువత సభ్యులు ముందుండాలన్నారు. యువత అన్ని రంగాల్లో రాణించాలంటే విద్యతోనే సాధ్యమన్నారు. ఆర్థికంగా అభివృద్ధి చెందాలంటే తెలంగాణ రాష్ట్రంలో అన్ని రంగాల్లో సమయస్ఫూర్తిగా ఉండాలన్నారు. రాబోయే సాంకేతిక పరిమాణం సోషల్ మీడియా మరింత విప్లవాత్మక మార్పులకు శ్రీకారం చుట్టారు. రోజుల్లో మహానగరంలో 24 వర్కింగ్ అవర్స్ వస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో జనసేన పార్టీ అభిమానులు, పెద్దలు సభ్యులు తదితరులు పాల్గొన్నారు.



భూసంబంధ అన్ని సమస్యలకు భూభారతిలో

# పరిష్కారం లభిస్తుంది

- ఎల్లందల్ రెవెన్యూ సదస్సులో ముఖ్య అతిథిగా పాల్గొన్న సుడా చైర్మన్ కోమటిరెడ్డి నరేందర్ రెడ్డి



కరీంనగర్, జూన్ 5(నినాదం న్యూస్): భూసంబంధ సమస్యలన్నిటి ప్రతిఒక్కరు రెవెన్యూ సదస్సులను సద్వినియోగం చేసుకోవాలని సుడా చైర్మన్ కోమటిరెడ్డి నరేందర్ రెడ్డి పిలుపునిచ్చారు.కొత్తపల్లి మండలం ఎల్లందల్ లో జరిగిన రెవెన్యూ సదస్సుకు సుడా చైర్మన్ కోమటిరెడ్డి నరేందర్ రెడ్డి ముఖ్య అతిథిగా హాజరై యూర్కు సదస్సుకు హాజరైన ప్రజలనుండి దరఖాస్తులు స్వీకరించారు. ఈ సందర్భంగా నరేందర్ మాట్లాడుతూ గత ప్రభుత్వంలో ధరణితో ప్రజలు ఎన్నో ఇబ్బందులు ఎదుర్కొన్నారని కాంగ్రెస్ ప్రభుత్వం అసమస్యలకు పరిష్కారం చూపాలనే భూభారతి తీసుకువచ్చిందని నరేందర్ రెడ్డి పేర్కొన్నారు. రెవెన్యూ సదస్సులలో దరఖాస్తు చేసు కుని రసీదు తీసుకున్న వెంటనే అధికారులు విచారణ జరిపి పరిష్కారం చేస్తారని అన్నారు. గతంలోలాగా ఆఫీసుల చుట్టూ తిరుగాల్సిన అవసరం లేదని అధికారులే మీవద్దకు వచ్చి విచారణ జరిపి సమస్యలను పరిష్కరిస్తారని నరేందర్ రెడ్డి పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో కొత్తపల్లి తహశీల్దార్ వెంకట లక్ష్మి , డిప్యూటీ తహశీల్దార్ సుమలత, ఆర్ఐలు రజనీ కుమార్, నదీం, సీనియర్ అసిస్టెంట్ సోనియా,కాంగ్రెస్ నాయకులు ప్రవణ్ నాయక్, స్వామి గౌడ్, నిమ్మల అంజయ్య, గుండాటి శ్రీనివాస్ రెడ్డి, ఆరే.మల్లేశం, సతీష్ తదితరులు పాల్గొన్నారు.

## సీఐ కి శుభాకాంక్షలు తెలిపిన స్వర్ణకారులు



జమ్మికుంట, జూన్ 5 (నినాదం న్యూస్): జమ్మికుంట పట్టణ సిఐగా ఇటీవల బాధ్యతలు స్వీకరించిన కే రామకృష్ణ గౌడ్ ను మర్యాదపూర్వకంగా కలిసి శుభాకాంక్షలు తెలిపిన జమ్మికుంట బులియన్ మర్చంట్ అసోసియేషన్ నాయకులు. తనను అభినందించిన స్వర్ణకారులకు సిఐ పలు సూచనలు సలహాలు చేశారు. మీ షాపులకు సీసీ కెమెరాలు ఏర్పాటు చేసుకోవాలని వీలైనంత వరకు షాపులలో బంగారాన్ని రాత్రి సమయంలో నిల్వ ఉంచకుండా చూసుకోవాలని సూచించారు. ఈ సందర్భంగా బులియన్ మర్చంట్ అసోసియేషన్ నాయకులు ఆకారపు రమేష్ తేలుకుంట్ల తిరుపతి మాట్లాడుతూ, శాంతి భద్రతల పరిరక్షణ విషయంలో పోలీసులకు తమ వంతు సహాయ సహకారాలు అందిస్తామని పోలీస్ శాఖ నుండి మాకు కూడా మీ సహాయ సహకారాలు అందించాలని వారిని కోరినట్లు తెలిపారు. పట్టణ అభివృద్ధి విషయంలో మీకు ఎలాంటి సహకారం కావాలన్నా అందించడానికి మా సంఘం సిద్ధంగా ఉంటుందని వారికి తెలిపారు. ముఖ్యంగా ఇటీవల కాలంలో వరుస దొంగతనాలు జరుగుతున్నాయని ఈ విషయంపై ప్రత్యేక దృష్టి సారించి పెట్రోలింగ్ పెంచి రక్షణ కల్పించాలని కోరారు. కొన్నిచోట్ల సీసీ కెమెరాలు పనిచేయడం లేదని వీలైనంత రకు సిసి కెమెరాలు పనిచేసే విధంగా చూడాలని సిఐ ని కోరినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో నాయకులు విజయగిరి సురేష్ కాసం శేషాచారి సంఘం ప్రచార కార్యదర్శి ఎగ్గని శ్రీనివాస్ కోశాధికారి చెనుమల్ల సంజీవ్ కుమార్ ముత్య సలహాదారులు విజయగిరి ఈశ్వరయ్య పల్లెర్ల రమేష్ గగ్గిళ్ళ శివ బచ్చు సతీష్ తేలుకుంట్ల పున్నమాచారి తదితరులు పాల్గొన్నారు.

శ్రీనివాసరావును సత్కరించిన

## టిఎన్జీవో, స్టేట్ ఆడిట్ ఉద్యోగులు



కరీంనగర్, జూన్ 5(నినాదం న్యూస్): .అసిస్టెంట్ ఎగ్జామినర్ ఆఫ్ అకౌంట్స్ మున్సిపల్ కార్పొరేషన్ లో శ్రీనివాస రావు పదవి బాధ్యతలు చేపట్టిన సందర్భంగా వారిని మర్యాదపూర్వకంగా కలిసిన టిఎన్జీవో, స్టేట్ ఆడిట్ ఉద్యోగుల నాయకులు ఈ సందర్భంగా బోకే శాలువాలతో ఘనంగా సత్కరించారు ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథులుగా డిప్యూటీ డైరెక్టర్ స్టేట్ ఆడిట్ రాజ్ కుమార్ హుజురాబాద్ జిల్లా టిఎన్జీవో అధ్యక్షులు ఎంప్లాయ్ జేఏసీ చైర్మన్ దారం శ్రీనివాసరెడ్డి, అధ్యక్షం లో అతిధులుగా విచ్చేసినటువంటి స్టేట్ ఆడిట్ నాయకులు విజయేందర్రెడ్డి, సురేందర్ రెడ్డి, తిరుపతిరెడ్డి, వెంకటేశులను ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో టీఎన్జీవో పట్టణ అధ్యక్షులు రాజేష్ భరద్వాజ్, రాజేశ్వర రావు, స్టేట్ ఆడిట్ నాయకులు, ఉద్యోగులు, కిషన్, సుజావుద్దీన్, పవన్, మానస, బాలగంగాధర్ తిలక్, వంశీ, చిరంజీవి, ఫయాజ్, శంకరయ్య, తదితర ఉద్యోగులు, ఉద్యోగ సంఘ నాయకులు పాల్గొన్నారు.

## పర్యావరణ పరిరక్షణ.. అవగాహన ర్యాలీ

స్వదేశీ జాగరణ మంచ్ రాష్ట్ర కన్వీనర్ సిఏ హరీష్ బాబు, డాక్టర్ అమర్నాథ్



కరీంనగర్, జూన్ 5(నినాదం న్యూస్): ప్రపంచ పర్యావరణ దినోత్సవం పురస్కరించుకుని స్వదేశీ జాగరణ్ మంచ్ , వాకర్స్ ఆధ్వర్యంలో గురువారం రోజున డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ స్టేడియం కరీంనగర్లో పర్యావరణ పరిరక్షణ కోసం అవగాహన ర్యాలీ నిర్వహించారు. స్వదేశీ జాగరణ మంచ్ రాష్ట్ర కన్వీనర్ సిఏ హరీష్ బాబు,డాక్టర్ అమర్నాథ్, వాకర్ అసోసియేషన్ సభ్యుల తో కలిసి అవగాహన కలిపించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.ప్లాస్టిక్ వ్యర్థాల ద్వారా వచ్చే వివిధ రకాల వ్యాధులు మానవ మనుగడకే ప్రమాదకరమని, అలాగే చెట్లను నాటిపచ్చదనాన్ని పెంపొందించుకుంటే పర్యావరణాన్ని కాపాడవచ్చని వారు ఈ సందర్భంగా తెలిపారు. . ఈ సందర్భంగా స్టేడియం లో ఉన్న ప్లాస్టిక్ వ్యర్థాలను తొలగించారు. ఈ కార్యక్రమంలో స్వదేశీ జాగరణ మంచ్ రాష్ట్ర కన్వీనర్ సిఏ హరీష్ బాబు , వాకర్స్ అసోసియేషన్ ప్రతినిధులు గుడిపాటి రమణారెడ్డి, అన్నమనేని సుధాకర్ రావు, శ్రీధర్ రెడ్డి, భాదాని సింగ్, శ్రీనివాస్, .డాక్టర్ అమర్నాథ్ పెంచాల కిషన్ రావు, హార్ట్ ఫీట్ వాకర్ అసోసియేషన్ ప్రవీణ్ ,యోగా కోచ్ కిష్టయ్య, శ్రీరామ మహర్షి ,యోగ గురువు కుమార్ మహర్షి చీదురు సురేష్, వాకర్స్ తదితరులు పాల్గొన్నారు.



- దళితుల బతుకులను దరిద్రంగా మార్చిన ధరణి
- భూ భారతి సదస్సులో కలెక్టర్ కు ఫిర్యాదు
- కాలనీ పేరు మీద పట్టా చేయాలని విజ్ఞప్తి

# దర్జాగా.. దళితుల భూమి కబ్జా

జమ్మికుంట, జూన్ 5 (నినాదం న్యూస్): నిరుపేద దళిత కుటుంబాలకు జమ్మికుంట మండలంలోని తనుగుల గ్రామానికి చెందిన తనుగుల రామచంద్రరావు అనే దొర 1981లో ఏడు ఎకరాల 31 గుంటల భూమిని దళిత కాలనీ కొరకు స్మశాన వాటిక కొరకు ధారా దత్తం చేశారు. దీనిలో 5 ఎకరాల భూమిని గ్రామంలో స్మశాన వాటికకు ఉపయోగించుకుంటుండగా 2.31 గుంటల భూమి లో 300 కుటుంబాలకు చెందిన దళితుల కోసం ఇవ్వడం జరిగింది. 2019 సంవత్సరంలో ధరణి ద్వారా గ్రామ శివారులో సర్వే నెంబర్ 169/a లో 2.31 గుంటల ఇంట్ల స్థలాల పట్టా భూమిని తమ గ్రామానికి చెందిన నిమ్మకాయల నర్సయ్య తండ్రి మల్లయ్య అక్రమ పత్రాల సృష్టించి గ్రామ పంచాయతీ ధృవీకరణ పత్రం ఆధారంతో ధరణిలోఅక్రమపట్టా చేసుకున్నాడు.ధరణితో మా దళిత కుటుంబాల బ్రతుకులు దరిద్రంగా మారాయని ఆవేదన వ్యక్తం చేశారు. ఇదే విషయంపై గతంలో దారా దత్తం చేసిన రామచంద్రరావు కుటుంబ సభ్యుల సైతం మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ తో పాటు జిల్లా కలెక్టర్కు ఫిర్యాదు చేయడం జరిగిందని పేర్కొన్నారు. గత ఐదు సంవత్సరాల నుండి అలుపెరగని పోరాటం చేస్తున్నామని ఆవేదన వ్యక్తం చేశారు. వెంటనే జిల్లా కలెక్టర్ స్పందించి అక్రమ పట్టా చేసుకున్న నిమ్మకాయల నర్సయ్య పేరును, భూ రికార్డుల నుంచి తొలగించి, తిరిగి తమ దళిత కాలనీ పేరు మీద పట్టా మార్చిడి చేయాలని వేడుకున్నారు.

# ఇందుర్తి ప్రయాణీకులకు తొలగనున్న కష్టాలు



- పూర్తయిన హుస్నాబాద్ ఇందుర్తి డబుల్ లేన్ రోడ్డు నిర్మాణ పనులు
- బండి సంజయ్ కృషితో సీఆర్ఎఫ్ నిధులతో చేపట్టిన రహదారి విస్తరణ పనులు
- నేడు రోడ్డును రాష్ట్ర రవాణా మంత్రి పొన్నం ప్రభాకర్ తో కలిసి ప్రారంభించనున్న కేంద్ర మంత్రి బండి సంజయ్ కుమార్

కరీంనగర్, జూన్ 5(నినాదం న్యూస్): హుస్నాబాద్ ఇందుర్తి వెళ్లే ప్రయాణీకులకు శుభవార్త. గుంతల మయమై మట్టికొట్టుకుపోయిన సింగిల్ లేన్ రోడ్డుపై ప్రయాణిస్తూ తీవ్రమైన ఇబ్బందులను ఎదుర్కొన్న ప్రయాణీకుల ఇకపై డబుల్ రోడ్డుపై హాయిగా ప్రయాణించే అవకాశం కలిగింది. కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్ కుమార్ చొరవతో కేంద్ర రవాణా, జాతీయ రహదారుల సంస్థ హుస్నాబాద్ – ఇందుర్తి సింగిల్ లేన్ మట్టిరోడ్డును డబుల్ రోడ్డుగా విస్తరించింది. మొత్తం రూ.24 కోట్ల అంచనా వ్యయంతో రూపొందించిన ఈ రోడ్డు నిర్మాణ ప్రతిపాదనలకు 2022 డిసెంబర్ లో పరిపాలనాపరమైన అనుమతులు మంజూరైన విషయం తెలిసిందే. కేంద్ర రహదారి మౌలిక సదుపాయాల నిధి సీఆర్ఐఎఫ్ కింద నిధులు విడుదలయ్యాయి. 15 నెలల వ్యవధిలో ఈరోడ్డును నిర్మించాలని ఒప్పందం కుదిరింది. 2024 మార్చిలో డబుల్ రోడ్డు పనులు ప్రారంభమయ్యాయి. నిర్ణీత వ్యవధిలోనే డబుల్ రోడ్డు నిర్మాణ పనులను పూర్తి చేయడం విశేషం. హుస్నాబాద్ఇందుర్తి డబుల్ రోడ్డు విస్తరణలో భాగంగా దాదాపు 12.05 కిలోమీటర్ల పొడవునా నిర్మాణ పనులను పూర్తి చేశారు. ఇందుర్తి నుండి నవాబుపేట, కొండాపురం, అరెపల్లి, పొట్లపల్లి గ్రామాల మీదుగా హుస్నాబాద్ వరకు ఈ రోడ్డును డబుల్ లేన్ గా విస్తరించారు. ఈ రహదారి విస్తరణలో భాగంగా 22 పైగా కల్వర్టులను పునర్నించారు. రోడ్డు పక్కనున్న బావులకు రక్షణ గోడలను సైతం నిర్మించారు. నిర్మాణ పనులన్నీ పూర్తి చేసుకోవడంతో కేంద్ర మంత్రి బండి సంజయ్ కుమార్ రేపు శుక్రవారం ఉదయం హుస్నాబాద్ ఇందుర్తి రోడ్డును ప్రారంభించనున్నారు. వ్యవసాయ భూముల నడుమ సాగే ఈ రోడ్డు ద్వారా వ్యవసాయ ఉత్పత్తులను మార్కెట్ కేంద్రాలకు రవాణా చేయడంలో రైతులకు ఎంతగానో మేలు చేయనుంది. దీంతోపాటు హుస్నాబాద్ నుండి ఇందుర్తి మధ్యనున్న గ్రామాల రవాణా వేగవంతం కావడం తోపాటు ఎంతగానో ప్రయోజనం చేకూరనుందని స్థానిక ప్రజలు హర్షం వ్యక్తం చేస్తున్నారు. మట్టికొట్టుకుపోయి గుంతలమైన హుస్నాబాద్ ఇందుర్తి సింగిల్ రోడ్డును డబుల్ రోడ్డుగా మార్చేందుకు కృషి చేసిన కేంద్ర మంత్రి బండి సంజయ్ కుమార్ కు ప్రత్యేక కృతజ్ఞతలు తెలియ జేశారు. నిర్ణీత సమయంలో రోడ్డు నిర్మాణం పూర్తి చేసిన కేంద్ర రవాణా, జాతీయ రహదారుల శాఖ అధికారులకు, కాంట్రాక్ట్ సంస్థను స్థానిక ప్రజలు ధన్యవాదాలు తెలిపారు.

# బుడిగజంగాల కాలనీ సందర్శించిన ప్రణవ్

గతానికి భిన్నంగా కాలనీల అభివృద్ధి
ఏళ్లుగా పరిష్కారం కాని
సమస్యలకు ఇప్పుడు మోక్షం
సమగ్ర ప్రణాళికతో పట్టణ
అభివృద్ధికి కట్టుబడి ఉన్నాం



జమ్మికుంట, జూన్ 5 (నినాదం న్యూస్): హుజురాబాద్ పట్టణ అభివృద్ధికి కట్టుబడి ఉన్నామని, అధికారులతో మాట్లాడి సమగ్ర ప్రణాళిక, కార్యాచరణ రూపొందిస్తున్నామని హుజురాబాద్ కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ ఇంచార్జి వొడితల ప్రణవ్ అన్నారు.గురువారం రోజున హుజురాబాద్ పట్టణ పరిధిలోని బుడిగ జంగాల కాలనీని ఆయన సందర్శించారు.కాలనీ సమస్యలు పట్ల గతంలో కాలనీవాసులు వినతులు ఇవ్వగా ఒక్క కృతిగా వాటి పరిష్కారానికి చొరవ చూపిన్నందుకు ప్రణవ్ కు కృతజ్ఞతలు తెలిపారు. అనంతరం వారు మాట్లాడుతూ ఏళ్ళుగా అభివృద్ధికి నోచుకోని కొన్ని ప్రాంతాలను కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత ఒక్కొక్కటిగా పరిష్కారం చూపిస్తున్నమని, రానున్న వర్షాకాలం దృష్టిలో ఉంచుకొని అన్ని చర్యలు తీసుకుంటున్నామని అన్నారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ సమ్మయ్య,కాంగ్రెస్ పార్టీ పట్టణ నాయకులు, మండల నాయకులు,హనుమాన్ దేవస్థాన చైర్మన్, డైరెక్టర్లు, మహిళా నాయకురాల్లు, ఎస్సీ, ఎస్టీ, బీసీ, సెల్, సేవాదళ్,నాయకులు పాల్గొన్నారు.

**ప్రమాదస్థలాన్ని పరిశీలించిన ప్రణవ్..**

వరంగల్ -కరీంనగర్ రహదరిలోని తుమ్మనపల్లి బ్రిడ్జ్ వద్ద జరిగిన ప్రమాద పరిస్థితిని పరిశీలించారు ప్రణవ్.ప్రమాదానికి గల కారణాలను స్థానిక సీఐ కరుణాకర్ ను అడిగి తెలుసుకున్నారు. రాజీవ్ రహదారిపై తరుచుగా ప్రమాదాలు జరుగుతుండడంతో పరిష్కారానికి చర్యలు తీసుకోవాలని అధికారులను కోరారు.

# విద్యార్థులు కంప్యూటర్ పరిజ్ఞానం పెంచుకోవాలి

ఫోన్ కు దూరంగా పుస్తకాలకు దగ్గర ఉండాలి - జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి



కరీంనగర్, జూన్ 5 (నినాదం న్యూస్): ఆధునిక కాలంలో కంప్యూటర్ వినియోగం అత్యవసరమైందని.. విద్యార్థులు కంప్యూటర్ పై పట్టు పెంచుకోవాలని కలెక్టర్ పమేలా సత్పతి అన్నారు. కలెక్టరేట్ లోని చెన్నారెడ్డి మానవ వనరుల అభివృద్ధి సంస్థ ప్రాంతీయ శిక్షణ కేంద్రంలో ప్రభుత్వ పాఠశాలల విద్యార్థులకు బేసిక్ కంప్యూటర్ స్కిల్స్, ఫోటోషాప్ పై నిర్వహించిన సమ్మర్ క్యాంప్ శిక్షణ తరగతులు ముగిశాయి. గురు వారం శిక్షణ పొందిన విద్యార్థులకు సర్టిఫికెట్లు ప్రదానం చేశారు.ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడారు.ఫోన్ కు దూరంగా ఉండి పుస్తకాలకు దగ్గర ఉండాలని విద్యార్థులకు సూచించారు. చదువు, క్రమశిక్షణను నమ్ముకుంటే ఉన్నత స్థానాలకు ఎదుగుతామని.. దీంతో సమాజంలో గౌరవం వస్తుందన్నారు. ప్రతిరోజు కంప్యూటర్ పై ప్రాక్టీస్ చేయాలన్నారు. హోంవర్క్ గా ఒక పేజీ టైప్ చేసి పవర్ పాయింట్ ప్రజెంటేషన్ తయారు చేయడం అలవాటు చేసుకోవాలన్నారు. ఇది భవిష్యత్తులో ఎంతో ఉపయోగపడుతుందన్నారు. త్వరలో ప్రభుత్వ పాఠశాలల్లో చదివే ఇంటర్ విద్యార్థులకు కూడా కంప్యూటర్ పై శిక్షణ ఇస్తామని పేర్కొన్నారు. అనంతరం విద్యార్థులు పలు ప్రశ్నలు అడిగి సమాధానాలు రాబట్టారు. ఈ కార్యక్రమంలో జిల్లా విద్యా నియంత్రణ అధికారి అశోక్ రెడ్డి, ప్రాంతీయ శిక్షణ కేంద్రం మేనేజర్ వెంకట రాంబాబు, ప్రోగ్రాం ట్రైనర్ సంతోష్ కుమార్ పాల్గొన్నారు.

# ప్రపంచ పర్యావరణ దినోత్సవం సందర్భంగా ర్యాలీ, మొక్కలు పంపిణీ



జమ్మికుంట , జూన్ 5 (నినాదం న్యూస్): తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ ఆదేశాల మేరకు గురువారం వనమహోత్సవంలో భాగంగా పాత మున్సిపల్ కార్యాలయం నుండి గాంధీ చౌక్ వరకు భారీ ర్యాలీ నిర్వహించారు. అనంతరం మున్సిపల్ పరిధిలోని అబాది జమ్మికుంటలో మొక్కలు నాటి, మెప్మా సంఘ సభ్యులకు మొక్కలను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా మున్సిపల్ మేనేజర్ జి రాజిరెడ్డి మాట్లాడుతూ ఒక మారు అభివృద్ధి వైపు అనే నినాదంతో ప్రతి ఒక్కరు ఒక్క మొక్కను నాటి, సంరక్షించి పర్యావరణాన్ని సంరక్షించాలన్నారు. మున్సిపల్ పరిధిలోని ప్రజలు, ప్రజా ప్రతినిధులు మొక్కలను రక్షిద్దామని సంకల్పించారు. ప్రతి సంఘ సభ్యులు మీ ఇంటి నుండే మొక్కలు నాటడం మొదలు పెట్టాలని, మీ ఇంటితో చుట్టూ పక్కల, పరిసర ప్రాంతాల్లో మొక్కలు నాటి, పర్యావరణ రక్షించాలని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ ఏఈలు నరేష్, వికాస్, టిపిబిఒ దీపిక, ఆర్ఐ భాస్కర్, సీనియర్ అసిస్టెంట్ వాణి, శానిటరీ ఇనస్పెక్టర్ మహేష్, సదానందం, ఎన్విరాన్మెంట్ ఇంజనీర్ శ్రీకాంత్, వార్డు ఆఫీసర్లు, కంప్యూటర్ ఆపరేటర్లు ఉస్మాన్ పాషా, కుమార్, రాజేందర్ , మెప్మా సి. ఎల్.ఆర్పీలు జ్యోతి, మంజుల, ఆర్పీలు, పరిశుద్ధ కార్మికులు, హరిత హారం సిబ్బంది పలువురు పాల్గొన్నారు.

పురుగు మందుల వినియోగం తగ్గించి

# నేలను కాపాడుకోవాలి

- ప్లాస్టిక్ వినియోగిస్తే మనకు తీవ్ర అనారోగ్యం
- జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి



కరీంనగర్, జూన్ 5(నినాదం న్యూస్): పర్యావరణ పరిరక్షణకు మొక్కలు నాటి కాపాడుకోవాలని కలెక్టర్ పమేలా సత్పతి అన్నారు. గురువారం మానకొండూర్ మండలం లలితాపూర్ పంచాయతీ కార్యాలయంలో పర్యావరణ దినోత్సవం నిర్వహించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన కార్యక్రమంలో కలెక్టర్ మాట్లాడారు. ప్లాస్టిక్ వినియోగం ఆరోగ్యానికి హానికరమని.. ప్రతి ఒక్కరూ ప్లాస్టిక్ వినియోగానికి దూరం ఉండాలని కోరారు. ఈ మేరకు అధికారులు గ్రామాల్లో నియంత్రణ చర్యలు చేపట్టాలని ఆదేశించారు. పంట చేతికి వచ్చిన తర్వాత వ్యర్థాలను కాల్చకుండా భూమిలోనే కలియ దున్నాలన్నారు. పురుగుమందుల వినియోగం తగ్గించి నేలను కాపాడుకోవాలన్నారు. పచ్చని భూమి, స్వచ్ఛమైన గాలి, అందరికీ మంచినీరు పర్యావరణ పరిరక్షణ తోనే సాధ్యమన్నారు. ప్రకృతి రక్షణకు మొక్కలు నాటి ఆరోగ్యకరమైన సమాజాన్ని ఏర్పాటు చేసుకుందామని పిలుపునిచ్చారు. మాల్లిన్యాంగ్ గ్రామాన్ని ఆదర్శంగా తీసుకోవాలి, స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ ప్రఫుల్ దేశాయ్ మాట్లాడారు. మొక్కలు నాటి పరిశుభ్రత పాటిస్తున్నందుకు మేఘాలయ రాష్ట్రంలోని మాల్లిన్యాంగ్ గ్రామం ఆసియా ఖండంలోనే పరిశుభ్రమైన గ్రామంగా నిలిచిందన్నారు. మీరు కూడా ఆ గ్రామాన్ని ఆదర్శంగా తీసుకొని.. పరిశుభ్రత పాటిస్తూ అభివృద్ధి చెందాలని సూచించారు. అనంతరం పర్యావరణ రక్షణ ప్రతిజ్ఞ చేసి మొక్కలు నాటారు. ఈ కార్యక్రమంలో యునిసెఫ్ ప్రతినిధి కిషన్ స్వామి, అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

## పర్యావరణ పరిరక్షణ ప్రతి ఒక్కరి బాధ్యత

- మొక్కలను నాటుదాం కాలుష్యాన్ని నివారిద్దాం
- కళాశాల ప్రిన్సిపాల్ డా.బి.రమేష్



జమ్మికుంట, జూన్ 5 (నినాదం న్యూస్) ప్రకృతి, పర్యావరణాన్ని పరిరక్షించుకోవాలని జమ్మికుంట ప్రభుత్వ డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్ డా.బి. రమేష్ అన్నారు. కళాశాలలో ప్రిన్సిపాల్ అధ్యక్షతన కళాశాల సైన్స్ విభాగాల ఆధ్వర్యంలో ప్రపంచ పర్యావరణ దినోత్సవం పురస్కరించుకొని గురువారం ప్రకృతి పర్యావరణంపై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రిన్సిపాల్ మాట్లాడుతూ ప్రపంచ ఐక్యరాజ్య సమితి ఈ సంవత్సరాన్ని "ప్లాస్టిక్ కాలుష్య నియంత్రణ" సంవత్సరంగా నిర్ణయించారని తెలిపారు. ప్లాస్టిక్ వాడకాన్ని నియంత్రించాలన్నారు. ప్రకృతి పర్యావరణ పైనే మానవ మనుగడ నెలకొందన్నారు. పర్యావరణ సమతుల్యం లోపించడం వల్ల ప్రకృతి వైపరీత్యాలు సంభవిస్తున్నాయన్నారు. పర్యావరణాన్ని పెంపొందించుకోవాలని సూచించారు. కార్యక్రమంలో వైస్ ప్రిన్సిపాల్ డా.ఎస్. ఓదెలు కుమార్, సైన్స్ విభాగాల అధ్యాపకులు డా.కె. గణేష్, సి. రాజకుమార్, వి. కిరణ్ కుమార్, మమత, సాయికుమార్, అరుణ్ రాజ్ రమేష్, విద్యార్థిని, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

## ప్రభుత్వ బడిలో పిల్లలను చేర్పించండి

జేడీఎస్ పార్టీ రాష్ట్ర కార్యదర్శి వాసు వడ్లూరి



జమ్మికుంట, జూన్ 5 (నినాదం న్యూస్) రాష్ట్రంలోని ప్రభుత్వ పాఠశాల, కళాశాలలను కాపాడుకోవాల్సిన బాధ్యత ప్రజలందరి పై ఉందని జనతాదళ్ (సెక్యులర్) పార్టీ జేడీఎస్ రాష్ట్ర కార్యదర్శి వాసు వడ్లూరి అన్నారు. గురువారం పట్టణంలో ఆయన మాట్లాడుతూ ప్రభుత్వ ఉద్యోగం అంటే ముందుకు వస్తున్న ప్రజలు ప్రభుత్వ బడులు, కళాశాలలో తమ పిల్లలను చేర్పించేందుకు ముందుకు రావడం లేదని వాసు వడ్లూరి ఆవేదన వ్యక్తం చేశారు. ప్రభుత్వ స్కూల్లో కాలేజీలలో ప్రజలు తమ పిల్లలను చేర్పించి కాపాడుకోకపోతే రానున్న రోజుల్లో ప్రభుత్వ స్కూల్లు కాలేజీలు అడ్రస్సు లేక మూతపడే ప్రమాదం ఏర్పడుతుందని ప్రభుత్వ విద్యా సంస్థలను కాపాడేందుకు ముందుకు రావాలని వాసు వడ్లూరి పిల్లల తల్లిదండ్రులను కోరారు.

రైతుల సమస్యల పరిష్కారం కోసమే

# భూ భారతి సదస్సు

జమ్మికుంట తహసిల్దార్ నల్ల వెంకట్ రెడ్డి



జమ్మికుంట, జూన్ 5 (నినాదం న్యూస్) రాష్ట్ర ప్రభుత్వం రైతుల భూ సమస్యల పరిష్కారం కోసమే భూ భారతి సదస్సును ప్రవేశపెట్టిందని గ్రామాలలో నిర్వహించే భూభారతి సదస్సులలో తమ సమస్యలను పరిష్కరించుకోవాలని జమ్మికుంట తహసిల్దార్ నల్ల వెంకట్ రెడ్డి తెలిపారు. భూభారతి సదస్సులో భాగంగా బుధవారం జమ్మికుంట మండలంలోని తనుగుల గ్రామంలో గల రైతు వేదికలో భూభారతి రెవెన్యూ సదస్సును నిర్వహించారు. ఈ సదస్సుకు మొత్తం 123 మంది దరఖాస్తుల వివిధ సమస్యలపై విజ్ఞప్తి చేసుకున్నారని వాటిని అన్నింటిని పరిశీలించి త్వరలోనే వాటికి పరిష్కారం చూపుతామని ఆయన పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ తహసిల్దార్ శ్రీనివాస్ రెవెన్యూ ఇన్స్పెక్టర్లు ఉస్మాన్ షాషా, రెవెన్యూ సర్వేయర్ మనోజ్ పలువురు కార్యాలయ సిబ్బంది పాల్గొన్నారు.

## రేషన్ దుకాణాల తనిఖీలు

ములుగు ప్రతినిధి, (నినాదం):



ములుగు మండలం ఇంచర్ల , వెంకటాపూర్ మండలం వెంకటాపూర్, గోవిందరావుపేట మండలం దుంపల్లిగూడెం గ్రామాల్లోని చౌకధరల దుకాణాలను జిల్లా అదనపు కలెక్టర్ మహేందర్ జి, జిల్లా పౌరసరఫరాల శాఖ అధికారి సయ్యద్ ఫైసల్ హుస్సేన్ తనిఖీ చేశారు. ఈ సందర్భంగా రేషన్ లబ్దిదారులతో మాట్లాడి పలు వివరాలు అడిగి తెలుసుకున్నారు. ప్రభుత్వం మూడు మాసాల బియ్యం పంపిణీ చేస్తున్న క్రమంలో ఏమైనా సాంకేతిక సమస్యలు ఉత్పన్నం అవుతున్నాయా అని అడిగి తెలుసుకున్నారు. ఏ సమస్య ఉన్నా తమ దృష్టికి తీసుకురావాలని సూచించారు. కాగా మూడు మాసాల కు సంబంధించిన బియ్యం అందించడం పట్ల కార్డుదారులు హర్షం వ్యక్తం చేసినట్లు అధికారులు తెలిపారు.ఈ తనిఖీలో డిప్యూటీ తహశీల్దార్, సివిల్ సప్లై అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# ఈ టీతో జలుబు మాయం..

**రోగాలతో ఫైట్ చేయాలంటే ఇవి తీసుకోవాల్సిందే..!**

కాలిఫోర్నియా బాదం పప్పులు ఆరోగ్యానికి చాలా మంచివి. వీటిలో మన శరీరానికి అవసరమైన మంచి కొవ్వులు, ప్రోటీన్, జింక్, మెగ్నీషియం, విటమిన్ ఇ వంటి విలువైన పోషకాలు ఉంటాయి.

బాదం తినడం వల్ల గుండె ఆరోగ్యం మెరుగుపడటమే కాకుండా.. రోగనిరోధక శక్తిని బలంగా ఉంచడంలో సహాయపడుతుంది.

పసుపులో ఉండే కర్క్యూమిన్ అనే పదార్థం మన శరీరాన్ని చాలా రకాల ఇన్‌ఫెక్షన్ల నుండి కాపాడుతుంది. ఇది యాంటీఆక్సిడెంట్ గుణాలతో ఉంటుంది కాబట్టి శరీరంలోని హానికరమైన చెడు పదార్థాలను తొలగించడంలో సహాయపడుతుంది. రోజూ పసుపును గోరువెచ్చని నీటిలో లేదా పాలలో కలిపి తాగితే మంచి ఫలితాలు కనిపిస్తాయి.

అల్లంలో సహజంగా యాంటీబాక్టీరియల్ గుణాలు ఉంటాయి. ఇది జీర్ణక్రియను మెరుగుపరచడంతో పాటు జలుబు, గొంతు నొప్పి వంటి సమస్యలను త్వరగా తగ్గిస్తుంది. ఒక కప్పు అల్లం టీ రోజూ తాగడం వల్ల శరీరం వెచ్చగా ఉండి రోగనిరోధక శక్తి పెరుగుతుంది.

వెల్లుల్లిలో అల్లిసిన్ అనే సహజ యాంటీబయోటిక్ పదార్థం ఉంటుంది. ఇది శరీరాన్ని బ్యాక్టీరియా, వైరస్ లు వంటి హానికరమైన సూక్ష్మజీవుల నుంచి కాపాడటంలో చాలా ముఖ్యమైన పాత్ర పోషిస్తుంది. వండిన కూరల్లో వెల్లుల్లిని కలిపి తీసుకోవడం వల్ల రోగనిరోధక శక్తి మెరుగుపడుతుంది.

నారింజ, నిమ్మకాయ, ద్రాక్ష వంటి పండ్లలో విటమిన్ సి ఎక్కువగా ఉంటుంది. ఇది శరీరంలో గుండె ఆరోగ్యాన్ని మెరుగుపరచడంలో, చర్మం అందంగా కనిపించడంలో, ముఖ్యంగా రోగనిరోధక శక్తిని చురుకుగా ఉంచడంలో సహాయపడుతుంది.

విటమిన్ ఏ, సి లతో పాటు, అరుగుదలకు సహాయపడే ఎంజైములు బొప్పాయిలో పుష్కలంగా ఉంటాయి. ఇది జీర్ణక్రియను మెరుగుపరచడంతో పాటు శరీరానికి అవసరమైన పోషకాలను అందిస్తూ రోగనిరోధక శక్తిని బలంగా ఉంచుతుంది. ఈ పోషకాలు ఉన్న ఆహారాలు మన రోజువారీ ఆహారంలో భాగంగా ఉండాలి. మీకు ఏవైనా ఆరోగ్య సమస్యలు ఉంటే తప్పకుండా డాక్టర్ ను సంప్రదించాలి.




# టీ ఎక్కువగా తాగితే లివర్ ఫ్యాటీ అవుతుందా.? ఇందులో నిజం ఎంత.?

**అధిక ఆల్కహాల్ తీసుకోవడం, సరైన ఆహారం తీసుకోకపోవడం, ధూమపానం, ఊబకాయం, వ్యాయామం లేకపోవడం వల్ల ఫ్యాటీ లివర్ సమస్య వస్తుంది. చాలా మందికి టీ తాగడం అంటే ఇష్టం. దానివల్ల కాలేయం కొవ్వుగా మారుతుంది.**

సాధారణ పరిమాణంలో మిల్క్ టీ తాగడం వల్ల కాలేయం నేరుగా కొవ్వుగా మారదు. రోజుకు చాలాసార్లు అదనపు చక్కెర, పాలు, క్రీమ్ కలిపిన టీ తాగితే ప్రమాదం. అది శరీరంలో కొవ్వును పెంచడం ద్వారా ఫ్యాటీ లివర్ ప్రమాదాన్ని పెంచుతుంది.

టీ ఎక్కువగా తాగడం వల్ల నిద్రలేమి, జీర్ణ సమస్యలు, ఆకలి లేకపోవడం, కాలేయంపై ఒత్తిడి పెరుగుతుంది. గ్రీన్ టీలో యాంటీఆక్సిడెంట్లు ఉంటాయి. ఇవి కాలేయాన్ని శుభ్రపరచడంలో సహాయపడతాయి. కొవ్వు కాలేయంతో పోరాడగలవు. ప్రతిరోజూ పరిమిత పరిమాణంలో గ్రీన్ టీ తాగడం ప్రయోజనకరం. రోజుకు 1 నుండి 2 కప్పుల టీని తేలికపాటి పాలతో త్రాగాలి. ఎక్కువ చక్కెర, క్రీమ్ లేదా పాలు తాగొద్దు. గ్రీన్ టీ లేదా హెర్బల్ టీ తాగండి.


మీకు ఇప్పటికే ఫ్యాటీ లివర్ సమస్య ఉంటే మాత్రం డాక్టర్ సలహా మేరకు మాత్రమే టీ తాగండి. ఆలా కాదంటే సమస్యలు తప్పవు. అందుకే జాగ్రత్త పడాలి. ఏదైన ఎక్కువగా తీసుకొంటే అనారోగ్యం బారిన పడతారు. అందుకే అన్ని కూడా శరీరానికి సరిపడా తీసుకోవడం మంచిది.



# ఊపిరితిత్తులలో కఫం, శ్లేష్మం వెంటనే క్లీన్ అవ్వాలా..

## ఈ ఇంటి చిట్కాలు పనిచేస్తాయి!

**మారుతున్న వాతావరణం మన ఆరోగ్యంపై నేరుగా ప్రభావం చూపుతుంది. ముఖ్యంగా ఈ రోజుల్లో వాతావరణం తరచుగా వేడిగా, కొన్నిసార్లు అకస్మాత్తుగా వర్షాలు పడటంతో రోగనిరోధక శక్తి బలహీనపడి, త్వరగా అనారోగ్యానికి గురవుతున్నాం.**



ఉష్ణోగ్రతలో ఆకస్మిక మార్పులు శ్వాసకోశ వ్యవస్థను ప్రభావితం చేసి, జలుబు, ఫ్లూ వంటి ఇన్ఫెక్షన్ల ప్రమాదాన్ని పెంచుతాయి. దీనివల్ల జలుబు, ముక్కు దిబ్బడ, గొంతు నొప్పి, శ్వాస తీసుకోవడంలో ఇబ్బంది లాంటి సమస్యలు వస్తాయి. ఈ సమస్యలను సమర్థవంతంగా తగ్గించుకునేందుకు కొన్ని సహజ పద్ధతులు ఉన్నాయి. అవేంటో చూద్దాం.

కఫం, శ్లేష్మాన్ని తగ్గించే ఆహారాలు
అల్లం: ఇది వాయుమార్గాల్లో వాపును తగ్గించి, కఫం పలుచబడటానికి సహాయపడుతుంది.
పసుపు: దీనిలోని యాంటీఆక్సిడెంట్ గుణాలు శరీరంలో మంటను తగ్గించి, రోగనిరోధక శక్తిని పెంచుతాయి.
తేనె: తేనె సహజ కఫహర గుణాలను కలిగి ఉంటుంది.
వెల్లుల్లి: ఇది శ్వాసకోశాన్ని శుభ్రం చేసే శక్తిని కలిగి ఉంది. మీ ఆహారంలో వెల్లుల్లిని చేర్చుకోవడం మంచిది.


**తేనె, నీళ్లతో చికిత్స:**
గోరువెచ్చని నీటిలో తేనె, చిటికెడు నల్ల మిరియాల పొడి, కొద్దిగా ఏలకుల పొడి కలిపి తాగడం వల్ల శరీరంలో పేరుకుపోయిన కఫం పలుచబడుతుంది. రోజుకు నాలుగు లేదా ఐదు సార్లు దీనిని తీసుకోవడం వల్ల గొంతు సమస్యలు, ఊపిరితిత్తులలో పేరుకుపోయిన కఫం తగ్గుతుంది.

**ఆవిరి పీల్చడం**
ఆవిరి పీల్చడం వల్ల వాయునాళాలు తేమగా మారతాయి. దీంతో కఫం సులభంగా బయటకు వస్తుంది. వేడి నీటిలో కొన్ని చుక్కల యూకలిప్టస్ నూనె కలిపి ఆవిరి పీల్చడం వల్ల మంచి ఫలితాలు ఉంటాయి.
మూలికా టీ
పుదీనా, సేజ్ లాంటి మూలికలతో తయారుచేసిన టీ కఫం సమస్యను తగ్గించడంలో సహాయపడుతుంది. అవి శ్వాసకోశాన్ని శుభ్రం చేస్తాయి.

తరచుగా వేడి పానీయాలు తాగడం వల్ల శరీరంలో పేరుకుపోయిన కఫం పలుచబడి, తొలగిపోతుంది. తేనె, నిమ్మరసం కలిపిన గోరువెచ్చని నీటిని తాగడం వల్ల కఫం సమస్య తగ్గుతుంది.

**కఫం సమస్యలను నివారించడానికి మార్గాలు**

కొవ్వు, చక్కెర, చల్లని ఆహార



పదార్థాల తీసుకోవడం తగ్గించండి. శ్వాసకోశ సమస్యలను నివారించడానికి ప్రతిరోజూ తేలికపాటి వ్యాయామం చేయండి. మీ ఇంట్లో తేమ స్థాయిని సమతుల్యంగా ఉంచుకోండి. పరిశుభ్రతను పాటించండి. ఈ చిట్కాలను పాటించడం ద్వారా కఫం సమస్య నుండి ఉపశమనం పొందవచ్చు. చలికాలంలో ఆరోగ్యాన్ని కాపాడుకోవడానికి సహజ పద్ధతులను ఉపయోగించడం ఉత్తమం.

శారీరక శ్రమ
ప్రతిరోజూ వ్యాయామం, యోగా చేయడం వల్ల ఊపిరితిత్తుల సామర్థ్యం పెరుగుతుంది. కఫం బయటకు పంపడం సులభం అవుతుంది. నడక, లోతైన శ్వాస వ్యాయామాలు శ్వాసకోశ ఆరోగ్యానికి ఎంతో ప్రయోజనకరంగా ఉంటాయి.

**తరచుగా వేడి పానీయాలు తాగడం**

# ఈ రోగం మనకు తెలియకుండానే కాటేస్తుంది..

## ఇలాంటి లక్షణాలను అస్సలు లైట్ తీసుకోవద్దు..

భారతదేశంలో ప్రతి సంవత్సరం ఫ్యాటీ లివర్ వ్యాధి కేసులు భారీగా పెరుగుతున్నాయి. చాలా సందర్భాలలో, ఫ్యాటీ లివర్ ప్రారంభ లక్షణాలు గుర్తించబడవు.. ఇలాంటి పరిస్థితుల్లో ఈ వ్యాధి తీవ్రమయ్యే అవకాశం పెరుగుతుంది..



కొన్ని సార్లు వైద్య అత్యవసర పరిస్థితి కూడా ఏర్పడవచ్చు.. ఫ్యాటీ లివర్ (కొవ్వు కాలేయం) అంటే కాలేయంలో కొవ్వు పేరుకుపోవడం.. చాలా మందిలో దీని లక్షణాలను త్వరగా గుర్తించలేము.. కానీ కొన్నిసార్లు కడుపు నొప్పి, నీరసం, అలసట వంటి లక్షణాలు కనిపించవచ్చు. కాలేయంలో కొవ్వు పేరుకుపోవడం వల్ల కాలేయం వాపుకు.. మచ్చలకు దారితీస్తుంది.. ఇది తీవ్రమైన సందర్భాల్లో కాలేయ వైఫల్యానికి దారితీయవచ్చు.
అయితే.. ఫ్యాటీ లివర్ ను రెండు రకాలుగా విభజిస్తారు.. నాన్-ఆల్కహాలిక్ ఫ్యాటీ లివర్ డిసీజ్ (%చీూఖీణ%).. ఇది ఆల్కహాల్ తక్కువగా తీసుకోవడం లేదా తాగని వారిలో కనిపిస్తుంది.. ఇది కాలేయంలో కొవ్వు పేరుకుపోవడానికి కారణమవుతుంది. ఆల్కహాలిక్ ఫ్యాటీ లివర్ డిసీజ్.. ఇది అధికంగా ఆల్కహాల్ తాగేవారిలో కనిపిస్తుంది. ఊబకాయం, మధుమేహం, అధిక కొలెస్ట్రాల్, అధిక ఆల్కహాల్ వినియోగం, కొన్ని రకాల మందులు దీనికి ప్రధాన కారణం..
ఫ్యాటీ లివర్ అనేది ఒక వ్యాధి.. కావున దీని ప్రారంభ లక్షణాలను తెలుసుకోవాలి. మీకు కడుపులో కుడి వైపున నొప్పి ఉండి, అది చాలా కాలం పాటు కొనసాగితే, అది ఫ్యాటీ లివర్ లక్షణం కావచ్చు. దీనిని విస్మరించకూడదంటున్నారు వైద్య నిపుణులు..

ఫ్యాటీ లివర్ యొక్క ప్రారంభ లక్షణాల గురించి మాట్లాడుకుంటే.. మొదట మీకు కడుపులో కుడి ఎగువ భాగంలో నొప్పి అనిపించవచ్చు. ఇది ప్రారంభంలో తేలికగా ఉంటుంది. కాలేయంలో కొవ్వు అధికంగా పేరుకుపోవడం వల్ల వాపు వస్తుంది.. దీనివల్ల కడుపులో కుడి ఎగువ భాగంలో తేలికపాటి లేదా మితమైన నొప్పి వస్తుంది. ఈ నొప్పి నిరంతరం కొనసాగవచ్చు లేదా అప్పుడప్పుడు పెరుగుతుంది. కొన్నిసార్లు సూది గుచ్చినట్లుగా నొప్పి కూడా అనిపించవచ్చు.
మీ ఆకలి తగ్గిపోయి, మునుపటితో పోలిస్తే బరువు తక్కువగా ఉంటే.. ఇది ఫ్యాటీ లివర్ లక్షణం కావచ్చు. ఫ్యాటీ లివర్ జీర్ణవ్యవస్థను ప్రభావితం చేస్తుంది. దీనివల్ల ఆకలి తగ్గుతుంది. దీనితో పాటు, బరువు తగ్గడం కూడా ఉండవచ్చు.. కానీ ఈ లక్షణం అందరికీ కనిపించదు.
కొంతమందిలో ఫ్యాటీ లివర్ లక్షణాలు తీవ్రంగా ఉంటాయి. శరీరంలో బిలిరుబిన్ పెరుగుదల వల్ల చర్మం, కళ్ళు పసుపు రంగులోకి మారుతాయి. ఇది లివర్ హెపటైటిస్ ప్రారంభ లక్షణం కావచ్చు. దీనిని విస్మరించకూడదు.
కొవ్వు కాలేయం (ఫ్యాటీ లివర్) కొంతమంది శరీరంలో ద్రవ సమతుల్యతను దెబ్బతీస్తుంది. దీని వలన కాళ్ళలో వాపు వస్తుంది. ఒక వ్యక్తి కాళ్ళలో వాపు ఉండి.. అది సుధీర్ఘకాలంపాటు కొనసాగితే, ఈ సందర్భంలో వైద్యుడిని సంప్రదించాలి.

# టాటాతో హ్యూందాయ్ పోటాపోటీ..

## ఆ మోడల్ కార్ల మధ్య ప్రధాన తేడాలివే..!

టాటా మోటార్స్ తన ప్రీమియం హ్యాచ్ బ్యాక్ 2025 ఆల్ట్రోజ్ రిఫ్రెష్ చేసింది. ఈ ప్రీమియం కారు రూ.6.89 లక్షల నుంచి రూ.11.49 లక్షల (ఎక్స్-షోరూమ్) ప్రారంభ ధరలతో అందుబాటులో ఉంది.

ఈ అప్డేట్ ఆల్ట్రోజ్‌ను ఈ విభాగంలోని కీలక పోటీదారులైన హ్యుందాయ్ ఐ20, మారుతి బాలెనో మరియు టయోటా గ్లాంజాతో పోటీ పడేలా చేసింది. ధర, సెగ్మెంట్ ప్లేస్మెంట్ పోల్చదగినవి అయినప్పటికీ ఫేస్లిఫ్ట్ ఆల్ట్రోజ్ ఆకర్షణను విస్తృతం చేయడంలో సహాయపడటానికి ఫీచర్లు, విస్తృత శ్రేణి పవర్ ట్రెయిన్ ఎంపికలను అందిస్తుంది. ఈ నేపథ్యంలో ఆల్ట్రోజ్ కారుకు హ్యుందాయ్ ఐ20 తో కార్ల మధ్య ప్రధాన తేడాలను చూద్దాం.

2025 ఆల్ట్రోజ్ లుక్‌లో మాత్రం పెద్దగా మార్పు లేదు. ఫ్లష్-టైప్ డోర్ హ్యాండిల్స్ అవుటర్ లుక్‌కు ఆధునిక, అధునాతన రూపాన్ని ఇస్తున్నాయి. ఈ కారు వెనుక కనెక్ట్ చేసిన ఎల్ఈడీ టెయిల్ ల్యాంప్‌ను ఆధునిక టచ్‌ను అందిస్తాయి. ఈ కారు ఫ్రంట్ ఎండ్ లైటింగ్లో కూడా అప్ గ్రేడ్‌తో వస్తుంది. ఆటోమేటిక్ ఎల్ఈడీ హెడ్‌లైట్‌లు, ఎల్ఈడీ ఫాగ్ లాంప్‌లు కార్నరింగ్ ఫంక్షన్‌తో ఆకట్టుకుంటుంది ఈ రెండు అప్‌గ్రేడ్‌లు ఫ్రంట్ ఎండ్



స్టైలింగ్‌ను మెరుగుపరుస్తాయి. ఆటో-ఫోల్డింగ్ అవుట్ సైడ్ మిర్రర్లు, 16 అంగుళాల డ్యూయల్ టోన్ అల్లాయ్ వీల్స్ కూడా వాహనానికి సంబంధించిన కర్బ్ సైడ్ ఆకర్షణకు సహాయపడతాయి. అందువల్ల ఆల్ట్రోజ్ సెగ్మెంట్‌లోని మరింత విలాసవంతమైన హ్యాచ్‌బ్యాక్‌లతో పోటీ పడడానికి ఉన్నత స్థాయి అనుభూతిని ఇస్తుంది.

ఫీచర్లు
2025 టాటా ఆల్ట్రోజ్, హ్యుందాయ్ 20 ఫీచర్లలో దగ్గరగా సరిపోతాయి. అయితే కొన్ని కీలక అంశాలలో విభిన్నంగా ఉంటాయి. అవుటర్ వ్యూలో రెండూ ఎల్ఈడీ హెడ్‌లైట్లు, డీఆర్ఎల్‌లు, అల్లాయ్ వీల్స్, ఆటో ఫోల్డింగ్ ఓఆర్‌వీఎంలతో వస్తాయి. ఆల్ట్రోజ్ కార్నరింగ్, కనెక్టెడ్ టెయిల్ లైట్లు, ఫ్లష్-టైప్ డోర్ హ్యాండిల్స్ ఎల్ఈడీ ఫాగ్ ల్యాంప్లతో ఆకట్టుకుంటుంది. అయితే ఐ20లో పుడిల్ ల్యాంప్లతో ఆకట్టుకుంటున్నాయి. ఇంటీరియర్ విషయానికి వస్తే ఆల్ట్రోజ్‌లో బ్లాక్-బీజ్ థీమ్, ఫాబ్రిక్ అప్హోల్స్టరీ, మల్టీ-కలర్ యాంబియంట్ లైటింగ్, టచ్-బేస్డ్ ఏసీ ప్యానెల్‌తో కూల్డ్ గ్లోబ్బాక్స్‌లతో ఆకట్టుకుంటుంది. 20 సెమీ-లెథరెట్ సీట్లు, బ్లూ యాంబియంట్ లైటింగ్, సన్‌గ్లాస్ హెరిల్డర్‌తో కూడిన బ్లాక్-గ్రే క్యాబిన్‌తో వస్తుంది. ఈ రెండు కార్లలో సన్‌రూఫ్, వైర్లెస్ ఫోన్ ఛార్జింగ్, వెనుక ఏసీ వెంట్స్, క్రూయిజ్ కంట్రోల్, ప్యాడిల్ షిఫ్టర్లు ఉన్నాయి. అయితే, ఆల్ట్రోజ్ పూర్తిగా డిజిటల్ డ్రైవర్ డిస్ ప్లేను అందిస్తుంది. రెండు కార్లలో ఇన్ఫోటైన్మెంట్ 10.25 అంగుళాల టచ్ స్క్రీన్ ద్వారా నిర్వహించబడుతుంది. కానీ ఆల్ట్రోజ్ వైర్లెస్ ఆండ్రాయిడ్ ఆటో/ఆపిల్ కార్ ప్లేకు మద్దతు ఇస్తుంది. అలాగే 8-స్పీకర్ సిస్టమ్ను ఉపయోగిస్తుంది. ఐ20 ఏడు స్పీకర్ బోస్ సెటప్తో వైర్డు స్మార్ట్ఫోన్ కనెక్టివిటీని కలిగి ఉంది.

స్పెసిఫికేషన్లు
2025 టాటా ఆల్ట్రోజ్ ఫేస్లిఫ్ట్ పవర్ ట్రెయిన్లలో ఎక్కువ వైవిధ్యాన్ని అందిస్తుంది. ఇది వివిధ డ్రైవింగ్ అవసరాలకు అనుగుణంగా ఉంటుంది. ఇది మూడు ఇంజన్ ఎంపికలతో వస్తుంది. 1.2 లీటర్ పెట్రోల్, 1.2-లీటర్ పెట్రోల్-సీఎన్‌జీ, 1.5 లీటర్ డీజిల్ వేరియంట్స్‌లో అందుబాటులో ఉంటుంది. వేరియంట్‌ను బట్టి కొనుగోలుదారులు 5 స్పీడ్ మాన్యువల్, 5-స్పీడ్ ఏఎంటీ లేదా 6-స్పీడ్ డీసీటీ గేర్బాక్స్ నుంచి ఎంచుకోవచ్చు. అయితే హ్యుందాయ్ 20 కేవలం 1.2 లీటర్ పెట్రోల్ ఇంజిన్‌తో మాత్రమే పనిచేస్తుంది. ఇది 5 స్పీడ్ మాన్యువల్ గేర్‌బ్యాక్స్‌తో వస్తుంది.

ధర
టాటా ఆల్ట్రోజ్ రూ.6.89 లక్షల ప్రారంభ ధర నుండి 11.49 లక్షల వరకు అందుబాటులో ఉంటుంది ఎంట్రీ లెవల్లో కొంతమంది పోటీదారుల కంటే తక్కువగా ఉండగా టాప్ ఎండ్లో ఇతరుల కంటే కొంచెం ఎక్కువగా ఉంది. అలాగే హ్యుందాయ్ ఐ 20 ధర రూ.7.51 లక్షల నుంచి రూ.11.25 లక్షల మధ్య ఉంటుంది. కొంచెం ఎక్కువ సీలింగ్ ధర ఉన్నప్పటికీ ఆల్ట్రోజ్ పవర్ ట్రెయిన్లలో వైవిధ్యాలతో పాటు 360 డిగ్రీ కెమెరా, డిజిటల్ ఇన్స్ట్రుమెంట్ క్లస్టర్ వంటి కొన్ని ప్రత్యేక లక్షణాలను అందిస్తుంది.

నినాదం మార్కెట్

## మూడు రోజులు బ్యాంకులు బంద్..? ఆన్‌లైన్ సేవల పరిస్థితి ఏంటి?

మీకు కూడా బ్యాంకింగ్ సంబంధిత పనులు ఏవైనా పెండింగ్‌లో ఉంటే, ఈవార్త మీకు ఉపయోగకరంగా ఉంటుంది. ఈద్-ఉల్-అజా (బక్రీద్) 2025 సందర్భంగా దేశంలోని అనేక ప్రాంతాల్లో బ్యాంకులు మూసి ఉండనున్నాయి. దీనితో పాటు, ఆదివారం సెలవుతో సహా మొ త్తం 3రోజులు అనేక ప్రాంతాల్లో బ్యాంకుల సెలవు ఉంటుంది. ఈ సమాచారం రిజర్వ్ బ్యాంక్ ఆఫ్ ఇండియా బ్యాంక్ సెలవు క్యాలెం డర్‌లో సమాచారం ఉంది. మీ నగరంలో రేపు కూడా బ్యాంకులు మూసివేయబడతాయో లేదో తెలుసుకుందాం.
**బ్యాంకులు ఎప్పుడు, ఎక్కడ మూసి ఉంటాయి?**
6 జూన్ 2025, శుక్రవారం: బక్రీద్ సంద ర్భంగా తిరువనంతపురం, కొచ్చిలో బ్యాం కులకు సెలవు. 7 జూన్ 2025, శనివారం: అహ్మదాబాద్, గ్యాంగ్‌టక్, ఇటానగర్, కొచ్చి, తిరువనంతపురం మినహా దేశంలోని మిగిలిన ప్రాంతాలలో బక్రీద్ సెలవు వర్తిస్తుంది. ఈ 5 నగరాల్లో బ్యాంకులు తెరిచి ఉంటాయి ఎందు కంటే ఈ నెలలో మొదటి శనివారం, ఆరోజు సెలవు లేదు. 8 జూన్ 2025, ఆదివారం: దేశ వ్యాప్తంగా ఆదివారం సాధారణ సెలవు ఉం టుంది. అందుకే అన్ని బ్యాంకులు మూసి ఉంటాయి.
ఆన్‌లైన్ బ్యాంకింగ్ సేవలు:
ఇదిలా ఉండగా, బ్యాంకులకు సెలవులు ఉన్న రోజుల్లో ఆన్‌లైన్ సేవలు అందుబాటులో ఉంటాయి. ఎలాంటి అంతరాయం ఉండదు. బ్యాంకు శాఖల సెలవు డిజిటల్ బ్యాంకింగ్ సేవలను ప్రభావితం చేయదు. అంటే, నెట్ బ్యాంకింగ్, మొబైల్ బ్యాంకింగ్, UPI, ATM%, డెబిట్/క్రెడిట్ కార్డ్ వంటి సేవలు సాధారణంగా పనిచేస్తాయి.

# 15 నిమిషాల ఛార్జింగ్‌లో 250 కి.మీ..

**టాటా నుంచి అద్భుతమైన ఎలక్ట్రిక్ కారు!**

టాటా మోటార్స్ మరోసారి ఎలక్ట్రిక్ కార్ల విభాగంలో తన స్థానాన్ని బలోపేతం చేసుకుంది. చాలా కాలంగా టాటా మోటార్స్ మార్కెట్లో MG మోటార్ నుండి హ్యుందాయ్ మోటార్ ఇండియా వరకు ఎలక్ట్రిక్ కార్ల నుండి గట్టి పోటీని ఎదుర్కొంటోంది.
ఇప్పుడు వారితో పోటీ పడటానికి, కంపెనీ తన కొత్త ఎలక్ట్రిక్ కారు టాటా హారియర్ %జుఎ% తో ముందుకు వచ్చింది. దీనిలో ప్రత్యేకత ఏమిటి?
ఈ పూర్తి-పరిమాణ SUV ఎలక్ట్రిక్ వెర్షన్ కోసం చాలా కాలంగా ఎదురుచూశారు. ఈ సంవత్సరం జనవరిలో జరిగిన ఆటో ఎక్స్‌పోలో కంపెనీ ఈ కారును ఆవిష్కరించింది. అప్పటి నుండి దాని లాంచ్ పట్ల ఆసక్తి పెరిగింది. ఇప్పుడు ఈ కారు సిద్ధంగా ఉంది. దీనిలో అనేక అద్భుతమైన ఫీచర్లు ఉన్నాయి. దీని ప్రారంభ ధర రూ. 21.49 లక్షలు (ఎక్స్-షోరూమ్), దీని బుకింగ్ జూలై 2 నుండి ప్రారంభమవుతుంది.

15 నిమిషాల ఛార్జింగ్‌లో 250 కి.మీ
టాటా హారియర్ EV కేవలం15 నిమిషాల్లోనే ఛార్జింగ్‌లో 250 కిలోమీటర్ల మైలేజీ ఇస్తుంది. ఈ కారు స్వచ్ఛమైన EV ఆర్కిటెక్చర్‌పై అభివృద్ధి చేసింది కంపెనీ. ఇది మాత్రమే కాదు, దీనికి QWD డ్యూయల్ మోటార్ సెటప్ ఉంది. ఇది వెనుక చక్రాల డ్రైవ్‌తో పాటు ఆల్ వీల్ డ్రైవ్ సామర్థ్యాన్ని కలిగి ఉంటుంది.

ఈ కారులో మీరు 116 %ఎౖఔ, 175 ఎౖఔ% పవర్ ఆప్షన్‌లను పొందుతారు. ఈ కారు గరిష్ట టార్క్ 504 %చీఎ% వరకు ఉంటుంది. ఈ కారులో మీకు 6 డ్రైవ్ మోడ్‌లు లభిస్తాయి. ఈ కారు కేవలం 6.3 సెకన్లలో 0 నుండి 100 కి.మీ వేగాన్ని సాధిస్తుంది. దీని ఫాస్ట్ ఛార్జింగ్ సామర్థ్యం 15 నిమిషాల ఛార్జింగ్‌లో 250 కి.మీ పరిధిని ఇస్తుంది. అదే సమయంలో దీని పూర్తి పరిధి 627 కి.మీ వరకు ఉంటుంది.

7 ఎయిర్ బ్యాగులు:
ఎయిర్‌బ్యాగులు, అద్భుతమైన భద్రత, మంచు మీద కూడా నడిచే కారు. ఈ కారులోని 6 డ్రైవ్ మోడ్‌లు గడ్డి, మంచు, బురద, రాళ్ళు, ఇసుకపై నడపడానికి వీలు కల్పిస్తాయి. ఇది మాత్రమే కాదు, దీనికి 7 ఎయిర్‌బ్యాగ్‌లు ఉన్నాయి. దీని భద్రతా లక్షణాలు అత్యున్నత స్థాయిలో ఉన్నాయి. ఈ కారులో ఇ-వాలెట్ ఎంపిక ఉంది. ఇది కారును స్వయంగా పార్క్ చేయడమే కాకుండా రివర్స్ చేయడంలో సహాయపడుతుంది. ఇది మాత్రమే కాదు, ఈ కారు సమన్ మోడ్ రిమోట్‌గా ఫార్వార్డ్ లేదా రివర్స్ చేయడానికి మిమ్మల్ని అనుమతిస్తుంది.

దీనితో పాటు, %ూణూూ% లెవెల్-2, ఆల్-వీల్ డిస్క్ బ్రేకులు, పార్కింగ్ సెన్సార్లు, హిల్ హోల్డ్ అసిస్ట్, హిల్ డీసెంట్ కంట్రోల్, టైర్ ప్రెజర్ మానిటరింగ్, ఆటో హెడ్‌ల్యాంప్‌లు వంటి ఫీచర్లు ఉన్నాయి. ఈ కారు 540-డిగ్రీల వ్యూను అందిస్తుంది. ఇది 360-డిగ్రీల సరౌండ్ వ్యూ సిస్టమ్, ట్రాన్స్పరెంట్ మోడ్ కలయికతో ఉంటుంది. దీనితో పాటు, బ్లైండ్ స్పాట్ వ్యూ మానిటర్, %ఎణ% రియర్ వ్యూ మిర్రర్ వంటి ఫీచర్లు కూడా ఈ కారులో ఉన్నాయి.

కారులో థియేటర్:
ఈ కారులో మొదటిసారిగా Samsung Neo QLED డిస్‌ప్లే అందించింది. దీనిలో 14.53 అంగుళాల హర్మాన్ ఇన్ఫోటైన్‌మెంట్ సిస్టమ్ ఉంది. ఇది మీకు కారులో థియేటర్ లాంటి అనుభవాన్ని అందిస్తుంది. అదే సమయంలో ఈ కారులో 10 %జేడీూ% స్పీకర్లు ఉంటాయట. ఇవి డాల్బీ అట్మాస్ సిస్టమ్‌తో అమర్చబడి ఉంటాయి. దీనితో పాటు ఈ కారు వాయిస్ అసిస్టెడ్ పనోరమిక్ సన్‌రూఫ్, మల్టీ-కలర్ యాంబియెన్స్ లైట్, వెహికల్ 2 లోడ్ (ఇన్వర్టర్‌గా ఉపయోగించవచ్చు), వెహికల్ 2 వెహికల్ (ఒక కారు నుండి మరొక కారును ఛార్జ్ చేయడం) మోడ్‌తో వస్తుంది. ఈ కారు 502 లీటర్ల బూట్ స్పేస్‌ను కలిగి ఉంటుంది. దీనిని 999 లీటర్ల వరకు విస్తరించవచ్చు. అదే సమయంలో ఇది ముందు వైపు 35 లీటర్ల ఫ్రంక్ స్టోరేజ్‌ను కలిగి ఉంది. ఈ కారు నైనిటాల్ నాక్టర్న్, ఎంపవర్డ్ ఆక్సైడ్, ప్రిస్టిన్ వైట్, ప్యూర్ గ్రే రంగులలో విడుదల చేసింది. ఈ కారు స్టెల్త్ ఎడిషన్‌లో కూడా అందుబాటులో ఉంటుంది.

# తెలంగాణ న్యాయవాదుల సమస్యల పరిష్కారానికి కృషి చేయండి

- రాష్ట్ర మంత్రులకు లాయర్స్ ఇండియా ఆర్గనైజేషన్ వినతి



**మంథని టౌన్ జూన్ 05 (నినాదం న్యూస్) :** తెలంగాణ రాష్ట్రంలో ఉన్న దాదాపు 50 వేల మందికి పైగా ఉన్న న్యాయవాదులు ఎదుర్కొంటున్న పలుసమస్యలపరిష్కారానికి కృషి చేయాలని కోరుతూ గురువారం రాష్ట్ర మంత్రులు దుద్దిళ్ల శ్రీధర్ బాబు,కోమటి రెడ్డి వెంకట్ రెడ్డిలకు లాయర్స్ ఇండియా ఆర్గనైజేషన్ న్యాయవాదుల బృందం వినతి పత్రం అందజేశారు. ఈ మేరకు గురువారం సాయంత్రం జరగనున్న తెలంగాణ రాష్ట్ర క్యాబినెట్ సమావేశంలో తమ సమస్య లను ప్రస్తావించాలని కోరడం జరిగింది. అలాగే 50 వేల మంది పైగాన్యాయవాదులకు వారి కుటుంబ సభ్యులకు కాంగ్రెస్ పార్టీ మ్యానిఫెస్టో లో పేర్కొన్న 10 లక్షల వరకు హెల్త్ కార్డులు వెంటనే పునరుద్దరణ చేయాలని, అదేవిధంగా జూనియర్ న్యాయవాదులకు 5వేల రూపాయల స్టైఫండ్ ఇవ్వాలని,అలాగే నోటరి నోటిఫికేషన్ విడుదల చేయాలని ,న్యాయ వాదుల కు ఇండ్ల స్థలాలు మంజూరు చేయాలని, నూతనంగా రాష్ట్ర ప్రభుత్వం నిర్మిస్తున్న హైకోర్టు ప్రాంగణంలోదివ్యాంగులైన న్యాయవాదులకు ప్రత్యేక పార్కింగ్ సౌకర్యం ఏర్పాటు చేయాలని, దివ్యాంగుల చట్టం 2016 మేరకు హైకోర్టు ప్రాంగణంలో తగు సౌకర్యాలు ఏర్పాటు చేయాలని,వివిధ న్యాయ వాదుల సమస్యలపరిష్కారానికి కృషి చేయాలని ఆ వినతిపత్రంలో కోరారు.. ఈ కార్యక్రమంలో లాయర్స్ ఇండియా ఆర్గనైజేషన్ జాతీయ ప్రధానకార్యదర్శి పొన్నం రవీందర్, తెలంగాణ రాష్ట్ర కన్వీనర్ ఇనుముల సత్యనారాయణ, రాష్ట్ర ప్రధానకార్యదర్శి ఆలె నర్సింహా,హైకోర్టు సీనియర్ న్యాయవాదులు ఆంటోనీ రెడ్డి , కుమార స్వామి తదితరులు పాల్గొన్నారు.



## పర్యావరణ పరిరక్షణతోనే మానవ మనుగడ

- మున్సిపల్ కమిషనర్ మహమ్మద్ నియాజ్
- ప్రతి ఒక్కరు మొక్కలు నాటి సంరక్షించాలి

**సుల్తానాబాద్, జూన్5 (నినాదం న్యూస్):** పర్యావరణంతోనే మానవ మనుగడ ముడిపడి ఉందని మున్సిపల్ కమిషనర్ మహమ్మద్ నియా జ్ స్పష్టంచేశారు. పర్యావరణాన్ని మనం కాపాడి తే అది మనల్ని కాపాడుతుందని అన్నారు. గురు వారం మున్సిపల్ పరిధిలో ఒక మార్పు అభివృద్ధి కి మలుపు, స్వచ్ఛ తపై తొలి అడుగు 100రోజుల ప్రణాళిక లో భాగంగా వన మహోత్సవ ర్యాలీ ని ర్వహించారు. ఈ ర్యాలీ మున్సిపల్ కార్యాలయం నుండి మొదలై, తెలంగాణ చౌరస్తా మీదుగా చెరు వు కట్ట వరకు కొనసాగింది. అనంతరం బస్టాండ్ ఆవరణలో, చెరువు కట్ట పై 200 మొక్కలు నాటా రు. ఈ సందర్భంగా మున్సిపల్ కమిషనర్ మాట్లా డుతూ, ప్రతి సంఘసభ్యురాలు మీ ఇంటి నుండే మొక్కలు నాటడం మొదలు పెట్టాలని, మీ ఇంటి చుట్టూపక్కల పరిసరాల ప్రాంతాల్లో మొక్కలు నా టి పర్యావరణాన్ని రక్షించాలని ఆయన అన్నారు అలాగేప్లాస్టిక్ వాడకంతగ్గించాలన్నారు. ఈ కార్య క్రమంలో మున్సిపల్ మేనేజర్ అలీముద్దీన్, వెప్మా కోఆర్డినేటర్ స్వరూప, వార్డు ఆఫీసర్లు, ఆర్పిలు, మున్సిపల్ సిబ్బంది తో పాటు స్వశక్తి సంఘాల సభ్యులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## అడ్మిషన్లకు దరఖాస్తుల ఆహ్వానం



**మంథని టౌన్ జూన్ 5 (నినాదం న్యూస్):** మంథని గిరిజన సంక్షేమ గురుకుల కళాశాలలో ఖాళీగా ఉన్న సీట్లకు విద్యార్థినిల నుంచి దరఖాస్తులు ఆహ్వానిస్తున్నట్లు ఇంచార్జ్ ప్రిన్సిపల్ టి. శ్రీలత గురువారం ఒక ప్రకటనలో తెలిపారు. ఎంపీసీలో ఎస్టీ కేటగిరీలో 20, బైపీసీలో 10 ఖాళీలు ఉన్నాయన్నారు. పదో తరగతి పాసైన విద్యార్థులు 16 వ తేదీ వరకు సర్టిఫికెట్లతో కళాశాలలో హాజరు కావాలనన్నారు.

# రక్తదానం చేసి ప్రాణదాతలుగా నిలవండి

- అన్నయ్య గౌడ్ టీం
- గ్రంధాలయ సంస్థ చైర్మన్ పుట్టినరోజు సందర్భంగా రక్తదాన శిబిరం



**సుల్తానాబాద్, జూన్ 05(నినాదం న్యూస్):** రక్తదానం చేయడం వల్ల ఆపదలో ఉన్న ఎంతో మంది కాపాడవచ్చుననిఅన్నయ్య గౌడ్ టీం స్ప ష్టం చేశారు. గురువారం పెద్దపల్లి గ్రంథాలయ సం స్థ చైర్మన్ అంతటి అన్నయ్య గౌడ్ పుట్టినరోజు పురస్కరించు కొని సుల్తానాబాద్ మండల కేంద్రం లోని స్థానిక ఐ బి గెస్ట్ హౌస్ లో వైకె ఫౌండేషన్ ఆ ధ్వర్యం లో రక్తదాన శిబిరాన్ని ఘనంగా నిర్వహిం చారు. ఈ రక్తదాన శిబిరంలో అన్నయ్య గౌడ్ అ భిమానులు, యువకులు 35 మంది రక్తదానం చే శారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ, అన్న య్య గౌడ్ నిండు నూరేళ్లు ఆయురారోగ్యాలతో ఉండాలని, భగవంతుని దీవెనలతో మరిన్ని ఉన్న త పదవులు పొందాలని కోరుతున్నామని అన్నా రు. అలాగే రక్తదానం చేసి ప్రాణదాతలుగా నిలవా లని యువకులను, ప్రజలను కోరారు. ఈ కార్యక్ర మంలో సింగిల్ విండో చైర్మన్ శ్రీగిరి శ్రీనివాస్, మా జీ కౌన్సిలర్ దున్నపోతుల రాజయ్య, రఫిక్, వైకె ఫౌండేషన్ తెలంగాణ ఉపాధ్యక్షుడు బుర్ర బాపు గౌడ్, రాకేష్, యశ్వంత్,అన్నయ్య గౌడ్ టీం అంత టి లక్ష్మణ్ గౌడ్, శివ, మధు,మంద శివ గౌడ్, అంత టి అభినవ్ గౌడ్, అంతటి స్నేహిత్ గౌడ్ తో పాటు యువకులు, అభిమానులు తదితరులు పాల్గొ న్నారు.

## రైతుల దరఖాస్తులను క్షుణ్ణంగా పరిశీలించాలి

- రెవెన్యూ సదస్సులో తాహసిల్దార్ బషీరుద్దీన్



**సుల్తానాబాద్, జూన్ 05(నినాదం న్యూస్):** భూభారతి చట్టం అమలులో భాగంగా రెవెన్యూ సదస్సులో రైతుల నుంచి వచ్చిన భూమి దరఖా స్తులను క్షుణ్ణంగా పరిశీలించాలని సుల్తానాబాద్ తాహసిల్దార్ బషీరుద్దీన్ రెవెన్యూ సిబ్బందికి సూ చించారు. గురువారం సుల్తానాబాద్ మండలం నీరుకుల్ల, కదంబ పూర్ గ్రామాలలో భూభారతి రె వెన్యూ సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా తాహసిల్దార్ మాట్లాడుతూ, రైతుల భూసమస్య లను శాశ్వతంగా పరిష్కరించేందుకే తెలంగాణ ప్రభుత్వం భూభారతి చట్టము తీసుకొచ్చినట్లు పేర్కొన్నారు. ప్రతి దరఖాస్తును క్షేత్రస్థాయిలో వి చారణ జరిపి సమస్య పరిష్కారానికి కృషి చేయా లని అన్నారు. ఈ రెవెన్యూ సదస్సుల్లో కదంబ పూర్ గ్రామంలో 85 దరఖాస్తులు రాగా, నీరుకుల్ల లో 24 దరఖాస్తులు వచ్చాయని అన్నారు. రైతు లందరూ ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకో వాలని కోరారు. ఈ రెవెన్యూ సదస్సులో నాయబ్ తాహసిల్దార్ రాకేష్, ఆర్ ఐ వినోద్, సీనియర్ అ సిస్టెంట్ వినయ్, తో పాటు గ్రామాల ప్రజలు తది తరులు పాల్గొన్నారు.

## ఆడబిడ్డ పెళ్లికి పదివేల ఆర్థిక సాయం..!



**గోదావరిఖని జూన్ 05 (నినాదం న్యూస్):** గురువారం బామ్లా నాయక్ తండాలో, బాదావత్ గంగమ్మ కీర్తిశేషులు రాములు ల మూడవ కుమార్తె అంజలి వెడ్స్ పవన్ ల వివాహానికి హాజరై నూతన వధూ వరులను ఆశీర్వదించి 10,000/- వేల ఆర్థిక సాహయం చేసిన మాజీ సర్పంచ్ రాజు నాయక్. ఈ కార్యక్రమంలో సర్పంచ్ దంపతులు లక్ష్మీ రాజు నాయక్, పెళ్లికూతురు తల్లి రాజేశ్వరి అంజి, తండా పెద్దమనిషి మంజినాయక్ పాల్గొనడం జరిగింది.

# అర్హులైన వారికి ఇందిరమ్మ ఇండ్ల ప్రొసీడింగ్ పత్రాలు పంపిణీ చేసిన ఎమ్మెల్యే

- చేసిన చెన్నూర్ ఎమ్మెల్యే వివేక్ వెంకటస్వామి



**చెన్నూర్ జూన్ 5 (నినాదం న్యూస్) :** కోటపల్లి మండలం రాంపూర్, కొల్లూరు, కోటపల్లి గ్రామాలకు చెందిన అర్హులైన లబ్ధిదారులకు ఇందిరమ్మ ఇండ్ల ప్రొసీడింగ్ పత్రాలను ఎమ్మెల్యే వివేక్ వెంకటస్వామి పంపిణీ చేశారు ఈ సందర్బంగా ఎమ్మెల్యే వివేక్ మాట్లాడుతూ.. నిబంధనల ప్రకారం ఇండ్లు కట్టుకోవాలని లబ్దిదారులకు సూచించారు ఎన్నికల్లో ఇచిన మాట ప్రకారం ఇందిరమ్మ ఇండ్లను ఇవ్వడం జరుగుతుందని తెలిపారు గత బీఆర్ఎస్ ప్రభుత్వం ఏ ఒక్కరికి డబుల్ బెడ్రూం ఇళ్లు ఇవ్వలేదని ఎద్దేవా చేశారు కాళేశ్వరం ప్రాజెక్టు కట్టిన లక్ష కోట్ల రూపాయలతో ప్రతీ ఒక్కరికీ ఇల్లు వస్తుండేనని చెన్నూరు ఎమ్మెల్యే వివేక్ వెంకటస్వామి అన్నారు....

# నాటుదాం ఒక చెట్టు

- అమ్మ పేరు మీద అనే నినాదంతో మొక్కలు నాటిన ఎంపీడీవో దివ్య దర్శన్ రావు



**సుల్తానాబాద్, జూన్ 05 (నినాదం న్యూస్):** తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ ఆదేశాల మేరకు గురు వారం ప్రపంచ పర్యావరణ దినోత్సవం ను పుర స్కరించుకొని నాటుదాంఒక చెట్టు. తల్లి పేరు మీద అనే నినాదంతో సుల్తానాబాద్ ఎంపీడీవో దివ్యదర్శనరావు మొక్కలు నాటారు. సుల్తానా బాద్ మండల కేంద్రంలోని మండల పరిషత్ కా ర్యాలయం ఆవరణ లో గల ఇందిరమ్మ మోడల్ హౌస్ వద్ద కార్యాలయ,ఉపాధి హామీ, నాలుగో తరగతి సిబ్బంది, మహిళ సమైక్య సభ్యులు, మం డల పంచాయతీ అధికారి సమ్మిరెడ్డి తో కలిసి చెట్లను నాటారు. ఎంపిడిఓ దివ్య దర్శన్ రావు మాట్లాడుతూ, మండల ప్రజలు, ప్ర జా ప్రతినిధులు, ప్రతి ఒక్కరు మొక్కలు నాటి వా టిని సంరక్షించాలని పిలుపునిచ్చారు.

# మూడు నెలల బియ్యం తీసుకోండి

- జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్



**మంచిర్యాల ప్రతినిధి, జూన్5 (నినాదం న్యూస్):** జిల్లాలోని రేషన్ కార్డు దారులు 3 నెలల బియ్యం తీసుకోవాలని జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ తెలిపారు. గురువారం జిల్లాలోని నస్పూర్లో గల 5, 8 నంబర్లు గల చౌకధరల దుకాణాలను సందర్శించి రేషన్ బియ్యం పంపిణీ ప్రక్రియను పరిశీలించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ప్రజా పంపిణీ వ్యవస్థలో చౌకధరల దుకాణాల ద్వారా జూన్, జూలై, ఆగస్టు నెలలకు సంబంధించిన రేషన్ సన్నబియ్యంను ఈ నెల 30వ తేదీ వరకు రేషన్కార్డుదారులకు ఒకేసారి పంపిణీ చేయడం జరుగుతుందని, జిల్లాలో సాంకేతిక సమస్యలు తలెత్తినట్లయితే ఈ-పాస్ ఇంజనీర్లు వెంటనే పరిష్కరించి బియ్యం పంపిణీ సజావుగా జరిగే విధంగా చర్యలు తీసుకోవాలని తెలిపారు. జిల్లాలో సన్నబియ్యం నిల్వలు సమృద్ధిగా ఉన్నాయని, కార్డుదారులు ఎలాంటి ఆందోళన చెందవలసిన అవసరం లేదని, చౌకధరల దుకాణం వద్ద తమకు కేటాయించిన రేషన్ సన్నబియ్యం తీసుకోవచ్చని తెలిపారు. రేషన్ బియ్యం పంపిణీ ప్రక్రియను మండల స్థాయిలో మండల తహశిల్దార్లు, జిల్లా స్థాయిలో జిల్లా పౌరసం బంధాల అధికారి పర్యవేక్షిస్తారని, బియ్యం నిల్వలు అవసరం ఉన్నట్లయితే తమను సంప్ర దించినట్లయితే వెంటనే సరఫరా చేయడం జరుగుతుందని తెలిపారు. రేషన్కార్డులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని తెలిపారు.

## పర్యావరణ పరిరక్షణకు సింగరేణి పెద్దపీట



**మంచిర్యాల ప్రతినిధి, జూన్ 5(నినాదం న్యూస్):** పర్యావరణ పరిరక్షణకు సింగరేణి పెద్దపీట వేస్తుందని ఆర్కె 7 గని మేనేజర్ తిరుపతి పేర్కొన్నారు. పర్యావరణ పరిరక్షణ దినోత్సవం పురస్కరించుకొని గురువారం గని ఆవరణలో మొక్కలు నాటారు. ఈ సందర్భంగా ఉద్యోగులతో పర్యావరణ పరిరక్షణ ప్రతిజ్ఞ చేయించారు. మేనేజర్ మాట్లాడుతూ జూన్ 5న పర్యావరణ దినోత్సవ వేడుకలను నిర్వహించడం జరుగుతుందన్నారు. పర్యావరణాన్ని కాపాడడం ప్రతి ఒక్కరి బాధ్యత అన్నారు. పీల్చే గాలి, తాగే నీరు, పంచ భూతాలను మనం ఏ విధంగా కలుషితం చేస్తున్నామో ఒక్కసారి ఆలోచించుకుని అవి కాలుషితం కాకుండా కాపాడాలన్నారు. సింగరేణి మొక్కలను నాటడమే కాకుండా పునర్జీవనం చేస్తుందన్నారు. పర్యావరణ క్విజ్ పోటీలో నిర్వహించి విజేతలకు బహుమతులు ప్రధానం చేశారు, ఈ కార్యక్రమంలో రక్షణ అధికారి సంతోష్ రావు, ఏఐటియుసి బ్రాంచ్ వైస్ ప్రెసిడెంట్ కొట్టే కిషన్ రావు,ఎన్విరాన్మెంటల్ ఆఫీసర్ జగదీష్ రావు, అండర్ మేనేజర్లు రాము, రవీందర్, బాలకృష్ణ ,రాజు, సంక్షేమ అధికారి సంతన్, ఫిట్ సెక్రటరీ మారేపల్లి సారయ్య తదితరులు పాల్గొన్నారు

## ప్రపంచ పర్యావరణ దినోత్సవంలో జడ్జి పార్వతపు రవి

- ప్లాస్టిక్ వాడకాన్ని తగ్గించుకుని పర్యావరణాన్ని కాపాడాలని కోరారు



**చెన్నూర్ జూన్ 5 (నినాదం న్యూస్) :** ప్రపంచ పర్యావరణ దినోత్సవం సందర్భంగా చెన్నూర్ జూనియర్ సివిల్ కోర్ట్ ప్రాంగణం లో జడ్జి పార్వతపు రవి మరియు బార్ అసోసియేషన్ సభ్యులు, మరియు అటవి శాఖ అధికారులు మొక్కలు నాటే కార్యక్రమంలో పాల్గొన్నారు ఈ సందర్భంగా పలువురు మాట్లాడుతూ నేల, నీరు, గాలి మానవ మనుగడకు అత్యంత ఆవశ్యకాలు. ఈ మూడూ ఇప్పుడు కలుషితం అవుతూ ఉండడం భూమి మీద ఉన్న సకల జీవరాశికీ ప్రాణసంకటం అయ్యిందని పేర్కొన్నారు. పర్యావరణంలోకి విడుదల అవుతున్న ఇతర కాలుష్య కారకాలతో పాటు ప్లాస్టిక్ వ్యర్థాలు పర్యావరణ వ్యవస్థల్ని మరింతగా ధ్వంసం చేస్తున్నాయి. ప్లాస్టిక్ కాలుష్యాన్ని సమర్థంగా ఎదుర్కోడానికి అందరూ కృషి చేయాలని అన్నారు ప్లాస్టిక్ కాలుష్యాన్ని ఎదుర్కొందాం అనే నినాదంతో 2025 సంవత్సరపు పర్యావరణ దినోత్సవాన్ని జరుపుకుంటున్నామని తెలిపారు ప్రతి ఒక్కరూ ప్లాస్టిక్ వాడకాన్ని తగ్గించుకుని పర్యావరణాన్ని కాపాడాలని కోరారు..

# ఘనంగా ప్రపంచ పర్యావరణ దినోత్సవ ర్యాలీ



**కొమురం భీం ఆసిఫాబాద్ ప్రతినిధి, జూన్ 05(నినాదం న్యూస్) :** కొమురం భీం ఆసిఫాబాద్ జిల్లా కాగజ్ నగర్ లో ప్రపంచ పర్యావరణ దినోత్సవాన్ని పురస్కరించుకొని గురువారం ర్యాలీ నిర్వహించారు. పట్టణంలోని లారీ చౌరస్తా నుంచి తెలంగాణ చౌక్ వరకు కాగజ్ నగర్ పురపాలక సంఘం ఆధ్వర్యంలో ప్రపంచ పర్యావరణ దినోత్సవం సందర్భంగా ర్యాలీ నిర్వహించారు. వంద రోజుల కార్యాచరణ, వన మహోత్సవం, స్వచ్ఛభారత్ అభియాన్ లో భాగంగా ర్యాలీ నిర్వహించి పట్టణ ప్రజలకు పర్యావరణ పరిరక్షణ గురించి అవగాహన కల్పించినట్లు పురపాలక సంఘం అధికారులు తెలిపారు. ప్లాస్టిక్ వాడకం తగ్గించాలని, అలాగే మొక్కలు నాటి పర్యావరణాన్ని పెంపొందించాలని పిలుపునిచ్చారు.

**ఇంటి వద్ద మొక్కలు నాటిన ఎమ్మెల్యే**

ప్రపంచ పర్యావరణ దినోత్సవం సందర్భంగా ప్రధానమంత్రి నరేంద్ర మోడీ ఇచ్చిన ఏక్ పేడ్ మాకే నామ్ నినాదం లో భాగంగా గురువారం సిర్పూర్ ఎమ్మెల్యే డాక్టర్ పాల్వాయి హరీష్ బాబు తన తల్లి రాజ్యలక్ష్మి పేరట కాగజ్నగర్ లో ఇంటి ముందు మొక్కలు నాటారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రతి వ్యక్తి తన తల్లి పేరట ఈ వర్షాకాలం ప్రారంభం లో మొక్కలు నాటాలని సూచించారు. ప్రతి ఒక్కరు మొక్కలు నాటి భూమండలంపై ఉష్ణోగ్రతను తగ్గించుకొని పర్యావరణ పరిరక్షణకు పాటుపడాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో భాజపా కార్యకర్తలు, మున్సిపల్ కమిషనర్ అంజయ్య, మున్సిపల్ అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

## బక్రీద్ పండగ శాంతి కమిటీ సమావేశం



**చెన్నూరు జూన్ 5 (నినాదం న్యూస్) :** జైపూర్ పోలీస్ స్టేషన్ పరిధి లో బక్రీద్ పండగ నేపథ్యంలో ప్రజలంతా కలిసి మెలిసి నిబంధనల మేరకు పోలీసులకు సహకరించాలని శ్రీరాంపూర్ సర్కిల్ ఇన్స్పెక్టర్ వేణు చందర్ కోరారు. గురువారం స్థానిక పోలీస్ స్టేషన్ లో ముస్లిం మత పెద్దలతో బక్రీద్ పండుగ దృష్ట్యా పోలీసులు శాంతి కమిటీ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా సీఐ వేణు చందర్ మాట్లాడుతూ ఈ నెల 7వ తేదీన బక్రీద్ పండుగను భక్తిశ్రద్ధలతో,శాంతియుత వాతావరణంలో, చట్ట పరిధిలో జరుపుకోవాలన్నారు మండల పరిధిలోని అన్ని గ్రామాలలో మతసామరస్యానికి ప్రతీకగా పండుగను జరుపుకోవాలన్నారు. సోషల్ మీడియాలో మతపరమైన రెచ్చగొట్టే పోస్టులు ఎవరైనా పెడితే చట్టపరమైన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. ఏమైనా సమస్యలుంటే డయల్ 100 కిగాని, స్థానిక పోలీసులకు తెలుపాలన్నారు ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు చోటు చేసుకోకుండా పోలీసు వారు పటిష్ట బందోబస్తు ఏర్పాటు చేస్తున్ననట్టు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో జైపూర్ ఎస్ ఐ శ్రీధర్, పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.




# మంచిర్యాల టీజీఎఫ్‌డీసీ అధికారికి అవార్డు

- ప్లాంటేషన్ నిర్వహణలో ఉత్తమ పనితీరు గోగు సురేష్ కుమార్

**చెన్నూర్ జూన్ 5 (నినాదం న్యూస్) :** తెలంగాణ అటవీ అభివృద్ధి సంస్థ డివిజన్ పరిధిలోని మంచిర్యాల రేంజ్ లో ఉత్తమ విధులు నిర్వహించిన అధికారుల జాబితా లో గోగు సురేష్ కుమార్ ఉత్తమ అవార్డుకు ఎంపికయ్యారు. ప్రపంచ తన దినోత్సవం పురస్కరించుకొని టీజీఎఫ్ డిసిలో ఉత్తమ విధులు నిర్వహించిన అటవీ శాఖ అధికారులకు డివిజన్ కార్యాలయం కాగజ్నగర్ లో ఉత్తమ అవార్డులను అందించారు. మంచిర్యాల రేంజ్ ప్లాంటేషన్ మేనేజర్ గోగు సురేష్ కుమార్ గురువారం డివిజనల్ మేనేజర్ శ్రావణి చేతుల మీదుగా అవార్డు అందుకున్నారు. టి జి ఎఫ్ డి సి ఏర్పడి దశాబ్ది కాలం పూర్తయిన సంద ర్భంగా ప్లాంటేషన్ నిర్వహణలో ఉత్తమ పనితీరుకు గాను ప్రోత్సాహంగా ఈ అవార్డు అందజేసినట్లు సురేష్ కుమార్ తెలిపారు.

# అమ్మ పేరుతో ఒక మొక్క నాటండి

**ఎన్నో చారిత్రక విజయాలతో మోదీ ప్రభుత్వం 11 సంవత్సరాలు పూర్తి చేసుకుంటుంది.**

**కర్ణాటక బిజెపి శాసనసభ్యులు, తెలంగాణ రాష్ట్ర ఇన్చార్జి అభయ్ పాటిల్**




**కరీంనగర్, జూన్ 5 (నినాదం న్యూస్) :** మా కే నామ్ సే ఏక్ పేడ్ లాగావో... అమ్మ పేరుతో ఒక మొక్క అంతర్జాతీయ పర్యావరణ దినోత్సవాన్ని పురస్కరించుకుని ప్రధాని మోదీ పిలుపుమేరకు జూన్ 5 నుండి ఆగస్టు 15 వరకు ప్రతి ఒక్కరు తమ మాతృమూర్తి పేరిట ఒక్క మొక్క నాటి, దాన్ని పరిరక్షిస్తూ పర్యావరణాన్ని కాపాడాలని బిజెపి కర్ణాటక శాసనసభ్యులు, తెలంగాణ రాష్ట్ర ఇన్చార్జి అభయ్ పాటిల్ పిలుపునిచ్చారు. బిజెపి జాతీయ అధ్యక్షులు జేబీ నడ్డా ఆదేశాల మేరకు 11 సంవత్సరాల మోడీ ప్రభుత్వం – సంకల్పంతో సాకారం పేరిట చేపట్టే వివిధ కార్యక్రమాల కోసం జిల్లా కార్యశాల జరిగింది. ఈ సమావేశానికి ముఖ్యఅతిథిగా హాజరైన ఆయన మాట్లాడుతూ ప్రధానమంత్రి నరేంద్ర మోడీ సమర్థవంతమైన , నిర్ణయాత్మక నాయకత్వంలో, వికసిత్ భారత్ లక్ష్య సహకారం దిశగా ఆత్మవిశ్వాసం తో, ఎన్నో చారిత్రక విజయాలతో మోడీ ప్రభుత్వం 11 సంవత్సరాలు విజయవంత పాలన పూర్తి చేసుకుంటున్న శుభ సందర్భంలో ఉన్నామని తెలిపారు. మోడీ నాయకత్వంలో భారతదేశం ప్రపంచంలోనే 4వ అతిపెద్ద ఆర్థిక వ్యవస్థగా అవతరించిందని, అదేవిధంగా ఆపరేషన్ సింధు లాంటి చారిత్రక విజయంతో దేశ ఖ్యాతి విశ్వంలో మార్మోగిపోతుంద న్నారు. జాతీయ పార్టీ పిలుపుమేరకు 11 సంవత్సరాల మోడీ ప్రభుత్వం. సంకల్పంతో సాకారం పేరిట చేపట్టాల్సిన ప్రోగ్రాంలను బిజెపి శ్రేణులు అందరూ విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. అందులో ముఖ్యంగా జూన్5న ప్రపంచ పర్యావరణ దినోత్సవం, 21న అంతర్జాతీయ యోగా దినోత్సవం, 23న డాక్టర్ శ్యామ ప్రసాద్ ముఖర్జీ బలిదాన్ దివస్, 25న ఎమర్జెన్సీ డే లాంటి ముఖ్య కార్యక్రమాలను ఉన్నాయని, పార్టీ సూచన పత్రంలో ఉన్న అన్ని కార్యక్రమాలను పూర్తిస్థాయిలో చేపట్టాలని ఆయన సూచించారు. బిజెపి రాష్ట్ర కార్యదర్శి మూగ జయ పార్టీ ఆధ్వర్యంలో చేపట్టాల్సిన కార్యక్రమాల పై నాయకులకు దిశా నిర్దేశం చేశారు. బిజెపి జిల్లా అధ్యక్షులు గంగాడి కృష్ణారెడ్డి, మాజీ జిల్లా అధ్యక్షులు భాస సత్యనారాయణ, మాజీ ఎమ్మెల్యే బొడిగె శోభ , మాజీ మేయర్ సునీల్ రావు, రాష్ట్ర కార్యవర్గ సభ్యులు కోమల ఆంజనేయులు, మాజీ డిప్యూటీ మేయర్ గుగ్గిలపు రమేష్, ఇనుకొండ నాగేశ్వర్ రెడ్డి , పార్లమెంట్ కన్వీనర్ బోయిన్పల్లి ప్రవీణ్ రావు, జిల్లా ప్రధాన కార్యదర్శులు మాడ వెంకటరెడ్డి, బత్తుల లక్ష్మీనారాయణ, ఉపాధ్యక్షులు కన్న కృష్ణ, ఎర్రబెల్లి సంపత్ రావు , గుర్రాల వెంకట్ రెడ్డి, కళ్లెం వాసుదేవ రెడ్డి, వైద రామానుజం, దండు కొమరయ్య, పుప్పాల రఘు, దూలం కళ్యాణ్, ఆడిచర్ల రాజు తదితరులు పాల్గొన్నారు.

## ప్రయాణికులకు మెరుగైన
# సౌకర్యవంతమైన సేవలు అందించాలి

**జీడిమెట్ల ఆర్టీసీ డిపోను ఆకస్మిక తనిఖీచేసిన...**

**సికింద్రాబాద్ రీజినల్ మేనేజర్ సుచరిత**



**కుత్బుల్లాపూర్ జూన్ 5 (నినాదం న్యూస్)** మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా జీడిమెట్ల ఆర్టీసీ డిపో పరిధిలోని అన్ని ప్రాంతాల ప్రయాణికులకు సౌకర్యవంతమైన బస్సులను నడిపిస్తూ, మెరుగైన సేవలు అందించి ప్రజలకు, ప్రయాణికులకు ఆర్టీసీ సంస్థను మరింత చేరువచేయాలని సికింద్రాబాద్ రీజినల్ మేనేజర్ సుచరిత తెలిపారు. గురువారం డిప్యూటీ రీజినల్ మేనేజర్ అపర్ణ కళ్యాణితో కలిసి రీజినల్ మేనేజర్ సుచరిత జీడిమెట్ల ఆర్టీసీ డిపోను ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా వివిధ రిజిస్టర్ లను పరిశీలించి, డిపోలోని వివిధ విభాగాలలో జరుగుతున్న పనులను పరిశీలించి పనులు జరుగుతున్న తీరును సిబ్బందిని, అధికారులను అడిగి తెలుసుకున్నారు. ప్రయాణికులకు సౌకర్యవంతమైన పరిస్థితులు కల్పించాలంటే, మెరుగైన సేవలు అందించుటకు వర్క్ షాప్ లోని మెకానికులు ఆధునిక పరిజ్ఞానంతో, మెలకువలతో బస్సులు అర్ధాంతరంగా మార్గమధ్యంలో ఆగిపోకుండా చర్యలు చేపట్టాలని సూపర్వైజర్లు, సిబ్బందికి పలు సూచనలు, సలహాలు అందించారు. జూన్ 5 ప్రపంచ పర్యావరణ దినోత్సవం సందర్భంగా జీడిమెట్ల ఆర్టీసీ డిపో ఆవరణలో రీజినల్ మేనేజర్ మేనేజర్ అపర్ణా కళ్యాణి, డిపో మేనేజర్ ఆంజనేయులు తో కలిసి మొక్కలను నాటారు. అనంతరం ఆమె మాట్లాడుతూ డిపో ప్రజలకు మరింత చేరువై, ఆర్థికపరంగా అభివృద్ధి పథంలో నడిపించుటకు, లాభాల బాటలో నడిచే విధంగా ఉండాలంటే డిపో పరిధిలోని వివిధ విభాగాల అధికారులు సిబ్బంది డ్రైవర్ కండక్టర్లు సమిష్టి సమన్వయం, సహకారంతో పని చేస్తేనే సాధ్యమవుతుందని ఆమె సూచించారు. జీడిమెట్ల ఆర్టీసీ డిపో అతిపెద్ద పారిశ్రామిక వాడ ప్రాంతంలో



ఉన్నందున ఈ డిపోను అత్యధిక లాభాల బాటలో నడిచే విధంగా సమిష్టి కృషి చేయాలని ఆమె వివరించారు. ఈ కార్యక్రమంలో డిపో మేనేజర్ ఆంజనేయులు, అసిస్టెంట్ మేనేజర్ రవికుమార్, డ్రైవర్లు, కండక్టర్లు, సిబ్బంది పాల్గొన్నారు.

# అన్యాక్రాంతమవుతున్న ఆలయ భూములు

**మట్టి పేరుతో గుప్తనిధుల త్రవ్వకాలు**

**అధికారులకు ఫిర్యాదు చేసిన గ్రామస్తులు**



**వరంగల్ జూన్ 5 (నినాదం న్యూస్) :** వరంగల్ జిల్లా ఖానాపురం మండలం ధర్మరావుపేట శివారు బాలుతండ గ్రామంలో గల త్రీకూట త్రీలింగేశ్వరస్వామి ఆలయ భూముల అన్యాక్రాంతమవుతున్నాయి. ఆలయ భూములను పరిరక్షించాల్సిన అధికారులు చూసిచూడనట్లుగా వ్యవహరించడంతో సుమారు 95 ఏకరాల భూమి అక్రమణకు గురైంది. త్రీకూట త్రీలింగేశ్వరస్వామి ప్రధాన ఆలయం ,కొంత దూరంలో నలు వైపుల ఉప ఆలయాలు ఉన్నాయి. ప్రధాన ఆలయం వదిలి చుట్టుప్రక్కల స్థలం, ఉప ఆలయాలను ఆక్రమించి అక్రమంగా కొంతమంది సాగుచేస్తు న్నారు. దీంతో బాలుతండ గ్రామపంచాయతీ లో ఉన్న పురాతన ఆలయం, ఆలయ మాన్యం భూముల రక్షణకు బాలుతండా గ్రామస్థులు నడుం బిగించారు. ఆలయ భూములలో మట్టి పేరుతో జెసీబీలతో బావుల మాదిరి గోతులను తీస్తున్నారని తెలిపారు. రెండు రోజుల క్రితం మట్టి పేరుతో గుప్తనిధుల త్రవ్వకాలు చేపట్టారని, ఈవిషయమై పోలీసులకు చేసినట్లు భానోత్ బాలక్రిష్ణ, గుగులోత్ శ్రీను, బోడ వెంకన్నలు పలువురు గ్రామస్తులు తెలిపారు. సుమారు 1245లో కాకతీయ రాజులు నిర్మించిన శ్రీ త్రీకూట త్రీలింగేశ్వరస్వామి ఆలయం ఒకే ఆలయం మూడుదిక్కుల మూడు శివలింగాలు కలిగి ఉండడం దేశంలోనే ప్రత్యేకత స్థానం కలిగిఉంది. ఆలయం నలువైపుల నాలుగు శక్తి ఉప ఆలయా



లు ఉన్నాయి. అక్రమణకు గురైన స్థలంలో ఇటివల నాగదేవత విగ్రహం బయట పడడం విశేషం. కాగా నిజాం నిరంకుశ దోపిడీ విధానాల కు వ్యతిరేకంగా దేశ్ ముఖ్ ధర్మరాయుడు తిరుగుబాటు చేశాడు. ఇదే ప్రాంతంలో రహస్య స్థావరం ఏర్పర్చుకుని దేశ్ ముఖ్‌లు, భూస్వాముల గడిలపై దాడి చేసి భారీ ఎత్తున బంగారు అభర ణాలు దోచిదాచేవాడని పూర్వీకులు చెబుతున్నారు. పేదవారికి అండగా ఉంటూ ఆపదలో ఆదుకుని పేదల గుండెల్లో ధర్మరాయుడిగా నిలిచాడన్నారు. అప్పట్లో దాచిన నిధులు కొంతమందికి దొరికా యని చెబుతుంటారు. ఇప్పటికి ఆలయ పరిసర ప్రాంతాలలో త్రవ్వకాలు జరుపుతున్నట్లు తెలు స్తుంది. రాజకీయాలకతీతంగా అన్ని వర్గాల ప్రజ లు ఆలయ అభివృద్ధికి, ఆలయ భూముల పరిరక్షణకు సహకరించాలని స్థానికులు కోరారు. దేశంలోనే ప్రత్యేకత కలిగిన శ్రీ త్రీకూట త్రీలింగే శ్వరస్వామి ఆలయ అభివృద్ధి పురవాస్తు శాఖ ,ఎండోమెంట్ అధికారులు దృష్టి సారించాలని బానోత్ బాలక్రిష్ణ, గుగులోత్ శ్రీను, బోడ వెంకన్న ,తెజావత్ లాలు, తెజావత్ దామోదర్, పిల్లలమర్రి ఈర్య, భూక్యలాలు, గుగులోత్ రమేష్, జి.కిషన్, జి.రెడ్యా, మంగ్యా, అలువాల కిరణ్, కదిరె ఎల్లగౌడ్ పలువురు గ్రామస్థులు కోరుతున్నారు.

## ప్రతి పేదవాడికి సంక్షేమ పథకాలను
# అందించడమే మా లక్ష్యం..

**ఖమ్మం డివిజన్ కార్యదర్శి వై విక్రమ్**



**ఖమ్మం, 05 (నినాదం న్యూస్):** ప్రతి పేదవాడికి రాష్ట్ర ప్రభుత్వం అందిస్తున్న సంక్షేమ పథకాలు వారికి అందించడమే మా పార్టీ లక్ష్యం అని ఖమ్మం డివిజన్ కార్యదర్శి వై విక్రమ్ అన్నారు. గురువారం ఖమ్మం నియోజవర్గ పనిలోని రఘునాథపాలెం మండల పరిధిలోని పుటాని తండా గ్రామపంచాయతీలో సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులను సిపిఎం పార్టీ ఖమ్మం డివిజన్ కార్యదర్శి, వై విక్రమ్, ఆవాజ్ రాష్ట్ర కమిటీ సభ్యులు, ఎంఏ జబ్బర్, సిపిఎం పార్టీ మండల కార్యదర్శి, ఎస్ నవీన్ రెడ్డి, లు చేతులమీదుగా లబ్ధిదారులకు పంపిణీ చేశారు. ఎమ్మెల్సీ అలుగుబెల్లి నర్సిరెడ్డి సిఫారసు మేరకు మంజూరైన, గుగలోతు మంజుల 11వేలు, గుగలోతు హంసు, 10 వేల,5 వందల రూపాయలు, బానోతు పూర్ణ, 15 వేలు, గుగులోతు లచ్చిరాం, 22వేల, 5వందల రూపాయలు, చెక్కులను లబ్ధిదారులకు అందజేశారు. ఈ కార్యక్రమంలో సిపిఎం పార్టీ గ్రామ కార్యదర్శి, గుగలోతు హరి, సిపిఎం పార్టీ మండల నాయకులు, బానోతు నాగేశ్వరరావు, సిపిఎం పార్టీ మండల కమిటీ సభ్యులు, గుగలోతు కుమార్, భూక్యా సక్కుబాయి, సిపిఎం పార్టీ గ్రామ నాయకులు, ఆకారపు వీరయ్య, ఆకారపు కృష్ణ, ఆకారపు సునిత, బానోతు సక్రు, భుక్య కమల్ తదితరులు పాల్గొన్నారు.

NINADAM CINEMA

# లోకేశ్ కనగరాజ్‌తో అమీర్ చిత్రం

**ధృవీకరించిన బాలీవుడ్ స్టార్**



బాలీవుడ్ స్టార్ హీరో అమీర్ ఖాన్ ప్రస్తుతం ఆయన చిత్రం 'సితారే జమీన్ పర్' ప్రమోషన్స్‌ల్లో బిజీగా ఉన్నారు. ఇందులో భాగంగా తాజాగా అమీర్ ప్రెస్ మీట్‌ల్లో పాల్గొని పలు ఆసక్తికర విషయాలను పంచుకున్నారు. తన తదుపరి చిత్రాల గురించి కూడా మాట్లాడారు.. ఓ విలేకరి 'పీకే 2' గురించి ప్రశ్నించగా.. 'అది కేవలం ప్రచారం మాత్రమే. ఆ ప్రాజెక్టు గురించి నాకు ఎలాంటి సమాచా రం లేదు. 'దాదా సాహెబ్ ఫాల్కే' పై సినిమా చేయడానికి సన్నద్ధమవుతున్నాం. తప్పకుండా సినిమా చేస్తాం. రాజ్ కుమార్ హిరాణీ, నేను ఆ పనిలోనే ఉన్నాం. 'మహాభా రతం' పై సినిమా చేయాలని నా 25 ఏళ్ళ కళ. అది కేవలం సినిమా మాత్రమే కాదు. దానిని ఒక యజ్ఞంలా ఎంతో క్రమశిక్షణతో చేయాలి. అందుకు అనుగుణంగా సన్నాహాలు జరుగుతున్నాయి. నా కల నెరవేరుతుందో, లేదో తెలియదు. చూడాలి' అని తెలిపారు. లోకేష్ కనగరాజ్ తో మూవీ గురించి అడగగా..అవును నిజమే.. మేమిద్దరం ఓ సినిమా చేస్తున్నాం. ప్రస్తుతం దాని పనుల్లోనే బిజీగా ఉన్నాం. సూపర్ హీరో జానర్లో ఈ కథ ఉంటుంది. భారీ స్థాయిలో యాక్షన్ మూవీగా రాబోతుంది. వచ్చే ఏడాది జూన్ తర్వాత దీనిని పట్టాలెక్కించాలనుకుంటున్నాం. ప్రస్తుతానికి ఈ ప్రాజెక్ట్ గురించి ఇంతకు మించి ఏమీ చెప్పలేను. రెండేళ్ల తర్వాత దీని గురించి చర్చించుకుందాం' అని అమీర్ కుండబద్దలు కొట్టాడు. ఆమిర్ ఖాన్, కోలీవుడ్ స్టార్ దర్శకుడు లోకేష్ కనగరాజ్ కలిసి ఒక సినిమా చేయబోతున్నట్లు గత ఏడాది నుంచి వార్తలు వైరలవుతున్న విషయం తెలిసిందే. తాజాగా ఈ వార్తలపై క్లారిటీ ఇచ్చాడు మిస్టర్ ఫర్‌ఫెక్ట్. భవిష్యత్‌లో లోకేష్‌తో సినిమా ఉండబోతుందని కన్ఫర్మ్ చేశాడు.

# అనుష్కను చూస్తూ కిందపడ్డ వాహనదారులు

వేదం పోస్టర్‌పై నెట్టింట వైరల్.. టాలీవుడ్ గోల్డెన్ లెగ్ అనుష్క గురించి ఎంత చెప్పుకున్నా తక్కు వే అవుతుంది. మామూలుగా ఒక హీరోయిన్ కెరీర్ మహా అయితే పదేళ్ల ఉంటుంది. గట్టిగా నిలుపుకుంటే మరో 5ఏళ్లు వేసుకున్న 15ఏళ్లు. కానీ.. అనుష్క మాత్రం దాదాపు రెండు దశాబ్దాలుగా ఇండస్ట్రీలో ఉంది. ఉండటమే కాదు.. ఇప్ప టికీ అంతే క్రేజ్.సరిగ్గా 2005లో 'సూపర్' సినిమాతో ఇండస్ట్రీలోకి ఎంట్రీ ఇచ్చి.. ఫస్ట్ సినిమాతోనే మంచి గుర్తింపు సంపాదించుకుంది. ఆ తర్వాత మళ్లీ అనుష్క వెనక్కి తిరిగి చూసుకోలేదు. బ్యాక్ టు బ్యాక్ సినిమాల తో హిట్ల మీద హిట్లు కొడుతూ తిరుగులేని క్రేజ్ సం పాదించుకుంది. అయితే కెరీర్ పీక్స్‌లో ఉండగా పాత్రల విషయంలో హీరోయిన్‌లు చాలా జాగ్రత్తలు తీసుకుంటా రు. కానీ అనుష్క తన కెరీర్‌లో కొన్ని రిస్కీ పాత్రలు కూడా చేసింది. అందులో ఆమె 'వేదం' చిత్రంలో వేశ్య పాత్ర ఒకటి. దర్శకుడు క్రిష్ జాగర్లమూడి తెరకెక్కించిన ఈ సినిమా రిలీజ్ అయి 15ఏళ్లు పూర్తి చేసుకుంది. దీంతో రీసెంట్ ఈ మూవీ రిలీజ్ టైంలో జరిగిన సంఘటన ఒకటి సోషల్ మీడియాలో వైరల్ అవుతుంది. అయితే వేదం సినిమా ప్రమోషన్ కోసం అనుష్క పసుపు చీర కట్టుకొని వెనక్కి తిరిగి చూస్తున్న స్టిల్స్ తెగ వాడేశారు. పలు చోట్ల హోర్డింగ్ కూడా పెట్టారు. అయితే పంజాగుట్ట సర్కిల్‌లో కూడా అనుష్క వెనక్కి తిరిగి చూస్తున్న ఫొటోని చాలా పెద్దగా పెట్టారట. అయితే అనుష్కని చూస్తూ వాహనదారులు యాక్సిడెంట్ల బారిన పడడం అప్పట్లో చర్చనీయాంశం అయింది. దాదాపు 40 మైనర్ యాక్సిడెంట్స్ జరగడంతో పోలీసులు ఏఐఃఈ అధికారులతో కలిసి అనుష్క హోర్డింగ్‌ని తొలగించారట. ప్రజంట్ ఈ న్యూస్ తెగ వైరల్ అవుతుంది.





# రామోజీ ఫిలింసిటీలో అగ్రతారల సందడి

**ఎన్టీఆర్, ప్రభాస్ మూవీల చిత్రీకరణ**

రామోజీ ఫిల్మ్ సిటీలో సినిమాల చిత్రీకరణ హంగామా మళ్లీ మొదలయ్యింది. ప్రస్తుతం ప్రభాస్, ఎన్టీఆర్‌లు ఆర్ఎఫ్‌సీలో షూటింగ్‌లతో బిజీబిజీగా గడుపుతున్నారు. భారీ అంచనాలున్న పాన్ ఇండియా ప్రాజెక్టుల్లో ఎన్టీఆర్ ప్రశాంత్ నీల్ చిత్రం ముందు వరుసలో ఉంటుంది. మైత్రీ మూవీ మేకర్స్, ఎన్టీఆర్ ఆర్ట్స్ సంస్థలు సంయుక్తంగా నిర్మిస్తున్నాయి. ఇటీవలే ఈ సినిమా చిత్రీకరణ అధికారికంగా మొదలైంది. ప్రస్తుతం రామోజీ ఫిల్మ్ సిటీలో ఈ సినిమా చిత్రీకరణ జరుగుతోంది. ఇందులో భాగంగానే ఎన్టీఆర్‌తో పాటు 2000 మంది జూనియర్ ఆర్టిస్ట్‌లతో ఈ చిత్రానికి సంబంధించిన కీలక సన్నివేశాలను చిత్రీకరిస్తున్నారు. పీరియాడిక్ మాస్ యాక్షన్ కథతో రూపొందుతున్న ఈ సినిమాకి 'డ్రాగన్' అనే పేరు పరిశీలనలో ఉంది. ఇందులో ఎన్టీఆర్ సరసన రుక్మిణీ వసంత్ నటిస్తున్నట్లు సమాచారం. కల్యాణ్‌రామ్ నందమూరి, నవీన్ ఎర్నేని, రవిశంకర్ యలమంచిలి, హరికృష్ణ కొసరాజు నిర్మిస్తున్న ఈ చిత్రం 2026 జూన్ 25న ప్రేక్షకుల ముందుకు రానుంది. 'సలార్', 'కల్కి 2898ఏడీ' చిత్రాలతో వరుస విజయాలందుకొని జోరు మీదున్నారు అగ్రకథానాయకుడు ప్రభాస్. ప్రస్తుతం ఆయన తన తదుపరి సినిమాల చిత్రీకరణల్ని పరుగులు పెట్టిస్తున్నారు. ప్రభాస్ ప్రధాన పాత్రలో హను రాఘవపూడి తెరకెక్కిస్తున్న చిత్రం 'ఫౌజీ' (వర్కింగ్ టైటిల్). 1940ల కాలం నాటి కథతో వార్ డ్రామాగా మైత్రీ మూవీ మేకర్స్ సంస్థ నిర్మిస్తోంది. ఈ చిత్రంతోనే ఇమాన్వి కథానాయికగా పరిచయం అవుతోంది. తాజాగా ఈ సినిమాలోని కొన్ని కీలక సన్నివేశాలను ఆర్ఎఫ్‌సీలో తెరకెక్కిస్తున్నారు. ఇందులో భాగంగా ప్రభాస్‌పై టింబర్ డిపో నేపథ్యంలో సాగే సన్నివేశాలను తీర్చిదిద్దుతున్నారు. చారిత్రక అంశాలతో ముడిపడిన ఈ సినిమాలో మిథున్ చక్రవర్తి, జయసుధ తదితరులు కీలక పాత్రలు పోషిస్తున్నారు.

# పళని మురుగన్‌ను దర్శించుకున్న సూర్య

కోలీవుడ్ స్టార్ నటుడు సూర్య పళని మురుగన్ ఆలయాన్ని దర్శించుకున్నాడు. గురువారం ఉదయం పళనికి వెళ్లిన సూర్య, దర్శకుడు వెంకీ అట్లూరి, నిర్మాత నాగవంశీ మురుగన్‌ని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. అంతకముందు సూర్య రాకతో ఆలయ అధికారులు ఆయనకు ఘనస్వాగతం పలికి దర్శనానంతరం తీర్థ ప్రసాదాలు అందజేశారు. కాగా ఇందుకు సంబంధించిన ఫొటోలు వైరల్‌గా మారాయి. రెట్రో సినిమా తర్వాత సూర్య తన తదుపరి చిత్రం వెంకీ అట్లూరితో చేస్తున్న విషయం తెలిసిందే. 'సూర్య 46 అంటూ రాబోతున్న ఈ ప్రాజెక్ట్ త్వరలోనే షూటింగ్ ప్రారంభించనుంది. ఈ సందర్భంగానే సూర్య స్వామివారి ఆశీస్సులు తీసుకోవడానికి ఆలయాన్ని సందర్శించినట్లు తెలుస్తోంది. ఆలయానికి వచ్చిన సూర్య క్లీన్ షేవ్‌లో కనిపించడంతో ఆయన లుక్ వైరల్‌గా మారింది. సూర్య 46 షూటింగ్ జూన్ 9న స్టార్ట్ కాబోతున్నట్లు– సమాచారం. ఈ చిత్రంలో సూర్య సరసన మమితా బైజు కథానాయికగా నటిస్తున్నారు. అంతేకాకుండా, రవీనా టాండన్ మరియు రాధిక కీలక పాత్రల్లో కనిపించనున్నారు. ఈ చిత్రానికి జీవీ ప్రకాష్ కుమార్ సంగీతం అందిస్తున్నారు.

# హరిహర వీర మల్లు మరోమారు వాయిదా?

**విజువల్ ఎఫెక్ట్ పనులు అసంపూర్తితో నిర్ణయం**



ఈ నెల 12న రావాల్సిన 'హరిహర వీర మల్లు' వాయిదా పడినట్టే కనిపిస్తోంది! విజువల్ ఎఫెక్ట్స్ పనులు పూర్తి కాకపోవడంతో మరోమారు సినిమాని వాయిదా వేయాలని నిర్ణయించారు. కొత్త తేదీ ఖరారుపై ప్రస్తుతం చిత్రబృందం కసరత్తులు చేస్తోంది. వచ్చే నెలలో సినిమాని విడుదల చేసేందుకు సన్నాహాలు జరుగుతున్నాయి. తేదీపై స్పష్టత వచ్చిన వెంటనే చిత్రబృందం అధికారికంగా ప్రకటించనుంది. ఐదేళ్ల కిందట మొదలైన ఈ సినిమా, సుదీర్ఘకాలం సెట్స్‌పైనే ఉంది. ఇటీవలే చిత్రీకరణ పూర్తయింది. 12న విడుదల చేయాలని నిర్ణయించిన చిత్రబృందం, ఆ మేరకు ప్రచార కార్యక్రమాల్ని నిర్వహించింది. అయితే . పవన్‌కల్యాణ్ కథానాయకుడిగా నటించిన చిత్రమిది. నిధి అగర్వాల్ కథానాయిక. క్రిష్ జాగర్లమూడి, జ్యోతికృష్ణ దర్శకులు. మెగా సూర్య ప్రొడక్షన్స్ పతాకంపై ఎ.దయాకర్ రావు నిర్మిస్తున్నారు. ఎ.ఎమ్.రత్నం సమర్పకులు. మొఘల్ సామ్రాజ్యం నేపథ్యంలో సాగే కథ ఇది. ఈ చిత్రానికి కీరవాణి స్వరకర్త. పవన్‌కల్యాణ్ కథానాయకుడిగా తెరకెక్కుతున్న 'ఓజీ' చిత్రీకరణ వడివడిగా సాగుతోంది. ఇటీవలే ముంబయి షెడ్యూల్‌ని పూర్తి చేసుకున్న ఈ చిత్రం గురువారం నుంచి విజయవాడలో చిత్రీకరణ చేసుకోనుంది. ఈ షెడ్యూల్‌తోనే సినిమా పూర్తి కానున్నట్టు సమాచారం. సుజీత్ దర్శకత్వంలో రూపొందుతున్న ఈ చిత్రాన్ని డి.వి.వి.దానయ్య నిర్మిస్తున్నారు. సెప్టెంబరు 25న సినిమాని ప్రేక్షకుల ముందుకు తీసుకొస్తున్నట్టు ఇటీవలే నిర్మాత అధికారికంగా ప్రకటించారు.

# రొటీన్ గ్యాంగ్‌స్టర్ మూవీ థగ్‌లైఫ్

**మణిరత్నం లెవల్‌ను అందుకోలేక పోయిన కథ**



కమల్ హాసన్ హీరోగా మణిరత్నం దర్శకత్వంలో వచ్చిన నాయకన్ సినిమా దాదాపు 38 ఏళ్ల క్రితం విడుదలై సూపర్ హిట్ అయింది. ఇప్పుడు వీరిద్దరూ కలిసి థగ్ లైఫ్ అనే సినిమాను రూపొందించారు. త్రిష, అభిరామి హీరోయిన్‌లుగా, శింబు, జోజూ జార్జ్ వంటి వారు ఇతర కీలక పాత్రల్లో నటించిన ఈ సినిమాను స్వయంగా కమల్ హాసన్ తన రాజ్‌కమల్ ఫిల్మ్స్ బ్యానర్‌పై అత్యంత ప్రతిష్టాత్మకంగా నిర్మించారు. తెలుగులో ఈ సినిమాను నితిన్ తండ్రి సుధాకర్ రెడ్డి విడుదల చేశారు. నాయకన్ కంటే ఇది ఉత్తమ సినిమా అని కమల్ హాసన్ పేర్కొనడంతో అందరి దృష్టి ఈ సినిమాపై పడింది. తన అన్న మాణిక్యం (నాజర్)తో కలిసి రంగరాయ శక్తి రాజు (కమల్ హాసన్) ఢిల్లీలో గ్యాంగ్‌స్టర్‌గా ఒక గ్యాంగ్‌ను నడుపుతూ ఉంటాడు. సదానంద్ (మహేష్ మంజ్రేకర్) గ్యాంగ్‌తో గ్యాంగ్ వార్ నడుస్తూ ఉంటుంది. ఇలాంటి ఒక సందర్భంలో సదానంద్, శక్తి రాజు గ్యాంగ్‌ను పట్టించే ప్రయత్నం చేస్తాడు. అయితే, శక్తి రాజు ఒక చిన్నారిని (శింబు) కవచంగా ఉపయోగించి తప్పించుకుంటాడు. ఆ రోజు నుంచి ఆ చిన్నారి అమర్‌ను సొంత కొడుకులా పెంచుతాడు. అయితే, ఒకసారి జరిగిన దాడిలో శక్తి రాజు అమర్‌పై అనుమానం వ్యక్తం చేస్తాడు. అదే సమయంలో, తన తండ్రిని చంపింది శక్తి రాజేనని తెలుసుకున్న అమర్, శక్తి రాజును ఒక లోయలోకి తోసేస్తాడు. చనిపోయాడు అనుకుని తిరిగి వచ్చి అతని సామ్రాజ్యం అంతటినీ తన కంట్రోల్లోకి తెచ్చుకుంటాడు. రెండేళ్ల తర్వాత తిరిగి వచ్చిన శక్తి రాజు మళ్ళీ తిరిగి తన సామ్రాజ్యాన్ని దక్కించుకున్నాడా? తన భార్య లక్ష్మి (అభిరామి), కూతురు మంగా? ఏమయ్యారు? చిన్నప్పుడే తప్పిపోయిన అమర్, చంద్ర మళ్లీ కలిసారా? చివరికి ఏం జరిగింది? అనేది బిగ్ స్క్రీన్ కథ. నిజానికి ఇలాంటి కథలు మనం గతంలో ఎన్నో సినిమాలలో చూశాం. ఇందులో కూడా అలాంటి గ్యాంగ్‌స్టర్ డ్రామాతోనే కథను నడిపించే ప్రయత్నం చేశాడు దర్శకుడు మణిరత్నం. ఒక గ్యాంగ్‌స్టర్, ఒక చిన్న కుర్రాడి కారణంగా ప్రాణాలు కాపాడుకుని, అతన్ని తనతో పాటు పెంచుకుంటూ ఉంటాడు. కొన్నాళ్లకు చాకులా తయారైన ఆ కుర్రాడు, గ్యాంగ్‌స్టర్ మీద తిరగబడతాడు. చివరికి వారిద్దరిలో ఎవరు మిగిలారు అనే లైన్‌తో ఇప్పటికే మనం ఎన్నో సినిమాలు చూశాం. ఈ సినిమాను కూడా దాదాపు అదే లైన్‌తో రాసుకున్నాడు మణిరత్నం. దానికి కాస్త ఫ్యామిలీ ఎమోషన్స్ టచ్ ఇచ్చే ప్రయత్నం చేశాడు. నిజానికి ఈ ఫ్యామిలీ ఎమోషన్స్ కూడా గ్యాంగ్‌స్టర్ డ్రామాలో సరిగ్గా మిక్స్ అవ్వకపోవడంతో, ఇది ఒక సంపూర్ణమైన మణిరత్నం సినిమా ఫీలింగ్ కలగదు. ప్రేక్షకులందరూ చాలా హైప్‌తో సినిమా థియేటర్‌కు వస్తే, అది ప్రేక్షకులను పూర్తిగా కనెక్ట్ చేయలేకపోయింది. నిజానికి కమల్ హాసన్ లాంటి హీరోలు ఇలాంటి కథలు ఒప్పుకోవడం కాస్త ఇబ్బందికర అంశం. ఎందుకంటే, ఒకపక్క ఫ్యామిలీ మ్యాన్‌గా ఉంటూనే, మరోపక్క ఒక అఫైర్ నడుపుతూ ప్రేమాయణం సాగించేలాంటి పాత్రలో కమల్ హాసన్ కనిపించాడు. తెలుగులో వచ్చిన ఎన్నో గ్యాంగ్ స్టార్ డ్రామా సినిమాలు దాదాపు ఇదే లైన్లో సాగుతూ ఉంటాయి. కొత్తదనం ఆశించి ఈ సినిమాకి వెళితే మాత్రం ప్రేక్షకుడు నిరాశ చెందక తప్పదు. నటనలో ఆయన లోకనాయకుడనే మాటకు నిజమైన నిదర్శనంగా ఈ సినిమా నిలుస్తుంది. త్రిష స్క్రీన్ మీద కనిపించిన ప్రతిసారీ చూపు తిప్పుకోకుండా చేసింది. అభిరామి నటన ఎమోషనల్‌గా బాగా వర్కౌట్ అయింది. ఇక జోజూ జార్జ్, నాజర్ సహా మిగతా పాత్రధారులు అందరూ తమ పాత్రల పరిధి మేరకు నటించారు.

Printed, Published & Owned by B.Srinivas, Printed at Sree Seshasai Enterprises Plot no.98/1, Co-operative Industrial Estate, Gandhi Nagar, Near Balanagar Medchel, Malkajgiri Dist. Hyderabad 500037 (T.S).
Published at Plot S11, 3rd Floor, Ballard Estate Margadarshi Building Tarnaka Secundrabad, Hyderabad 500 007 (T.S), Editor : B.Srinivas, PRGI.REGN.NO. APTEL /2003/11288, CELL : +91 80742 79741